# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శనివారము, మార్చి 23, 2002

11శా. స. VII స. వాల్యూం -- IV సంబరు -- 6

శక సంవత్సరము - 1923, చైత్రం - 2

## SATURDAY, THE 23nd MARCH , 2002

**11 L.A. VII S. VOL-- IV No. - 5**

2 - CHAITRA , 1923 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ యం .పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( ఏడవ సమావేశము ః ఇరవై నాల్గవ రోజు )

**శనివారము, మార్చి 23, 2002**

**సభ ఉ. గం. 8.30 ని. లకు సమావేశమైంది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

----------

**విషయ సూచిక**


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
2. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
3. జీరో అవర్
4. అర్జీల సమర్పణ
5. 2001– 2002 సం. నకు వ్యయపు అనుబంధ అంచనాలు
6. రెవెన్యూ శాఖామంత్రి స్టేట్మెంట్

రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలం మరియు గ్రామంలోని ఎన్.టి.ఆర్. నగర్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత గురించి

7. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

రాష్ట్రంలో చక్కెర కర్మాగారాలు మరియు స్పిన్నింగ్ మిల్లులు అమ్మకం గురించి

8. ప్రభుత్వ తీర్మానం

2000, రాజ్యాంగ (తొంభై ఒకటవ సవరణ) బిల్లు ధృవీకరణ గురించి

9. చట్టబద్ధ తీర్మానం

2002, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (సవరణ) ఆర్డినెన్సు నెం .1/2002)

(నిరాకరించబడినది)

10. ప్రభుత్వ బిల్లులు ః

(1) 2002, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు నెం .1/2002)

(ఆమోదించబడినది)

(2) 2002, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు (సవరణ ) బిల్లు

(ఎల్.ఎ. బిల్లు నెం . 2/2002 )

(ఆమోదించబడినది)

(3) 2001, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనసూచిత కులముల, అనుసూచిత తెగల కమిషన్ బిల్లు

(ఎల్.ఎ. బిల్లు నెం . 50 /2001)

(ఆమోదించబడినది)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

MADAM SPEAKER: Q.Nos. 227(4492), 228( 4001), 229( 4276), 231 ( 4337) are postponoed at the request of the respective Members.

## రెండవ పంటకు సింగూర్ జలాల విడుదల

ప్రశ్న సంఖ్య. 232 (3811–యు)

శ్రీ కె. చంద్రశేఖరరావు(సిద్ధిపేట) – గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటిశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రెండవ పంట కోసం మెదక్, నిజామాబాద్ ప్రాంతానికి సింగూరు నీటిని విడుదలచేయటానికి ప్రభుత్వం ప్రతిపాదించిందా?

ఆ) అయితే నీటిని ఎప్పుడు విడుదల చేస్తారు?

**భారీ, మధ్యతరహా సాగునీటిశాఖామంత్రి (శ్రీ కడియం శ్రీహరి):**

అ) అవునండీ. మెదక్ జిల్లాలోని ఘన్‌పూర్ ఆనకట్ట క్రిందగల ఆయకట్టు రెండవ పంటకు సింగూర్ ప్రాజెక్ట్‌నుండి 1.10 టి.ఎం.సి.ల నీటిని విడుదల చేయాలని ప్రతిపాదించడమయినది. నిజామాబాద్ జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్ట్ క్రిందగల ఆయకట్టు రెండవ పంటకు సింగూరు ప్రాజెక్ట్ నుండి నీటిని విడుదలచేయాలని ప్రతిపాదనలేవీ లేవు.

ఆ) 9-2-2002 తేదీన ఘన్‌పూర్ ఆనకట్టకు సింగూరు ప్రాజెక్ట్‌నుండి 0.20 టి.ఎం.సి.ల నీటిని విడుదల చేయడమయినది. మిగిలిన నీటిని 15 రోజుల వ్యవధిలో ఒక్కొక్క విడత 0.20 టి.ఎం.సి.లు మించకుండా విడుదల చేయడమవుతుంది.

MADAM SPEAKER: Q.Nos. 233 ( 4424) Q.No.234 (4661) are postponoed at the request of the respective Members.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి(మలక్‌పేట): మేడమ్ స్పీకర్, ఉన్నత విద్యా శాఖమంత్రి గారికి ఆరోగ్యం బాగాలేదు... వారు హాస్పిటల్‌లో ఉన్నారు కాబట్టి వారికి సంబంధించిన ప్రశ్నలను పోస్ట్‌పోన్ చేశారు. బాగానే వుంది. మరి మిగతా మంత్రులకు సంబంధించిన ప్రశ్నలు ఎందుకు పోస్ట్‌పోన్ చేయవలసివచ్చింది? ఈవిధంగా పోస్ట్‌పోన్ చేస్తూవుంటే మిగతా సభ్యుల అవకాశాలు తగ్గిపోతాయి కదా?

మేడమ్ స్పీకర్: నన్నేం చేయమంటారు చెప్పండి? ఎవరి ప్రాబ్లమ్స్ వారికుంటాయి కదా. ఎవరికైనా ప్రాబ్లమ్స్ రావచ్చు. అలా వచ్చినప్పుడు వారి రిక్వెస్ట్‌ను కూడా అంగీకరించాలి కదా? తప్పదు మరి అందరూ సహకరించాలి.

## నాగార్జునసాగర్ ఎడమకాలువ గండివల్ల భూములు మునిగిపోవుట

ప్రశ్న సంఖ్య.235 (4380)

సర్వశ్రీ కొండబాల కోటేశ్వరరావు(మధిర), పి. రఘునాధరెడ్డి (మడకసిర)- గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటిశాఖామంత్రిగారూ దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ 21వ కిలోమీటరు వద్ద ఎడమ కాలువకు ఏర్పడిన గండివలన వేలాది ఎకరాలలోని వరి, ప్రత్తి, మిర్చి పంటలు ముంపుకు గురి అయిన విషయం వాస్తవమేనా?

ఆ) పైన పేర్కొన్న గండివలన నీటి సరఫరా నిలిపివేసినందున ఖమ్మం, కృష్ణా జిల్లాలలోని ఆయకట్టులు రైతులు కోట్లాది రూపాయల పంట నష్టాలకు గురి అవుతున్న విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న తక్షణ సహాయక చర్యలు ఏమిటి?

ఈ) నష్టాలకు గురైన రైతుల విషయంలో ప్రభుత్వం తీసుకున్న తక్షణ సహాయక చర్యలు ఏమిటి?

**శ్రీ కడియం శ్రీహరి:**

అ) అవునండీ. గండిపడినందువలన భూములు కొన్ని గంటలపాటు ముంపుకు గురయ్యాయి.

ఆ) లేదండీ. ఆ గండి పూడ్చేపని 5 రోజులలో పూర్తయినది. ఖమ్మం, కృష్ణా జిల్లాల్లోని పంటలకు నీటిని విడుదలచేయడమయినది.
ఇ) యుద్ధప్రాతిపదికన గండి పూడ్చటానికి ప్రభుత్వం తక్షణ చర్యలను తీసుకున్నది. ఆయకట్టుకు నీటిని సరఫరా చేయడమయినది.
ఈ) సమీపంలోని పొలాలకు జరిగిన స్వల్ప నష్టాలు, పంట నష్టాలను కలెక్టర్, ఖమ్మం జిల్లా మేజిస్ట్రేట్ మదింపుచేయటమయినది. ఎవరైనా రైతులు నష్టపోయినట్లయితే వారికి సహాయం చేయడానికి చర్యలను తీసుకోవడమవుతున్నది.

శ్రీ కొండబాల కోటేశ్వర రావుః మేడమ్‌స్పీకర్, మంత్రి గారు చెప్పినట్లు నాగార్జున సాగర్ ఎడమ కాలువకు గండి పడితే దానిని యుద్ధప్రాతిపదికన పూడ్చడం జరిగింది.రైతులకు నీటిసరఫరాను పునరుద్ధరించడం జరిగింది. కాని ఈవిధంగా తరచుగా గండ్లు ఏర్పడడం వల్ల, వాటిని పూడ్చడం కోసం చర్యలు తీసుకోడానికి వారం పది రోజుల సమయం పడుతుంది. ఆ సమయంలో ఆ ప్రాంతంలోని పంటలకు నీరందకపోవడం వల్ల ఆ ప్రాంత రైతులు ఎన్నో ఇబ్బందులనెదుర్కోవలసివస్తుంది. ఫలితంగా టేలెండ్ ప్రాంతాలకు నీరు అందడానికి జాప్యం జరుగుతోంది. దాని వల్ల ఆ ప్రాంత రైతులు ఇబ్బందులనెదుర్కొంటున్నారు. దానితో వారికి కోట్లాది రూపాయల పంట నష్టం జరుగుతోంది. ఈవిధంగా జరుగుతుండడం వల్ల యు.టి.లన్నింటినీ బాగుచేయాలని మంత్రి గారినిగతంలో కోరడం జరిగింది. వారు దానికి అంగీకరించడం జరిగినప్పటికీ ఇంతవరకు ఆ పని జరగలేదు. దానివల్ల తరచుగా రైతులకు నీటిసరఫరాలో అంతరాయం కలుగుతుండడంతో పాటు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతోంది. వీటన్నిటి నీ దృష్టిలో పెట్టుకుని ఏప్రిల్ 15వ తారీఖు వరకు సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు రైతులకునీటిని అందించవలసిందిగా కోరుతున్నాను. కనీసం వచ్చే సంవత్సరమైనా రైతులకు ఎటువంటి అంతరాయం లేనివిధంగా ఇప్పటినుంచే అవసరమైన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా వల్నరబుల్ బ్రీచెస్ అన్నింటినీ ఐడెంటిఫై చేసి వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఉమా మహేశ్వర రావు(నందిగామ)ః మేడమ్ స్పీకర్, నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్‌లో అక్కడక్కడ బ్రీచెస్ ఏర్పడి తరచుగా ఆటంకాలు ఏర్పడుతున్నాయి. జోన్ వన్ పరిధిలోని 21వ కిలోమీటర్ వద్ద హాలియా దగ్గర, అదేవిధంగా ఖమ్మం జిల్లా కొణిజెర్ల ప్రాంతంలోని రామనరసయ్యపేట దగ్గర మరియు 39వ కిలోమీటర్ దగ్గర ఎణుకూరు వద్ద యు.టి. ప్రాబ్లమ్స్ వచ్చాయి. మూడవ జోన్‌పరిధిలోని మైలవరం బ్రాంచ్ కెనాల్ ప్రాంతంలోని చీమలపాడు దగ్గర గత డిసెంబర్ 25వ తేదీన అటుతరువాత 35వ కిలోమీటర్ వద్ద మద్దెలపర్వ దగ్గర యు.టి.ప్రాబ్లమ్ వచ్చింది. ఇటువంటి ప్రాబ్లమ్స్ వచ్చినప్పుడు రైతాంగం తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నది. కోట్లాది రూపాయల విలువ చేసే పంటను నష్టపోతున్నారు. వీటన్నింటినీ దృష్టియందుంచుకొని రైతులకు ఏప్రిల్ 15 వరకు సాగర్ నీరు ఇవ్వవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. అధికార్ల నిర్లక్ష్యం వల్ల ఎప్పుడో 1970-80 ప్రాంతాల్లో కట్టిన యు.టి.లు తరచుగా బ్రీచ్ కావడం వల్ల ఏ పాపమెరుగని రైతాంగం కోట్లాది రూపాయల విలువైన పంట నష్టాన్ని భరించవలసి వస్తున్నది. వీటికి సంబంధించి అసెంబ్లీలో ఉన్నటువంటి ఎక్స్‌పర్ట్ కమిటీ అధ్యయనం చేసి ఇంటీరియం రిపోర్ట్ ఇచ్చినట్లు తెలిసింది. ఆ రిపోర్ట్‌పై తగిన చర్యలు ఏమైనా తీసుకున్నారా? తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.
ఉ.8.40

రాబోయే రోజులలో ఇటువంటివి మళ్లీ జరగకుండా చూడాలి. 16,17 బ్రాంచ్ కెనాల్ టేకులపల్లి సర్కిల్ క్రింద ఉంది. మానిటరింగ్‌కు ఇబ్బంది అయి, చెరువులో వాటర్ టైముకి రాక ఇబ్బందిగా ఉంది. టేకులపల్లి నుంచి మిర్యాలగుడా సర్కిల్‌కు మార్చాలి. దాని వల్ల ఇబ్బంది లేకుండా జగ్గయ్యపేట డివిజన్‌లో మానిటరింగ్ సెక్షన్ ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్, 21వ మెయిన్ బ్రాంచ్ కెనాల్ మీద గల యు.టిలు, కల్వర్ట్స్ శిథిలావస్థలోగల మాట వాస్తవం. తరచుగా యు.టిలు పడిపోతున్నాయి. బ్రీచెస్ అవుతున్నాయి. ఈ సంవత్సరం జనవరి, 10వ తేదీన, 29వ తేదీన, ఫిబ్రవరి, 20వ తేదీన యు.టిలు పడిపోయాయి. 21వ బ్రాంచ్ కెనాల్‌కి బ్రీచెస్ పడ్డాయి. మొత్తం

డిపార్ట్‌మెంట్‌ను మొబిలైజ్ చేసి, మూడు, నాలుగు రోజులలో గండ్లు పూడ్చడం జరిగింది. నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింద పంటలకు ఏ రకంగానూ నష్టం లేకుండా నీరు విడుదల చేశాము. నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింద చూస్తే, చివరగా రెండు, మూడు పంటలను కాపాడడం జరిగింది. 2002-03 లో 21వ బ్రాంచ్ కెనాల్ మీద గల యు.టిలు,కల్వర్ట్స్‌ను యుద్ధ ప్రాతిపదిక మీద మరమ్మత్తులు చెయ్యడానికి రు. 40 కోట్లతో బడ్జెటును కేటాయించాము. వాస్తవంగా ఏ కాలువల క్రిందా పంట నష్ట పోయినట్లు ప్రభుత్వ దృష్టికి రాలేదు. 31 మార్చికి నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింద వాటర్ రిలీజ్ చెయ్యడానికి వర్క్ షెడ్యూల్ ఇచ్చాము. మరొక సారి గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలు పరిశీలిస్తాను. నీటి విడుదల డేట్‌ను ఎక్స్‌టెండ్ చెయ్యాలని అడిగారు. దాని విషయం పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటాము.

## అసంఘటిత రంగంలోని కార్మికులకోసం సంక్షేమ పథకాలు

ప్రశ్న నెం. 230 ( 4641 )

సర్వశ్రీ బొమ్మా వెంకటేశ్వర్(ఇందుర్తి), డి. శ్రీధర బాబు(మంథెని), టి. జీవన్ రెడ్డి(జగిత్యాల), జె. రత్నాకర రావు(బుగ్గారం), శ్రీ కె. సత్యనారాయణ గౌడ్(చొప్పదండి) - గౌరవనీయులైన కార్మిక, ఫ్యాక్టరీల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) వ్యవసాయ కూలీలు, నిర్మాణపని వారు, వడ్డెరలు, హమాలీలు, పోర్టర్లు మొదలైనటువంటి, అసంఘటిత రంగంలోని వర్కర్ల కోసం తీసుకున్న సంక్షేమ చర్యలు ఏమిటి?
ఆ) అయితే, ఈ సంక్షేమ పథకాల కోసం ఎంత మొత్తాన్ని ప్రత్యేకించారు.
ఇ) ఈ విషయంలో తీసుకున్న చర్యలు ఏమిటి?

**కార్మిక, ఫ్యాక్టరీల శాఖ మంత్రి ( శ్రీ సుద్దాల దేవయ్య )**

అ) కార్మిక శాఖ ఒక రెగ్యులేటరీ శాఖ. ఈ శాఖ వ్యవసాయ కూలీలకు నిర్మాణ కూలీలకు, వడ్డెర్లకు కనీస వేతనాలను అమలు చేస్తున్నది. హమాలీలు, పోర్టర్ల విషయంలో వారికి నిర్దిష్టమైన పని వేళలు, లేదా పని లేనందున వారికి అమలు పరచడానికి నిర్దిష్ట కనీస వేతనాలు ఏవీ లేవు.
ఆ) కేటాయింపు చేయలేదు.
ఇ)అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం, చట్టాన్ని చేయాలని ఒక ప్రతిపాదన ఉంది. ఒక ముసాయిదా బిల్లు అంటే, ఆంధ్ర ప్రదేశ్ అసంఘటిత వర్కర్లు (ఉపాధి క్రమబద్ధీకరణ సర్వీసు, సామాజిక భద్రత షరతులు, సంక్షేమం) చట్టం పరిశీలనలో ఉంది.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః మేడమ్, చిన్న క్లారిఫికేషన్. ఈ ప్రశ్న పోస్ట్‌పోన్ చేశారు కదా?

మేడమ్ స్పీకర్: ఇది చెయ్యలేదు. అప్పుడు మంత్రిగారు లేరు. 5 ప్రశ్నలు పోస్ట్‌పోన్ అయ్యాయి. వాటిలో ఇది లేదు. ఇప్పుడు టేకప్ చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: మంత్రిగారు లేట్‌గా రావడం కరెక్ట్‌గా లేదు. దానికి మీరు చెప్పాలి. ఏవి పోస్ట్‌పోన్ అవుతున్నాయి అనేది మీరూ చెప్పాలి. వారు చూసుకోవాలి.

మేడమ్ స్పీకర్: రఘువీరా రెడ్డిగారు సప్లిమెంటరీ అడగండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి(నల్లమడ): రాష్ట్రంలోలక్షలాది మంది బలహీన వర్గాలకు సంబంధించినది. కన్‌స్ట్రక్షన్ యాక్టివిటీలో ఇన్‌వాల్వ్ అయిన వారు. అన్‌ఆర్గనైజ్డ్ సెక్టార్‌కు చెందిన వారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి గుర్తింపు కానీ ఎటువంటి సహాయ సహకారాలు కానీ లేవు. ఇక్కడ స్పెసిఫిక్‌గా కన్‌స్ట్రక్షన్ యాక్టివిటీలో చాలా మంది లేబర్‌కు అవకాశం ఇచ్చారు. వారిలో ఎలక్ట్రీషియన్స్, ప్లంబర్స్, మేస్త్రీలు మొదలైన వారు ఎంతో మంది ఉంటారు. ముఖ్యమంత్రిగారు 1999లో ఎలక్షన్స్‌కు ముందు వారికి స్పష్టమైన హామీ ఇచ్చారు. సెపరేట్‌గా ఒక చట్టం తీసుకువస్తామని అన్నారు. అవసరమైతే వారందరికీ ఇన్స్యూరెన్స్ కవర్ చెయ్యడం జరగాలి. భవన నిర్మాణ కార్మికులు ప్రమాదాలకు గురి అయి, చనిపోతూ ఉంటారు కూడా. వారికి ఏ రకమైన సహాయం లేదు. ఇన్స్యూరెన్స్ చెయ్యడం కానీ ఏదీ లేదు. ఈ కార్మికులకు సంబంధించి చిన్న చిన్న పనులు కూడా ఇవ్వడం లేదు. రు. 10 వేలు, రు. 20 వేలకు సంబంధించిన పనులు కూడా పంచాయతీ రాజ్ శాఖవి కానీ ఆర్ అండ్ బివి కానీ ఇవ్వని పరిస్థితి ఉంది. వీరికి గాను సమగ్ర చట్టాన్ని తెస్తామని 1999లో ఒక నెల లోపు తెస్తామని అన్నారు. ఇప్పటికీ లేదు. ఇంకా ఇప్పుడు కూడా మంత్రిగారు చట్టం తెస్తామని, ఆలోచిస్తున్నామని అనడం చాలా అన్యాయం. ఎప్పటి లోగా చట్టం చేస్తారు? ఎటువంటి కమిటీలు ఇందుకు వేస్తారు? రిపోర్టు ఎంత వరకూ వచ్చింది? అన్ని పార్టీల వారినీ పిలిచి,అన్‌ఆర్గనైజ్డ్ సెక్టార్‌కు సంబంధించిన వర్కర్స్ యూనియన్స్‌ను పిలిచి, టైం బౌండ్‌గా, సమగ్ర చట్టం ఎప్పుడు చేస్తారు?

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు): అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్‌లో 3 కోట్ల 77 లక్షల మంది ఈ అన్‌ఆర్గనైజ్డ్ సెక్టార్ క్రింద ఉన్నారు. ముఖ్యంగా వ్యవసాయ కూలీలు, భవన నిర్మాణ కార్మికులు ఎక్కువగా ఉన్నారు. బీడీ కార్మికులు ఉన్నారు. సెంట్రల్ గవర్నమెంటు ఒక స్కీము పెట్టింది. సోషల్ సెక్యూరిటీ స్కీము అది. ఆ స్కీమ్ బెనిఫిట్స్ ఈ నాటికీ మన రాష్ట్రంలో ఇవ్వడం లేదు. అంతే కాకుండా షాప్స్‌లో పని చేసే వారి వర్కింగ్ అవర్స్‌ను చెక్ చెయ్యడానికి కూడా రాష్ట్రప్రభుత్వం వద్ద మెషినరీ లేదు. ఇన్స్యూరెన్స్ కవరేజ్ ఉంది. అది కూడా ఈ నాటికీ ఏ ఒక్కరికీ ఇవ్వడం లేదు. ఎం.ఆర్.వొ సర్టిఫికేట్ ఇస్తే, ఇన్స్యూరెన్స్ కవరేజ్ వస్తుంది. అది ఈ రోజుకీ ఇవ్వడం లేదు. మైకా, బీడీ కార్మికులకు గతంలో పి.ఎఫ్ కవర్ అయ్యేది. వారంతా పర్మనెంట్ వర్కర్స్. 95 శాతం మంది అన్‌ఆర్గనైజ్డ్ సెక్టార్‌లో ఉన్నారు. వారందరినీ భవన నిర్మాణ కార్మికులుగా చేసి, ఒక సోషల్ సెక్యూరిటీ ప్రోగ్రామ్‌ను ఎప్పటి లోగా ఇంప్లిమెంట్ చేస్తారు? వీరందరికీ పి.ఎఫ్ కవరేజ్ ఇస్తున్నారా, లేదా?

శ్రీ జి. రామకృష్ణా రెడ్డి(పెదపల్లి): ఈ అసంఘటిత కార్మికులను గురించి ఆలోచించేటప్పుడు వ్యవసాయ కార్మికులు కూడా వ్యవసాయ పనులకు పోయినప్పుడు ప్రమాదాలలో మరణిస్తే, ఆపద్బంధు పథకం క్రింద వారికి సహాయం చేస్తున్నారు. అయితే ఆ స్కీములో ఇబ్బంది వచ్చి ఎటువంటి సహాయం ఇవ్వడం లేదు. వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం తరఫున భీమా సౌకర్యం కల్పించే అవకాశాలున్నాయా?

8.50

మా దగ్గర కరీంనగర్ జిల్లాలో రైస్ మిల్లర్స్ హమాలీలు వేల మంది పని చేస్తున్నారు. కాని లోకల్ వారికి సౌకర్యం కల్పించడం లేదు. వారికి ఉపాధి కల్పించి, వారికి సంబంధించి భద్రతా చర్యలు తీసుకోవడానికి మంత్రిగారు ప్రయత్నం చేస్తారా? హమాలీల విషయంలో లక్షలాది రూపాయలు చేతులు మారి అవినీతి జరుగుతుంది. దాని మీద ప్రభుత్వం దృష్టి సారించి తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను. సంఘటిత కూలీల విషయంలో అన్ని సంఘాలున్నాయి. వారికి అన్ని రకాల భద్రతా సౌకర్యాలు కల్పిస్తున్నారు. బిల్డింగ్ వర్క్స్, నిర్మాణ పనులు చేసే కార్మికులకు ఏ రకమైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం లేదని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. వీటి మీద ఏ చర్యలు తీసుకుంటారో తెలపాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్): వ్యవసాయ కూలీలు భవన నిర్మాణ కార్మికులు, వడ్డెర, హమాలీలు, పోర్టర్లు మొదలైనవారు అసంఘటిత రంగంలో ఉన్నారని సమాధానంలో చెప్పారు. సమాధానం అంత స్పష్టంగా లేదు. లక్షలాది మంది అసంఘటిత కార్మికులకు ఏ రకమైన భద్రత లేదు. కనీసం స్థానికంగా ఉన్న లేబర్ ఆఫీసర్ ఐడెంటిటీ కార్డ్స్ ఇప్పించడంలో విఫలం అవుతున్నారు. యాజమాన్యంతో కుమ్మక్కై వారికి రాయితీలు ఇప్పించడంలో ఫెయిల్ అవుతున్నారు. కనీసం వారికి ఉన్న హక్కులను కాపాడడానికి లేబర్ ఆఫీసర్స్‌తో పనులు చేయిస్తారా? లేదా? కనీస వేతనానికి సంబంధించి సభ ద్వారా బిల్ పెట్టాము. దానిని గవర్నర్‌కు పంపడం జరిగింది. ఈ విషయంలో మంత్రిగారు చొరవ తీసుకొని ఈ రంగాన్ని రక్షించాలని కోరుతున్నాను. ఈ రంగంలో ఉన్న వారికి ఐఎవై ఇండ్లు ఇవ్వవచ్చు కదా. ఈ రంగంలో ఉన్న వారికి కనీసం వృద్ధాప్య పెన్షన్లు ఇచ్చేట్లు చేయాలని ప్రభుత్వం ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ కె.సత్యనారాయణ గౌడ్: అధ్యక్షా, ఏ ప్రభుత్వాలు వచ్చినా బలహీన వర్గాల సంక్షేమం పేరు మీద ప్రభుత్వాలు వస్తాయి. బలహీన వర్గాల వారికి బడ్జెట్‌లో చూపిన విధంగా శ్రద్ధ కనిపించడం లేదు. అసంఘటితంగా ఉన్న కార్మికులకు ఎంత చేసినా తక్కువే. ప్రభుత్వోద్యోగులకు ఎన్నో భద్రతలున్నాయి. వారికి విహార యాత్రలకు వెళ్లే సౌకర్యం, టిఎ, డిఎ సౌకర్యం కల్పిస్తున్నాము. తాత్కాలికంగా వ్యవసాయ కార్మికులకు కరువు పెన్షన్ రు.200లు ఒక నెల ఇస్తున్నారు. వారికి శాశ్వత ప్రాతిపదికన పిల్లల చదువుల విషయంలో , పెన్షన్లు, విద్య అన్ని రంగాలలో వారిని ఆదుకోవాలని కోరుతున్నాను. దళితులకు, బలహీన వర్గాలకు ప్రత్యేకమైన స్కీమ్ ఉందా? అని అడుగుతున్నాను.

డా.కె.లక్ష్మణ్(ముషీరాబాద్): అధ్యక్షా, సామాజిక భద్రత దృష్ట్యా వ్యవసాయ కూలీలు, భవన నిర్మాణ కూలీలు, హమాలీలు, వడ్డెర కులాల వారు అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారు. వారికి భద్రత లేదని గుర్తించి కేంద్రం ప్రత్యేకంగా జీవిత భీమా సంస్థలు రెండు కలిసి కృషి సామాజిక సురక్ష యోజన అనే పథకాన్ని ప్రవేశపెట్టింది. మన రాష్ట్రంలో కనీసం ఒక జిల్లాలో ఈ పథకాన్ని అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం తన సమ్మతి తెలిపిన విషయం వాస్తవమేనా? అయితే దీనిని ఏ పేరు మీద ఏ జిల్లాలో అమలు చేస్తున్నారు? అసంఘటిత కార్మికులకు భద్రత కల్పిస్తామని చెప్పాలని కోరుతున్నాను. జూలై నెలలో మంత్రిగారు ఆంధ్ర ప్రదేశ్ అనార్గనైజ్డ్ వర్కర్స్ యాక్టు అనే దానిని సామాజిక భద్రత దృష్ట్యా ప్రవేశపెడతామని చెప్పడం జరిగింది. భవన నిర్మాణం కోసం, వ్యవసాయ కూలీల కోసం వడ్డెరల కోసం బోర్డులు అమలులోకి తెస్తున్నారా? వాటిని ఏ పేరు మీద అమలు చేస్తున్నారు. ఈ విషయమై మంత్రిగారు స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జె.రత్నాకర్ రావుఃఅధ్యక్షా, బలహీన వర్గాల వారికి ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ అయితే రు.500లు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. అదే ప్రభుత్వోద్యోగులకు అయితే ఇంక్రిమెంట్సు రూపంలో వారి పూర్తి కాలంలో లక్షల రూపాయలు లాభం పొందుతున్నారు. వ్యవసాయ కూలీలకు ఏ రకమైన కార్యక్రమం లేదు. ఓల్డే ఏజ్‌లో పెన్షన్ ఇచ్చే కార్యక్రమం లేదు. వడ్డెర కులస్తులు కంకర కొట్టి క్రష్ చేసిన దానిని అమ్ముకోవడానికి అవకాశం కల్పించాలి . ఆ విధ మైనటువంటి ఆలోచన ప్రభుత్వానికి ఏదైనా ఉందా?

SRI YOUNIS SULTAN: Hundreds of thousands of hamalis are working in railway platforms on daily wages. Health insurance should be made applicable to the hamalis because for aegis, they are working as hamalis in railway platforms and godowns. As such, they do not have any form of health security. I request the Government to extend the facility of health insurance to hamalis.

శ్రీ టి.జీవన్ రెడ్డిః అధ్యక్షా, అసంఘటిత కార్మికుల రక్షణ కొరకు ప్రభుత్వ పరంగా చేపడుతున్న చర్యలు ఏమి కనిపించడం లేదు. సంఘటిత కార్మికుల రక్షణ కొరకు ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కల్పించిన విధంగా వీరికి కూడా ఆ సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను. ప్రభుత్వోద్యోగులకు రిటైర్‌మెంట్ పరిగణించిన విధంగా అసంఘటిత కార్మికులకు కూడా వృద్ధాప్య పెన్షన్లు ఇవ్వాలని కోరుతున్నాను. వారు కనీసం ఇల్లు లేక నిరుపేదలుగా మిగిలిపోతున్నారు. వారందరికి వృద్ధాప్య పెన్షన్లు, గృహ వసతి సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను. ప్రమాదానికి గురై చనిపోయిన వ్యవసాయ కార్మికులకు ఆపద్బంధు పథకం సంపూర్ణంగా అందడం లేదు. ఈ స్కీములో జిల్లాకు వంద, రెండు వందల మందికి కేటాయించడం వల్ల అది అందరికి అమలు జరగడం లేదు. వ్యవసాయ కార్మికులు చేలలో పని చేసే వారు పాము కాటుకు గురి అయ్యే అవకాశం ఉంది. అటువంటి వారికి ప్రభుత్వ పరంగా గ్రూప్ ఇన్స్యూరెన్సు ద్వారా ఆపద్బంధు పథకాన్ని అమలు చేస్తున్నారు . అదే విధంగా అసంఘటిత వ్యవసాయ కార్మికులకు ప్రమాద భీమా కల్పించే అవకాశం ఉంటుందని కోరుతున్నాను. ఈ విషయాలన్నిటిపై కార్మిక మంత్రిగారు స్పెసిఫిక్‌గా జవాబు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ సుద్దాల దేవయ్యః అధ్యక్షా, వ్యవసాయ కార్మికులకు, భవన నిర్మాణ కార్మికులకు, వడ్డెరలకు పోర్టర్లకు ప్రత్యేకమైన చట్టం లేదని మనవి చేశాను. అసంఘటిత కార్మికుల కోసం ప్రత్యేక చట్టం తేవాలని ముసాయిదా తీర్మానం రెడీ అయింది. రాబోయే సమావేశాలలో దానిని ప్రవేశపెడతామని తెలియచేస్తున్నాను. ఈ విషయమై గౌరవ సభ్యులు మాట్లాడారు. వారంతా చెప్పిన సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఈ చట్టం తెచ్చే ముందు అన్ని పార్టీల నాయకులతో చర్చించిన తరువాతనే ఈ చట్టం తెస్తామని తెలియ చేస్తున్నాను.

ఉ.9.00

అదే విధంగా బీడీ కార్మికుల విషయం చెప్పారు. నిన్ననే అన్ని పార్టీల నాయకులతో సమావేశం పెట్టి, వారి ఆలోచనలు తీసుకున్నాము. అధికారులకు ఆదేశాలు ఇచ్చాము. కావలసిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః హామీ ఇచ్చింది ఎప్పుడు?

శ్రీ టి. జీవన్ రెడ్డిః మంత్రిగారు చాలా సునాయాసంగా చెప్పారు. అన్ని పార్టీలతో సంప్రదిస్తామన్నారు. ఇది ఈ రోజు సమస్య కాదు. పెద్దిరెడ్డిగారు మంత్రికాక ముందే వారి ఆధ్వర్యంలో వీరి విషయంలో ఒక కమిటీ పని చేసింది. అన్‌ఆర్గనైజ్డ్ సెక్టార్ కార్మికులకు ఏ విధంగా రక్షణ కల్పించాలని అనే విషయంపై స్పెసిఫిక్‌గా ప్రతిపాదనలు కూడా పంపడం జరిగింది. బీడీ కార్మికులకు

పి.ఎఫ్ సౌకర్యం ఉంది. అన్‌ఆర్గనైజ్డ్ సెక్టార్ వారికి లేదు. పి.ఎఫ్ సౌకర్యంతో పాటు, ఇ.ఎస్.ఐ సౌకర్యం, ప్రమాదాలలో చనిపోయిన వారికి జనరల్ ఇన్స్యూరెన్స్ స్కీము క్రింద గ్రూప్ ఇన్స్యూరెన్స్ చేయించి భీమా సౌకర్యం కల్పించాలి. గృహవసతి, వృద్ధాప్య ఫించను ఇవన్నీ సోషల్ సెక్యూరిటీ క్రింద ఇవ్వాలి. నిన్న కూడా సమావేశం పెట్టామన్నారు. రెయిజ్ చేసింది మేము. నిన్న సభలో మేము ఉన్నాము. మా దృష్టికి రాలేదు. స్పెసిఫిక్‌గా సజెషన్స్ ఇచ్చాము. మంత్రిగారు సమస్యలు తెలిసిన వారు కనుక కాలయాపన చెయ్యకుండా ఈ సభలోనే ఒక బిల్లును తీసుకురావాలని కోరుతున్నాము. ఇంకా వారం రోజులు టైం ఉంది. బిల్లు కూడా వారి వద్ద రెడీగా ఉంది.

శ్రీ సుద్దాల దేవయ్య: గౌరవ సభ్యులతో బీడీ కార్మికుల విషయంలో సమావేశం ఏర్పాటు చేశాము. దాని గురించి ఫ్లోర్ లీడర్స్‌కు పంపాము. నేను స్వయంగా రాశాను. వారు పంపిన సభ్యులు వచ్చారు. జీవన్ రెడ్డిగారికి స్పష్టం చేస్తున్నాను. వ్యవసాయ కార్మికులకు పెన్షన్ మంజూరు చెయ్యాలని అంటున్నారు. చట్టం లేకపోతే దానిని అమలు చెయ్యలేము. కనుక ప్రతి పక్ష నాయకులతో మాట్లాడిన తరువాతనే, వారి ఆలోచనలు తీసుకున్న తరువాతనే చట్టం తీసుకురావడం జరుగుతుంది.

శ్రీ టి. జీవన్ రెడ్డి: ఈ సమావేశాలలో బిల్లు తీసుకు రండి.

శ్రీ సుద్దాల దేవయ్య: ఇంక 10 రోజులే కాలవ్యవధి ఉంది. క్యాబినెట్ ఆమోదం పొందాలి. లా డిపార్ట్‌మెంట్‌కు పోవాలి. ఈ పది రోజులలో వీలు కాదు. వచ్చే సమావేశాలలో ప్రవేశపెట్టే ప్రయత్నం చేస్తాము.

(ఇంటరప్షన్స్)

డా. కె. లక్ష్మణ్: మేము అడిగింది ఒకటి, వారు చెప్పింది ఒకటి. సెంట్రల్ గవర్నమెంట్‌లో సామాజిక భద్రతా స్కీము ఉంది. దానిని ఇక్కడ అమలు చేస్తారా, లేదా? కేంద్ర ప్రభుత్వం దాదాపు సంవత్సరం క్రితమే కృషి, శ్రామిక సామాజిక సురక్షణ యోజన అనే పథకం ఉంది. సామాజిక భద్రత కోసం ఎల్.ఐ.సి వారితో కలసి పెట్టిన జాయింట్ ప్రోగ్రాం. దానిని ఇక్కడ అమలు చేస్తామని గతంలో చెప్పారు. ఎందుకు జాప్యం చేస్తున్నారు?

శ్రీ సుద్దాల దేవయ్య: తీసుకురాబోయే బిల్లులో అన్‌ఆర్గనైజ్డ్ కార్మికులకు కూడా ఉంటుంది. భవన నిర్మాణ కార్మికులతో పాటు అసంఘటిత కార్మికులకు కూడా ఉంటుంది. ముసాయిదా బిల్లు ఉంది. వెల్‌ఫేర్ బోర్డు నాలుగయిదు రాష్ట్రాలలో పర్యటించి వచ్చారు. వచ్చే సమావేశాలలో పెడతాము.

శ్రీ నోముల నర్సింహయ్య: మేడమ్,నేను ప్రొటెస్ట్ చేస్తున్నాను. ఇది అత్యంత ప్రాధాన్యత గల చట్టం. మంత్రిగారు కోట్లాది మంది అసంఘటిత కార్మికులకు గ్రూప్ ఇన్స్యూరెన్స్ ఇవ్వడానికి కూడా ఫెయిల్ అవుతున్నందున ప్రొటెస్ట్ తెలుపుతున్నాను.

## జంటనగరాలకు సింగూర్ జలాలు

ప్రశ్న నెం.236 (3811-ఆర్)

సర్వశ్రీ పి. కిష్టారెడ్డి(నారాయణ్‌ఖేడ్), ఎం. ఫరీదుద్దీన్(జహీరాబాద్), ఎ. విఠల్ రెడ్డి(రామాయంపేట), శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్)– గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) 5వ పైప్‌లైన్ ద్వారా జంట నగరాలకు సింగూరు ప్రాజెక్టు నుండి నీటిని తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్న మాట వాస్తవమేనా?
ఆ) అయితే మంజూరు చేసిన మొత్తం ఎంత?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ ఎస్. ఎండి. ఫరూక్)**

అ) లేదండీ
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. కిష్టారెడ్డిః మేడమ్, చాలా విచిత్రమైన విషయంగా మంత్రిగారి స్టేట్‌మెంట్ ఉంది. పత్రికలలో ఒక రకంగా ఉంది. అసెంబ్లీని తప్పుదోవ పట్టించే విధంగా ఆన్సర్ ఇస్తున్నారు. గత సంవత్సరం ఈ సభలోనే ముఖ్యమంత్రిగారు మా పార్టీ నాయకులు రాజశేఖర రెడ్డిగారు మరొక 25 మంది శాసన సభ్యులు సింగూరు ప్రాజెక్టుకు వెళ్లి వచ్చి, మనవి చేసినప్పుడు సభలో ప్రకటించారు. 5 వ పైప్ లైన్ ద్వారా జంట నగరాలకు నీరు ఇవ్వము అన్నారు. కానీ జంట నగరాలకు నీరు ఇవ్వాలని, రు. 3.50 కోట్లు మంజూరు చేసి అర మీటరు కట్ట పెంచడానికి పనులు చేస్తున్నారు. రు. 160 కోట్లు ఇచ్చి 5వ పైప్‌లైన్‌తో నీరు ఇవ్వడం జరుగుతుందని మంత్రిగారు ప్రకటన ఇచ్చారు. తమరికి గుర్తు ఉండే ఉంటుంది. మెదక్ జిల్లా ప్రాంత వాసులు త్యాగాలు చేసి హైదరాబాదుకు నీరు ఇచ్చేందుకు 40 వేల ఎకరాల భూమిని ఇచ్చారు. ఒక్క బొట్టు కూడా వారికి ఈ నాడు సాగు నీటికి వాటర్ దొరకని పరిస్థితి ఉంది. చేతకాని ప్రభుత్వం నాగార్జున సాగర్ నుంచి .....

( అధికార పార్టీ నుండి అంతరాయం)

మేడమ్ స్పీకర్ః ప్రశ్న అడగడానికి ఇస్తే స్పీచ్ ఇస్తే ఎట్లా? ప్రశ్న అడగండి. ఇబ్బంది ఉండదు.

శ్రీ పి. కిష్టారెడ్డిః నేను మాట్లాడిన తరువాత చెప్పమనండి. మాకేం ఇబ్బంది లేదు. 1980లో జి.వొ ఇచ్చారు. మెదక్‌లో 40 వేల ఎకరాలకు సాగు నీరు ఇస్తామన్నారు. 12 సంవత్సరాలయింది. ఒక్క కుంట భూమికి కూడా సాగు నీరు ఇవ్వలేదు.

మేడమ్ స్పీకర్ః ప్రశ్న అడగకుంటే స్పీచ్ ఇస్తే ఎట్లా?

శ్రీ పి. కిష్టారెడ్డిః ఇది మెదక్ జిల్లా సమస్య. ఇంత వరకూ 69 వేల ఎకరాలు ముంపుకు గురి అయినాయి. ఇంత వరకూ దానికి కాంపెన్‌సేషన్ రు. 70 కోట్లు ఇవ్వలేదు. ఎంతో మంది రైతులు తమ భూములు ముంపుకు గురి కాగా, ఆడ పిల్లల పెళ్లిళ్లు కూడా చెయ్యలేని పరిస్థితిలో ఉన్నారు. పట్టణాలకు వచ్చి బతకవలసిన పరిస్థితి వచ్చింది. హైదరాబాదు వారు సొమ్మొకడిది, సోకు ఒకడిది అన్నట్లున్నారు. హైదరాబాదు వారు మంచి నీరు తాగుతూ ఉంటే మెదక్ జిల్లా వారికి కంటనీరు కూడా మిగలని పరిస్థితి ఉంది. అసెంబ్లీలో చెప్పారు. 5 వ పైప్ లైన్ ద్వారా తీసుకోవడం లేదని అన్నారు. కానీ ఈ రోజుకీ పనులు జరుగుతున్నాయి.

శ్రీ ఎ. విఠల్ రెడ్డిః ఇప్పుడు మంత్రిగారు సమాధానం ఇచ్చారు. సభను తప్పుదోవ పట్టించే విధంగా ఉంది. ఇంతకు ముందు కిష్టారెడ్డిగారు చెప్పారు. సింగూరు జలాల గురించి ఉద్యమాలు చేస్తే గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో హామీ ఇచ్చారు. 5వ పైప్ లైన్ ద్వారా ఇవ్వడం లేదన్నారు. ఇప్పుడు 5వ పైప్ లైన్‌కు పనులు జరుగుతున్నాయి. ఘనపూర్‌ఆనకట్ట క్రింద రెండవ పంటకు నీరు ఇస్తామని అసెంబ్లీలో ఖచ్చితంగా హామీ ఇచ్చినా రైతులు పంట వేసుకున్న తరువాత నీరు విడుదల చెయ్యడం లేదు. ఎప్పుడు నీరు కావాలన్నా, రైతులు ఉద్యమం చేస్తే తప్ప ఇవ్వడం లేదు. ఖచ్చితంగా ఆదేశాలిస్తే ఘనపూర్ ఆనకట్టకు నీరు ఇచ్చే అవకాశం ఉంటుంది.

మేడమ్ స్పీకర్ః మీరు ఇరిగేషన్ మంత్రిగారిని అడుగుతున్నారా, మునిసిపల్ మంత్రిగారిని అడుగుతున్నారా?

శ్రీ కె. చంద్రశేఖర రావుః మేడమ్, దీనిలో ముఖ్యమంత్రిగారు ఇంటర్‌విన్ అయి చెబితే మంచిది. సింగూరు జలాల సంగతి అందరికీ తెలుసు. మెదక్ జిల్లా ప్రజల హక్కు.. జంట నగరాలకు కృష్ణా జలాలు రానందు వల్ల కంపల్సరీగా వాడుతున్నారు. ముఖ్యమంత్రిగారు మా జిల్లాలో రెవ్యూ మీటింగ్‌లో స్పష్టంగా చెప్పారు. కృష్ణాజలాలు, వేరేవి కానీ జంట నగరాలకు వస్తే, ఫ్రీ అవుతుందని ముఖ్యమంత్రిగారు చాలా సంవత్సరాల క్రితమే రెవ్యూ మీటింగ్‌లో చెప్పారు. అప్పుడు మెదక్ జిల్లాకు వాడుకోవచ్చు అనేది అందరూ ఆలోచిస్తున్నాము. ముఖ్యమంత్రిగారు ఇంటర్‌విన్ కావాలి. సింగూరు జలాలు నిజాం సాగర్‌కు కానీ ఘనపూర్ ఆనకట్టకు కానీ సప్లిమెంట్‌గా వదులుతారు. 2 టి.ఎం.సి నిజాంసాగర్‌కు ఇస్తారు. కానీ ఈ సంవత్సరం నిజాంసాగర్‌కు వదలడం లేదు. ఘనపూర్ వరకే వదులుతున్నారు. అంతకు ముందు ఇరిగేషన్ మంత్రిగారు చెప్పారు. నా హంబుల్ రిక్వెస్ట్ ఏమంటే, ఈ ఘనపూర్ అనకట్టకు, నిజాంసాగర్‌కు మధ్య గల గ్రామాలకు – మంజీరా నది ఒడ్డున రెండు వైపులా ఉన్నాయి, శాసన సభ్యులు ఆంజనేయులు గారి నియోజక వర్గంలో నాగిరెడ్డి పేట మండలం, పాపన్న పేట మండలం మెదక్ జిల్లాలో ఉంటుంది, సింగూరులో సఫిషియెంట్ వాటర్ ఉంది. మొన్న ఏడు పాయల జాతర పేరుతో కొంత వరకూ వదిలారు కానీ నదిలో నీరు అనుకున్నంత రాలేదు. త్రాగడానికి నీటి కోసం 35,40 గ్రామాల ప్రజలు సఫర్ అవుతున్నారు.

ఉ.9.10

ఒక క్వార్టర్ టి.ఎం.సి. వాటర్‌ను గవర్నమెంట్ దయతలచి వదిలితే , ఆ 35, 40 గ్రామాలకు బ్రహ్మాండంగా మంచి నీటి వసతి ఏర్పడే అవకాశం ఉంది కాబట్టి స్పెషల్ కన్సిడరేషన్‌గా ముఖ్యమంత్రిగారు ఇంటర్‌వీన్ అయి సమాధానం చెప్పితే, అక్కడి ప్రజలంతా హర్షిస్తారు. ఇందాక కిష్టారెడ్డిగారు చెప్పినట్లుగా ఎప్పుడో 1985లో జి.ఓ.నంబరు 455 ఇష్యూ చేశారు కాని వాటర్ రాలేదు. As a special consideration, through you, I would request the Hon'ble Chief Minister to intervene and release quarter tmc of water to save 35-40 villages.

డా.కె.లక్ష్మణ్ :– హైదరాబాద్ జంటనగరాల్లో ఉన్న మంచినీటి ఎద్దడి సమస్య అందరికీ తెలిసిన విషయమే. ఈ సమస్య గురించి ఎప్పుడు ప్రస్థావించినా దానికి రాజకీయ రంగు పులమడానికే అందరూ ప్రయత్నం చేస్తూ ఉంటారు. 150 కోట్ల రూ.ల వ్యయంతో అదనంగా 14 ఎం.జి.డి.ల నీటిని హైదరాబాద్ నగరానికి సమకూర్చడానికి ఇప్పడు ఉన్నటువంటి పైప్‌లైన్లకు మరమ్మతులు చేసి తీసుకొనివస్తారా? కొత్త పైప్ లైన్ ద్వారా 14 ఎం .జి.డి.ల నీటిని తీసుకొని రావాలనుకొన్నా, ఇప్పుడు కేవలం 8 ఎం .జి.డి.ల కంటే ఎక్కువ రావడం లేదు. దాని వల్ల ఈరోజున సిటీలో నీటి సమస్య చాల జటిలంగా ఉంది. కాబట్టి , 14 ఎం .జి.డి.ల నీటిని సరఫరా చేసేందుకు ప్రభుత్వం చొరవ చూపిస్తే బాగుంటుంది.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు సమాధానంలో 5వ పైప్‌లైన్ ద్వారా వాటర్ తీసుకొనిరావడం లేదు అని అన్నారు. కాని అక్కడ మరమ్మతుల పేరు మీద కెపాసిటీ పెంచేసి, వాటర్‌ను డ్రా చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అక్కడ మేమంతా ధర్నా చేయడం జరిగింది. ఇప్పుడు సింగూరులో నీరు సమృద్ధిగా లేకపోవడం వల్ల సత్యసాయి ప్రాజెక్టు ,ఫ్లోరైడ్ యాఫెక్టెడ్ ప్రాజెక్టులు కుంటుపడి, వాటర్ సప్లయ్ కావడం లేదు. ఫ్లోరైడ్ యాఫెక్టెడ్ గ్రామాలకు నీటిని సప్లయ్ చేయకుండా హైదరాబాద్‌కు ఎక్కువుగా వాటర్ డ్రా చేస్తున్నారు. హైదరాబాద్‌కు నీటిని సప్లయ్ చేయవద్దని మేము ఏమి అనడం లేదు. కాని ముందు మెదక్ జిల్లాలో ఉన్న ప్రాజెక్టులు పూర్తిగా నీటితో నిండాక, ఎక్స్‌ట్రా వాటర్‌ను మీరు డ్రా చేసుకొంటే మెదక్ జిల్లా వాసులకు ఇబ్బంది ఉండదు. అటువంటి ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి . నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- మేడమ్ స్పీకర్, ఇది చాల దురదృష్టకరమైన విషయంగా నేను భావిస్తున్నాను. హైదరాబాద్‌కు డ్రికింగ్ వాటర్ విషయం ప్రస్థావనకు వచ్చిన ప్రతిసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు చెప్పడం జరుగుతున్నది160 కోట్ల రూ.ల వ్యయంతో సింగూరు నుండి 14 ఎంజిడిల నీటిని తీసుకొనివస్తామని. హైదరాబాద్ సిటీ ప్రజలు ఇతరుల దయాదాక్షిణ్యాల మీద బ్రతికేటట్లుగా కనపడుతున్నది. మాకు ఎవరి దయాదాక్షిణ్యాలు అవసరం లేదు. నేను తమరి ద్వారా కోరేది హైదరాబాద్ సిటీకి కృష్ణా నది జలాలను మూడు సంవత్సరాల్లో తీసుకొని వస్తామని మొన్నటి మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల సందర్భంగా మేయర్‌గా నన్ను ఓడించడానికి శతవిధాల ప్రయత్నం చేశారు. .......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ఐ యామ్ నాట్ డీవియేటింగ్. ప్రస్తుతం సరఫరా చేస్తున్న 8 ఎం జిడి ల నీరు అంతా హైదరాబాద్ సరౌండింగ్ ఏరియాలకే సరఫరా అవుతున్నది, డైరక్టుగా హైదరాబాద్‌కు రావడం లేదు. నేను తమరి ద్వారా కోరేది రెండు రోజుల క్రితమే ఇదే శాసనసభలోని మీటింగ్ హాల్‌లో సమావేశం జరిగినపుడు సింగాపూర్--లింగంపల్లి రీ-మోడలింగ్ కి ఆల్‌రెడీ డబ్బులు కేటాయించడం జరిగిందని చెప్పడం జరిగింది. ఈ రీ-మోడలింగ్ పనుల్లో సింగాపూర్-లింగంపల్లి నుండి వచ్చే పైపులైన్‌ను డైవర్ట్ చేసి నీటిని తీసుకొని వస్తున్నారు. దయచేసి మమ్మల్ని ఎవర్ని ఇతరుల దయా దాక్షిణ్యాల మీద బ్రతికేటట్లు చేయకండి. మా నీళ్లే మీరందరూ త్రాగుతున్నారు. హైదరాబాద్ సిటీ యొక్క నీటి ఎద్దడి గురించి మీకు తెలియంది కాదు. కాబట్టి అతి త్వరలోనే కృ ష్ణానదీ జలాల్ని హైదరాబాద్ సిటీకి తీసుకొని రమ్మనమని కోరుతున్నాను.

శ్రీ జి. సాయన్న (సికింద్రాబాద్-కంటోన్మెంట్):- హైదరాబాద్ సిటీకి మంజీరా నీటిని సరఫరా చేసే విషయంలో ప్రతిసారీ రాజకీయం చేయడం మంచి పద్ధతి కాదు. డిసెంబరు నెలలోనే 8 ఎం .జి.డి.ల నీటిని సిటీకి ఇవ్వడం జరిగింది. ఏప్రెల్ ఫస్ట్ వీక్ నుండి అదనంగా 4 ఎంజిడిల నీటిని ఇవ్వడం జరుగుతుందని వాటర్ వర్క్స్ ఎం.డి.గారు, మినిస్టర్‌గారు ఎం .ఎల్.ఏ.ల సమావేశంలో హామీ ఇవ్వడం జరిగింది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేయని విధంగా ఈ రోజున టి.డి.పి. గవర్నమెంట్ అదనంగా సిటీకి 4 ఎంజిడిల వాటర్‌ను తీసుకొని వస్తున్నందుకు అభినందించవలసింది పోయి, రాజకీయం చేయడం భావ్యం కాదు.

جناب سید سجاد - شہر حیدرآباد کو پینے کے پانی لانے کیلئے 20 سال سے اعلانات کرتے ہوئے آرہے ہیں - حیدرآباد کے عوام کو پینے کا پانی نہیں مل رہا ہے میں حکومت کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ بلدیہ کے الیکشن کے وقت بڑے ہی زوروں سے وعدہ کئے تھے کہ پانی شہر حیدرآباد کو لایا جائیگا - وزیر بلدیہ مسٹر فاروق صاحب نے شہر حیدرآباد سے تعلق رکھنے والے ایم ایل ایز کی ایک میٹنگ طلب کی تھی اس میٹنگ میں بھی ہمیں کوئی خاطر خواہ اور اطمینان بخش جواب نہیں مل سکا - خود میرے حلقہ آٹونگر اور دوسرے مقامات پر اس طریقہ سے اولڈ سٹی کے کئی محلوں کے اندر پانی نہیں آرہا ہے - لوگ پانی کیلئے ترس رہے ہیں -

శ్రీ ఎన్. ఎండి. ఫరూక్ :- అధ్యక్షా, గౌ.సభ్యులు కిష్టారెడ్డిగారు, విఠల్‌రెడ్డిగారు .....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఇక్కడ రెండు, మూడు మీటింగులు పెట్టుకుని చెప్పడం జరిగింది. అపోజిషన్ పార్టీస్ లీడర్స్‌తో మాట్లాడి ఒక నిర్ణయం తీసుకొని చేశాం . పాపం నాగేందర్ చాల బాధ పడిపోతున్నాడు ఓడిపోయినందుకు . ఓడిపోయిన షాక్ నుండి ఇంకా రికవర్ కాలేదనుకొంటా . పాపం లేనిపోని ఆశలు పెట్టుకున్నాడు. రెండవ ప్లేస్‌లో అయినా వస్తాడనుకొంటే, మూడవ ప్లేస్‌లోకి వెళ్లిపోయాడు........

శ్రీ డి . నాగేందర్ :- సార్, మీరు ఇన్ని అవకతవకలు చేస్తారని తెలియదు. మీరు అధికార దుర్వినియోగం చేస్తారని నాకు తెలియదు. లేకపోతే తప్పకుండా గెలిచేవాడిని.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- ఆనాడు నువ్వు ఎం .ఎల్.ఏ. గా కూడ గెలిచేవాడివి కాదు. ఆ రోజున వీక్ క్యాండిడేట్‌ను నిలబెట్టడం వల్ల గెలిచావు. లేకపోతే నువ్వు ఈనాడు ఈ అసెంబ్లీకి కూడ వచ్చేవాడివి కాదు. .....

శ్రీ డి. నాగేందర్ :- మేము కూడ 50 మంది వీక్ క్యాండిడేట్స్‌ను నిలబెట్టడం వల్ల నువ్వు ముఖ్యమంత్రివి అయ్యావు...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- నాగేందర్, నేను ఒక్క తప్పు చేస్తే, మీ నాయకుడు 50 తప్పులు చేశాడన్నమాట. చాల సంతోషం .

అధ్యక్షా, సింగూరు నుండి కాని ఇతరత్రా కాని హైదరాబాద్‌కు 6.96 టి.ఎం.సి.ల వాటర్ అలొకేషన్ ఉంది. అందులో మనం 6.16 టి.ఎం .సి.ల నీటిని వాడుకుంటున్నాం . బ్యాలన్స్ 14 ఎంజిడిల వాటర్ ఏదయితే ఉందో దానిని తీసుకొని రావడానికి ఒక కార్యక్రమం తీసుకున్నాం . ఆ విధంగా తీసుకొని రావడానికి గాను 150 కోట్ల రూ.లు ఖర్చుపెడుతున్నాం . అయితే అయిదవ పైప్‌లైన్ ఎక్కడా వేయడం లేదు. ఒక పైప్‌లైన్‌ను మాత్రమే రీప్లేస్ చేస్తున్నాం . అనేక సోర్సెస్ ద్వారా ఇప్పటికే హైదరాబాద్‌కు 115 ఎం జిడి ల వాటర్ వస్తున్నది. ఫేజ్ 1 క్రింద 15, ఫేజ్ 2 క్రింద 30, ఫేజ్ 3 క్రింద 30, ఫేజ్ 4 క్రింద 30 ఎంజిడిల వాటర్ సరఫరా అవుతున్నది. ఉస్మాన్‌సాగర్‌లో 25, హిమాయత్‌సాగర్‌లో 15 ఎంజిడిల వాటర్ ఉంది. ఇంతకు ముందు కొంత మంది చెప్పారు. అక్కడ కూడ డ్రికింగ్ వాటర్ సమస్య ఉందన్నారు. అందుకనే జహీరాబాద్‌కు కూడ నీళ్లు ఇవ్వడానికి ఒప్పుకున్నాం . ఇప్పుడు మిత్రులు చెప్పినట్లుగా ఆ ప్రాంతంలో డ్రికింగ్ వాటర్ సమస్య ఉంటే నేను ఎగ్జామిన్ చేయిస్తాను. ఆ సమస్యను ఏ విధంగా పరిష్కరించాలో ఆ విధంగా ఆలోచిస్తామని తెలియచేసుకొంటున్నాను. అయితే ఇది ఇమ్మీడియేట్‌గా అయ్యేది కాదు. అక్కడ వాటర్ ఎంత ఉంది, నిధులెన్ని కావాలి మొదలైన అంశాలన్ని ఆలోచించవలసి ఉంది. ఆ ప్రాంతంలో త్రాగునీటి సమస్య తీర్చేందుకు సింగూరు నుండి నీటిని అందించే విషయంలో పాజిటివ్‌గా కన్సిడర్ చేసి కొన్ని చర్యలు తీసుకొంటాం . అదే విధంగా హైదరాబాద్‌కు కృష్ణా జలాల్ని తీసుకొని వచ్చేందుకు గాను టెండర్లు పిలిచాం. తొందరల్లోనే వాటిని ఫైనలైజ్ చేసి వర్క్ స్టార్ట్ చేయబోతున్నాం . ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌గా పెట్టుకొని చేస్తున్నాం . కాబట్టి ఇందులో ఎవరికీ అపోహలు ఉండవలసిన అవసరం లేదు. సభ్యులు చెప్పినట్లుగా సింగూరు నుండి హైదరాబాద్‌కు ఎక్సెస్ వాటర్‌ను తేవడం లేదని మరొక్కసారి మీకు తెలియచేస్తున్నాను.
ఉ.9.20

శ్రీ కె. చంద్రశేఖర్ రావు :- అధ్యక్షా, నేను అధికారులతో కూడా మాట్లాడాను. సింగూరు నుండి కొంత వాటర్‌ను రిలీజ్ చేయవచ్చు . అందులో డౌటే లేదు. మీరు ఒక కమిటీని వేస్తే ప్రజలు సంతోషపడతారు. సింగూరులో నీటి లభ్యత ఉంది. మీరు ఒక డెసిషన్ తీసుకొంటే, ఆ 35,40 గ్రామాలకు త్రాగునీరు,సాగునీరుగా రెండింటికి ఉపయోగపడుతుంది. As a special consideration, I once again appeal to the Government to kindly release quarter tmc of water. మినిస్టర్‌గారు కూడ పాజిటివ్‌గానే చెప్పారు. కొద్దిపాటి వాటర్‌ను రిలీజ్ చేస్తే సమస్య పరిష్కారమతుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- నేను తప్పకుండా ఎగ్జామిన్ చేయిస్తాను. అధికార్లను పిలిచి, మాట్లాడి పాజిటివ్‌గా డెసిషన్ తీసుకొంటాను.

శ్రీ పి. కిష్టారెడ్డి :- ముఖ్యమంత్రిగారు చాల పెద్ద మనస్సుతో డెసిషన్ తీసుకొంటామన్నారు. ఇదివరకే వ్యవసాయానికి రెండు టి.ఎం.సి.ల నీటిని ఇస్తున్నట్లుగా జి.ఓ. కూడ జారీ చేశారు. కాబట్టి ఆ నీటిని కూడ ఇవ్వబోతున్నారా, లేదా? అది ఇచ్చినట్లయితే 40 వేల ఎకరాలకు సాగునీరు లభిస్తుంది. అదే విధంగా ముంపుకు గురైన 69 గ్రామాల ప్రజలకు పునరావాసం ఎప్పటిలోగా కల్పిస్తారు? సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వచ్చిన వాటికి ఎప్పటిలోగా డబ్బులు ఇస్తారో కూడ తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, సింగూరు ప్రాజెక్టు ల్యాండ్ అక్విజిషన్‌కి సంబంధించి, రిలీఫ్ అండ్ రిహ్యాబిలిటేషన్ సంబంధించి మొన్న కూడ ప్రశ్న వచ్చింది. శాసనసభ సమావేశాలు ముగిసే లోపల ఒక సమావేశం పెట్టడం జరుగుతుంది. నిన్న సురేష్‌రెడ్డిగారు కూడ అడిగినపుడు చెప్పాను. వీలైతే 27 లేదా 28 తేదీల్లో ఒక మీటింగ్ ఏర్పాటు చేస్తాను. అదే విధంగా విఠల్‌రెడ్డిగారు మాట్లాడుతూ, ఘనాపూర్ ఆయకట్టుకు నీటిని ఇవ్వమని కోరారు. ఇంతకు ముందే ప్రశ్న వచ్చినపుడు చెప్పాను. ఘనాపూర్ క్రింద ఉన్న ఆయకట్టుకు నీళ్లు ఇచ్చి, పంటల్ని కాపాడతాం .

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, హైదరాబాద్ సిటీకి కృష్ణా జలాల్ని తీసుకొని వచ్చేందుకు టెండర్లు పిలిచామన్నారు. ఆ ప్రాసెస్ ఫాస్ట్‌గా జరగడం లేదు. కాబట్టి ఈ విషయంలో మీరు మళ్లీ ఎం.ఎల్.ఏ.లను పిలిచి ఒకసారి మాట్లాడితే బాగుంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- ఇంద్రసేనారెడ్డిగారూ టెండర్లు పిలిచాం . టెండర్లు దాఖలయ్యాయి. అయితే పనుల్ని బి.ఓ.టి. క్రింద తీసుకోవాలా లేక వేరే దాంట్లో తీసుకోవాలా, డబ్బులు ఎట్లా ఖర్చు పెట్టాలి మొదలైన విషయాల గురించి ఆలోచిస్తున్నాం . తొందరలోనే డెసిషన్ తీసుకొంటాం .

MADAM SPEAKER: Short Notice Question No.236 A (4548-W) is postponed at the request of the Member.

## వెంకటగిరి పట్టణంలోని పోలిశెట్టి గుంటను సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుగా మార్చుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .236-బి (4546 -ఎల్)

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి(వెంకటగిరి), శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల)- గౌ. పంచాయితీరాజ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా?

అ)త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి నెల్లూరు జిల్లా వెంకటగిరి పట్టణం వద్ద గల ''పోలిశెట్టి గుంట '' ను ''సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ''గా మార్పు చేయడానికి ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదనలు ఉన్నాయా?
ఆ) అయితే , దానిని ఎప్పటిలోగా పూర్తి చేయడం జరుగుతుంది.?

**పంచాయితీరాజ్ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాసులరెడ్డి):-**

అ) లేదండీ.
ఆ)ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి:- అధ్యక్షా, నెల్లూరు జిల్లా వెంకటగిరి పట్టణ జనాభా 60 వేలు . ఇది మండల కేంద్రం . ఈ మండల పరిధిలో గల గ్రామాల నుండి ప్రతి నిత్యం ఎంతో మంది ఏదో ఒక పని మీద ఈ మండల కేంద్రానికి వస్తూ ఉంటారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న రక్షిత మంచి నీటి పథకాలు, బోర్లు కానివ్వండి , బావులు కానివ్వండి త్రాగునీరు సమృద్ధిగా లభించడం లేదు. వేసవిలో త్రాగునీటి సమస్య చాల తీవ్రంగా ఉంటున్నది. దానికి కారణం భూగర్భ జలాలు అడుగంటిపోవడమే. కాబట్టి దీనికి శాశ్వత ఏర్పాటు చాల అవసరం . వెంకటగిరి పట్టణంలో పోలిశెట్టి గుంట అనే మంచి నీటి గుంట ఉన్నది. దాని విస్తీర్ణం 15.65 ఎకరాలు. అది సర్వే నంబరు 266 లో ఉంది. ప్రస్తుతం ఈ గుంటే త్రాగునీటికి ఆధారంగా ఉన్నది. వెలుగొండ నుండి ప్రవహించే వర్షపు నీరు ఈ గుంటలో నిలువ ఉంటుంది. ఈ గుంటలో నీరు నిలువ ఉండటం వల్ల బావులు, చెరువులు ఇంకిపోకుండా ఉండేవి. కాలక్రమేణ ఈ గుంటకు ప్రక్కన ఉన్న కణుజులు, తూములు పూడికతో నిండిపోయాయి. తక్కువ ఖర్చుతో ఈ గుంటను పునర్నిర్మాణం చేసి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుగా అభివృద్ధి చేస్తే వెంకటగిరి ప్రజల దాహార్తి తీరుతుంది. ఆ విధంగా చేసినట్లయితే, ఈ గుంటలో నీటిని పట్టణంలోని రక్షిత మంచి నీటి ట్యాంకులకు అందించడం ద్వారా త్రాగు నీటి సమస్యను పూర్తిగా పరిష్కరించవచ్చునని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. నిన్ననే ముఖ్యమంత్రిగారు వరల్డ్ వాటర్ డే సందర్భంగా నీరు--మీరు క్రింద అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని చెప్పడం రిగింది. అయితే ఇప్పుడు నేను అడిగిన ప్రశ్నకు మంత్రిగారు సమాధానం చెపుతూ లేదు,ఈ ప్రశ్న ఉత్పన్నం కాదూ అని చెప్పారు. దీనిని బట్టి చూస్తే, ఆచరణలో ఈ ప్రభుత్వం ముందుకు రాలేకపోతున్నదని స్పష్టంగా అనిపిస్తున్నది. దీనిని పరిశీలించి తగు చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాసులరెడ్డి :- అధ్యక్షా, గౌ.సభ్యురాలు, త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి నెల్లూరు జిల్లా వెంకటగిరి పట్టణం వద్ద గల పోలిశెట్టి గుంటను సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్గా మార్పు చేయడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైన ఉందా అని అడిగితే , ప్రస్తుతం ఉన్న పరిస్థితి ఏదయితే ఉందో అది చెప్పాను. వెంకటగిరి పట్టణంలో 118 హ్యాండ్ పంప్స్, 5 పి.డబ్ల్యూ. స్కీమ్స్ ఉన్నాయి. అదే కాకుండా పట్టణంలో నిరంతరాయంగా మంచినీటిని అందించడానికి ఉపయోగించే మోటార్లు పనిచేయడానికి గాను 24 గంటలూ విద్యుత్ సరఫరా కూడ ఉంది. ప్రస్తుతానికి పట్టణానికి మంచినీరు లభించడంలో ఎటువంటి ఇబ్బంది లేదు. గౌ.సభ్యురాలు పట్టణ నడిబొడ్డులో ఉన్న పోలిశెట్టి గుంటను పునర్నిర్మాణం చేసి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్గా మార్పు

చేయమన్నారు. అక్కడ ఉన్న వాతావరణ పరిస్థితులను బట్టి, వెంకటగిరి పట్టణానికి వాటర్ స్కేర్‌సిటీ ఉన్నట్లయితే, తరువాత అక్కడి భూగర్భ జలాలు తగ్గిపోతున్నట్లయితే తప్పకుండా ఆ గుంట పునర్నిర్మాణానికి కావలసిన ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి :- బోర్లు, బావులు ఎక్కువుగా ఉన్న మాట వాస్తవమే. కాని నీటి సమస్య చాల తీవ్రంగా ఉంది. అందువల్ల తక్కువ ఖర్చుతో దీనిని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌గా మార్చినట్లయితే చాల ఉపయోగం ఉంటుందని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. 24 గంటలూ కరెంట్ సప్లయ్ ఉందని, నీళ్లు వస్తున్నాయని చెప్పడం చాల వరకు తప్పు . మీకు ఏదో నోట్ వస్తుంది, దానిని బట్టి మీరు జవాబు చెప్పకండి. నేను వాస్తవాల్ని చెపుతున్నాను. వాస్తవాల్ని గ్రహించి, కాస్త సహాయం చేయమంటున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాసులరెడ్డి :-అధ్యక్షా, ఆ గుంట చుట్టు ప్రక్కల ప్రాంతాల్లోని భూగర్భ జలాలు అడగంటిపోతున్నట్లయితే, సాయిల్ టెస్ట్ చేయించి, దానిని పర్క్యులేషన్ ట్యాంక్‌గా మార్చడానికి తగు చర్యలు తీసుకొంటాం .

శ్రీ బి. దుర్గాప్రసాదరావు(గూడూరు):- అధ్యక్షా, వెంకటగిరి పట్టణంలో మంచి నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. ఆ గుంట పూడిపోయి, కలుషిత నీటితో నిండిపోయే పరిస్థితి ఉంది. నీరు--మీరు కార్యక్రమం క్రింద చేపడతామని మంత్రిగారు చెపితే, దానిని గ్రామ పంచాయితీ వాళ్లు కాని ఇతర శాఖల వారు కాని టేకప్ చేస్తారు .

శ్రీ పోచారం శ్రీనివాసులరెడ్డి :- ఊట చెరువుగా మార్చడానికి సాయిల్ ఫిట్ అయితే , తప్పకుండా దానిని ఊట చెరువుగా మారుస్తాం .

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి(తాడిపత్రి) :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారేమో రాష్ట్రమంతా ఇంకుడు గుంతలు త్రవ్విస్తామని చెపుతారు. కాని వెంకటగిరిలో సహజంగా ఉన్న గుంటను కాపాడేందుకు గాను దానిని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌గా మార్చమని గౌ.సభ్యురాలు కోరుతుంటే సాయిల్ టెస్ట్ చేయిస్తామని చెప్పడం ఏమిటో నాకు అయితే అర్థం కావడం లేదు.

శ్రీ పోచారం శ్రీనివాసులరెడ్డి :- నీరు--మీరు క్రింద తీసుకోవడానికి మాకేమి అభ్యంతరం లేదు. నీరు-మీరు కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున ఉద్యమంగా చేపట్టడంలోని రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చేందుకే ఈ యజ్ఞాన్ని చేపట్టడం జరిగింది. గౌ.సభ్యురాలు చెప్పిన గుంట యొక్క సాయిల్ బి.సి. సాయిల్ అయితే నీరు పర్క్యులేట్ కాదు. కాబట్టి సాయిల్‌ను టెస్ట్ చేయవలసి ఉంటుందని చెప్పాను.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి :- ఇంకుడు గుంతల్లోని నీరు పర్క్యులేట్ అయి అన్నీ పనిచేస్తున్నాయి......

శ్రీ పోచారం శ్రీనివాసులరెడ్డి :- అధ్యక్షా, దానిని పర్క్యులేషన్ ట్యాంకుగా మార్చడానికి నూటికి నూరు శాతం అవకాశం ఉంటే తప్పకుండా మారుస్తాం .

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి :- పట్టణంలో మంచి నీటి సమస్య తీవ్రంగా ఉంది. ఈ గుంటకు ఉన్న తూములు, కణుజులు పూడుకొనిపోయి ఉపయోగంలో లేదు. దానిని అతి తక్కువ ఖర్చుతో అభివృద్ధి చేస్తే, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌గా

ఉపయోగపడుతుంది అనే ఉద్దేశ్యంతో మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. నీరు--మీరు క్రింద తీసుకొంటే, త్వరగా అయిపోతుంది. పూడిక తీసి, రిపేర్ చేయడానికి ఎక్స్ట్రా ఖర్చు ఏమీ కాదు.

శ్రీ పోచారం శ్రీనివాసులరెడ్డి :- గౌరవ సభ్యురాలు చెప్పినట్లుగా, ఆ పూడిక, అక్కడ ఉన్న చెట్లు చెత్తా చెదారం తీయడాన్ని నీరు-మీరు కార్యక్రమం క్రింద చేపడతాం .

ఉ.9-30

## జీరో అవర్

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి:- అధ్యక్షా, మెడికల్ అండ్ హెల్త్ మినిస్టర్గారికి సంబంధించినది. రాష్ట్రంలో లెప్రసీ, ఆయుర్వేదిక్, యునానీ, హోమియోపతి సెంటర్స్ గ్రామీణప్రాంతాలలో మంజూరు చేయడం జరిగింది. కానీ అవన్నీ ప్రజలకుకానీ, ప్రజా ప్రతినిదులకు కానీ తెలియకుండా ప్రస్తుతం పట్టణ ప్రాంతాలకు షిఫ్ట్ అవుతూ వున్నాయి. ఉదాహరణకు ఆంధ్ర రాష్ట్రంలో గతంలో కుష్ఠ నివారణ కోసం ప్రైవేట్ సంస్థలతోబాటు మన ప్రభుత్వం కూడా ఎంతగానో కృషి చేసింది. అందులో భాగంగా కుష్ఠ వ్యాధి ఎక్కువగా ప్రబలే ప్రాంతాలను గుర్తించి అక్కడ లెప్రసీ సెంటర్స్ను పెట్టడం జరిగింది. మన రాష్ట్రంలో కుష్ఠ వ్యాధి ఇంకా పూర్తిగా నివారణ కాలేదు. నిధులు లేకనో, మరి ఎందువల్లనో ఈ కేంద్రాలు ప్రస్తుతం పని చేయడం లేదు. ఈ భయంకర వ్యాధికి గురైన ఎంతో మంది ఇప్పుడుకూడా వెంకటగిరి ప్రాంతంలో వున్నారంటే చెప్పుకోడానికి నాకు ఎంతో బాధగా వున్నది. వీరు ఎంతో దూరం బస్సులో కానీ, మరే విధంగా కానీ ప్రయాణం చేయడం కష్టం. టౌన్లో సెంటర్స్ తీసి వేసి జిల్లా హెడ్ క్వార్టర్స్లో పెట్టారు. మాకు వెంకటగిరి నుంచి చిత్తూరు పోవాలంటే వంద కిలోమీటర్లు, నెల్లూరు పోవాలంటే 90 కిలోమీటర్లు పోవాలి. అందువలన వాళ్ల రోగాలను నయం చేసుకోకుండా ఇళ్లలోనే కూర్చొంటున్నారు. వాళ్లకు భవిష్యత్తులో ఒక ఉద్యోగము లేదు. జీవనోపాధి లేదు. ఇలాంటి వారిని దృష్టిలో పెట్టుకుని తిరిగి ఆ సెంటర్స్ను అక్కడే నడపాలని కోరుకుంటున్నాను. నిర్వహించబడుతున్న ఆసుపత్రుల సంఖ్యను అందులో చికిత్స పొందుతున్న రోగుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుంటే ఖర్చు చాలా స్వల్పం. ఈ ఖర్చును కూడా ప్రభుత్వం భరించ లేదా? కొన్ని, కొన్ని సెంటర్స్లో సఫిషియంట్ బెడ్స్ లేక క్రొత్త రోగులు వచ్చినప్పుడు పాత రోగులను పూర్తిగా జబ్బు నయం కాకముంద డిస్ఛార్జి చేసి పంపించడం జరుగుతున్నది. వాళ్ల అంగవైకల్యం చూసి ఎవ్వరు ఉద్యోగం ఇవ్వడం లేదు. వారికి బ్రతుకుతెరువు వుండడం లేదు. కూకట్పల్లి హస్పటల్లోని రోగులు నిరశన తెలిపిన విషయం అందరికి తెలుసు. అలాగే బాపట్లలో కూడా వున్నది. నేను అడిగేదేమిటంటే ఎక్కడున్న హాస్పటల్స్ను అక్కడే నిర్వహించాలి. అందుబాటులో వున్న చోట క్రొత్త హాస్పటల్స్ను ప్రారంభించాలి. ఉన్న హాస్పిటల్స్ను రద్దు చేయడం మంచిది **కాద**

శ్రీ టి. దేవేందర్గౌడ్:- మేడమ్ స్పీకర్గారు గౌరవ సభ్యురాలు చెప్పినది నోట్ చేసుకున్నాను. హెల్త్ మినిస్టర్గారు సభలో లేరు. వారు రాగానే ఇమీడియట్గా వారికి ఇంటిమేషన్ ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి(నగరం):- అధ్యక్షా, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించినది. నా నియోజక వర్గంలో వున్న పి.గన్నవరంలో ప్రొటెక్టివ్ వాటర్ సప్లయ్ స్కీము ప్రధానకేంద్రం నుంచి పంపించే పైప్లైన్ రెండు సంవత్సరాల క్రితం పాడై పోయింది. ఈ రోజు వరకు కూడా అధికారులు దానిని బాగు చేయడానికి ఏ రకమైన చర్యలు తీసుకోలేదు. సుమారు 16 లక్షల రూపాయలతోటి అంచనాలు పంపించినవి ప్రభుత్వ అధికారుల దగ్గర వున్నాయి. కానీ ఈ రోజు వరకు కూడా అధికారులు దాని మీద శ్రద్ధ తీసుకోలేదు. ఆ పైప్లైన్ బాగు చేయడానికి చర్యలు తీసుకోలేదు. రాబోయే వేసవి కాలానికైనా ఈ పైప్లైన్ బాగు చేయకపోతే సుమారు 15 వేల మందికి పైగా వున్న జనాభా మంచి నీరు లేక ఇబ్బందులకు గురయ్యే పరిస్థితులున్నాయి. అందుకొరకు అధికారులు అలసత్వం చేయకుండా సత్వర చర్యలు తీసుకుని పైప్లైన్స్ బాగు చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి:- గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోటు చేసుకోవడం జరిగింది. తగు శ్రద్ధ తీసుకుంటాము.

جناب سید سجاد- اردو زبان کو دوسری سرکاری زبان کی حیثیت دی گئی- اس کا استعمال کوئی محکمہ میں نہیں ہو رہا ہے- حکومت نے اردو زبان کو سرکاری دوسری زبان کا درجہ دیا لیکن اس کا استعمال کوئی اضلاع اور ہیڈ کوارٹرس میں نہیں ہو رہا ہے- جن 16 اضلاع میں اردو کو دوسری سرکاری زبان کا درجہ دیا گیا وہاں پر کوئی اردو ٹرانسلیٹرس اور اردو ٹائپسٹس کا تقرر نہیں کیا گیا- لوگ جب اردو میں درخواستیں کوئی بھی محکمہ میں دیتے ہیں تو انھیں جواب اردو میں نہیں دیا جاتا ہے- شہر حیدرآباد کے اولڈ سٹی میں اقلیتی لوگ زیادہ تعداد میں رہتے ہیں- یہ لوگ جب بھی کوئی پولیس اسٹیشن میں اردو میں درخواست دیتے ہیں تو اس پر کوئی کاروائی نہیں کی جاتی- خود اسمبلی آفیس میں ایک اردو ٹرانسلیٹر کا پوسٹ خالی ہے اس کو پر کرنے کیلئے میں آپ سے نمائندگی کیا تھا لیکن آپ کے سکریٹری آج تک اس پر کوئی کاروائی نہیں کئے ہیں- شہر حیدرآباد میں آرٹی سی بسس پر صرف تلگو اور انگلش میں sign boards لکھے جارہے ہیں- اردو زبان میں کوئی بھی sign boards نہیں لکھے جارہے ہیں- میں حکومت سے پرزور مطالبہ کرتا ہوں کہ اردو زبان کو دوسری سرکاری زبان کی حیثیت تو مل گئی لیکن اس کا استعمال نہیں ہو رہا ہے فوری اور سختی کے ساتھ استعمال کرنے کی ہدایات جاری کریں- کسی بھی محکمہ کے اندر محکمہ کا نام اور نہ ہی آفیسرس کے نام اردو زبان میں تحریر ہیں- خود اسمبلی کے اندر اردو میں جو سوالات کی فہرست اور ایجنڈہ ہمیں دیا جاتا ہے اسمیں ٹرانسلیشن برابر نہیں ہے- میڈیم اسپکر صاحبہ میں آپ سے شکایت نہیں کررہا ہوں بلکہ آپ کے سکریٹری آپ کے آرڈر کو روبعمل نہیں لارہے ہیں- شائد ان کو فرصت نہیں مل رہی ہے- میں حکومت سے مطالبہ کرتا ہوں کہ اردو زبان کو جو دوسری سرکاری زبان کی حیثیت دی گئی ہے اس کو سختی سے عمل کرنے کی تمام محکموں کو ہدایات جاری کریں-

---

మేడమ్ స్పీకర్:-ట్రాన్స్‌లేటర్స్ వున్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్. ఈ హౌస్‌కు సంబంధించిన విషయం. వారు ఏదైనా పొరబాటు మాట్లాడినప్పుడు వెంటనే సరిచేసుకోవాలి.

మేడమ్ స్పీకర్:- నేను వున్నారని చెప్పాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, the Hon'ble Member has raised an issue of non-implementation of second language viz., Urdu. We will verify and correct it, if necessary..

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్):- అధ్యక్షా, రెవిన్యూ మంత్రిగారికి సంబంధించినది. 1996వ సంవత్సరములో జమిస్తాన్‌పూర్‌లో ఎం.బి. డిస్చార్జ్ సర్టిఫికేట్ కు సంబంధించి సర్వే నెం. 179లో 540 గజాల స్థలం ఇచ్చారు. ఇచ్చిన తరువాత వారు చర్చిని ఏర్పాటు చేసుకున్నారు. హౌస్ నెం 1-7-18/ఎ దీనికి సంబంధించి 300 గజాల స్థలాన్ని సయ్యద్ అనే ఆయన ఆక్రమించుకున్నారు. దీనికి సంబంధించి సుమారుగా 17-7-2001 నాడురెవిన్యూ మినిస్టర్‌గారికి ఈ స్థలం మాకురావాలి ఇప్పించమని వాళ్లు ధరఖాస్తు పెట్టుకున్నారు. నేను 15-7-2002 రెవిన్యూ మినిస్టర్‌గారికి ఒక కవరింగ్ లెటర్ పంపాను. దీనికి సంబంధించినంతవరకు ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వున్నది. క్రైమ్ నెం. 291/98 చిక్కడపల్లి డివిన్‌లో పోలీసులు కేసు రిజిస్టర్

చేసినారు. అయినా ఈ భూమిని వాళ్లకు ఇవ్వడానికి అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారు. మైనారిటీలకు మనం రక్షణ ఇస్తున్నామని అన్నాము. వాళ్ల చర్చి స్థలాన్ని ఆక్రమించుకుని ఇబ్బందులకు గురి చేస్తున్న పరిస్థితులలో మనం దీని కాపాడకపోతే వాళ్లకు మన మీద ఏ రకమైన భావన వుంటుందో అర్థం చేసుకోవలసిన అవసరం వున్నది. ఈ పూర్తి వివరాల తోటి తమరి ద్వారా మంత్రిగారికి పంపిస్తున్నాను. దయచేసి తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఒక భూ వివాదం గురించి ఇప్పుడు చెప్పారు. The authorities have to look into it. They will look into it.

మేడమ్ స్పీకర్:- పంపించండి.

(స్పీకర్‌గారికి అందజేయడం జరిగింది)

శ్రీ కె. చంద్రశేఖరరావు:- అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం కానీ, రాష్ట్ర ప్రభుత్వం కాని గతంలో వెనుకబడ్డ ప్రాంతాలలో అభివృద్ధిని తీసుకురావడం కోసం, అక్కడ ఎంప్లాయ్‌మెంట్ ప్రొటెన్షియల్‌ను క్రియేట్ చేయడం కోసం సోషల్ ఆబ్జెక్టివ్‌ను దృష్టిలో పెట్టుకుని అనేక ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించడం జరిగింది. దురదృష్టం ఏమిటంటే తెలంగాణా ప్రాంతంలో వున్న చాలా ప్రభుత్వ రంగ సంస్థలను సంస్కరణల పేరిట రాష్ట్ర ప్రభుత్వం కానీ, కేంద్ర ప్రభుత్వం కాని వరుస క్రమంలో అన్నిటిని మూసి వేస్తున్నారు. వేలాది మంది కార్మికులు రోడ్డున పడుతున్నారు. ఆల్విన్, రామగుండంలో ఎఫ్‌సిఐ, ఐడిపిఎల్ మూసి వేశారు. అదే ప్రాసెస్‌లో ప్రాగాటూల్స్ సంస్థను కూడా మూసి వేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. విశాఖపట్టణంలోని స్టీల్ ప్లాంట్‌ను ప్రొటెక్ట్ చేయడానికి ప్రభుత్వం ఎలాంటి చొరవను ప్రదర్శించిందో అలాగే హైదరాబాద్‌లో మంచి పేరు ప్రతిష్టలున్న బెస్ట్ ఎక్స్‌పోర్ట్ ఆవార్డ్ సంస్థ అయిన ప్రాగాటూల్స్‌లో 800 మంది ఉద్యోగులున్నారు. క్రొత్తగా వచ్చిన ఎండిగారు కూడా ఈ సంస్థను రివైవ్ చేయడానికి అన్ని ఎఫర్ట్స్ తీసుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం కొద్దిపాటి సహకారం ఇస్తే బ్రహ్మాండంగా జరిగే సంస్థ గనుక రాష్ట్ర ప్రభుత్వం తమకున్న పరపతిని ఉపయోగించి ఇమీడియట్‌గా ముఖ్యమంత్రిగారు ఇంటర్వీన్ అయి కేంద్ర ప్రభుత్వంతో ఎఫర్ట్ చేసి ఈ ప్రాగాటూల్స్‌ను మూసి వేయకుండా తెలంగాణా ప్రాంత ప్రయోజనాలను కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు:- నేను నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి చెబుతాను.

శ్రీమతి పి. సాయికల్పనాదేవి(గిద్దలూరు):- అధ్యక్షా, నా నియోజక వర్గమైన గిద్దలూరులోని నాలుగు మండలాల్లో 10 వేల ఎకరాల నుంచి 15 వేల ఎకరాల వరకు టమోటోలు పండిస్తున్నారు. ఇది వరకు ఈ టమోటోలు పండించిన వారికి అది వెనుకబడ్డ ప్రాంతం అనే ఆలోచనతో ఒక ఫ్యాక్టరీ పెట్టాలని వుండినది. కానీ ఈపండించే దేశీయ రకమైన టమోటోలలో పల్ప్ వుండదు కాబట్టి ఇది జూస్ ఫ్యాక్టరీకి, దేనికి పనికి రాదని చెప్పారు. ఇప్పుడు రైతులు ముందుకు వస్తున్నారు. కాబట్టి హైటెక్ వెరైటీకి మార్చగలిగితే ఏదన్నా ఒక కంపెనీతో టయప్ చేస్తే వాళ్లకు సహాయపడ్డ వారవుతారని మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ డి. ఆంజనేయులు:- అధ్యక్షా, గౌరవనీయ సభ్యురాలు చెప్పిన ప్రకారం టమోటో విషయంలో తప్పక చర్యలు తీసుకుంటాము.

ఉ. 9-40

శ్రీ పి. పుల్లారావు(చిలకలూరిపేట):- అధ్యక్షా, పంచాయతీరాజ్ శాఖా మాత్యులుగారికి సంబంధించిన ప్రశ్న. గుంటూరు జిల్లాలో ఎన్ని గ్రామాలలో ఫ్లోరైడ్ వాటర్ వున్నట్లు గుర్తించడం జరిగింది? ఇలాంటి గ్రామాలకు రక్షిత మంచి నీటి సరఫరా పథకాన్ని ఎప్పటి లోగా పూర్తి చేయాలనేది, ప్రతిపాదన ఏమైనా ప్రభుత్వం వద్ద వున్నదా? అదే విధంగా ఫ్లోరైడ్ వాటర్ లేని గ్రామాలకు మంచి నీటి సౌకర్యం లేని పరిస్థితి ఈనాడు గుంటూరు జిల్లాలో వున్నది. ఇలాంటి గ్రామాలకు ఎప్పటిలోగా మంచి నీటి సరఫరా పథకాలను తయారు చేయడం జరుగుతుంది? ఈ రోజు ఫ్లోరైడ్ కంటెంట్ వాటర్ వున్న గ్రామాల్లోని ప్రజలు అనేక వ్యాధులకుగురి అవుతున్నారు.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి:- గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. వెంటనే చర్యలు తీసుకుంటాము.

## అర్జీల సమర్పణ

శ్రీ డి. నాగేందర్:- ఇది బాండెడ్ లేబర్‌కు సంబంధించినది. హోమ్ మంత్రిగారి దృష్టికి కూడా వచ్చింది. తేజా టి.వి.లో, ఈటివిలో చాలా సార్లు ప్రకటనలు వచ్చాయి. మహబూబ్ నగర్ నుంచి వందలాది మంది కార్మికులను కాంట్రాక్టర్స్ తీసుకువచ్చి బాండెడ్ లేబర్‌గా మార్చుతున్నారు. యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పడాల భూమన్న:- నోటు చేసుకున్నాము.

( గౌరవ స్పీకర్‌గారికి అర్జీని సమర్పించారు)

డా. జి. కుతూహలమ్మ(వేపంజేరి):- అధ్యక్షా, ఇది ఆంధ్రప్రదేశ్ విద్యా వాలంటీర్లకు సంబంధించిన సమస్య. వాళ్లు నాలుగు సంవత్సరాలుగా రూ. 1000తో పని చేస్తున్నారు.

మేడమ్ స్పీకర్:- పిటీషన్ పంపించండి.

( గౌరవ స్పీకర్‌గారికి అర్జీని సమర్పించారు)

శ్రీ పి. వేణుగోపాలరెడ్డి(రాయదుర్గం):- ఇది అనంతపురం ఎస్‌కె యూనివర్శిటీకి సంబంధించినది. దాదాపు 453 బ్యాక్‌లాగ్ పోస్టుల విషయంలో వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్:-పంపించండి.

( గౌరవ స్పీకర్‌గారికి అర్జీని సమర్పించారు)

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం):- సిరిసిల్ల అనకాపల్లి పట్టణంలో కొణతాల మనోహరరావునాయుడు చిన్న, పెద్ద మొత్తాలదారుల నుంచి రూ. 50 లక్షలు మోసం చేశారు.

మేడమ్ స్పీకర్:- పిటీషన్ పంపించండి.

( గౌరవ స్పీకర్‌గారికి అర్జీని సమర్పించారు)

శ్రీ కె. పెద్ద కొండారెడ్డి(మార్కాపురం):-వినుకొండ అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో ఎడిఏగారు చేసిన ఇల్లీగల్ యాక్టివిటీస్‌కు సంబంధించినది.

మేడమ్ స్పీకర్:- పిటీషన్ పంపించండి.

( గౌరవ స్పీకర్‌గారికి అర్జీని సమర్పించారు)

శ్రీ ఆర్. వెంకటరెడ్డి(సుజాతానగర్):- ఖమ్మం జిల్లా చంద్రుగొండ మండలంలో 1998వ సంవత్సరం నవంబర్ నుంచీ ఇప్పటి వరకు విద్యా వాలంటీర్లుగా కొనసాగుతున్నారు.

మేడమ్ స్పీకర్:- పంపించండి.

( గౌరవ స్పీకర్‌గారికి అర్జీని సమర్పించారు)

శ్రీ ఎం.బుద్ధ ప్రసాద్(అవనిగడ్డ):- కృష్ణా జిల్లా నాగాయలంక మండలం భావదేవరపల్లి రెవిన్యూ గ్రామానికి సుమారు 1500 ఎకరాల భూమిని కొంత మంది రైతులు ఆక్రమించుకుని రొయ్యల చెరువులుగా మార్చుతున్న విషయం.

మేడమ్ స్పీకర్:- పంపించండి.

( గౌరవ స్పీకర్‌గారికి అర్జీని సమర్పించారు)

శ్రీ పి. వెంకటేశ్వరరావువ(ముదినేపల్లి):- అధ్యక్షా, గుడివాడలో.........

మేడమ్ స్పీకర్:- పంపించండి

( గౌరవ స్పీకర్‌గారికి అర్జీని సమర్పించారు)

SRI N. RAGHUVEERA REDDY (Madakasira): Madam Speaker, this is regarding Village Secrearies' problems.

(The petition was presented to the Hon'ble Speaker)

మేడమ్ స్పీకర్:- టీ విరామం కొరకు సభను 10 నిమిషములు వాయిదా వేస్తున్నాను.

(టీ విరామం కొరకు సభ గం. 9-46 ని. లకు వాయిదాపడింది )

( తేనీటి విరామం తర్వాత సభ తిరిగి గం.10.05 ని.లకు సమావేశమైనది.)
(శ్రీ ఎం.వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

* * * *

## 2001- 2002 సం .నకు వ్యయపు అనుబంధ అంచనాలు

SRI Y. RAMAKRISHNUDU : Sir, with your permission, I beg to present the Supplementary Estimates for the year 2001-2002.

CHAIRMAN : Supplementary Estimates presented.

Now, Statement by Minister for Revenue.

## రెవెన్యూ శాఖామంత్రి స్టేట్‌మెంట్

## రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలం మరియు గ్రామంలోని ఎన్.టి.ఆర్. నగర్ అక్రమ నిర్మాణాల కూల్చివేత గురించి

SRI ASHOK GAJAPATHI RAJU:Some people have been encroaching the valuable Government land in Survey Number 9/1 of Saroornagar Village and Mandal (NTR Nagar), Ranga Reddy District. The encroachments and illegal structures have been removed time and again.

Again, some people have encroached and started constructions in the premises of the Mandal Praja Parishad School and it's near by area which is a prime land and abutting the National Highway No.9 (i.e.) Hyderabad - Vijayawada Road. Thus the illeal structures numbering 18 (eighteen) residential and 6 (six) commercial, have been removed and demolished on 09-03-2002.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

## రాష్ట్రంలో చక్కెర కర్మాగారాలు మరియు స్పిన్నింగ్ మిల్లులు అమ్మకం గురించి

శ్రీ పి. జగన్మోహనరావు(బొబ్బిలి) :- అధ్యక్షా, ఈ 304 కింద సమాధానమిస్తూ ఎకనామిక్ పోలసీ రిఫారమ్సు పేరు మీద మేము చేస్తున్నామన్నారు. గుడ్ గవర్నెన్స్ ఇస్తాము, ఎడ్యుకేషను గానీ, మెడికల్ అండ్ హెల్త్ విషయంలో గాని ప్రజలకు మంచి సదుపాయాలు కల్పిస్తామని వారి సమాధానంలో చెప్పారు.

వాస్తవం చెప్పాలంటే షుగర్ ఫ్యాక్టరీస్‌ను ఎకనామిక్ యాక్టివిటీస్‌గా తీసుకోవడం పొరబాటు. ఇంతకంటే ముందు మాట్లాడిన తెలుగుదేశం శాసన సభ్యులు జి. అప్పల సూర్యనారాయణ గారు – మన్మోహన్‌సింగ్, పి.వి. నరసింహారావు గారలు మొదట ఈ లిబరలైజేషను చేశారని అన్నారు. ఎకనామిక్ రిఫారమ్సు తెచ్చారని అన్నారు. నిజమే. వాస్తవమే. ఈ లిబరలైజేషను చేసింది ముఖ్యంగా పెట్టుబడులు తీసుకురావాలని, వేల కోట్ల రూపాయలు తీసుకువచ్చి భారతదేశంలో పెట్టుబడులుగా పెట్టాలని, వేలాదిమంది పేద కార్మికులకు పని కల్పించాలని, తద్వారా ఎకనామిక్ యాక్టివిటీ వల్ల దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశం. అంతే తప్ప, ఈ లిబరలైజేషను పేరున రిఫారమ్సు పేరున ఉన్న ప్రభుత్వ సంస్థలను అమ్మి ప్రజల కళ్లు గప్పి, కాకమ్మ లెక్కలు చూపి, నష్టాలు తెచ్చి ఈ విధంగా చేయడం సమంజసం కాదని ప్రభుత్వానికి తమ ద్వారా తెలియజేస్తున్నాను.

అసలు మొదట్లో 1934లో బొబ్బిలి జమీందారు గారు షుగర్ ఫ్యాక్టరీని పెట్టారు. 1937లో ఆనాటి నిజాం బోధన్‌లో షుగర్ ఫ్యాక్టరీని పెట్టారు. ఆ చరిత్ర చూస్తే ఈ బోధన్‌లోని నిజాం షుగర్ ఫ్యాక్టరీ తర్వాత వెనుకబడిన ప్రాంతాలలో 7 చోట్ల మళ్లీ షుగర్ ఫ్యాక్టరీలను పెట్టడం జరిగింది. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలలో పెట్టి, అక్కడున్న సోషల్ ఎకనామికల్ కల్చరల్ వంటి అన్ని విధాలా డెవలప్‌మెంటు కావడానికి దోహదం చేయడానికి కృషి చేశారనడంలో సందేహం లేదు.

ఈ ఫ్యాక్టరీస్ వల్ల ఎకనామిక్ యాక్టివిటీస్ అంటున్నారు. నేనలా అనను. సోషల్ అప్‌లిఫ్ట్‌మెంటు అంటాను.

ఉ 10 . 10

ఎకానమీ యాక్టివిటీ కోసం కాదు ఫ్యాక్టరీ ఇచ్చింది . గవర్నమెంట్ ద్వారా ఒక బీదప్రదేశానికి, పేదవాడి దగ్గరకు వెళ్లలేము . సుగర్ ఫ్యాక్టరీ ద్వారా వెళ్లగలము . పేదరైతు వర్షాధారం మీద ఆధారపడి మూడెకరాలు ఉంటే, ఒకటిన్నర ఎకరంలో వరి వేసుకుంటే, ఒకటిన్నర ఎకరంలో చెరుకు వేసుకుంటే, వర్షం పడకున్నా కూడా ప్రొటెక్ట్ అవుతాడు . చెరుకు ఫ్యాక్టరీకి సప్లయి చేసుకుంటే, ఆ డబ్బు వచ్చి ఆదుకోడానికి అవకాశం ఉంది వేలాదిమంది కార్మికులు బ్రతుకుతారు . అనుబంధ సంస్థలు ఎన్నో వస్తాయి . గ్రామాలలో క్యాష్ క్రాప్‌గా చెరుకు ఉంటుంది . డబ్బుతో చేసే కార్యక్రమాలు వారి

పిల్లల చదువుకోవడం, పెండ్లి చేయడం, ఇండ్లు కట్టుకోవడం ఇవన్నీ డబ్బు వస్తేనే చేయగలరు . వాస్తవం చెప్పాలంటే సుగర్ ఫ్యాక్టరీ ఉన్నదగ్గర ఆ ప్రాంతాలు చూచినపుడు అక్కడ టౌన్‌షిప్స్ ఏర్పడి, చుట్టుప్రక్కల ఉన్న గ్రామాలకంటే మెరుగ్గా కనపడే పరిస్థితి చాలా అభివృద్ధి చెందుతూ ఉండి, సాంస్కృతికంగా అభివృద్ధి చెంది, ఎకనామికల్‌గా డబ్బులు వచ్చిన తరువాత కల్చర్ కూడా డెవలప్ కావడానికి ఆస్కారం ఉంది . ఈ ఫ్యాక్టరీలకు నష్టాలు వస్తున్నాయి కాబట్టి అమ్మజూపుతున్నాము అంటున్నారు . అమ్మితే ఫ్యాక్టరీ నడుస్తుందా ? గతంలో జరిగిన ఉదాహరణలు తీసుకోండి . 1976 లో బొబ్బిలి ఫ్యాక్టరీని నష్టం వస్తే మూసివేయడం జరిగింది . నంద్యాల ఫ్యాక్టరీ గానీ, హిందూపూర్ ఫ్యాక్టరీ అమ్మారు . హిందూపూర్ ఫ్యాక్టరీని చాలా తక్కువధరకు అమ్మారు . ఫ్యాక్టరీ మూత పడింది . నంద్యాల ఫ్యాక్టరీ మూసివేశారు . హి ందూపూర్‌లో సైట్ మీద రు 5 కోట్లు సంపాదించుకుని, మెషినరీ కర్ణాటక తీసుకుని వెళ్లి అక్కడ సెటప్ చేసుకున్నారు తప్ప మీ ఉద్దేశ్యం ప్రకారం మీరు అనుకున్నట్లుగా, ఆ ఫ్యాక్టరీ నడవలేదు . ప్రైవేటుపరం చేస్తామని ఉవ్విళ్లూరుతున్నారు . దీనికి అనేక కారణాలు చెప్పారు . ఫ్యాక్టరీ మూతపడితే వేలాదిమంది కార్మికులు, లక్షలాది మంది రైతులు ఏమవుతారన్నది ఆలోచించాలని మనవిచేస్తున్నాను . రిఫాంస్ వస్తే ( రిఫాంస్ ) ఇది చాలా బాగా అర్థం చేసుకుని మరొకసారి ఒకటి ఆలోచించండి . రిఫాంస్ చేయాలిగానీ రెగ్యులేషన్ కూడా ఉండాలి . లిబరలైజ్ చేయాలి గానీ ప్రొటెక్షన్ చెయాలి . ప్రొటెక్షన్ ఇస్తూ, లిబరలైజ్ చేయాలి . ప్రొటెక్షన్‌కు మనకున్న చట్టపరిధి చాలా తక్కువ . ఈరోజు ప్రైవేటైజ్ చేసిన తరువాత వారంతా ఒక రింగ్‌గా ఏర్పడి రైతులకు తక్కువ ధర చెల్లిస్తాము అంటే మనచేతుల్లో ఉందా ? కార్మికులకు తక్కువ వేతనాలు ఇస్తామంటే మన చేతుల్లో ఉందా ? ఆలోచించండి . అందుచేత నేను మనవిచేసేది ఒకవైపు మాత్రమే దృష్టి సారించడం కాదు వేలాదిమంది కార్మికుల, లక్షలాది మంది రైతులు ఉన్నారు కనుక పేదరైతులు అప్పుల్లో ...

(బెల్ )

అధ్యక్షా, నేను ఇప్పుడే ప్రారంభించాను . 304 కు తక్కువ సమయం ఇస్తే చాలా కష్టం . 15 రోజుల నుండి వస్తున్నది . చాలామంది ఎదురుచూస్తున్నారు . సుగర్ ఫ్యాక్టరీలకు సంబంధించి ప్రతిపక్షం ఏమి మాట్లాడుతారు, ప్రభుత్వాన్ని సరైన దారిలో నడిపించడానికి సహకరిస్తారా ? ప్రభుత్వం తప్పుదారి పడితే వారి దృష్టికి తీసుకుని వెళ్లి వారిని సరైన విధంగా నడిపే ప్రయత్నం చేస్తారా అని వేలాదిమంది, లక్షలాది మంది ఎదురుచూస్తున్నారు . కాబట్టి దీనిమీద సమయం ఇవ్వాలని కోరుతున్నాను . మీరు బెల్ కొడితే డైవర్ట్ అవుతాము . ప్రధానంగా దృష్టి సారించాల్సింది, నష్టం ఎందుకు వచ్చింది ? కోపరేటివ్ సుగర్‌ఫ్యాక్టరీలను తీసుకుని 'సాప్ ' అని పెట్టాము . ఇది శాపం అయింది . కోపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీలకు సంబంధించి ఎన్ ఎస్ ఎఫ్ ఎల్ కు కూడా మొదటి మూడు సంవత్సరాలు రాష్ట్రప్రభుత్వం రీఇంబర్స్ చేశాము . ఎక్కడ కూడా రి ఇంబర్స్ చేయలేదు . సుమారు రు 20, 30 కోట్లు ప్రతి ఫ్యాక్టరీకి ఇన్ని సంవత్సరాలుగా స్టేట్ ఎడ్వయిజరీ ట్రస్ట్ ఇస్తూ నష్టపోయింది . మరి సుగర్‌రేటు ఫిక్స్ చేసినపుడు 'శాప్ ' గురించి సెంట్రల్ గవర్నమెంట్ చర్చించలేదు . వాళ్లు పంచదార రేటు ఫిక్స్ చేసినపుడు మొట్ట మొదట చెరకు ధర ఎంత ? దీనికి కన్వర్షన్ చార్జీలు, అమ్మడానికి ఎంత అవుతుందని గెస్‌చేసే దాంట్లో 'శాప్ ' గురించి లేదు . ఎస్ ఎం పి ఒక్కటే కేంద్రప్రభుత్వం డిక్లేర్ చేసింది . ఎస్ ఎం పిని పరిగణనలోకి తీసుకుని, నిర్వహణ చార్జీలను పరిగణనలోకి తీసుకుని రేటు ఫిక్‌చేశారు తప్ప ' శాప్ ' క్రింద ఫిక్స్ చేయలేదు . బిజెపి సభ్యులు ఒక విషయం ప్రస్తావించారు . కాంగ్రెస్‌పార్టీ ఉన్నప్పుడు నష్టం వచ్చింది అని అన్నారు . మేము ఉన్నపుడు నష్టాలపాలై అమ్ముదామనే ఆలోచన గానీ, ప్రచారం గానీ చేయలేదు . మీరు ఈనాడు చాలా ప్రచారం, ప్రజలను కన్‌ఫ్యూజ్ చేసే విధంగా చేస్తున్నారు . కాబట్టి మరొకసారి ఆలోచించండి . ఎందుకు నష్టాలు వస్తున్నా యని ఒకసారి ఆలోచన చేస్తే నష్టాలు తగ్గించి మన పాలసీని మార్చడానికి అవకాశం ఉంటుంది . కేంద్రప్రభుత్వం ఇస్తున్న సుగర్ రిలీజ్ లోనే తప్పుడు విధానం జరిగింది . రిలీజ్ సక్రమంగా ఇచ్చి , కార్మికుల వేతనాలు, రైతులకు ఇవ్వాల్సిన బకాయిలు సక్రమంగా ఇచ్చేవిషయం దృష్టిలో పెట్టుకుని రిలీజ్ సక్రమంగా ఇస్తే నష్టం వచ్చేది కాదు . చాలా

ఫ్యాక్టరీలు లోన్స్ తీసుకుని వడ్డీ లు ఎక్కువ కట్టారు . ఇంపోర్ట్ ఎక్స్‌పోర్ట్ పాలసీ సక్రమంగా నడపలేదు . మనవద్ద చాలా నిల్వలు ఉన్నాయి . పంచదార తయారుచేశాము . గోడౌన్లలో నిల్వ ఉంది . నిల్వ ఉంచుకుని పై దేశాల నుండి దిగుమతి చేసుకోడానికి ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసం ? దీనిపై మీరు శ్రద్ధ తీసుకున్నారా ? పర్చేజ్ ట్యాక్స్ మొట్టమొదట మీరే ప్రారంభించారు . ఎన్ టి రామారావుగారు ముఖమంత్రిగా వున్నప్పుడు రు 10 ఉన్నదానిని రు 100 లకు పెంచారు . తరువాత మొరపెట్టుకుంటే అందరూ వచ్చి అడిగితే దానిని కొద్దిగా తగ్గించి ఈరోజు రు 60 గా చేశారు . ఆ రోజు రు 100 లు చేస్తే మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందాన అయింది . అప్పటికే నష్టాలతో ఉన్న ఫ్యాక్టరీలు పర్చేజ్ ట్యాక్స్ వేయడం వలన నష్టాలలో కూరుకుపోవడం జరిగింది . ఆవిధంగా దెబ్బతిన్నాము . ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు ఫ్యూచ రిస్టిక్ విజన్ 2020 చక్కగా పరిపాలన చేసి గుడ్ గవర్నెన్స్ ఇద్దామని అంటున్నారు . ఫ్యాక్టరీలు మూతపడితే పేదవారికి ఇచ్చే గుడ్ గవర్నెన్స్ ఎందుకు దోహద పడుతుంది ? మీరు ఎలక్షన్ టైంలో ప్రకటనలు చేస్తారు . మీకు తెలుసు . ఈ ఫ్యాక్టరీలు అమ్మితే మనకు చాలా చెడ్డపేరు వస్తుందని . ప్రజలు తప్పుగా అర్థం చేసుకుంటారని తెలుసు . వార్త పేపర్లో 3 . 11 . 2001 లో వచ్చింది నిజాం సుగర్స్ ప్రైవేటీకరణకు అడుగడుగునా ప్రతిఘటన, నిజామాబాద్ , నవంబరు, 2 న వచ్చిన వార్తలో రైతులు కార్మికులు, సిబ్బంది తీవ్రంగా ప్రతిఘటించినా, ప్రభుత్వం దృఢంగా ముందుకు సాగుతుంది . ఎన్నికల సమయంలో ప్రైవేటైజేషన్ ప్రసక్తి లేదని సాక్షాత్తు ముఖ్యమంత్రిగారు బోధన్ సభలో చేసిన వాగ్దానం ప్రభుత్వం 2 నెలలు తిరగకుండానే బుట్ట దాఖలు చేసింది . ముఖమంత్రిగారికి భయం ఉంది . ప్రైవేటైజ్ చేస్తామని ఆ సభలో అంటే రేపు వోటు వేయరనే భయం ఉంది . తెలుసు కాబట్టి ఆయన ఆ విధంగా ప్రకటన చేశారు . అది కాక ఇంతకుముందే నర్సింహయ్య గారు చూపించారు . రు 60 కోట్ల నిజాం సుగర్స్ సంస్థలు రు 20 కోట్లకే . దీని గురించి చెప్పాలంటే 4 యూనిట్లు సెపరేట్‌గా అమ్మితే వచ్చేది వేరు . అన్ని కలిపి అమ్మితే వచ్చేది వేరు . ఇకకడ ఎందుకు వీరు కంబైన్డ్‌గా అమ్ముతున్నారో మాకు అర్థ కావడంలేదు . సహకార సుగర్ ఫ్యాక్టరీలు కూడా చాలా ఘోరంగా ఉంది . కోపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీ ఒకవైపు నుండి క్రషింగ్ అవుతోంది . రైతులకు పేమెంట్ ఇవ్వాలా లేదా అనే ఆలోచన మానుకుని సుగర్‌ఫ్యాక్టరీలు అమ్ముతాము లెక్కలు చేయండి అంటే దానివలన రైతులు ఎంత నష్టపోతారో ఆలోచించాలని కోరుతున్నాను . కార్మికులను సంత్రప్తి పెట్టాలంటే వీళ్ల ఇచ్చిన జి వో ద్వారా ప్రొటెక్ట్ చేస్తామని వీళ్లు చెబుతున్నారు .
ఉ.10.20

బొబ్బిలి కార్మికులు కోర్టుకు వెళ్లారు. వారిని కన్‌సెంట్ ఇవ్వమని అన్నారు. మిమ్మల్ని తీసివెయ్యాలంటే, మిమ్మల్ని ఇంకొక యాజమాన్యానకి ఇవ్వాలంటే, మీకు ఉద్యోగ భద్రత కల్పించాలంటే, మీరు మాకు కన్‌సెంట్ ఇవ్వాలంటే, వారు కోర్టుకు వెళ్లి, ఫండమెంటల్ రైట్స్ మీద ఫైట్ చేసారు. కోర్టులో ఆర్టికల్స్ 14, 16, 21, 41, 43(ఎ) లను కోట్ చేసి కోర్టుకు వెళ్లే పరిస్థితిని కల్పించారు. కార్మికులకు కూడా షుగర్ ఫ్యాక్టరీని అమ్మి, వారికి ఇస్తానన్న ప్రొటెక్షన్ సంతృప్తి పరచలేదు. దానివల్ల కార్మికులు మరింత అయోమయంలో పడిపోయారు, వారి కుటుంబాలు కూడా అయోమయంలో పడిపోయాయి. ఉద్యోగాలు వుంటాయో లేదో, మా పరిస్థితి ఏమిటి అని ఆందోళనలో పడ్డారు. మొట్టమొదట జాయిన్ అయినపుడు కంటిన్యూ అవుతామని అనుకున్న కార్మికులు వారి జీవన ప్రమాణాలు వారు అనుకున్న స్థితికి చేరుకోకపోయే పరిస్థితికి ప్రభుత్వం తెచ్చింది కాబట్టి మీరు ఆలోచన చేయాలి.

'ప్రైవెటైజేషన్' అనే మాట మీరు అంటే, అందులో అందరినీ ఇన్‌వాల్వ్ చేయాలి. మొదటి ప్రయత్నం, షుగర్ ఫ్యాక్టరీని అమ్మడం మంచిదే, వారికి మంచి గవర్నెన్స్ ఇస్తాము, ఈ డబ్బుతో మేము చాలా జాగ్రత్తగా పరిపాలన చేస్తామని అన్నారు. హాస్పిటల్‌కు వెళితే అక్కడ యూజర్ ఛార్జెస్ కట్టుకోవాలి. ఎడ్యుకేషన్ విషయానికి వస్తే డబ్బులు కట్టుకోవాలి. వారు ఇచ్చిన రిప్లయ్‌లోనే ఎడ్యుకేషన్ గురించి, హెల్త్ గురించి మెన్షన్ చేసారు. డబ్బులు వారు సంపాదించుకుంటే, సులువుగా ఎడ్యుకేషన్‌కు,

హెల్త్‌కు వెళ్లగలరు. 'ప్రైవెటైజేషన్' చేసిన తరువాత ఆ ఫ్యాక్టరీలు మూత పడితే, ఆ ప్రజలకు ఎకనామిక్ యాక్టివిటీ లేకపోతే, మీరు ఎంతవరకు ఈ స్టేట్‌మెంట్‌ను సబ్‌స్టాన్‌షియేట్ చేసుకోగలరు, ఇది ఎంత వరకూ వాస్తవం అనేది చెప్పాలని కోరుతున్నాను.

వీలైనంతవరకు మీరు అమ్మకుండా వుండడానికి ప్రయత్నం చేయండి. ఒకసారి రైతులను, కార్మికులను, నాయకులను పిలిపించండి, మాట్లాడండి. మేమే తీసుకుని నడిపిస్తాము, సహకార రంగంలో నడిపించుకుంటాము అంటే అందుకు అంగీకరించండి. మెదక్‌లో ఒక ఫ్యాక్టరీలో ఆ విధంగా నడుపుతున్నారు. మహారాష్ట్రలో ఫ్యాక్టరీలను సహకార రంగంలో నడుపుతున్నారు. కార్మికులు, నాయకులు, రైతులు కలిసి నడుపుతున్నారు. నష్టం వచ్చినా, లాభం వచ్చినా అందరూ పంచుకుంటున్నారు. ఆ విధంగా ప్రయత్నం చేయండి. అప్పటికీ వీలు కాకపోతే, ప్రజా నాయకులను కాని, ఎకానమిస్టులను కాని, కార్మికులను, రైతులను కాని పిలిచి వీరందరితో కలిపి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఆ సమావేశంలో వచ్చిన అభిప్రాయాలను తెలుసుకుని, చట్టాలను తేవడానికి, రైతులను ప్రొటెక్ట్ చేయడానికి ప్రయత్నం చేయాలి. కార్మికులను ప్రొటెక్ట్ చేయాలి. కార్మికులను ప్రొటెక్ట్ చేయడానికి చట్టాలు తేవాలి. ఈ విధంగా చేసుకుని మీరు 'ప్రైవెటైజేషన్' చేస్తే తప్ప, ఈ రోజు మీరు ఇచ్చే కాకి లెక్కలు ఉపయోగపడవు. ఇదంతా మీరు ప్రైవేటు వ్యక్తులకు అంటగట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు, మీ వర్గం వారికి ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఫ్యాక్టరీలను హస్తగతం చేసుకుని మీ పార్టీని పటిష్టం చేయడానికి ప్రయత్నిస్తున్నారు తప్ప, దీనివల్ల ఎవరికీ ఉపయోగం లేదు అనేది నా అభియోగం. మంత్రిగారు దీనిపై ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఈ సంస్కరణలను అమలు చేయడంలో భాగంగా పబ్లిక్ రంగ సరస్థలను ఒకటి తరువాత ఒకటి మూసివేసి అక్కడ పనిచేసే కార్మికుల మీద ప్రెజర్ క్రియేట్ చేసి, వాటినన్నిటినీ అమ్మేస్తున్నారు. ముఖ్యంగా నిజాం షుగర్ ఫ్యాక్టరీ. దాని పేరే నిజాం షుగర్ ఫ్యాక్టరీ. ఒకప్పుడు ఆసియా ఖండంలోనే 'ప్రైడ్ ఆఫ్ ఆసియా'గా చెప్పుకునే ఫ్యాక్టరీ. గతంలో నిజాం ప్రభుత్వంలో ఏర్పాటు చేయబడిన ఫ్యాక్టరీ. ప్రభుత్వానికి నేను మనవి చేసేది ఒకటే మాట. ప్రభుత్వ రంగ సంస్థలు అంటే, ప్రభుత్వ రంగ సంస్థలు మాత్రమే, నిజాం షుగర్ ఫ్యాక్టరీ కాదు. ఇది రైతులతో ముడిపడి వున్న సమస్య కూడా. కాబట్టి దీని లాభ నష్టాల లెక్కలు తీసి, దీనిని అమ్మడం తప్ప గత్యంతరం లేదనే పద్ధతిలో ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. దీనికి రైతాంగం అంతా కూడా అన్ని ప్రాంతాలలో నిరసన వ్యక్తం చేసారు.

రైతులు ఈ మధ్య కోర్టుకు వెళ్లారు. రైతులు మాకు అప్పజెబితే మేము ఆ ఫ్యాక్టరీని నడిపించుకోవడానికి సిద్ధమేనని తమ సంసిద్ధతను ప్రభుత్వానికి వ్యక్తం చేసారు. అయినప్పటికీ, ఇందాక మిత్రులు జగన్మోహన రావు గారు చెప్పినట్లుగా కారు చౌకగా రు.60.00 కోట్ల అసెట్స్‌ను కేవలం రు.20, 25 కోట్లకే అమ్మాలనుకోవడం ఏ విధంగా సమంజసం అనేది ఆలోచన చేయాలి. ఇది ప్రభుత్వానికి, ప్రజలకు, ముఖ్యంగా రైతులకు నష్టం కలిగించేది. నిజాం షుగర్ ఫ్యాక్టరీని ఏ పరిస్థితులలోనూ అమ్మవద్దు, నిజాం షుగర్ ఫ్యాక్టరీని కాపాడడంలో అక్కడ ఏమైనా తప్పు వుంటే, దానిని సరిచేసి, తిరిగి నడిపించడానికి పుష్కలంగా అవకాశాలు వున్నాయి.

ఇండిపెండెంట్‌గా చూస్తే, యూనిట్స్ మొత్తంగా ప్రాఫిట్స్‌లో వున్నాయి. కాని, మొలాసిస్, డిస్టిలరీస్‌కు సంబంధించి చూస్తే, ఆ రెండింటినీ వేరు చేసి ప్రభుత్వం చూపించి నష్టాలు వస్తాయని చెబుతోంది, అది కరెక్ట్ అప్రోచ్ కాదు. డిస్టిలరీస్, మొలాసిస్ వల్ల ప్రభుత్వానికి లాభం వస్తుంది. అందుచేత డిస్టిలరీస్, మొలాసిస్, వేరు చేసి చూపించకుండా రెండింటినీ కలిపి బేరీజు వేసి, ప్రభుత్వం పునరాలోచించి, రైతుల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని నిజాం షుగర్ ఫ్యాక్టరీ అమ్మకాలను నిలిపివేయాలని, రైతుల ప్రయోజనాలను కాపాడాలని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఇ.పెద్ది రెడ్డి (హుజూరాబాద్): అధ్యక్షా, ఈనాడు భారత దేశంలో ఒకప్పుడు ప్రజల అవసరాలకు కావలసిన షుగర్ ఉత్పత్తి లేనపుడు ప్రభుత్వం దీని మీద ఒక కంట్రోల్‌ను పెట్టి షుగర్ ఇండస్ట్రీని ప్రమోట్ చేయడానికి చాలా వరకు ప్రయత్నం చేయడం, అవసరాలకు సరిపడా ఉత్పత్తి లేనపుడు ఇంపోర్ట్ కూడా చేసుకునే పద్ధతిలో ప్రయత్నాలు చేయడం జరిగింది. అయితే క్రమంగా ప్రపంచంలో ఒక శాస్త్రీయమైన విధానం ద్వారా కొన్ని దేశాలు ఎక్కువగా ఉత్పత్తి చేస్తూ ప్రొడక్షన్‌ను, ప్రొడక్టివిటీని గణనీయంగా పెంచుకుని, మన దేశంలో ఉత్పత్తి చేసిన షుగర్ ప్రైస్ కంటే కూడా తక్కువ ధరకే ఇంపోర్ట్ చేయగలిగే పరిస్థితికి రావడం, ఆ విధంగా మన దేశంలో మన అవసరాలకు సరిపడా షుగర్ ప్రొడక్షన్‌ను చేసుకునే సామర్ధ్యాన్ని పెంపొందించుకునే ఈ తరుణంలో ఈ ఇంపోర్ట్స్‌వల్ల, కాస్ట్ ఎఫెక్టివ్‌నెస్‌వల్ల మనకు వున్న ప్రొడక్షన్ మన అవసరాల కంటే ఎక్కువగా వుండడంవల్ల దీనిని బైట దేశాలకు ఎగుమతి చేసుకునే అవకాశాలు రాకపోవడంవల్ల మన దేశంలో సర్‌ప్లస్ షుగర్ వుండిపోయింది.

దీని ఫలితంగా కన్‌వర్షన్ కాస్ట్ కాని, ప్రొడక్షన్ కాస్ట్ కాని, ఈ రెండింటినీ కలిపి చూసినట్లయితే, కన్‌సర్నెంగ్ ప్రైస్ కంటె సరాసరిగా సమానంగా కాని, ఎక్కువగా కాని వుండడంవల్ల ఈ దేశంలో వున్న షుగర్ ఇండస్ట్రీస్ అన్నీ కూడా ఆర్థికమైన ఇబ్బందులలో వున్న మాట నిజమే. అయితే, ఎక్కడైతే సమర్ధవంతంగా కన్‌వర్షన్ కాస్ట్‌ను, ఓవర్‌హెడ్స్‌ను తగ్గించుకుని, ప్రొడక్టివిటీని పెంచుకుని, రికవరీని పెంచుకుని, కాంపిటీటివ్‌గా సెల్లింగ్ ప్రైస్ – ప్రొడక్షన్ కాస్ట్ మధ్య వేరియేషన్‌ను పాజిటివ్‌గా ఏ యూనిట్స్ చేసుకోగలుగుతున్నాయో, ఆ యూనిట్స్ మాత్రమే సర్‌వైవ్ అవుతున్నాయి. ఆ విధంగా లెక్కలు చూసినట్లయితే, చాలావరకు కొన్ని ప్రైవేటు సంస్థలు మాత్రమే ఈ విధానాలకు కట్టుబడి వుండడంవల్ల, వారి కన్‌సర్న్ వుండడంవల్ల, వారి పెట్టుబడులు అందులో వుండడంవల్ల, ఏ విధంగా ఈ యూనిట్స్‌ను కాపాడుకోవాలి అనే కన్‌సర్న్‌నెస్‌వల్ల ఆ యూనిట్స్ సర్‌వైవ్ అవుతున్నాయనే విషయాన్ని గమనించవలసిన అవసరం వుంది.

ఉ.10.30

దేశంలో సహకార రంగంలో పనిచేసే కొన్ని సంస్థలు నేడు చాలా వరకు మూత పడ్డాయి. భారతదేశంలో షుగర్ ప్రొడక్షన్‌లో ప్రథమ స్థానంలో ఉన్న మహారాష్ట్ర లో 13 యూనిట్స్‌ని ఒకేసారి క్లోజ్ చేశారు. నేడు ఈ పరిశ్రమ యొక్క పరిస్థితి, మనుగడకు ప్రమాదం ఉంది. దీనిపైన ఆధారపడిన రైతాంగం, రైతు కూలీలు, కార్మికులు వీరందర్ని కాపాడాల్సిన అవసరం ఉంది. పరిశ్రమను కాపాడాల్సిన అవసరం ఉంది. సంస్థ సామర్ధ్యం ద్వారా, తమ శక్తి ద్వారా ఆ సంస్థ నిలబడగలిగే పరిస్థితిని మనం గమనములోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. పరిశ్రమను కాపాడాల్సిన అవసరం ఉంది. మన రాష్ట్రములో 42 షుగర్ ఫ్యాక్టరీలు ఉండేవి. అందులో18 ప్రయివేటు యాజమాన్యములో,5పబ్లిక్ సెక్టరులో,13 కో–ఆపరేటివ్ సెక్టరులో ఉన్నాయి. నిజామ్ షుగర్ ఫ్యాక్టరీ (ఎన్.ఎస్.ఎఫ్.)ఒక యూనిట్‌తో ప్రారంభించబడింది. ఆనాడు మన డిమాండ్ సప్లయికి తగిన విధంగా ఉత్పత్తి లేనప్పుడు, ప్రైస్ ఎక్కువగా ఉండడం వల్ల, ఆ ఒక్క యూనిట్‌తో ప్రారంభించి మరో 7 యూనిట్స్‌కి పెంచుకోవడం జరిగింది. హిందుపూరు, మిర్యాలగుడ యూనిట్స్ ప్రొడక్షన్ లేకపోవడం వల్ల, వయబిలిటీ లేకపోవడం వల్ల గతంలో ప్రయివెటైజ్ చేసి మూసివేయడం జరిగింది. నేడు 5 యూనిట్స్‌తో మాత్రమే ఎన్.ఎస్.ఎఫ్. పనిచేస్తున్నది. కో–ఆపరేటివ్ రంగంలో ఉన్న నాలుగు యూనిట్స్ సిక్ కావడం వల్ల వాటిని నేడు ప్రయివేటైజ్ చేశారు. ఇప్పుడు 13 యూనిట్స్ మాత్రమే ఉన్నాయి. ఒకటి, రెండు యూనిట్స్‌ని ఈ సంవత్సరం గవర్నమెంట్ సపోర్టుతో, గవర్నమెంట్ గ్యారెంటీతో నడుస్తున్నాయి. వాటికి కూడా ఫైనాన్షియల్ వయబిలిటి లేదని బ్యాలెన్స్ షీట్‌ని బట్టి తెలుస్తోంది. గౌరవ సభ్యులు చెప్పినట్లు, స్వశక్తితో నిలబడగల్గితే, ఒకసారి ప్రభుత్వం ఆదుకొని పది సంవత్సరాల పాటు స్వయం కృషిపైన, ఏ యూనిటైతే నడుస్తుంది, నడుస్తుందో, దానిని తప్పకుండా నడపడానికి ప్రభుత్వం తప్పకుండా ఆలోచించాల్సి ఉందని కోరుతున్నాను. ఒకసారి సపోర్టు చేసినా, దాని కంటిన్యూటిలో దానికున్న నష్టాలు గానీ, ఓవర్‌హెడ్స్ కాస్ట్ గానీ,దానికున్న కన్వర్షన్ కాస్ట్ గానీ, సెల్లింగ్‌ప్రైస్ కంటే ఎక్కువగా ఉండే ప్రమాదం ఉంది. మనం ప్రతిసారి సపోర్టుచేసే పరిస్థితి వస్తే, ఇక్కడ రెండు విషయాలను గమనించాల్సి ఉంది. ప్రభుత్వం అంటే ప్రజల డబ్బు ఖర్చు చేయాలి. ప్రజల అవసరాలకు బడ్జెటులో ఉన్న ప్రొవిజన్స్‌లో దీనికంటే అత్యవసరమైన అవసరాలు తీర్చడానికి ఉండే డబ్బుని ఖర్చుచేయాలి. ప్రతి

సంవత్సరం కంటిన్యూ చేస్తూ వెళుతుంటే, ఏ సపోర్టు లేక నడిపించే ప్రయివేటు వారు, దీన్ని ఆసరాగా తీసుకొని అడగడానికి ఆస్కారం ఉంటుంది. కనుక రాజకీయంగా గానీ, మరో ఉద్దేశ్యంతో గానీ ఆలోచించకుండా ఈ రోజు ఉన్న పరిస్థితిని, ట్రెండ్‌ని చూసి చేయాలని కోరుతున్నాను. నేడున్న కాంపటీషన్‌లో ప్రొడక్టివిటీని ఇంప్రూవ్ చేసుకోవాలి. సమర్థత గల్గిన యాజమాన్యాన్ని ఎంపిక చేసుకొనే విధంగా రైతులు, రైతు కూలీలు , ప్రొడక్షన్‌ని ఇంప్రూవ్ చేసుకోడానికి దోహదం చేసే పరిస్థితుల్లో ఈ సంస్థలను నడపడానికిఅవసరమైతే సమర్థవంతమైన యాజమాన్యాన్ని దృష్టిలో పెట్టుకొని, ప్రయివేటైజేషన్‌ని వ్యతిరేకంచాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం ద్వారా నడిచే పరిస్థితి ఉంటే నడిపించాలి. అలా నడిపించినప్పుడే 40,50 కోట్లు ప్రజాధనాన్ని కేవలం నాలుగైదు యూనిట్స్‌కి కేవలం పరిపాలనా దక్షతనే కౌంట్‌లోకి తీసుకోకుండా వారి యొక్క కన్‌సెన్సస్ లేకపోవడం వల్ల, వారి వల్ల వచ్చే ఇబ్బందులకు ఇంత డబ్బుని వృధాగా ఖర్చుచేసే కంటే వేరే విధంగా డబ్బుని ఖర్చు చేసి రైతులకు ఉపయోగపడవచ్చని తెలియజేస్తున్నాను. ఈ రోజు ఉన్న ట్రెండ్‌ని బట్టి చక్కెర పరిశ్రమలను నడపడానికి, ప్రయివేటు యాజమాన్యంలో నడిపినా, ప్రభుత్వ యాజమాన్యంలో నడిపిన రైతులకు వచ్చేదేమీ లేదు. రైతులు కష్టపడి పంట పండిస్తున్నారు. పిండించిన పంటకు ప్రయివేటు వారైనా, కో–ఆపరేటివ్ వారైనా అదే ధరకి ఇవ్వాల్సి ఉంటుంది. దీని వల్ల రైతుకు నష్టం గానీ, లాభం గానీ ఎవరు నడిపినా ఉండదని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం షుగరు ఫ్యాక్టరీలను నడుపుతునప్పుడు గత నాలుగైదు సంవత్సరాల నుండి చూస్తున్నాము. రైతులకి కేన్ సప్లయి చేస్తే, సప్లయి చేసిన సంవత్సరానికి కూడా డబ్బులు చెల్లించే పరిస్థితుల్లో లేదు. ప్రయివేటు సక్టర్‌లో సప్లయి చేసిన వెంటనే ప్రైస్ చెల్లించే పరిస్థితి ఉంది. రైతులు కూడా తాము పండించిన పంటకు సరైన సమయంలో సొమ్ము చెల్లించాలని అంటున్నారు. కార్మికులు అనుకొన్న సమయంలో వేతనాలు తీసుకోలేకపోవడం, వారికి బోనస్, ఇన్‌సెంటీవ్‌లు గానీ, ఉద్యోగ భద్రత ఉంటుందనే నమ్మకం లేని పరిస్థితులు కార్మికుల్లో ఉంది. వారితో మాట్లాడినప్పుడు ఈ యూనిట్స్‌ని ఖచ్చితంగా నడపాలని, మూత పడకుండా చూడాలని అంటున్నారు. దీనిని పరిగణలోకి తీసుకొని నమ్మకంతో ఖచ్చితంగా నడిపిస్తామనే బాధ్యతతో, సమర్థవంతమైన యాజమాన్యాన్ని ఎంచుకొని వారి ద్వారా ప్రయత్నం చేస్తే చాలా వరకు కాపాడుకోవచ్చని తెలియజేస్తున్నాను. ఈ పరిశ్రమల విషయమై పొలిటికల్ యాంగిల్‌లో మాట్లాడవద్దని కోరుతున్నాను. లాభనష్టాలను బేరీజు వేసుకోవాల్సిన అవసరం ఉంది. పొలిటికల్ యాంగిల్‌తో ముడిపెట్టవ ద్దని నా అభిప్రాయం. తెలంగాణా ప్రాంతములోని ఎన్.ఎస్.ఎఫ్. యూనిట్లు మూత పడడానికి వీలు లేదు. యూనిట్స్‌ని ఎవరు నడుపుతారన్నది ముఖ్యం కాదు. తప్పకుండా వీటిని నడిపించాలి. వీటి ఎక్స్‌ప్యాన్షన్ జరగాలి. ఇంకా లక్షలాది ఎకరాల్లో చెరకు ఉత్పత్తి చేయాలి. సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. వేరే పంటలకు దీనికున్నంత గిరాకీ లేదు. యూనిట్స్ నడవడానికి వీలైన సలహాలు ఇవ్వాలి. సరైన నిర్ణయాలు తీసుకోవాలి. పరోక్షంగా మూత పడడానికి దారితీసే నిర్ణయాలు తీసుకొని, పట్టింపులకు పోయి రాజకీయ దృక్పధంతో మూతపడకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ విధంగా సమర్థతతో నడిపించగల శక్తి ఉన్న వారిని ఎంచుకొని వీటిని నడిపించాలని కోరుతున్నాను. యూనిట్స్ అన్ని నడిపించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి.సత్యారావు (చోడవరం):– అధ్యక్షా, షుగర్ ఫ్యాక్టరీల గురించి ఒకటి రెండు విషయాలు చెపుతాను. చక్కెర పరిశ్రమ వేలాది, లక్షలాది చిన్న సన్నకారు రైతులను ఆదుకొనే పరిశ్రమ. ఈ చెరకు పంట వేయడం ద్వారా సంవత్సరం పొడవునా పని కల్పించే అవకాశం ఉంటుంది. విత్తనాలు వేసిన దగ్గర నుండి ఫ్యాక్టరీకి చెరకు సప్లయి చేసే వరకు రోజూ ఏదో పని ఉంటుంది. లక్షా 50వేల మంది వ్యవసాయ కార్మికులను ఆదుకొనే పరిశ్రమ ఇది. కాని ప్రభుత్వం ప్రయివేటుపరం చేసి, అమ్మేస్తారనే మాట వార్తా పత్రికల్లో చూస్తే రైతులందరూ ఆందోళనలో ఉన్నారు. మొదటి దశలో పది ఫ్యాక్టరీలు అమ్మేస్తారని పత్రికల్లో వచ్చింది. రెండవ దశలో మా చోడవరం చక్కెర ఫ్యాక్టరీ ఉందని తెలిసింది. ఇది రాష్ట్రంలోనే ప్రథమస్థానం లో ఉంది. లభసాటిలో ఉంది. చోడవరం ఫ్యాక్టరీ, ఎటికొప్పాక, భీమసింగి ఫ్యాక్టరీలు రెండవ దశలో మూతపడతాయని పేపర్స్‌లో రావడం జరిగింది. కార్మికులు భయాందోళనతో ఉన్నారు. ఈ నష్టాలు రావడానికి ఎవరు కారకులు. రైతులు మంచి చెరకు పండించడం లేదా? లేక కార్మికులు సరిగా పనిచేయడం లేదా? చెప్పండి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల ఈ నష్టాలు వస్తున్నాయి.

ఉ.10.40

ఎందుకు చెప్పానంటే 1994 వ సంవత్సరంలో ఇలాగే షుగర్ ఫ్యాక్టరీలకు ఆర్థిక భారం కలిగినప్పుడు, అప్పుడు వున్నటువంటి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మొలాసిస్‌కి రేటు రూ 140 కి లైసెన్స్ ఉన్నటువంటి వారికి ఇచ్చే ఆనవాయితీ ఉండేది. టన్నుకు రూ .140 చొప్పున మొలాసిస్‌ను తీసుకు వెళ్లడం జరిగేది. టన్ను రూ. 140 కి తీసుకు వెళ్లి లక్షలాది లాభం పొందే లైసెన్స్ విధానం వుంటే దానిని రద్దు చేసిన తర్వాత ఒక టన్ను మొలాసిస్‌కు రూ. 2000 లేక రూ. 2,500 దాకా అమ్ముకునే అవకాశం కలిగింది . ఆ విధంగా అవకాశం వచ్చింది కాబట్టి ఆ రోజు 1994 లో ఆర్థిక సంక్షోభం నుండి బయటపడటం జరిగింది. ఆర్థిక సంక్షోభం నుండి నిలబడగలిగారు. ఆ విధంగా లాభాలు వచ్చిన సంవత్సరంలో టన్నుకు రూ. 50 లు రైతుకు అదనంగా చెల్లించడానికి వీలు పడింది. కార్మికులకు రెండు మాసాలు బోనస్ కూడా ఇవ్వడానికి వీలు పడింది. అదే విధంగా నడుపుకుంటూ పోయి, 1995 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత, పెద్దలు జగన్ మోహన్ రావు గారు చెప్పినట్లు పర్చేజ్ టాక్స్ రూ. 10 ఉన్న దానిని రూ. 90 కి పెంచడం వల్ల ఒక చోడవరం షుగర్ ఫ్యాక్టరీ నుంచే రూ. 3.30 కోట్లు క్యాష్ కట్టడం జరిగింది. అందుచేత ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి ధనాన్ని అంతా కూడా టాక్స్ కింద తీసుకుంటే ఆ ఫ్యాక్టరీలు నిలబడాలంటే ఎలా నిలబడతాయి? ఆర్థికంగా ఆదుకోమంటే ఎలా ఆదుకుంటాయి? ఆర్థిక సంక్షోభంలో ప్రభుత్వం ఈ విధానం వల్ల ఆర్థిక నష్టాలలోకి పోయిందన్నది వాస్తవం . పర్చేజ్ టాక్స్ పెంచడమే కాకుండా సకాలంలో కట్టలేదన్న ఉద్దేశ్యంతో దానికి వడ్డీ కూడా ప్రభుత్వం వసూలు చేసింది. అప్పుడు ప్రైవేట్ ఫ్యాక్టరీలు కొన్ని కోర్టుకు వెళ్లాయి. ఇది చాలా అన్యాయం, టాక్స్ కట్టలేని పరిస్థితుల్లో మళ్లీ వడ్డీ వసూలు చేయడం న్యాయం కాదని వారు చెప్పారు. కోర్టు తీర్పులో ఇది అన్యాయం కాబట్టి వారి డబ్బును వారికి వడ్డీతో సహా చెల్లించాలని చెప్పడం జరిగింది. నా వద్ద కోర్టు తీర్పు కాగితం ఉంది, తమకు పంపిస్తాను. కాబట్టి ప్రైవేట్ ఫ్యాక్టరీలకు ఇచ్చినపుడు కోపరేటివ్ ఫ్యాక్టరీలకు ప్రభుత్వం ధనాన్ని తిరిగి చెల్లిస్తే బాగుంటుంది. మా చోడవరం షుగర్ ఫాక్టరీ కోర్టుకు వెళ్లడం జరిగింది. అప్పుడు పెద్ది రెడ్డి గారు షుగర్ మినిస్టర్‌గా ఉన్నపుడు ఇదే సభలో నేను ఈ విషయం నేను చెప్పినపుడు స్పందించి మేము కట్టిన ప్రిన్సిపల్ అమౌంటు ఏదైతే ఉందో అది రూ . 84 లక్షలు మాత్రమే తిరిగి కట్టారు. ఇంకా కేసు కోర్టులో పెండింగులో ఉంది.

ఆర్థిక శాఖా మంత్రి గారు సభలో ఉన్నారు. ప్రభుత్వం పెండింగులో వున్న ఆ డబ్బు కూడా చెల్లించినట్లయితే తమ చిత్తశుద్ధిని నిరూపించుకున్నట్లవుతుంది. మేము కోర్టులో ఉన్న కేసును విత్‌డ్రా చేసుకుంటాము. రైతుల మీద మీకు సదభిప్రాయం వుందని మీరు ఆ విధంగా నిరూపించుకోండి. ఆ కాపీ కూడా నా వద్ద వుంది. మీకు పంపిస్తాను. ప్రభుత్వం ఫ్యాక్టరీలను ఆదుకుని రైతులు బాగుపడడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. ఏదో నష్టం వచ్చింది అంటే ఫ్యాక్టరీలకు ఏదో నష్టం వచ్చింది అనడం ఇక్కడ సభలో విన్నాము. రూ. 200 కోట్లు మీరు ఆ విధంగా ఫ్యాక్టరీలకు ఇచ్చినపుడు, ఇప్పుడు మీరు కొంత ధనం వెచ్చించి ఈ ఫ్యాక్టరీలు ప్రైవేట్ ఫ్యాక్టరీలుగా పోకుండా చూడండి.

ఉదాహరణ మా జిల్లాలో 4 షుగర్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఈ షుగర్ ఫ్యాక్టరీలకు చెరుకు సరఫరా చేయడమే కాకుండా అనకాపల్లి బెల్లం ఫ్యాక్టరీ విషయం మీకు తెలుసు. అది దేశంలోనే అది రెండవ స్థానంలో ఉంది. ఇది కాకుండా వరలక్ష్మి షుగర్స్‌కు మా చెరుకు పట్టుకు పోతున్నారు. టన్నుకు రూ. 650 మాత్రమే చెల్లిస్తున్నారు. కాబట్టి ప్రైవేట్ పరం అయితే , అందరం ఏకమైనట్లయితే వారు చెప్పినట్లు రూ. 400 ఇస్తామన్నా నష్ట పోయే పరిస్థితి ఉంది . అందుచేత ఈ ఫ్యాక్టరీలను ఆదుకోవాలని ఈ విధానాన్ని మానుకోవాలనీ, ప్రైవేట్ పరం చేసే ఆలోచన మానుకోవాలని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు):- అధ్యక్షా, ఈ స్పిన్నింగ్ మిల్స్ గానీ, చక్కెర ఫ్యాక్టరీలు గానీ ప్రభుత్వ కోపరేటివ్ సెక్టారును ప్రైవెటైజ్ చేసే కార్యక్రమంలో ఉన్న పెరుగుదల రేటు,జీవన ప్రమాణాలు, ఆర్థిక సంస్కరణలు, సరళీకృత విధానం వీటన్నింటికి సంబంధించి ప్రభుత్వానికి ఒక మైండ్ సెట్ ఏర్పడింది. మన దగ్గర వున్న వాటిని అమ్మేస్తే ఇబ్బందులన్నీ తప్పి

పోతాయని దాని అభిప్రాయం . ప్రభుత్వానికి బరువు బాధ్యతలు వుండవనే పద్ధతికి ఈ ప్రభుత్వం వచ్చింది. ఒక రకంగా ఇది గుడ్ గవర్నెన్స్. అంటే ఈ ప్రభుత్వం గుడ్ గవర్నెన్స్‌కు ఒక కొత్త నిర్వచనం ఇచ్చింది. ఆ నిర్వచనంలో ఇంట్లో ఉన్నటువంటి పూచిక పుల్లతో సహా అమ్మి పారవేయడమే. అదే విధంగా అమ్మిన వాటి ద్వారా వచ్చిన ధనంతో వారు విద్య, ఆరోగ్యాలను అభివృద్ధి పరుస్తామని చెప్పడం జరిగింది. ఏది ? విద్యను ఎక్కడ అభివృద్ధి పరచారు? ఆరోగ్యాన్ని ఏ విధంగా అభివృద్ధి పరచారు? ఈ విషయాలను మనం తెలుసుకోవలసిన అవసరం ఉంది.

ముఖ్యంగా నెల్లూరు కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్ గురించి సభ దృష్టికి నేను తీసుకు రావాలన్న ఉద్దేశ్యంతో దీనిని ప్రారంభించాను. ఈ స్పిన్నింగ్ మిల్ 1970 లో ప్రారంభించబడింది. 1983 లో 25 వేల స్పిన్నింగ్ స్పిండిల్స్‌తో ఒకొక్కటే పెరిగి పెద్దదయింది. ముఖ్యంగా ఈ స్పిన్నింగ్ మిల్‌ను సిలోన్, బర్మా కాందిశీకుల కొరకు 1970లో ఏర్పాటు చేయడం జరిగింది . దాని ద్వారా వారి జీవన ప్రమాణాలను పెంచాలన్న అత్యున్నత ఆశయంతో ప్రారంభించడం జరిగింది. ఈ ఫ్యాక్టరీని దాదాపు 27 ఎకరాల భూమిలో రూ. 5 కోట్ల తో ప్రారంభించారు. దాదాపు 25 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో కేవలం రెండు సార్లు మాత్రమే లాకౌట్ చేయడం జరిగింది. 2000–01లో ఆక్షన్ వేసిన తరువాత బహుశా జనవరి 20 వ తేదీన క్యాబినెట్ సబ్ కమిటీ ఈ ఆక్షన్ ను అప్రూవ్ చేసింది. దాదాపు దానిలో రితిక్ ప్రొడక్ట్స్ అనే వారు రూ. 10 కోట్లు కు కొనుగోలు చేశారు. ఏ రోజు ఆక్షన్ జరిగిందో, ఎప్పుడు జరిగిందో ఎవరికీ తెలియదు. నేను మునిసిల్ ఛైర్మన్‌గా ఉన్నాను. నాకు తెలియకుండానే ఆక్షన్ జరిగింది. తర్వాత నేను ఎమ్ఎల్ఏ అయ్యాను. పట్టణం నడిబొడ్డున ఉన్న ఈ స్పిన్నింగ్ మిల్‌కు ఎప్పుడు ఆక్షన్ వేశారో ఎవరికీ తెలియదని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. అమ్మేశారు. అయిపోయింది . ఈ రూ. 10 కోట్లకు కొన్నటువంటి స్పినింగ్ మిల్‌ను రూ. 20 కోట్లకు తిరుపతి ల్యాంకో వారు బేరం పెట్టారనే మాట నేను పేపర్లో చదివాను. ఈ విషయాలను తెలుసుకున్న తర్వాత లాంకో వారు కొనుగోలు చేయడానికి వెనుకకు పోయారు. ఇది వాస్తవంగా 27 ఎకరాల స్థలం . సరిగా దీనికి ఆక్షన్ వేస్తే దాదాపు రూ. 25 కోట్లు ఈ కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్‌కు ఆదాయం వస్తుంది . స్థలానికి లే అవుట్ వేస్తే రూ. 35 కోట్లు ఖచ్చితంగా ఈ రోజు వస్తాయని నేను మీ ద్వారా సభకు మనవి చేస్తున్నాను. 1999లో ఏర్పాటు చేసిన ఈ ఆక్షన్‌కు ఈ రోజు రూ. 3 కోట్లు మాత్రమే ఈ రితిక్ చెల్లించింది. ఈ ప్రొడక్ట్స్ వారు కేవలం రూ. 3 కోట్లు చెల్లించారు. ఈ రోజు వరకు రిజిస్ట్రేషన్ కార్యక్రమం జరగలేదు. అలా జరగకపోయినప్పటికి వాళ్లు రిజిస్ట్రార్ ద్వారానే ల్యాండును ఇండస్ట్రియల్ ఏరియా నుంచి రెసిడెన్షియల్ ఏరియాకు మార్చమని ప్రయత్నాలు చేశారు. అదీ విత్ రెజిస్ట్రార్. ఈ రోజు అక్కడ ఆల్‌రెడీ డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ రిజెక్ట్ చేసినప్పటికీ వీరు అలా చేస్తున్నారు. దీని ద్వారా రిజిస్ట్రేషన్ ఫీజ్ లాస్ అయింది. అలాగే ప్లాట్స్ చేసిన తరువాత కొనుగోలు దారులు వాళ్లే రిజిస్టర్ చేసుకుంటారు. ఈ రితిక్ ప్రొడెక్ట్స్ ఎవరో గానీ, ఈయన రూ. 10 కోట్లు మాత్రమే కొంటారు. ఈయన పేరే ఎక్కడ చూసినా వినపడుతోంది. సిఎమ్. రమేశ్ చౌదరి . ఈయన ముఖ్య మంత్రి రమేశ్ చౌదరిలాగా? ఈ భూమిని అమ్మే పరిస్థితి లేదు. రిజిస్ట్రేషన్ కాలేదు. అయినా గవర్నమెంట్ ద్వారా మళ్లీ 4 ఎకరాల భూమికి లెవీ ఎగ్జెంప్షన్‌కు పెట్టారు. నాలుగు ఎకరాలకు ఎగ్జెంప్షన్ కావాలని అడగడం జరిగింది. అదీ కాకుండా నాలుగు ఎకరాల 85 సెంట్లు వస్తుంది. దానిని కూడా ఆయన ఆక్యుపై చేసుకున్నారు. అసలు ఎవరు హ్యాండోవర్ చేశారు? ఎవరూ హ్యాండోవర్ చేయలేదు. జాయింట్ కలెక్టర్ గారి ఆధ్వర్యంలో జరిగిన మీటింగులో 11.2.2002 న ఎమ్‌డి స్పిన్నింగ్ మిల్ ఆథరైజేషన్ ఇచ్చారు. 2002 ఫిబ్రవరిలో గాని, అంతకు ముందు 13.10.2000 ప్లాన్ సబ్మిట్ చేశారు. డైరెక్ట్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ లో దానిని రిజెక్ట్ చేశారు. ఎందుకు చేశారు? కొనుగోలు దారుల పరిస్థితి ఏమిటి? ఎవరికీ తెలియకుండా ఆక్షన్ ఎప్పుడు జరిగింది . స్థబ్దుగా , రహస్యంగా చేయవలసిన వసరం ఏమి వచ్చింది ? దీని మీద ఏమైనా కోర్టు వ్యవహార ం జరిగిందా తెలియజేయవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

ఉ.10.50

దీని మీద ఏదైనా కోర్టు వ్యవహారం జరిగిందా? ఎంతమంది బిడ్డర్సు? 800 మంది కార్మిక కుటుంబాలు ఉన్నాయి . వాళ్లు అందరూ ఈ ఫ్యాక్టరీలో షేర్ హోల్డర్సు, 10 వేల మందికి విఆర్ఎస్ ఇచ్చి ఇంటికి పంపించారు. 800 మంది షేర్‌హోల్డర్సుకు లాభాలు అన్నీ పంచే అవకాశం వుందా? లేదా? 4 ఎకరాల 85 సెంట్సు శిఖం భూమి ఏమి చేయబోతున్నారు? ధర కట్టించుకుంటున్నారా? లేదా? ఈ రోజే నాకు కొత్తగా తెలిసింది రిజిస్ట్రేషన్ లేకుండానే వాళ్లు రోడ్లు వేసుకున్నారు, దీనికి అప్రూవల్ రాలేదు, ప్రక్కనే ఉన్నటువంటి కసపర్తిపాడు పంచాయితీలో నుంచి మట్టితోలుకొని వచ్చి రోడ్లు వేస్తున్నారు. ఏమి అధికారంతో వీళ్లు ఇవి అన్నీ చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ అయ్యేవరకు రోడ్లు వేయడం, ప్లాన్‌లు తయారు చేయడం వీటి అన్నీటిని ఆపుదల చేస్తారా? లేదా? సరైన ధర కోసం రిఆక్షన్ పెడతారా? లేదా? అని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈరోజువరకు రిజిస్ట్రేషన్ కాక ముందే వాళ్లకి అనధికారంగా స్థలాన్ని హ్యాండ్ఓవర్ చేసినటువంటి అధికారి మీద యాక్షన్ తీసుకుంటారా లేదా? మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. స్పినింగ్ మిల్సు ముఖ్యంగా బర్మా, సిలోన్, కాందిశీకుల జీవనోపాధి కోసం ఏర్పాటు చేసినటువంటివి. ఆక్షన్ జరిగిన విషయం షేర్ హోల్డర్సుకు ఎవరికి తెలియదు. ఎం డి. రిజిస్ట్రేషన్ లేకుండా సైట్ వాళ్లకు హ్యాండ్ఓవర్ చేశారు. ఎందుకు చేశారు? ఎవరు సి.ఎం . రమేష్, ముఖ్యమంత్రి రమేషా లేకపోతే ఇంకా ఎవరన్నా ఏమి అనేది మాకు అర్థం కాకుండా చస్తున్నాము. అతను పాడింది, అతను టెండరు వేసింది , అతన్ని ప్రభుత్వంలో కనీసం మంత్రులు కూడా తాకే అటువంటి పరిస్థితి లేదు. ఈ రోజు అటువంటి పరిస్థితిలో ఆయన ఉన్నారు.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి(రాపూరు): అధ్యక్షా, రాష్ట్రంలో ప్రభుత్వ పరంగా సహకార రంగంలో ఉన్నటువంటి చెక్కర కర్మాగారాలు, స్పిన్నింగ్ మిల్సు ఇవి అన్నీ వాటియొక్క లాభనష్టాల మీద బేరుజు వేస్తూ సరళీకృత విధానం అనేటటువంటి పద్ధతిలో వాటిని అమ్మాలని అనుకుంటున్నారు. ఇది మనం ఈ నాడు ప్రస్తావన చేస్తున్నాము. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లాలో కొవ్వూరు కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ 1974లో సహకార చట్టం ప్రకారం రిజిస్టర్ చేసి 197879 సంవత్సరంలో రన్‌గ్‌లో వుంది క్రషింగ్‌కు రావడం జరిగింది. ఈ ఫ్యాక్టరీని ప్రారంభించినప్పుడు ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్స హించాలి, కేవలం నెల్లూరు జిల్లా డెల్టా ప్రాంతం రైతాంగం వరి పైరు మీదనే ఉన్నటువంటి ప్రత్యామ్నాయ అయిన వ్యవసాయంలో వాళ్లను భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో సహకార రంగంలో చెక్కర కర్మాగారాన్ని ఏర్పాటు చేసి చెరకు పంటను పండించడానికి రైతులను ఆ నాడు ప్రోత్సహించింది. దాదాపు 1250 టన్నులు క్రషింగ్ కెపాసిటి ఫ్యాక్టరిని ఆ నాడు ప్రారంభించడం జరిగింది. ఆ నాటి నుంచి నేటివరకు కూడా అంటే 198283 సంవత్సరం నుంచి చెరకు పంటను పండిస్తున్నారు. ఆ నాటి నుంచి కూడా చెక్కర కర్మాగారం పెద్దఎత్తున చాలా బాగా పనిచేయడం జరుగుతుంది. కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్‌లో ఒన్ ఆఫ్ ద బెస్టు షుగర్ ఫ్యాక్టరీ దీనికి చాలా సార్లు అవార్డు కూడా వచ్చింది. ఈ చెక్కర కర్మాగారం 1250 టన్నుల నుంచి స్వయంశక్తితో లాభాలతోనే 1500 టన్నుల కెపాసిటీకి పెంచడానికి కూడా వాళ్లు ప్రయత్నం చేయడం జరిగింది. 1500 టన్నుల కెపాసిటీతో నే అప్పటి నుంచి పనిచేయడం జరుగుతోంది. ఈ విధంగా అంచెలంచెలుగా పెరుగుతూ ఈ నాటి వరకు అంటే 20 సంవత్సరాలు షుగర్ ఫ్యాక్టరీ లాభాలబాటలో నడిచింది. ఇప్పటివరకు సహకార రంగంలో ఉన్నటువంటి చెక్కర ఫ్యాక్టరీలలో అగ్రగామిగా ఈ రాష్ట్రంలో అందరికి కూడా తలమానికంగా ముఖ్యంగా నెల్లూరు జిల్లా రైతాంగం ఉన్నటువంటి విషయం ఒకసారి గుర్తుంచుకోవాల్సిన అవసరం వుంది. ఈ ఫ్యాక్టరీ 3,665 మంది రైతులు వాటా దారులతో ఈ యొక్క ఫ్యాక్టరీ నడుస్తుంది. 1,25,192 షేర్సు ఉన్నాయి. ఈ మధ్య ప్రభుత్వం నుంచి ఫ్యాక్టరీకి సంబంధించిన భూమి విషయం, ఫ్యాక్టరీయొక్క లాభనష్టాలు, క్రషింగ్ సిస్టమ్ , వీటి అన్నీటి గురించి ప్రభుత్వం ఒక నివేదిక కావాలని కోరడం జరిగింది. ఈ నివేదిక వచ్చిన తరువాత ఆ ప్రాంతంలో ఉన్నటువంటి చెక్కర కర్మాగారంలో ఉన్నటువంటి వాటా దారులు రైతులు కాని ఫ్యాక్టరీ మూసివేయబోతున్నారేమో? రాబోయో సంవత్సరాలలో ఎటువంటి పరిస్థితులలో కూడా కోపరేటివ్ సెక్టారుల్లో ఉండదేమో అనేటటువంటి భయాందోళనలు రైతాంగానికి ఉందని చెప్పడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను. ఇప్పుడు ఉన్న 1500 టన్నుల నుంచి 16 కోట్ల రూపాయల రుణాన్ని మంజూరు చేసి 2500 టన్నుల కెపాసిటీకి ఈ ఫ్యాక్టరిని పెంచడం జరిగింది. ఈ 20 సంవత్సరాల నుంచి ఈ

కర్మాగారం  ఎప్పుడు కూడా నష్టాలలో లేదు, లాబాల బాటలోనే నడిచింది. ఈ మధ్య కాలంలో  2500 టన్నులకు పెంచిన తరువాత  ఈ ఒక్క సంవత్సరమే కొంచెము వెనుకబడి తేడా వస్తే  ఆ ఫ్యాక్టరీని అమ్మివేయాలి, మూసివేయాలి అనేటటువంటి వితండవాదం  ప్రభుత్వం చేయడం  మాత్రం సరైనటువంటిది కాదు.   ఈ యొక్క చెక్కర కర్మాగారానికి  కోజనరేషన్ ప్లాంట్ కూడా మంజూరు చేయడం జరిగింది.   దానిని ఈ నాడు ప్రారంభించడానికి  తయారు అవుతున్నారు.  ఈ నాడు సహకార రంగంలో ఉన్నటువంటి ఫ్యాక్టరీ యాజమాన్యం ఇప్పటికే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.   ఈ మాసంలో జరిగినటువంటి బోర్డు మీటింగ్‌లో పాలకవర్గంలో  ఈ యొక్క ఫ్యాక్టరీని  మూసివేయడానికి వీలులేదని ప్రయివేటీకరణ చేయడానికి వీలులేదని, దీనిని కోపరేటివ్ సెక్టార్లో  ఉంచండి  మేము దీనిని మెయిన్‌టైన్ చేసుకుంటాము, లాభాల బాటలో నడిపించుకుంటాము చెప్పి అందరూ కూడా కోరడం జరిగింది.  ఉద్యోగస్థుల సంఘాలు అన్నీ కూడా  కోరడం జరిగింది.   ఈ యొక్క ఫ్యాక్టరీని ఆధారం చేసుకొని దాదాపు 4 వేల రైతు కుటుంబాలు దీనిలోభాగస్వాములుగా వున్నారు.  6 వేల మంది వ్యవసాయ కూలీలు భాగ స్వాములుగా ఉన్నారు.   ఈ కర్మాగారంలో 800 మంది కార్మిక కుటుంబాలు ఉన్నాయని చెప్పి మీకు మనవిచేస్తున్నాను.
ఉ.11.00

పెద్దయెత్తున రైతుల భాగస్వామ్యం ఉన్నటువంటి కోవూరు షుగర్ ఫ్యాక్టరీని ప్రైవేటీకరించటానికి, మూసివేయటానికి, ఆక్షన్ వేయటానికి ప్రయత్నంచేయటం మంచిది కాదు, సమంజసం కాదని మంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను.  వేల సంఖ్యలో రైతు కుటుంబాల, వ్యవసాయకూలీల భాగస్వామ్యం ఉండి లాభాల బాటలో పయనిస్తున్న దీనిని ఈవిధంగా చేయటం తగదు.  2,500 టన్నుల కెపాసిటి కలిగిన ఈ చెక్కర కర్మాగారాన్ని నిర్మించాలంటే రూ.100 కోట్ల పైచిలుకు ఖర్చుచేయాల్సి వస్తుంది.  అటువంటి దీనిని వేలంపాట పేరుతో అయిదు లేక పది కోట్లకు అమ్మబోతున్నారు.  ఆక్షన్‌ను మేనేజ్ చేసుకుని ఈ ఫ్యాక్టరీని కొనుగోలుచేసిన వారు తరువాత దీనిని నడపరు.  మెషినరీని పాత ఇనుము వారికి అమ్ముకుంటారు, స్థలంలో లేఅవుట్ వేసి ఇళ్ల స్థలాల క్రింద అమ్ముకుంటారు.  ఆవిధంగా చేస్తూ పోతే పరిశ్రమలపై ఆధారపడి బ్రతుకుతున్న వేలాది కుటుంబాలకు జీవనోపాధి ఏవిధంగా కల్పిస్తామో ఆలోచించండి.  ఇండియన్ సిమెంట్స్ విషయం గతంలో  ఇదే సభలో మాట్లాడుకున్నాము.   కొన్ని వందల కుటుంబాలకు జీవనోపాధిని కల్పించేందుకు ప్రభుత్వం 2,500 కోట్లు సబ్సిడి ఇవ్వటం జరిగిందని చెప్పారు.  ఆవిధంగా ఇచ్చిన దాఖలాలగురించి కూడా మనం మాట్లాడుకున్నాము.  ఇన్ని వేలమంది రైతుల భాగస్వామ్యంలో ఉన్న ఈ ఫ్యాక్టరీని, ఇప్పటివరకు లాభాలబాటలో పయనిస్తున్న ఈ ఫ్యాక్టరీని ఆదుకునే ప్రయత్నం చేయకపోగా మూసివేసే ప్రయత్నం చేయటం మంచిది కాదు.

ఇప్పుడే వివేకానందరెడ్డిగారు మాట్లాడారు.  బర్మా, సిలోన్ కాందిశీకులకోసం కేంద్రప్రభుత్వ నిధులతో స్థాపించబడిన కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్‌ను నష్టాల ఊబిలో ఉందనే పేరుతో అమ్మివేయటం జరిగింది.  అమ్మేప్పుడు కండిషన్ పెట్టాలి. కొన్నటువంటివారు ఈ మిల్‌ను నడపాలని, కార్మికులకు జీవనోపాధి చూపించాలని కండిషన్ పెడితే బాగుండేది.  ఆవిధంగా చేయకపోవటంవల్ల కొనుగోలుచేసిన వ్యక్తులు ఏవిధంగానైనా చేసుకోవచ్చుననే పర్మిషన్ మీరు ఇచ్చినందున వారు మెషినరీని పాత ఇనుమువారికి అమ్మారు, స్థలాలన్నింటిలో ప్లాట్లు పెట్టి మునిసిపల్ టౌన్ ప్లానింగ్‌వారికి అప్లికేషన్ పెట్టుకున్నారు.  అదేవిధంగా ఈ ఫ్యాక్టరీని కూడా తయారుచేస్తే ఆ ప్రాంత రైతాంగానికి, వ్యవసాయదారులకు, వ్యవసాయకూలీలకు న్యాయం జరగదు.  కాబట్టి దీనిని పునరాలోచన చేయండి.  ఇచ్చిన నోట్స్‌లో ఫేజ్.1 అని ఇచ్చారు.  అందులో కోవూరు షుగర్ ఫ్యాక్టరీ పేరులేదు.  ఫేజ్.1 అని చూపిస్తున్నారంటే ఫేజ్.2 మరొకటి ఉన్నట్లుంది.  ఆ ఫేజ్.2లో ఏయే ఫ్యాక్టరీలు ఉన్నాయి?  ఏయే పరిశ్రమలను ప్రైవేటైజ్ చేయబోతున్నారు?  ఈ వివరాలు సభకు తెలియచేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది.  కోవూరు చెక్కర కర్మాగారం రైతులకు, వ్యవసాయకూలీలకు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య(జనగామ):  వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి కల్పన అనే మూడు అంశాలపై ఈనాడు ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి.  రాజరికపు వ్యవస్థలో 1934లో వరంగల్‌లో అజాంజాహి మిల్లు స్థాపించబడింది.  10,000

మందికి ఉపాధి కల్పించిన ఈ ఫ్యాక్టరీ నేడు నిర్లక్ష్యానికి గురవుతున్నది. ప్రభుత్వం ఏమీ చేయలేకపోతున్నది. ఇది నేను కేవలం ఆరోపణల కోసం చెబుతున్నది కాదు. దీనికి ఒక చరిత్ర ఉన్నది, ప్రజల సెంటిమెంట్ ఉన్నది. ఇది నాటినుండి నేటివరకు నడుస్తున్న ఒక చక్కటి కాంపోజిట్ మిల్లు. బి.ఐ.ఎఫ్.ఆర్.కు ఈ ఇష్యూ వెళ్లినప్పుడు గత మూడు, నాలుగేళ్లుగా చాలామంది చాలా రకాలుగా ప్రామిసెస్ చేశారు. 1999లో ముఖ్యమంత్రిగారు వరంగల్ వచ్చినప్పుడు ఖచ్చితంగా ఈ ఫ్యాక్టరీని రివైవ్ చేస్తామని చెప్పారు. తరువాత ఈ సభలో కూడా కేటగారికల్‌గా ఎస్యూరెన్స్ ఇచ్చారు. అంతేకాకుండా దేవాదుల ప్రాజెక్ట్ లోకల్‌బాడి ముందుకు వచ్చినప్పుడు అప్పటి సభలో ఎస్యూరెన్స్ ఇచ్చారు, రివైవ్ చేస్తామన్నారు.

జిల్లా కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఎ.లు, అన్ని పార్టీల నాయకులు, యూనియన్ అధ్యక్షులతో కలిసి ముఖ్యమంత్రిగారిని ఇదే హౌస్‌లో వారి ఛాంబర్‌లో కలిసినప్పుడు కూడా కేటగారికల్‌గా ఎస్యూరెన్స్ ఇచ్చారు. నిన్నమొన్న, రెండు మాసాల క్రితం వరంగల్ వెళ్లినప్పుడు సభాముఖంగా ఎస్యూరెన్స్ ఇచ్చారు. ఇన్ని ఎస్యూరెన్సెస్ ఇచ్చినప్పటికీ ప్రభుత్వం బి.ఐ.ఎఫ్.ఆర్. ముందున్న కేసు మీద ఈ కాంపోజిట్ మిల్లును రివైవ్ చేస్తామని ప్రపోజల్ పెట్టలేదు. ఎన్.డి.ఎ. తరఫున ఎ.పి.కె.కె.ఎమ్.లో ఒక సభ్యుడు ఉంటారు. క్లోజర్ నోటీసు ఇచ్చినప్పుడు ఆ సభ్యుడు కూడా ఏమీ మాట్లాడలేదు. రివైవ్ చేయటం ఏమోగాని క్లోజర్ వద్దనే అబ్జక్షన్ కూడా పెట్టలేదు. ఈ కార్యక్రమాలన్నీ చూస్తుంటే మాకేమీ అర్థంకావటంలేదు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి కల్పనల గురించి మనం ఏమి ఆలోచిస్తున్నాము? వాటిపై ఈ ప్రభుత్వం స్పందించవలసిన రీతిలో స్పందించటంలేదు. ఈ పరిస్థితులు ఒక చేదు అనుభవం. This house today stands as a mute witness to the tall promises and also negligence. 1996లో బి.ఐ.ఎఫ్.ఆర్. క్లోజర్ నోటీసు ఇచ్చి ప్రభుత్వానికి చెప్పినప్పుడు కేంద్రప్రభుత్వం కేబినెట్‌లో దీనికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవటం జరిగింది. ఈనాడు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్లయితే కేంద్రప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి బి.ఐ.ఎఫ్.ఆర్. నిర్ణయాన్ని తిరగతోడించి క్లోజ్ చేయకుండా రివైవ్ చేయవలసిన అవసరం ఉన్నది. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ప్రజల నమ్మకానికి, విశ్వాసానికి అద్దంపట్టేట్లు ఉండాలి. నమ్మకం వమ్ముచేసి అమ్మకానికి పెట్టే పరిస్థితి తీసుకురావద్దని సభాముఖంగా మనవిచేస్తున్నాను.

శ్రీ పి. వేణుగోపాలరెడ్డి: అధ్యక్షా, అనంతపురం జిల్లాకు బ్రిటీష్‌వారు ఎటువంటి పేరు పెట్టారంటే, ''అనంతమైన పూర్'' పరిస్థితులు నేడు నెలకొన్నాయి. అటువంటి జిల్లాలో హిందూపురంలో దాదాపు 4, 5 నియోజకవర్గాలకు ఉపయోగపడేటువంటి దాదాపు రూ.50 కోట్లు విలువచేసే నిజాం షుగర్ ఫ్యాక్టరీని కేవలం రూ.5 కోట్లకు అమ్మటం జరిగింది. నేను, రఘువీరారెడ్డిగారు, దివాకరరెడ్డిగారు ఆనాడు శాసనసభ్యులము కాకపోయినప్పటికీ ఆ కార్యక్రమానికి అడ్డుపడి న్యాయంచేసేవిధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అక్కడ ఉన్న రైతాంగాన్ని ఆదుకోండని పదేపదే ముఖ్యమంత్రిగారికి చెప్పాము. హిందూపురం ప్రక్కనే ఉన్న హోసూర్‌లో ఏవిధంగా ఇండస్ట్రీస్ ఉన్నాయో ఆవిధంగా హిందూపురంను రెండవ హోసూర్‌గా మారుస్తానని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ముకుళిత హస్తాలతో మేము దయచేసి ఆదుకోండని ఎన్ని రకాలుగా చెప్పినా వినకుండా దాదాపు 165 ఎకరాల విస్తీర్ణంలోగల షుగర్ ఫ్యాక్టరీని కేవలం రూ.5 కోట్లకు అమ్మటం జరిగింది. వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిజాం షుగర్ ఫ్యాక్టరీని స్థాపించారు. అక్కడ 5, 6 నియోజకవర్గాల పరిధిలో చెరుకు పండించే రైతులు బ్రహ్మాండమైన మంచి క్వాలిటీ చెరుకు అందించారు. లేటెస్ట్‌గా పెట్టిన మెషినరీ కాబట్టి బ్రహ్మాండమైన క్వాలిటీ వచ్చింది. ఆరోజు ఫ్యాక్టరీ స్థాపించినప్పుడు రైతులు వారి భూములను విరాళంగా ఇచ్చారు. కనీసం ఆ విరాళంగా ఇచ్చిన భూములనైనా ఇవ్వలేదు. ఇది ఒకసారి పరిశీలిస్తే ప్రభుత్వంకు రైతులపై ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుంది. వారు ఒకే ఒక సాకు చెప్పారు. నీరు లేనందున రైతాంగంలో చెరుకు పండించే సామర్ధ్యం తగ్గిపోయింది కాబట్టి విధిలేని పరిస్థితిలో అమ్మామని చెప్పారు. అక్కడికి 30 కిలోమీటర్ల దూరంలో గౌరి డిస్టిలరీ కర్ణాటకలో ఉన్నది. అది చాలా ఓల్డ్ ఫ్యాక్టరీ. అక్కడ ఉన్నటువంటి ఫ్యాక్టరీ యాజమాన్యం, ప్రభుత్వం బోర్లు వేయించి రైతాంగం చెరుకు పండించేవిధంగా చేసి ఆ ఫ్యాక్టరీని బ్రహ్మాండంగా కాపాడుకుంటున్నారు.

ఉ.11.10

గతంలో ఈ హిందూపురం చక్కెర ఫ్యాక్టరీ కొనుగోలు చేయడానికి ప్రకాష్ రోడ్‌లైన్స్ వారు ఏడు కోట్ల రూపాయలకు టెండర్స్ వేయడం జరిగినప్పటికీ మరియు వాళ్లు ఇక్కడి రైతాంగం సహకారంతో ఫ్యాక్టరీని నడపడానికి ముందుకువచ్చినప్పటికీ వాళ్లను పట్టించుకోకుండా కేవలం ఐదు కోట్ల రూపాయలకే బెల్గాంకు చెందిన రెణుకా సుగర్స్ వారికి ఇవ్వడం జరిగింది. మరి అప్పుడు కార్మికులకు రైతులకు ప్రత్యామ్నాయాన్ని చూపించడం జరుగుతుందన్న అప్పటి చక్కెర శాఖామాత్యులు మరియు ఇప్పటి గౌరవ శాసనసభ్యులు శ్రీ పెద్దిరెడ్డి గారి హామీ ఇప్పటికి మూడేళ్లు గడిచిపోయినా అలాగే ఉండిపోయింది. ఆ మెషినరీ వెళ్లిపోయింది కాని వాళ్లకు ప్రత్యామ్నాయం చూపలేకపోయారు. హిందూపూర్‌లో కొత్త పరిశ్రమలు వస్తాయని మేము ఆశ పడుతుంటే ఉన్న పరిశ్రమా కాస్తా మూతపడిపోయింది. అదేవిధంగా మా అనంతపూర్ జిల్లాలోని గుంతకల్ స్పిన్నింగ్ మిల్లు చాలా పాతది. బాగా నడుస్తున్నటువంటిది. ఆ మిల్లు నిర్వహణ సంక్షోభంలో చిక్కుకున్నప్పుడు ఆ మిల్లును ఆదుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వం 1994లో దాదాపు ఏడు కోట్ల రూపాయలను రిలీజ్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి మ్యాచింగ్ గ్రాంటును రిలీజ్ చేసి ఆదుకోమని చెప్పడం జరిగింది. 1994 ఎలక్షన్ల సందర్భంలో ఆ మిల్లును తెరిపిస్తామని బ్రహ్మాండగా నడిపిస్తామని, అనేక విధాలుగా ఆదుకుంటామని వాగ్దానాలు చేసి అప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తన వాటా మ్యాచింగ్ గ్రాంట్ రిలీజ్ చేయకుండా ఆ మిల్లు మూతపడడానికి కారణమయ్యింది. ఆ మిల్లులో పనిచేస్తున్నటువంటి 1200 మంది కార్మికులు వీధినబడ్డారు. దాదాపు 20 మంది కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. మూతపడ్డ ఆ హిందూపురం చక్కెర ఫ్యాక్టరీ మరియు గుంతకల్లు స్పిన్నింగ్ మిల్లు కార్మికుల కుటుంబాలను ఆదుకోడానికి ఆనాడు మేము జోలె పట్టి జిల్లాలో అంతటా తిరిగి సేకరించిన డబ్బును ముఖ్యమంత్రి గారి నిధికి పంపించినప్పటికీ ఆ డబ్బు ఏమయిందో తెలియదు. హిందూపురం చక్కెర ఫ్యాక్టరీ మరియు గుంతకల్లు స్పిన్నింగ్ మిల్లు కార్మికులను ఆదుకోడానికి ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. అనంతపురం జిల్లాలో ఈమధ్య రైతులు తీవ్రమైన నిరసన వ్యక్తం చేసి ఆందోళనలు జరిపిన సందర్భంలో ప్రభుత్వం దిగివచ్చి ప్రత్యే ప్యాకేజీ ప్రకటించిన విధంగానే మూతపడిన హిందూపురం చక్కెర ఫ్యాక్టరీ మరియు గుంతకల్లు స్పిన్నింగ్ మిల్లు కార్మికుల కుటుంబాలు మరియు రైతులు తమను ఆదుకోవాలని కోరుతున్నారు. కాబట్టి వారు తమ నిరసన తెలిపి ఆందోళనా కార్యక్రమాలు జరపకముందే ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదుకోకపోతే అక్కడ జరగబోయే తీవ్ర పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసివుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్(డోర్నకల్)ః అధ్యక్షా,నాకు మాట్లాడడానికి అవకాశమివ్వండి.......

CHAIRMAN: I will call only those people whose names are here. If you want, you seek clarifications. If you don't want to remain in the House, you please go out.

డా.జి.కుతూహలమ్మ(వేపంజేరి)ః అధ్యక్షా, నిన్న పాల ఫ్యాక్టరీ మూసివేత గురించి ఈరోజు చక్కెర ఫ్యాక్టరీలు, స్పిన్నింగ్ మిల్లులు మూసివేత గురించి... రేపు ఇంకొక ఫ్యాక్టరీ గురించి.... ఈవిధంగా ఒక్కొక్క ప్రభుత్వరంగ సంస్థలు ప్రయివేట్ రంగానికి అమ్మివేస్తుండడం జరుగుతున్నది...... ఇది చాలా దురదృష్టకరం....... ఆర్థిక సంస్కరణలు చేపట్టిన తరువాత ప్రభుత్వ రంగం కాని, ప్రయివేట్ రంగంకాని..... లేదా ఏ రంగమైనా మెరుగైన పద్ధతులలో తమ సంస్థలను నడుపుతూ లాభాలను గడిస్తూ తమ సంస్థలోని కార్మికులు, ఉద్యోగులు తదితర సిబ్బందికి ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ఈ ఫ్యాక్టరీలను నెలకొల్పడం జరుగుతుంది. ముఖ్యంగా మా చిత్తూరు జిల్లాలో జీవ నదులు లేనందువల్ల పంటలు పండించే పరిస్థితి కూడా అంతంతమాత్రంగా ఉంది. పోనీ పెద్ద పెద్ద ఫ్యాక్టరీలైనా ఉన్నాయా అంటేప్రయివేటు ఫ్యాక్టరీలు లేవు. ప్రభుత్వపరంగా నడుస్తున్న పాల ఫ్యాక్టరీ ఒకటి, చక్కెర ఫ్యాక్టరీ ఒకటి ఉన్నాయి. అవి కూడ సహకారం గంలో ఉన్న పెద్ద ఫ్యాక్టరీలు. వాటిని మూసివేసి ప్రయివేట్ పరం చేయబోతున్నారన్న విషయాలు వినవస్తున్న నేపధ్యంలో అందులో పనిచేస్తున్న కార్మికులను ఆదుకోవలసిన అవసరం ఉంది. పాల ఫ్యాక్టరీగురించి నిన్ననే మాట్లాడుకున్నాము. దానిని ఎట్టి పరిస్థితుల్లో మూసే పరిస్థితి లేదన్నారు, సంతోషం. ఈరోజు చిత్తూరు మరియు

రేణిగుంటల్లో రెండు ప్రభుత్వరంగ సంస్థల షుగర్ ఫ్యాక్టరీస్ ఉన్నాయి. ఈనాడు చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీని మూసివేసి ప్రైవేటుపరం చేస్తున్నారు, వేలం వేస్తున్నారని చిత్తూరువాసులు గగ్గోలుపెడుతున్నారు. చిత్తూరు చెక్కర ఫ్యాక్టరీ మరియు రేణిగుంట చెక్కర ఫ్యాక్టరీలు 40 సంవత్సరాలుగా పనిచేస్తున్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు చిత్తూరు జిల్లానుండి వచ్చినవారే. ముఖ్యమంత్రిగారి జిల్లాలో ఉన్న ఈ రెండు ఫ్యాక్టరీలను మూతపడకుండా ఆదుకోవలసిన బృహత్తర బాధ్యత వారిమీద ఉంది. ఈ రెండు ఫ్యాక్టరీలు పతనావస్థకు చేరుకున్నాయి కాబట్టి వీటిలో పనిచేస్తున్న కార్మికులను, వీటి మీద ఆధారపడిన రైతులను ఆదుకోవాలి . చిత్తూరు చెక్కర ఫ్యాక్టరీలో 26 నుండి 30 కోట్ల రూపాయలు విలువచేసే చెక్కర నిల్వలు పేరుకు పోయినందున మూతపడే పరిస్థితి వచ్చిందని చెబుతున్నారు. అనేక ప్రభుత్వరంగసంస్థలను ఆదుకోవటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఋణాలు, సబ్సిడీలు ఇస్తున్నప్పుడు ఈ షుగర్ ఫ్యాక్టరీకి కూడా ఎందుకు ఇవ్వరు? కేంద్రప్రభుత్వంనుండి చెక్కర రిలీజ్ చేసి విక్రయించుకునే అనుమతులు రానందున చెక్కర నిల్వలు పేరుకుపోయి ఉండడంతో ఆ నిల్వలను ఆప్కాబ్‌కు కుదవపెట్టి అప్పులుతీసుకున్నారు. ఆ అప్పులపైన వడ్డీలు ఇబ్బడిముబ్బడిగా పెరిగి తడిసి మోపెడయ్యాయి. ఈ పరిస్థితి చూస్తుంటే తండ్రి కట్టిన ఇంటిని కొడుకు పీకి దిట్టంగా పందిరి వేసుకుంటే చాలు, ఇళ్లు ఎందుకు అని అనుకున్నట్లుగా ఉంది. ఇది మంచి పద్ధతి కాదు. కాబట్టి ప్రభుత్వం ఆ ఫ్యాక్టరీని ఆదుకుని కార్మికులకు ఉపాధి కల్పించవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. ఈ ఫ్యాక్టరీ జిల్లాలోని 21 మండలాల పరిధిలో 200 నుండి 300 గ్రామాల రైతులను ఆదుకుంటున్న ఫ్యాక్టరీ. అదేవిధంగా రేణిగుంట ఫ్యాక్టరీ కూడా 15 మండలాల పరిధిలోని 200 నుండి 300 గ్రామాల రైతులను ఆదుకుంటున్నది. కాబట్టి దీనిని కూడా ఆదుకోవటానికి ఋణాలు ఇచ్చి రివైవ్ చేసి మంచి పద్ధతిలో నడిపించాలని కోరుతున్నాను. ఈ షుగర్ ఫ్యాక్టరీ ఛైర్మన్ అయిన రామకృష్ణ గారు ఇటీవలనే ముఖ్యమంత్రిగారిని కలిసి రూ.4.50 కోట్లు ఋణంగా ఇవ్వమని కోరగా దానికి ముఖ్యమంత్రిగారు హామీ ఇవ్వటం జరిగింది. ఈ ఋణం మంజూరు అయితే రైతులకు చెల్లించవలసిన రూ.90 లక్షలు పెండింగ్ బిల్లులు చెల్లించటంవలన రైతులకు ప్రయోజనం కలుగుతుంది. నవంబర్ నుండే సీజన్ మొదలైంది కాబట్టి ఈ క్రషింగ్ సీజన్‌లో వారికి డబ్బు పే చేయటానికి మరియు రేపు వచ్చే సీజన్‌లో వారికి కావలసిన వర్కింగ్ క్యాపిటల్‌ను ఇవ్వటానికి ఉపయోగపడుతుంది. ఈ ఫ్యాక్టరీ 90 ఎకరాల ఆవరణలో విస్తరించి ఉన్నది. కాబట్టి అనేక క్రొత్త యాన్సిలరీ యూనిట్స్ పెట్టటానికి కూడా అవకాశం ఉన్నది. కాబట్టి దీనిని పునరుద్దరించి పూర్వ వైభవాన్ని తీసుకురావలసినదిగా కోరుతూ శెలవుతీసుకుంటున్నాను.

ఉ 11.20

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డిః అధ్యక్షా, ఈ ప్రభుత్వ విధానాల వల్ల, నిర్ణయాల వల్ల, మేనేజ్‌మెంట్ల యొక్క నిర్లక్ష్యం వల్ల లాభదాయకంగా నడిచిన ఫ్యాక్టరీలన్నింటినీ కూడా ఈనాడు నష్టాలలోకి నెట్టి వేయడం జరుగుతోంది. తద్వారా వాటిని అమ్మివేయడమో, లేకపోతే ప్రైవేటైజ్ చేయడమో జరుగుతోంది. ఈ ఫ్యాక్టరీలను క్లోజ్ చేసే ముందు అవి ఏ కారణాల వల్ల నష్టాల్లోకి కూరుకపోయాయో తెలుసుకుని, వున్నటువంటి లోటుపాట్లను సరిచేసి ఆ ఫ్యాక్టరీలను లాభాల్లో నడిచే విధంగా గవర్నమెంటు తగిన నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను. సుమారు 1955 వ సంవత్సరంలో నిజాం ప్రభువు నిజాం షుగర్ ఫ్యాక్టరీని స్థాపించడం జరిగింది. దీనిలో వచ్చిన లాభాలతో వేరే ప్రాంతాలలో కొన్ని యూనిట్లను స్టార్ట్ చేయడం జరిగింది. 1992-93 వరకు లాభాల్లో నడిచిన ఈ యూనిట్లు యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల, ప్రభుత్వ నిర్ణయాల వల్ల ఈనాడు నష్టాలలోకి నెట్టివేయడం జరుగుతోంది. కార్మికులను, కర్షకులను దగా చేస్తూ, ప్రపంచ బ్యాంకు షరతులకు లోబడి ఈవిధంగా ప్రైవేటీకరణ చేయడం జరుగుతోంది. మొత్తం ప్రపంచానికి తీపిని పంచిన ఈ నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఈనాడున్న చేదు పరిస్థితిని దిగమింగుకోలేక పోతోందనే విషయాన్ని ప్రభుత్వం గమనించవలసిందిగా కోరుతున్నాను. జహీరాబాద్ గాని, మెట్‌పల్లి యూనిట్లకు సంబంధించి నవీకరణ పేరుతో సముచితమైన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్ల, 1250 టిసిడి నుంచి 2500 టిసిడి కెపాసిటీ వుండే బొబ్బిలి షుగర్ ఫ్యాక్టరీ విషయంలో కూడా అనేక అవకతవకలైన నిర్ణయాలు తీసుకోవడం వల్ల అవి ఈనాడు నష్టాల్లోకి నెట్టివేయడం జరిగింది. దీని వల్ల రైతులకు దారుణ అన్యాయం జరిగి, చెరకు పంట వేయాలంటే ముందుకు రాకపోవడం వల్ల చక్కెర నగర్‌లో, మెట్‌పల్లిలో చక్కరే లేకుండా పోతోంది.

ఇకపోతే డిస్టిలరీస్ వున్నాయి. వాటిని సక్రమంగా వినియోగించుకున్నట్లయితే లాభాల్లో నడిచే అవకాశం వుంటుంది. డిస్టిలరీస్ నడిచే పది నెలల్లోనైనా వాటిని సక్రమంగా నడిపించినట్లయితే లాభాలు వచ్చే అవకాశం వుంటుంది. తద్వారా రైతులకు, కార్మికులకు న్యాయం చేసినట్లవుతుంది. ఈనాడు పర్చేజ్ ట్యాక్స్‌ను వసూలు చేస్తున్నారు, దాన్ని వసూలు చేయకుండా నిలుపుజేయాలి. రైతులకు మద్దతు ధరలు ఇవ్వడానికి అనేక చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వం చెబుతోంది గాని చెరకు రైతులకు కనీస మద్దతు ధర లభించడం లేదు. రైతులకు ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిలు ఎన్నో వున్నాయి, వాటిని వెంటనే రైతులకు ఇపించవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, స్పిన్నింగ్ మిల్లుల పరిస్థితి కూడా అదే రకంగా వుంది. ఇటీవల కాలంలో గవర్నమెంట్ ఫ్యాక్టరీలను, అదే విధంగా ప్రైవేటు ఫ్యాక్టరీలను కూడా క్లోజ్ చేయడం జరిగింది. వేలాది మంది కార్మికులు, కర్షకులు వీటి పైన ఆధారపడి బ్రతుకుతున్నారు. వాటి మూసివేతకు గల కారణాలను తెలుసుకుని, అవి రన్ అయ్యేందుకు తగిన విధంగా చర్యలు తీసుకుని వారికి తగిన న్యాయం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా నియోజవర్గం నర్సాపూర్‌లో గల శివంపేట మండలంలో 1983లో సత్యం కంప్యూటర్స్‌కు చెందిన సత్యం స్పిన్నింగ్ మిల్లును ఏర్పాటు చేయడం జరిగింది. అందులో పదమూడు వందల మంది కార్మికులు పని చేసే వారు. మొదటి నుంచి కూడా లాభాల్లో నడిచిన ఫ్యాక్టరీని , 1999 నుంచి యాజమాన్యం దాన్ని పట్టించుకోకపోవడం వల్ల ఈనాడు ఆ కార్మికులందరూ కూడా రోడ్డున పడే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ ఫ్యాక్టరీని ఎందుకు ఆవిధంగా నడిపిస్తున్నారు, యాజమాన్యం లోపాలు ఏమిటి? అనే దాన్ని తెలుసుకుని, ఆ ఫ్యాక్టరీని ముందుకు తీసుకెళ్లినట్లయితే అక్కడ వుండే రైతులకు, అందులో పని చేసే కార్మికులకు న్యాయం చేసినట్లవుతుంది. నేను మనవి చేసేదేమంటే, మన కుటుంబంలో ఎవరికైనా ఆరోగ్యం పాడైతే, వెంటనే వారిని డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లి ట్రీట్‌మెంటు, మందులు ఇప్పిస్తాం, అదే విధంగా నష్టాల్లో వున్న ఈ ఫ్యాక్టరీలన్నింటికి కూడా ప్రభుత్వం చేయూతను ఇచ్చి వాటిని ముందుకు తీసికెళ్లితే బాగుంటుందని కోరుతున్నాను. నిన్న గౌరవ మంత్రివర్యులు విద్యాధర్‌రావు గారు మాట్లాడుతూ, నీరు-మీరు లాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టడానికి కాంగ్రెస్ వాళ్లు ముందుకు రావడం లేదని అన్నారు. మరి కార్మికులను, కర్షకులను పట్టించుకుని ఆదుకోవడానికి తెలుగుదేశం ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదని అడుగుతున్నాను. కాబట్టి నష్టాల్లో వున్న ఫ్యాక్టరీలను అమ్మేయకుండా, సరైన నిర్ణయాలు తీసుకుని, కర్షకులకు, రైతులకు తగు విధంగా న్యాయం చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎం . తిప్పేస్వామి(పలమనేరు): అధ్యక్షా, చిత్తూరులో వుండే షుగర్ ఫ్యాక్టరీని మూసేస్తున్నారని, అమ్మేస్తున్నారని చెప్పి జిల్లాలో అన్ని దినపత్రికలలో రావడం జరిగింది. ఈ సందర్భంగా తమరి ద్వారా ఒక విషయాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. రాయలసీమ ప్రాంతంలో అది పెద్ద షుగర్ ఫ్యాక్టరీగా వున్న దీన్ని మొట్టమొదట 1962లో స్టార్ట్ చేశారు. అప్పటి నుంచి కూడా 14వేల మంది క్రేన్ గ్రోయర్స్ సభ్యత్వంతో, 870 మంది కార్మికులతో ఈ ఫ్యాక్టరీ చాలా చక్కగా పని చేస్తూ వచ్చింది. అయితే ఈ మధ్య కాలంలో ప్రభుత్వం చేపట్టిన కొన్ని చర్యల వల్ల ఈ ఫ్యాక్టరీ పూర్తిగా నష్టాల్లోకి నెట్టివేయబడడం జరిగింది. అయినా ఇప్పటికి కూడా ప్రతి సీజన్‌లో 2.5 లక్షల మెట్రిక్ టన్నులకు తక్కువ కాకుండా చెరకును క్రష్ చేస్తోంది. రోజుకు 1600 మెట్రిక్ టన్నులను క్రష్ చేసే కెపాసిటీ వుంటే, ఇప్పటికీ కూడా రోజుకు దాదాపు రెండు వేల మెట్రిక్ టన్నులను క్రష్ చేసే కెపాసిటీతో ఈ ఫ్యాక్టరీ నడుస్తోంది. అయితే ఈ ఫ్యాక్టరీని రూ. 15కోట్లకో, రూ. 10కోట్లకో అమ్మేస్తున్నారనే వార్త ఈ మధ్య కాలంలో పేపర్లలో వచ్చింది. చిత్తూరులో 1962లో స్టార్ట్ చేయబడిన ఈ ఫ్యాక్టరీ 80 ఎకరాలలో విస్తరించి వుంది. దీని ధర కనీసమంటే రూ. 100 కోట్లకు తక్కువ కాకుండా వుంటుంది. 1962లో ఈ ఫ్యాక్టరీ బుక్ వ్యాల్యూ రూ. 10కోట్లు వుంది. దాదాపు రూ. 100 కోట్ల విలువ చేసే ఈ ఫ్యాక్టరీని, రీఫార్మ్స్ పేరిట, నష్టాలలో నడుస్తోందని చెప్పి, దీని బుక్ వ్యాల్యూ రూ. 10 కోట్లే వుంది కాబట్టి ఈనాడు రూ. 15కోట్లకు అమ్ముతున్నారనే మాట చెబుతున్నారు. ఈరోజు ఎవరికి వేలం పెట్టినా ఈ ఫ్యాక్టరీ రూ. 100 కోట్లకు తక్కువ పోదు. ఈ ఫ్యాక్టరీని ఏరకంగానూ మూసేయవలసిన అవసరం లేదు. చక్కగా పని చేస్తోంది.

చిత్తూరులో వుండే ఈ షుగర్ ఫ్యాక్టరీ నష్టాలలో నడవడానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని మనవి చేస్తున్నాను. 1997 నుంచి 2001 వరకు రైతులకు మినిమమ్ సపోర్ట్ ప్రైస్ ఇవ్వాలని చెప్పి రూ. 38కోట్లు, అదే విధంగా రైతులకు సబ్సిడీ అని, ఎరువులని, కెమికల్స్ అని వీటికి ప్రభుత్వ ఆదేశాల మేరకు, ప్రభుత్వ ఒత్తిడి మేరకు షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చి దగ్గరదగ్గర రూ. 51కోట్లు ప్రభుత్వం వల్ల నష్టపోయింది. రూ. 51 కోట్లు చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీకి ప్రభుత్వం బాకీ వుంది. ఈ డబ్బులను ఇవ్వడంలో ప్రభుత్వం జాప్యం చేస్తున్నందు వల్లే ఈ షుగర్ ఫ్యాక్టరీ నష్టాల్లో కూరుకపోతోంది. కాబట్టి వెంటనే ఏదైతే బాకీ వున్నారో దాన్ని చెల్లించి, సబ్సిడీలను రిలీజ్ చేసి, ఈ ఫ్యాక్టరీని ప్రైవేట్ చేయడం గాని, మూసివేయడం గాని చేయకుండా, రైతులను, కార్మికులను ఆదుకోవలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఎన్.డి.సి. – ఢిల్లీ వారు ఈ ఫ్యాక్టరీకి రూ. 9.5కోట్లు అప్పుగా ఇవ్వడానికి సిద్ధంగా వున్నారు. కాబట్టి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తన ఇన్‌ఫ్లూయన్స్‌ను ఉపయోగించి ఆ రూ. 9.5కోట్ల అప్పును ఇప్పించి, ఫ్యాక్టరీని మూసివేయకుండా చేసి రైతులను కార్మికులను ఆదుకోవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, తెలంగాణా చాలా వెనుకబడిన ప్రాంతం . వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. తెలంగాణాలో వరంగల్ చాలా ప్రాశస్త్యం , ప్రాముఖ్యత గల పట్టణం . ఈ పట్టణంలో 1934 వసంవత్సరంలో అప్పటి నిజాం వాళ్లు ఆజంజాహీ మిల్లును స్థాపించడం జరిగింది. సుమారు పది వేల మంది కార్మికులకు ఉపాధి కల్పించిన ఫ్యాక్టరీ అది. పది వేల కుటుంబాల బ్రతుకులు ఆ ఫ్యాక్టరీ మీద ఆధాపడి వున్నాయి. నిజాం పరిపాలన పోయిన తర్వాత ఆ ఫ్యాక్టరీని మన ప్రభుత్వానికి హ్యాండోవర్ చేయడం జరిగింది. ఈ ఫ్యాక్టరీ పరిస్థితి ఈరోజు ఎలా వుందంటే, బిఐఎఫ్ఆర్ ఆ ఫ్యాక్టరీని క్లోజ్ చేయాలని చెప్పి సూచించడం జరిగింది. కాబట్టి వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి దాన్ని మూసివేయకుండా, దానికి కావలసిన నిధులు ఇచ్చి నడిపించవలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను. ఇప్పటికే ఆరు వందల కుటుంబాల కార్మికులు రోడ్డున పడ్డారు.

ఉ.11.30

వారి కుటుంబాల వారు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంది. వారికి జీతాలు కూడా సరిగా ఇవ్వడం లేదు. కొంతమంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వారంతా బంద్‌లు, రాస్తారోకోలు ఆందోళనలు చేశారు. గౌరవ ముఖ్యమంత్రిగారు వరంగల్ వచ్చినపుడు కాంగ్రెసు ఎమ్.ఎల్.ఎలు అందరం వెళ్లి కలిసినప్పుడు , కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి ఆజంజాహిమిల్‌ను తెరుస్తామని వారు చెప్పడం జరిగింది. ఆనాడు దానిని రివైవ్ చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. గౌరవ మంత్రి కడియం శ్రీహరిగారు ఆజంజాహి మిల్ పోరాట సమితి కన్వీనర్‌గా ఉండి పోరాటం చేసిన సందర్భాలు ఉన్నాయి. ఆ విషయం వారు మంత్రి అయిన తరువాత గుర్తు ఉందో లేదో తెలియదు కాని మంత్రిగారు ఈ పేరు చెప్పుకొని పైకి వచ్చిన సంగతి మాజిల్లా వాసులందరికీ తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి రు.5కోట్లు ఇస్తే ఈ ఫ్యాక్టరీని తెరుస్తామని లోగడ హామీ ఇచ్చిన విధంగా చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఒక పథకం ప్రకారం ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసే కార్యక్రమం పెట్టుకుంది. లాభాలు లేకుండా నష్టాలను చూపిస్తూ ఫ్యాక్టరీలను అమ్మే కార్యక్రమం పెట్టుకుందని భావించవలసిన అవసరం ఉంది. మోడ్రనైజేషన్ పేరు మీద షుగర్ ఫ్యాక్టరీలను, స్పిన్నింగ్ మిల్స్‌ను, డైరీలను ఒక్కొక్కటి అమ్మే కార్యక్రమం పెట్టుకుంది. వరంగల్ జిల్లాలో నైజాం కాలం నాడు ఆజంజాహి మిల్లును స్థాపించండం జరిగింది. సుమారు వందకోట్ల రూపాయల ఆస్థి కలిగిన ఈ మిల్లును మూసి వేయకుండా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇచ్చి , దీనిని రివైవ్ చేయవలసిన అవసరం ఉందని వరంగల్ జిల్లా తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఈ వేదిక మీద హామీ ఇచ్చి నిధులు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.వరదరాజుల రెడ్డి(ప్రొద్దుటూరు)ః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమ బాగా వెనుకబడిన ప్రాంతం . గతంలో ఉన్న ప్రభుత్వాలు రాయలసీమ ప్రాంతం వాసుల ఇబ్బందులు తీర్చాలని కడపలో ఒక షుగర్ ఫ్యాక్టరీ పెట్టడం జరిగింది. దానిని ఏడెనిమిది సంవత్సరాల నుండి పూర్తిగా మూయడం జరిగింది. దాని వల్ల 35వేల మంది రైతులు జీవనోపాధి పొందేవారు. ఒకటి లేక రెండు ఎకరాలు పొలం ఉన్న వారు బోర్లు వేసుకొని చెరకు పంట వేసుకొని ఎద్దుల బండిలో తీసుకొని వెళ్లి అమ్ముకొని జీవనం సాగించేవారు. ఆ విధంగా రైతులందరూ జీవనం సాగించేవారు. దానిని మూసి వేయడం వల్ల అక్కడ పని చేసే ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఫ్యాక్టరీకి సంబంధించిన మోటర్లు, బోర్లు పూర్తిగా ఎండిపోవడం జరిగింది. ఫ్యాక్టరీని మూసివేయడం వల్ల సన్నకారు, చిన్నకారు రైతులకు అన్యాయం జరిగింది. అదేమాదిరిగా పొద్దుటూరులో మిల్క్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేశారు. దానిని కూడా ఏడెనిమిది సంవత్సరాల నుండి పూర్తిగా మూసివేశారు. ఉద్యోగస్తులకు విఆర్ఎస్ ఇచ్చి వారిని ఇంటికి పంపడం జరిగింది. రెండు ఫ్యాక్టరీలలో ఉన్న మోటర్లు, సామాన్లను ఫ్యాక్టరీలో పని చేసేవారు, లోకల్‌గా ఉండే వారు ప్రభుత్వ ఆస్తులను దొంగతనంగా అమ్ముకుంటున్నారు. పొద్దుటూరులో ఉన్న మిల్క్ ఫ్యాక్టరీని అప్పటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డిగారు ప్రారంభించారు. దానికి రు.1 లేక రు.2కోట్లు ఇచ్చినట్లయితే అది ఉపయోగం లోకి వస్తుంది. డిఆర్‌డిఎ ద్వారా ఒకటి లేక రెండు పశువులను పెట్టుకొని జీవనోపాధికి ఉపయోగపడుతుందని మనం అప్పులు ఇచ్చాము. ఇప్పుడు వాటిని మార్కెట్‌లోకి పంపి, బెంగుళూరు ప్రాంతాలకు తీసుకువెళ్లి అమ్మే పరిస్థితి ఉంది. సన్నకారు, చిన్నకారు రైతుల, ఎస్‌సి, ఎస్‌టి రైతుల ఆర్థిక పరిస్థితి సరిగా లేదు. వారికి వ్యవసాయ భూములు లేవు. మిల్క్ ఫ్యాక్టరీకి సంబంధించి పాలుపోసిన డబ్బులు సుమారు రు.60లక్షల వరకు రైతులకు చెల్లించవలసి ఉంది. రైతులకు ఆ డబ్బులు చెల్లించాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీలను ఆదుకొని వెంటనే తెరిపించాలని కోరుతున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం ఏమి నిర్ణయం తీసుకుంటుందో తెలపాలని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్యః అధ్యక్షా, ప్రపంచ బ్యాంకు ఆదేశాలకనుగుణంగా మొదటి దశ సంస్కరణలు అమలు జరిపారు. రెండవ దశ సంస్కరణలు ప్రపంచబ్యాంకు పెట్టిన కండిషన్సు వల్ల ప్రభుత్వం శరవేగంగా సహకార రంగంలో పంచదార, నూలు మిల్లులను ప్రయివేటు పరంచేసే ప్రయత్నాలు చేస్తుంది. ఆనాడు వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఆనాడున్న ప్రభుత్వాలు రైతులకు ఉపయోగపడే విధంగా పరిశ్రమలు నెలకొల్పింది. మొన్న ఆదిలాబాదులో ఉన్న నూలు మిల్లును, నేడు పంచదార మిల్లులను దారాదత్తం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఖమ్మం జిల్లాలోని పాలేరు షుగర్ ఫ్యాక్టరీ ప్రయివేటు పరం అవుతుందని ఖమ్మం పట్టణంలో దావనలంలాగా వ్యాపించి రైతాంగం భయాందోళనలతో ఉన్నది. మిర్యాలగూడెంలో ఉన్న యూనిట్‌ను ఎత్తి వేశారు. ఈ విధంగా మూసి వేయడం వల్ల చాలామంది ఉద్యోగాలు కోల్పోతున్నారు. చాలామంది రైతులు చెరకు పంట ప్రధానంగా పండిస్తున్న పరిస్థితి ఉంది. ప్రభుత్వం ఒక ప్రక్క ధాన్యం పండించవద్దని, వాణిజ్య పంటలు పండించాలని చెబుతుంది. ఈ విధంగా పరిశ్రమలను మూసివేయడం వల్ల చెరకు రైతాంగం వీదిన పడే పరిస్థితి ఉంది. ప్రపంచ బ్యాంకు నిబంధనల ప్రకారం మొదటి దశలో వైద్యం అందే పరిస్థితి లేదు. అన్నిటికి యూజర్ ఛార్జెస్ పెంచారు. మోతుకూరు ఎలక్ట్రిసిటీ బోర్డును ప్రయివేటు పరం చేశారు. ఉద్యోగులు, రైతాంగం వీధిన పడేలా చేసే ప్రయత్నాన్ని ప్రభుత్వం వెంటనే ఆపాలని కోరుతున్నాను. ప్రయివేటుపరం చేసే ప్రక్రియను నిలుపుదల చేయవలసిందిగా ఆపాలని కోరుతున్నాను.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, ఇప్పటికి పంతొమ్మిది మంది 304లో మాట్లాడారు. దిసీజ్ ది హిస్టరీ ఇన్ 304. ఈ 304 సబ్జక్టులో పంతొమ్మిది మంది మాట్లాడారు.
ఉ. 11.40

అధ్యక్షా, ఎంతమంది మాట్లాడినా మాకు అభ్యంతరం లేదు. దాదాపు 19 మంది మాట్లాడారు. మొదటి నుంచీ కూడా చూస్తున్నాం . 1974లో క్వశ్చన్ అవర్‌లో రెండున్నర గంటలు, 304లో ఇరభై మంది రెండున్నర గంటలు మాట్లాడడం

జరిగింది.   ప్రొసీడింగ్స్ ఎటు వెళుతున్నాయో ఒక సారి ఆలోచించాలి.  మొత్తానికి మనం ప్రొసీడింగ్స్‌ను సెట్‌రైట్ చేసుకోవాల్సిన అవసరం వుంది.  ఈరోజు 304లో మొత్తం 19 మంది ఈ ఇష్యూపై మాట్లాడడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ప్రజల ఉన్నతి పెరుగదల రేటు, జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో ఆర్థిక సంస్కరణలు సరళీకరణల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి వుంది.  ఈ ప్రక్రియలో భాగంగా ఆర్థిక కార్యకలాపాలలో రాష్ట్ర లేదా ప్రభుత్వ రంగాల పాత్రను తగ్గించి గుడ్ గవర్నెన్స్ , విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి సామాజిక సేవలను అందించడంలో దృష్టి సారించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

రూ.100 0 కోట్లకు మించిన ఈక్విటీతో సుమారు 60 సహకార సంఘాలున్నాయి.   ఈ సహకార సంఘాలకు రూ. 250 కోట్లకు మించి నష్టాలు వాటిల్లాయి.  ప్రభుత్వ పెట్టుబడులపై వచ్చే ఆదాయం నామమాత్రంగా వుంది.  ఈ సహకార సంఘాలు తమ కార్యకలాపాల కోసం లేదా వ్యాపార విస్తరణ కోసం తగిన వనరులను సమీకరించుకోలేకపోతున్నాయి.  ఇవి ప్రభుత్వ బడ్జెటు పైనే ప్రధానంగా ఆధారపడుతున్నాయి.  ఫలితంగా అసమతౌల్యమునకు దారి తీస్తున్నాయి.

సబబైన పెట్టుబడి లేకపోతే ఈ చక్కెర, స్పిన్నింగు మిల్లులు మనుగడ కొనసాగించలేవు.   ఆఖరికి మూసివేసే దశకు చేరుకుంటున్నాయి.   అనేక సహకార చక్కెర ఫ్యాక్టరీలు స్పిన్నింగు మిల్లులను ఇది వరకే మూసి వేయడం జరిగింది. పర్యవసానంగా ఉద్యోగాలు కోల్పోవడం వల్ల సామాజిక ఆందోళనకు దారి తీసింది.  ఆర్థిక నష్టాలను నివారించడమైంది.

ప్రభుత్వ 18 సహకార చక్కెర మిల్లులలో రూ. 146కోట్లు వాటా మూలధనంగా పెట్టుబడి పెట్టింది.  నిజాం షుగర్స్ లిమిటెడ్ వాటా మూలధనంలో రూ.  33.4కోట్లను పెట్టుబడిగా పెట్టింది.  సహకార చక్కెర మిల్లులు, ఆర్థిక సంస్థలు రాష్ట్ర ప్రభుత్వం చక్కెర అభివృద్ధి నిధికి రూ. 87 కోట్లు బకాయి పడ్డాయి.  నిజాం షుగర్స్ లిమిటెడ్ సుమారు రూ. 74కోట్లు బకాయి పడింది.  పని చేస్తున్న 14 సహకార చక్కెర మిల్లులలో పేరుకపోయిన నష్టాలు రూ. 198కోట్లు కాగా, నిజాం షుగర్స్ లిమిటెడ్‌కు సంబంధించి పేరుకపోయిన నష్టాలు రూ. 134కోట్లు .   నిజాంషుగర్స్ లిమిటెడ్ విషయంలో ప్రభుత్వ పూచీ రూపంలో రూ. 77కోట్ల మేరకు అప్పులున్నాయి

అనేక సహకార చక్కెర మిల్లులు, నిజాం షుగర్స్ లిమిటెడ్,  సైక్లికల్ స్వభావం గల పరిశ్రమ, అధికోత్పత్తి వ్యయం, గిట్టుబాటు కాని చక్కెర ధరలు కొన్ని యూనిట్లను అనువుకాని ప్రాంతాలలో ఏర్పాటు చేయడం, సరికాని సమయంలో విస్తరింపజేయడం వంటి వివిధ కారణాల వల్ల నిరంతరం నష్టాలు వాటిల్లుతున్నాయి.  దీని ఫలితంగా వాటి నికర విలువలు బాగా పడిపోయినాయి.   ఈ సంస్థల లాభార్జన, లిక్విడిటీ భవిష్యత్తులో మెరుగుపడుతుందనే ఆశ లేనందున నిర్వహణలో ప్రస్తుత ధోరణి, ఆర్థిక పరంగా అధిక వ్యయ భారం వంటి వాటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిశితంగా అధ్యయనం చేసిన తర్వాత ఈ సంస్థలలో సంస్కరణలను అమలుపరచాలని నిర్ణయించినది.

ప్రభుత్వ రంగ సంస్థల సంస్కరణల కార్యక్రమం ఒకటవ దశలో నిజాం షుగర్స్ లిమిటెడ్‌కు చెందిన చాగల్లు డిస్టిల్లరీ, శ్రీ హనుమాన్ కోఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్, ఎ.ఎన్.ఎం . కోఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్ లను ప్రైవేటీకరించడం జరిగింది.  నంద్యాల కోఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్, నాగార్జున కోఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్, నిజాం షుగర్స్‌లోని ఇతర యూనిట్ల విషయంలో ప్రైవేటీకరణ ప్రక్రియ చివరి దశలో వుంది.

ప్రభుత్వం, సహకార రంగంలో 12 స్పిన్నింగు మిల్లులను నెలకొల్పింది. ఈ మిల్లులను నిర్వహించి, ఆర్థిక సహాయం అందించి, యాజమాన్యాన్ని వహించడానికి ప్రతి పెంపకందార్లు , చేనేత కార్మికులకు ప్రమేయం కల్పించాలనే ఉద్దేశ్యంతోనే వీటిని నెలకొల్పడం జరిగింది. స్థానిక చేనేత కార్మికులు, ప్రత్తి పెంపకందార్లు, ఈ మిల్లులను నెలకొల్పేందుకు వాటా మూలధనం రూపంలో అవసరమైన నిధులను సమకూర్చగలిగే స్థితిలో లేనందున రాష్ట్ర ప్రభుత్వం, ఈ సహకార స్పిన్నింగు మిల్లుల వాటా మూలధనంలో అధిక నిధులను పెట్టుబడి పెట్టింది.

అయినప్పటికీ, ఈ స్పిన్నింగు మిల్లులు బాగా పనిచేయలేక పోయాయి. ప్రభుత్వం ఏ ఉద్దేశ్యంతో నిధులను సమకూర్చిందో అవి నెరవేర లేదు. 1992-93 నుండి స్పిన్నింగు/టెక్స్‌టైల్ పరిశ్రమలోని నిరంతర వ్యాపార మాంద్యం, క్లిష్ట పరిస్థితులతో సహా వివిధ కారణాల మూలంగా ఈ మిల్లులు నిరంతరంగా నష్టాలకు గురయ్యాయి. దీని ఫలితంగా ఈ మిల్లులు ఖాయిలా పడ్డాయి.

అత్యధికంగా పేరుకపోయిన నష్టాల వల్ల, ఈమిల్లులను మూసివేయడం జరిగింది. పునరుద్ధరించగలిగే స్థితిలో లేనట్లుగా కనుగొనడం జరిగింది. ప్రభుత్వం, ఈ 12 సహకార స్పిన్నింగు మిల్లుల వాటా మూలధనంలో రూ. 54కోట్ల మొత్తాన్ని పెట్టుబడి పెట్టింది. ఈ మిల్లులు ఆర్థిక సహాయ సంస్థలకు, ప్రభుత్వానికి చెల్లించవలసి వున్న బకాయిలు రూ. 84 కోట్ల మేరకు వున్నాయి. కాగా వీటికి పేరుకపోయిన నష్టాలు రూ. 86కోట్ల మేరకు వున్నాయి. ఈ స్పిన్నింగు మిల్లుల తరపున ప్రభుత్వం ఇచ్చిన పూచీల వల్ల చెల్లింపు బాధ్యత సుమారు రూ. 64 కోట్ల మేరకు వున్నది.

పైన పేర్కొన్న పరిస్థితులలో ఈ స్పిన్నింగు మిల్లులన్నింటినీ ప్రైవేటీకరించడం ఒక్కటే ప్రభుత్వానికి వున్న ప్రత్యామ్నాయం . ప్రైవేటు రంగానికి ఈ మిల్లులను తిరిగి ప్రారంభించి, పోటీతత్వ వాతావరణంలో నిర్వహించడానికి అవసరమైన స్వచ్ఛంద వనరులు, యాజమాన్య నైపుణ్యాలున్నాయి. ఒకటవ దశ క్రింద మూడు స్పిన్నింగు మిల్లులు, అంటే, ఆదిలాబాదు ప్రత్తి పెంపకందార్ల సహకార స్పిన్నింగు మిల్లులు లిమిటెడ్, రాజమండ్రి సహకార స్పిన్నింగు మిల్లులు లిమిటెడ్, నెల్లూరు సహకార స్పిన్నింగు మిల్లులు లిమిటెడ్‌కు చెందిన ఆస్తులను ప్రైవేటీకరించడం జరిగింది. చీరాల, పర్చూరు, చిలుకలూరి పేటలలో మరో మూడు స్పిన్నింగు మిల్లులకు సంబంధించిన ప్రైవేటీకరణ ప్రక్రియ చివరి దశలో వుంది. ప్రభుత్వ రంగ సంస్థల సంస్కరణలు రెండవ దశ క్రింద పది సహకార చక్కెర మిల్లులు, రెండు స్పిన్నింగు మిల్లులతో సహా 68 ప్రభుత్వ రంగ సంస్థలున్నాయి.

ప్రభుత్వ రంగ సంస్థల సంస్కరణల ముఖ్య అంశంగా సాంఘిక భద్రతా నెట్ కార్యక్రమాన్ని (SSNP) ప్రభుత్వం రూపొందించింది. దీనిలో రెండు అంశాలు అంటే స్వచ్ఛంద పదవీ విరమణ పథకం అనే కౌన్సిలింగ్, రీట్రెయినింగ్ అనే అంశాలున్నాయి. ఈ కార్యక్రమం, వర్కర్లకు సముచిత విభజన ప్యాకేజీని ఇవ్వాలని ఉద్దేశిస్తున్నది. పునర్ నియుక్తులను చేయడానికై కౌన్సిలింగ్, రీట్రెయినింగును వారికి కల్పిస్తుంది.

అధ్యక్షా, అక్కడ నరసింహయ్యగారు నవ్వుతున్నారు. వెస్ట్ బెంగాలులో కూడా ప్రైవేటైజేషన్ మొదలు పెట్టడం జరిగింది. అదే విధంగా చైనా, కేరళ మొదలైన చోట్ల కూడా ప్రైవేటైజేషన్ మొదలు పెట్టడం జరిగింది. ఈరోజు దాదాపు 19 మంది సభ్యులు ఈ అంశంపై మాట్లాడడం జరిగింది. దానికి ప్రభుత్వం కూడా చాలా విపులంగా పాలసీ గురించి చెప్పింది. పాలసీకి సంబంధించినంతవరకు ఈరోజు చాలా మంది మాట్లాడారు. ఈరోజు వున్నటువంటి పరిస్థితుల్లో, అన్ని పబ్లిక్ అండర్‌టేకింగ్స్ గాని, షుగర్ ఫ్యాక్టరీస్, స్పిన్నింగ్ మిల్లులు గాని వీటన్నింటినీ బాగా అధ్యయనం చేసిన తర్వాత, వాటి పరిస్థితులను బాగా తెలుసుకున్న తర్వాత వాటిని ప్రైవేటైజ్ చేయాల్సిన అవసరం వుందనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈనాడు ఆ మేరకు నిర్ణయం తీసుకుని, వాటిని ప్రైవేటైజ్ చేయడం జరిగింది. అయితే దీన్ని సభ్యులు వివిధ రకాలుగా మాట్లాడడం జరిగింది.

ప్రైవేటైజేషన్ అనే కార్యక్రమం మూడు రకాలుగా ఈరోజు రాష్ట్రంలో జరుగుతోంది. కొన్ని మిల్లులను ప్రైవేటైజ్ చేయడం మొదటి విధానం . కొన్ని ఫ్యాక్టరీలను, పబ్లిక్ అండర్ టేకింగ్స్‌ను రీస్ట్రక్చరింగ్ కూడా చేస్తున్నారు. అసలు ప్రైవేటు రంగంలో కూడా నడపలేరనే పరిస్థితి వున్న వాటిని పూర్తిగా మూసేసిన సందర్భాలు కూడా వున్నాయి. అన్నింటినీ ప్రైవేటీకరించడం లేదు. వాటిల్లో కొన్నింటిని రీస్ట్రక్చరింగ్ చేస్తున్నాం . రీస్ట్రక్చరింగ్ చేస్తున్న వాటిలో వి.ఆర్.ఎస్. ఇస్తున్నాం, ఈవిధంగా విఆర్ఎస్ ఇచ్చిన తర్వాత వారికి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతోంది. రీట్రెయినింగ్ అయిన వాళ్ల కొన్ని చోట్ల తిరిగి నియమించబడుతున్నారు. అందుచేత కేవలం ఈ రాష్ట్రంలోనే ప్రైవేటైజేషన్ జరగడం లేదు, ప్రపంచ వ్యాప్తంగా ఈనాడు వంద దేశాలు ప్రైవేటీకరణ వైపు మొగ్గు చూపుతున్నాయి, ఆవిధంగా చేస్తున్నారు కూడా. ప్రపంచ వ్యాప్తంగా వున్న సోషలిస్టిక్ కంట్రీస్ గాని, కేపిటలిస్టిక్ కంట్రీస్ గాని, షేక్ కంట్రీస్ గాని ఎకనామిక్ రీఫార్మ్సలో భాగంగా ఈ ప్రైవేటైజేషన్‌ను తీసుకరావడం జరుగుతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ 11.50

మన దేశంలో కూడా ఈవెన్ మహారాష్ట్ర కాని అదే విధంగా కర్నాటక కాని అదే విధంగా వెస్ట్‌బెంగాల్ కాని ఇవన్నీ మన రాష్ట్రంలో కూడా ఈ నాడు ప్రైవేటైజేషన్ వాళ్లకు ఉండే పరిధిలో వారికి ఉండే ఇన్‌స్టిట్యూషన్స్ కూడా మూడు విధాలుగా చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ విధంగా ఎకనామిక్ రిఫామ్స్‌లో ఒక భాగంగా చేయడం జరిగింది. అందుచేత ఈ ప్రభుత్వం వచ్చాక ఈ పాలసీని కొత్తగా చేపట్టారనే విధానం కాదు. 1991లో ఆనాడు మన్‌మోహన్ సింగ్ గారు, ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు లిబరలైజేషన్ పాలసీ తెచ్చి ఆ లిబరలైజేషన్ పాలసీలో ప్రైవేటైజేషన్ అన్నది ప్రధానమైన అంశంగా పెట్టడం జరిగింది. అందుచేత ఎక్కువగా ఇన్వెస్ట్‌మెంట్ డెవలప్‌మెంట్ వైపు కాకుండా వెల్ఫేర్ వైపు చేయవలసిన అవసరం ఉంది. దేశంలో ఉండే పరిస్థితులు, రాష్ట్రంలో ఉండే పరిస్థితులు మనకు ఉండే రెవిన్యూ చూసుకుని, మనకు ఉండే ఫైనాన్సెస్ చూసుకుని ఎక్కువగా వెల్ఫేర్‌కు ఖర్చు పెట్టాలి. అదే విధంగా డెవలప్‌మెంట్‌కు ఖర్చు పెట్టాలి. అందుచేత ప్రైవేటు రంగంలో ప్రైవేటు ఇన్వెస్టుమెంట్ ఏదైతే ప్రైవేటు వ్యక్తులవద్ద క్యాపిటల్ ఉందో ఆ క్యాపిటల్‌ను ఎన్‌క్యాష్ చేసుకుని బిజినెస్‌లో కాని, టూరిజంలో కాని, ఐటి లో కాని ఇవన్ని చేయాలనే ఆలోచన ఎకనామిక్ రీఫారమ్స్‌లో ఒక ప్యాకేజ్‌గా చేయడం జరిగింది తప్ప – ఇవన్ని మన రాష్ట్రంలోనే చేస్తున్నాము మన రాష్ట్రంలో ఉన్న సంస్థలను అమ్మేస్తున్నాము అన్న అపోహ కల్పించడం సందర్భం కాదు. ఈనాడు మన పక్క రాష్ట్రాలైన తమిళనాడు, మహారాష్ట్ర , కర్నాటక, ఒరిస్సా, వెస్ట్ బెంగాల్ అన్ని రాష్ట్రాలలో కూడా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఆ విధంగానే చేస్తున్నారు. అందుచేత ఒక్కటి as a policy గా Government has taken a decision to privatise certain Organisations, to restructure certain Organisations and to close certain Organisations. This is the clear-cut policy of the State Government.

అదే విధంగా రెండవది వచ్చేసరికి ఈ ప్రైవేటైజేషన్ చేస్తున్నటువంటి ప్రాసెస్ చూసినట్లయితే దీనికి ఒక స్ట్రిక్ట్ ఎకౌంటబిలిటీ పెట్టడం జరిగింది. అదే విధంగా ట్రాన్స్‌పరెంట్ మెథడ్ , ట్రాన్స్‌పరెంట్ పాలసీ పెట్టడం జరిగింది. అందుచేత అవన్నీ కూడా స్టడీ చేయమని ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ వేయడం జరిగింది. స్టడీ చేసిన తరువాత ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టును సబ్మిట్ చేయమన్నాము. ఆ రిపోర్టు సబ్మిట్ చేసిన తరువాత ఈ యొక్క ఇంప్లిమెంటేషన్ సెక్రటేరియట్ వారు కూడా ఎక్జామిన్ చేస్తారు. దీనికి ప్రత్యేకంగా ఏవైతే బిడ్స్ వస్తున్నాయో అవి ఇవాల్యుయేట్ చేయడానికి కమిటీ ఉంటుంది. ఫైనల్‌గా మళ్లీ క్యాబినెట్ సబ్ కమిటీ కి వస్తుంది. క్యాబినెట్ సబ్ కమిటీ కూడా ఎక్జామిన్ చేసిన తరువాత అన్నీ కూడా ట్రాన్స్‌పరెంట్‌గా ఈ విధానం నడుస్తుంది

తప్ప దీనిలో ఏ విధమైన అవకతవకలు కాని, గౌరవ సభ్యులు అన్నట్లుగా ముడుపులు కాని ఏవీ లేవు. అటువంటి వాటికి ఈ ప్రభుత్వం దూరంగా ఉంటుందని కూడా నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. As a policy గా తీసుకోవడం జరిగింది. ఆ పాలసీ ప్రకారం ఉన్నటువంటి యూనిట్స్‌లో కొన్ని రీస్ట్రక్చర్ చేయాలని కొన్ని ఔట్‌రైట్ సేల్ పెట్టాలని కొన్ని క్లోజ్ చేయాలి అన్న వాతావరణంలో నడుస్తున్నాము. గవర్నమెంట్ పాలసీ ఏమంటే గవర్నమెంట్ భవిష్యత్తులో బిజినెస్ చేయడానికి సుముఖంగా లేము. ఈనాడు వెల్ఫేర్ చాలా ముఖ్యం. పేదరికం ఉంది. అదే విధంగా విద్యా రంగం అభివృద్ధి చేయాలి. వైద్య రంగం అభివృద్ధి చేయాలి. ఇంకా మనం అనుకున్న గోల్స్ నెరవేర్చుకోవాల్సిన అవసరం ఉంది. వీటికి ఎక్కువ ఎమౌంట్స్ కావలసి ఉంటుంది. నిత్యం ఇవన్నీ కూడా ఫీడ్ చేసే స్థితిలో మనకు ఫైనాన్షియల్ సిస్టం లేదు అని కూడా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. As a policy గా తీసుకున్నాము. దీనిలో ఏ విధమైన అవకతవకలు లేవు. రాష్ట్రం ఇంటరెస్టుతో, రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఇంటరెస్టుతో, రాష్ట్ర ప్రజల ఇంటరెస్టుతో ఈ కార్యక్రమం చేయడం జరిగింది అని కూడా మనవి చేస్తున్నాను.

అదే విధంగా కొన్ని యూనిట్స్ ఏవైతే ప్రైవేటైజ్ చేయడానికి తీసుకున్నామో ఆ యూనిట్స్ ఎక్కడా కూడా క్లోజ్ చేయడం లేదు. ఉదాహరణకు నిజామాబాద్ షుగర్ ఫ్యాక్టరీ, ఆదిలాబాద్ ఉన్నాయి. అవన్నీ కూడా నడుపుతున్నారు. సేల్ చేసేటప్పుడు కొన్ని కండిషన్స్ పెడుతున్నాము. ఎందుకంటే కొన్ని ఫ్యాక్టరీస్ నడపగలిగినవి అదే ప్రదేశంలో నడపమని చెప్పడం జరిగింది. అందుచేత అదే ప్రదేశంలో నడుపుతున్నారు. ఉదా – హనుమాన్ షుగర్ ఫ్యాక్టరీ ఒక ప్రైవేటు కంపెనీ తీసుకున్నారు. వారు బాగా రన్ చేస్తున్నారు. ఇంతకు ముందు కంటే అక్కడ ఫార్మర్స్ హ్యాపీగా ఉన్నారు. ఫార్మర్సే హ్యాపీగా ఉన్నామని చెబుతున్నది మనకు రిపోర్టులు వస్తున్నాయి. ఆ విధంగా కొన్ని ఫ్యాక్టరీలు మనం నడపలేనివి ప్రైవేటు రంగంలో బాగా నడుపుతున్న పరిస్థితి ఉంది. ఫ్యాక్టరీలు క్లోజ్ చేయడం, అమ్మడం అంటే అవి అన్నీ కూడా టోటల్‌గా ఆ స్థలంలో లేకుండా చేయడం కాదు. అక్కడ ఉండే రైతులకు అది ప్రైవేటు రంగంలో నడపడం వల్ల రైతాంగానికి మరింత ఉపయోగపడే విధానంలో కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

చాలా విషయాలు మాట్లాడారు. ఒక్కటే. దీనిలో ఏ విధమైన అవకతవకలు లేవు. ఏ విధమైన అవకతవకలకు ప్రభుత్వం పాల్పడదు. పూర్తిగా ట్రాన్స్‌పరెంట్ పాలసీ అవలంభిస్తున్నాము. అదే విధంగా టోటల్ ఎకౌంటబిలిటీ ఉంది. ఆఫీసర్స్ లెవల్లో కాని, ఎక్స్‌పర్ట్ కమిటీ లెవల్లో కాని , క్యాబినెట్ సబ్ కమిటీ లెవల్లో కాని అవన్నీ క్లియర్‌గా చూసిన తరువాతే ఒకవేళ తక్కువ బిడ్ వస్తే రెండవ సారి చేశాము. ఉదా. నెల్లూరు స్పిన్నింగ్ మిల్ మూడు సార్లు బిడ్డింగ్ చేస్తే మూడవ సారి వచ్చిన బిడ్ ఫైనల్ చేసి ఇవ్వడం జరిగింది తప్ప ఏదో వచ్చిన రేటుకు, మొదటిసారి వచ్చిన వారికి, ఎవరికి కావాలంటే వారికి ఇచ్చే పరిస్థితి లేదు. అన్నీ క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత ఇవన్నీ కూడా నిర్ణయాలు తీసుకోవడం జరుగుతున్నది. అందుచేత ఏ విధమైన అవకతవకలకు పాల్పడడం కాని, పాల్పడిన సందర్భాలు కాని లేవు. భవిష్యత్తులో కూడా ఫుల్ ట్రాన్స్‌పరెంట్‌గా ఈ కార్యక్రమం నిర్వహిస్తామని
గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అందుచేత గవర్నమెంట్ భవిష్యత్తులో కూడా పెట్టుబడులు పెట్టే సందర్భం లేదు అని మనవి చేస్తున్నాను. దాదాపు ఆల్ కో ఆపరేటివ్ మిల్స్ అక్యూములేటెడ్ లాసెస్ రు.56 కోట్లు ఉంది. అదే విధంగా ఆల్ కో ఆపరేటివ్ మిల్స్ రు.198 కోట్లు అక్యూములేటెడ్ లాసెస్ ఉన్నాయి. నిజామ్ షుగర్స్ ప్రత్యేకంగా చూసినట్లయితే రు.134 కోట్లు అక్యూములేటెడ్ లాసెస్ మనకు కనిపిస్తున్నాయి. ఆ విధంగా కాకుండా ఎమౌంట్స్ ఏమి పెట్టారని గౌరవ సభ్యులు అడిగారు. మొత్తం ఎమౌంట్స్ ఎన్ఎస్ఎల్ కాని కో ఆపరేటివ్ షుగర్ మిల్స్ కాని రన్ చేయడానికి ప్రతి సంవత్సరం రు. 50 కోట్లు ప్రభుత్వం పెట్టుబడి పెట్టింది అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా 9 కో ఆపరేటివ్ షుగర్ మిల్స్ ఇన్‌క్లూడింగ్ ఫేజ్ – 2 రు.48 కోట్లు పెట్టుబడి పెట్టడం జరిగింది. గవర్నమెంట్ గ్యారంటీస్ గురించి చెప్పారు. ఎందుచేతనంటే గవర్నమెంట్ గ్యారంటీస్ కూడా ఎకనామిక్ పారా మీటర్స్ లో ఇవి చాలా ఇంపార్టెంట్. రెవెన్యూ డెఫిసిట్, ఫిస్కల్ డెఫిసిట్ ఏ విధంగా చూస్తారో ఆ విధంగా కొన్ని GSDP లో ఈ గ్యారంటీ పర్సెంటేజ్ ఎంత ఉన్నదీ అన్నది – this is one of the economic parameters.

అందుచేత రాష్ట్ర ప్రభుత్వం యొక్క పారా మీటర్స్ అన్ని కాలిక్యులేట్ చేసి ఫైనాన్షియల్ కండిషన్స్ చూసేటప్పుడు ఇవి కూడా చూస్తారు. అందుచేత రీజనబుల్ లిమిట్ లేకపోతే ఊరికే గ్యారంటీస్ ఇచ్చినట్లయితే ఆ మిల్ మళ్లీ ఫెయిల్ అవుతుంది. గవర్నమెంట్ ఫెయిల్ అవుతుంది. అందుచేత GSDP లో ఈ నాడు మనం చూస్తే ten percent of the GSDDP మన గ్యారంటీ ఉంది. ఇది కూడా చాలా హై లెవల్ ఉన్నాము. అందుచేత కొన్ని స్టేట్స్ చాలా తక్కువ ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం చాలా తక్కువ ఉంది. ఈనాడు కేంద్ర ప్రభుత్వంలో కూడా disinvestment ప్రత్యేకమైన మీటర్స్ పెట్టడం జరిగింది. ఆ విధంగా ప్రైవేటైజేషన్ లిబరలైజేషన్ పాలసీ 1990-91 లో స్టార్ట్ చేయడం జరిగింది. ఇది ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన మార్పుకు అనుగుణంగా మనం ఈ కార్యక్రమం చేపట్టినట్లయితే మన యొక్క సిస్టం ఇంప్రూవ్ చేసుకోగలుగుతాము. బిజినెస్ అంతా ప్రైవేటు రంగంలో జరిగితే ప్రైవేట్ క్యాపిటల్ ఎన్క్యాష్ చేసుకోగలుగుతాము. ప్రభుత్వం యొక్క రెవిన్యూస్ వెల్ఫేర్‌కి, డెవలప్‌మెంట్‌కి ఖర్చు పెట్టగలుగుతాము అన్న ఉద్దేశ్యంతో ఆ విధం గా చేస్తున్నాము తప్ప మరొక దురుద్దేశ్యం లేదు. మరొక ఆలోచన లేదు అని మనవి చేస్తున్నాను. ఇక్కడ దీనిని రెండు విధాలుగా సెకండ్ ఫేజ్ క్రింద చేయడం జరిగింది. ఇప్పటి వరకు కూడా సెకండ్ ఫేజ్ క్రింద చేశాము. ఫేజ్ 2 క్రింద దాదాపు చాలావరకు 12 స్పిన్నింగ్ మిల్స్ చేయడం జరిగింది. షుగర్ ఫ్యాక్టరీస్ చేయడం జరిగింది. ఈ ఫేజ్ 2 ఈ సంవత్సరంతో కంప్లీట్ అవుతుంది. రెండు, మూడు మిల్స్ మాత్రం మిగిలి ఉన్నాయి. అవి కూడా ప్రాసెస్‌లో ఉండడం జరిగింది. ఫేజ్ 1 లో కంప్లీట్ కానివి, ఫేజ్ 2 మళ్లీ నెక్స్ట్ ఇయర్ నుంచి బిగిన్ అవుతుంది. అది 2005 వరకు ఉంటుంది. ఫేజ్ 2 లో కొన్ని ఇండస్ట్రీస్ , కొన్ని మిల్స్ ఇవన్ని కో ఆపరేటివ్స్ కూడా పెట్టడం జరిగింది. ఫేజ్ 2 లో కొన్ని ప్రధానమైనవి ఏవైతే బాగా రన్ అవుతున్నాయో ఆర్‌టిసి కాని, సివిల్ సప్లయ్స్ కాని, హౌసింగ్ గాని, సర్వీస్ ఓరియెంటెడ్ ఆర్గనైజేషన్స్ అవి మాత్రం ప్రైవేటైజేషన్‌కి ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు అని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఆ విధంగా అన్నీ చేయడం జరిగింది. అదే విధంగా నెల్లూరు స్పిన్నింగ్ మిల్ గురించి చెప్పారు. ల్యాండ్ మీద రోడ్లు వేస్తున్నారు అన్నారు. అందుచేత అతనికి లైసెన్సు ఇవ్వడం జరిగింది. ఆ లైసెన్సు ఇచ్చిన దాని మీదట అతను వర్కవుట్ చేస్తున్నాడు. ఇప్పటి వరకు 60 శాతం పే చేశారు. మిగతా 40 శాతం కూడా పే చేయమని అడుగుతున్నాము. పే చేసేవరకు అటువంటి యాక్టివిటీస్ అన్నీ స్టాప్ చేయమని ఈ రోజే ఆదేశాలు జారీ చేస్తామని కూడా గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఆ విధంగా చేశాము. ఆ విధంగా జరుగుతున్నాయి. అన్ని చోట్లా ఈ నాడు ప్రతి స్టేట్‌లో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ నాడు కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ చూస్తే number of co-operative spinning mills 12 ఉన్నాయి. ఆ విధంగా కోఆపరేటివ్ total share capital is Rs.58.15 crores, out of which Government share is Rs. 54.15 crs.

మ. 12.00

అంటే 93.5 శాతం గవర్నమెంట్ షేర్ కోఆపరేటివ్ మిల్స్‌లో వుందనే విషయం గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. ఎక్యుములేటెడ్ లాసెస్ Rs.86 కోట్లు. ఔట్‌స్టాండింగ్ డ్యూస్ టు ఫైనాన్షియల్ యిన్‌స్టిట్యూషన్స్ 71.3 శాతం . ఔట్‌స్టాండింగ్ డ్యూస్ రు. 12.75 కోట్లు. టోటల్ నంబర్ ఆఫ్ ఎంప్లాయిస్ 7,777. ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ యిలా వుంది. కొంతమంది సభ్యులు మాట్లాడుతూ బుక్ వేల్యూకంటే తక్కువకు అమ్మడం జరిగిందని చెప్పారు. ఒక ట్రాన్స్‌పరెంట్ పాలసీని మొదలుపెట్టాము. వచ్చిన వెంటనే యివ్వడం కాదు, తక్కువవస్తే రిబిడ్ చేస్తాము. ఆవిధంగా మూడు రిబిడ్ చేయవలసివస్తే చేశాము. వేరేవిధమైన స్కోప్ లేనప్పుడు అవి యివ్వడం జరిగింది. బుక్ వేల్యూకంటే తక్కువకు ఎక్కడా యివ్వలేదు. హనుమాన్ కోఆపరేటివ్ షుగర్స్, ఎసియం కోఆపరేటివ్ షుగర్స్ - నంద్యాల, నాగార్జున కోఆపరేటివ్ షుగర్స్, వేటినీ బుక్ వేల్యూకంటే తక్కువకు యివ్వలేదు. కావాలంటే గౌరవసభ్యులకు డిటెయిల్స్ పంపడం జరుగుతుంది. అదే విధంగా ఫేజ్ - 2 ప్రోగ్రామ్ క్రింద కూడా అడిగారు. ఫేజ్ -2 ప్రోగ్రామ్ క్రింద ఏవేవి యిన్‌క్లూడ్ చేశామనేది టేబుల్ మీద కాపీ పెట్టడం జరుగుతుంది. ఫేజ్ -1 అండ్ 2 కాపీ పెడతాము. ఇందులో దాచేది ఏమీ లేదు. It is the policy of the Government to privatise certain organisations. It is the policy of the Government to restructure certain organisations. It is the policy of the Government to close certain organisations because of their financial conditions. అందువల్ల యిందులో ఏవిధమైన దాపరికంలేదు.

Simultaneously we are following a transparent method and accountability in detail. Everybody is responsible to do in a specific way and a systematic way. There is no scope for any allegations. ఏవిధమైన అవకతవకలు జరగడానికి వీలులేకుండా చేస్తున్నాము. అవకతవకలు జరగడానికి ఈ గవర్నమెంట్ స్కోప్ యివ్వదని గౌరవసభ్యులకు మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి(కమలాపురం): అధ్యక్షా, ఫేజ్ – వన్ ఫ్యాక్టరీస్, ఫేజ్ – టు ఫ్యాక్టరీస్, వీటిని గురించి మాకు చెప్పవలసిన అవసరం లేదు. వెబ్‌సైట్‌లో కూడా డిటెయిల్స్ పెట్టారు. ఎక్కడ చూసినా వున్నాయి డిటెయిల్స్. కానీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఎలా వుంటున్నాయంటే '' గుడిసెలో ఎలుక పడిందని గుడిసెను తగలబెట్టినట్లుగా '' వున్నాయి. సరళీకృతం చేస్తామని అంటున్నారు. సరళీకృత విధానంలో పోటీ పెడితే ఎఫిషియెన్సీ పెరుగుతుంది. టెలిఫోన్ వ్యవస్థలో ప్రైవేట్ యిండస్ట్రీ రంగంలోకి వచ్చిన తరువాత టెలిఫోన్ ఛార్జెస్ తగ్గాయి. సౌలభ్యం పెరిగింది. సరళీకృత విధానం ఆ రకంగా వుండాలి. వెనుకబడిన ప్రాంతాలలోని రైతాంగం కోసం, అక్కడి వ్యక్తులకు ఎంప్లాయ్‌మెంట్ యివ్వడం కోసం స్పిన్నింగ్ మిల్స్, షుగర్ మిల్స్ కోఆపరేటివ్ సెక్టార్‌లో మొదలుపెట్టడం జరిగింది. ఇప్పుడు ప్రభుత్వం ఎంత త్వరగా వీలవుతే అంత త్వరగా వదిలించుకోవాలనుకుంటూ, తమకు కావలసిన వారికి అంటగడుతున్నారనేది మా ఆరోపణ. స్పీకర్ సర్, ఫెడరేషన్ వారి బుక్‌లో ఈ సంవత్సరం పబ్లిష్ చేశారు. అన్నీ షుగర్ ఫ్యాక్టరీస్ బాగానే వున్నాయి, కొంచెం పెంచాలని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫెడరేషన్ ఆఫ్ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ లిమిటెడ్‌లో అన్ని షుగర్ ఫ్యాక్టరీస్‌కు సంబంధించిన ఎక్యుములేటెడ్ లాసెస్ యిచ్చారు. మొత్తం అందులో యిచ్చిన వాటిలో రెండు ఫ్యాక్టరీస్ మాత్రం తీసివేశారు. నేను మంత్రిగారిని అడుగుతున్నాను. ఆముదాలవలసలోని సి. విజయరామ ఫ్యాక్టరీ ఎక్యుములేటెడ్ లాసెస్ రు. 19. 06 కోట్లు. ఇది ఒక మంత్రిగారి నియోజకవర్గంలో వుంది. ఫేజ్ – 2 ప్రోగ్రామ్ నుండి దీన్ని తీసివేశారు. మంత్రిగారు, తాండవ ఫ్యాక్టరీ మీ ప్రాంతంలోనే వుంది. ఈ ఫ్యాక్టరీ ఎక్యుములేటెడ్ లాసెస్ రు. 12.84 లక్షలు. ఒక ఫ్యాక్టరీ ఎక్యుములేటెడ్ లాసెస్ రు. 19 కోట్లు, మరొక ఫ్యాక్టరీ ఎక్యుములే టెడ్ లాసెస్ రు. 12 కోట్లు వుంటే వాటిని ఫేజ్–2లో ఎందుకు పెట్టలేదు? అంతకంటే తక్కువ ఎక్యుములే టెడ్ లాసెస్ వున్న ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీని, కొవ్వూరు షుగర్ ఫ్యాక్టరీని, భీమడోలు షుగర్ ఫ్యాక్టరీని ఎందుకు ఫేజ్–2 ప్రోగ్రామ్‌లో పెట్టారు? కొవ్వూరు ఫ్యాక్టరీ ఎక్యుములేటెడ్ లాసెస్ రు. 9.56 కోట్లు. భీమడోలు ఫ్యాక్టరీ ఎక్యుములేటెడ్ లాసెస్ రు. 10 కోట్లు. రు. 19 కోట్లు, రు. 12 కోట్లు ఎక్యుములే టెడ్ లాసెస్ వున్న ఫ్యాక్టరీస్‌ను ఎలిమినేట్ చేసి, అంతకంటే తక్కువ నష్టాలు వస్తున్న ఫ్యాక్టరీలను ఎందుకు ఫేజ్–2 ప్రోగ్రామ్‌లో పెట్టారు? కడప షుగర్ ఫ్యాక్టరీ వారు ఓవైటికి సిద్ధంగా వున్నారనేది ఐడిబిఐ అంచనా. కోర్టులో రిసీవర్‌ను వేసినా , మీరు ఒవైటికి అడిగితే ఒప్పుకుంటామని అంటున్నారు. తెనాలి, గురజాల, పాలేరులలో ఓవైటి యిచ్చారు. కడప ఫ్యాక్టరీని కూడా ఒవైటి క్రింద తీసుకొని, ఫేజ్–2 ప్రోగ్రామ్ క్రింద చేయడానికి ఆలోచన చేస్తారా?మీరు షుగర్ ఫ్యాక్టరీస్‌కు సంబంధించి స్టాట్యుటరీ మినిమం కేన్ ప్రైస్ కేంద్రప్రభుత్వం యిచ్చింది పోను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా స్టేట్ ఎడ్వయిజరీ కేన్ ప్రైస్‌ను ఎక్స్‌ట్రా ఫిక్స్ చేసింది. ఎక్స్‌ట్రా ఫిక్స్ చేసి, రైతులకు ఆ ప్రైస్ యివ్వండని అన్నారు. ఆరకంగా యివ్వడం కోసం లోన్ యిచ్చారు అధ్యక్షా. లోన్ యిచ్చిన దానికి యింటరెస్ట్, పీనల్ యింటరెస్ట్ వేయడంవల్ల , అంతా కలుపుకొని షుగర్ ఫ్యాక్టరీస్ నష్టాల్లో కాకుండా, లాభాల్లో వుంటాయా అని అడుగుతున్నాను. మంత్రిగారు సభలో చిత్తూరు ఫ్యాక్టరీని అమ్మే వుద్దేశమే లేదని అన్నారు. ఈ దినం లిస్టులో చూస్తే ఫేజ్–2 ప్రోగ్రామ్‌లో పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ రివ్యూలో ఎపి డైరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్, చిత్తూరు కూడా వుంది. నిన్న మాట్లాడుతూ '' మాకు ఆ ఆలోచనే లేదు'' అన్నారు. నేను వెబ్‌సైట్‌లో చూశాను. ఎపి డైరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ , చిత్తూరు ను ఫేజ్–2 క్రింద తెచ్చారు. మంత్రిగారు ఏమి చెప్పారో స్ట్రాటజీ పేపర్ నుండి చదువుతాను. "The first and foremost benefit would release to Government resources for deployment towards infrastructure, technology, health care, education, where Government attention is required. ఆర్థిక మంత్రిగారు మాట్లాడుతూ '' ఎడ్యుకేషన్, మెడికల్ అండ్ హెల్త్ '' అని అంటున్నారు. మెడికల్ అండ్ హెల్త్‌కు సంబంధించి ఈదినం ప్రభుత్వంలో వున్న ఆసుపత్రులలో మందులు, వైద్య సౌకర్యాలు దొరుకుతున్నాయా? అక్కడ కూడా మీరు యూజర్ ఛార్జెస్ పెట్టిన విషయం వాస్తవం కాదా? "Privatisation also improves operational efficiency of the

enterprise by introducing competition as well as incentive to make good commercial decision. Such competition efficiency in turn would flow back to the consumer and general public through improved quality goods." వీళ్ల ఎఫిషియెన్సీ పెంచడానికి అనే మాట అన్నారు. హిందూపూర్ షుగర్ ఫ్యాక్టరీ, నెల్లూరు షుగర్ ఫ్యాక్టరీ, యింకా చాలా షుగర్ ఫ్యాక్టరీస్ ఫేజ్– వన్ క్రింద అమ్మినవి అన్నీ ఈ దినం పని చేస్తున్నాయా? ప్రైవెటైజేషన్ ద్వారా యిన్వెస్ట్‌మెంట్ తెచ్చి ఎఫిషియెంట్‌గా రన్ చేయించాలనేది ప్రభుత్వ వుద్దేశమని చెప్పారు. మీరు అమ్మిన ఫ్యాక్టరీస్‌లో నాకు తెలిసినంతవరకు ఒకటే ఫ్యాక్టరీ పని చేస్తున్నది. మిగతా ఫ్యాక్టరీస్‌ను డిస్‌మ్యాంటిల్ చేసి రియల్ ఎస్టేట్‌గా అమ్మాలని అనుకుంటున్నారు. అందులోను పారదర్శకత లేదు. కేవలం తమకు కావలసిన వారికి అమ్మే విధానం అవలంబిస్తున్నారు. టెండర్స్ పిలవడంలో కూడా పారదర్శకత లేకుండా వ్యవహరిస్తున్నారనేది మా వాదన. మొత్తం ఎన్ని ఫ్యాక్టరీస్ వున్నాయో, ఎంతమంది బిడ్డర్స్‌ను పిలిచారో, ఏ విధానంలో చేశారో సభముందు పెడతారా?

మ.12.10

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, షుగర్ ఫ్యాక్టరీస్ విషయంలో మంత్రిగారు మాట్లాడుతూ ప్రైవెటైజేషన్ చేసిన షుగర్ ఫ్యాక్టరీస్ బాగా వున్నాయని, రైతులు చాలా హ్యాపీగా వున్నారని చెప్పారు. హనుమాన్ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ ప్రైవెటైజ్ అయిన తరువాత రైతులకు షేర్ క్యాపిటల్‌ను తిరిగి యివ్వవలసి వున్నది. ఇది వాస్తవమా, కాదా? ఎప్పుడు యిస్తారు? హనుమాన్ షుగర్ ఫ్యాక్టరీ రైతులకు రు. 5 కోట్లు చెల్లించవలసి వున్నది. ఇప్పటివరకు రు. 90 లక్షలు మాత్రమే చెల్లించారు. ఇది వాస్తవమా, కాదా? మిగతా రు. 4.10 కోట్లు ఎప్పటిలోగా చెల్లిస్తారు? 1999-2000 సంవత్సరం, 2000-01 సంవత్సరానికి ఇన్సెంటివ్ అండ్ ట్రాన్స్‌పోర్టేషన్ క్రింద రు. 75 చొప్పున రైతుకు బాకీపడిన విషయం వాస్తవమా? రైతుకు యివ్వని విషయం వాస్తవమా, కాదా? రైతులు తమకు కోటి రూపాయలు యాజమాన్యం యివ్వవలసి వుండగా యింతవరకు యివ్వలేదని అంటున్నారు. గత యిరవై సంవత్సరాలుగా క్రషింగ్ చేసిన ప్రతి టన్ షుగర్‌కేన్‌కు రు. 7.50 చొప్పున వారు రైతుల నుండి మినహాయించుకున్నారు. ప్రైవెటైజేషన్ తరువాత ఆ డబ్బు వాపస్ యివ్వాలి. ఎందుకు యివ్వలేదు? ఎప్పుడు యిస్తారు? రైతుల భాగస్వామ్యాన్ని పెంచుతూ, ప్రభుత్వ షేర్ క్యాపిటల్‌ను తగ్గించారు. రైతులకు ఆ డబ్బు ఎప్పటిలోగా యిస్తారు? కె.ఆర్. 23 కోఆపరేటివ్ యాక్ట్ ప్రకారం రిజిస్టర్ అయింది. బైలాస్ 36,37,38 ప్రకారం లీగల్ గ్రౌండ్ రైతులకు అనుకూలంగా వుంది. రు. 5000కి మించి రైతులనుండి షేర్ క్యాపిటల్ వసూలుచేయకూడదు. కానీ కలెక్ట్ చేశారు. ఈ డబ్బు ఎప్పుడు తిరిగి యిస్తారో తెలియజేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. కేంద్రప్రభుత్వంలో డిజ్‌యిన్వెస్ట్‌మెంట్‌ను ప్రాపర్‌గా చేయడం కోసం ఒక మంత్రిని నియామకం చేశారు. ఆ రకంగా మన రాష్ట్రంలో కూడా ఒక మంత్రిని నియామకం చేస్తారా? స్టాట్యుటరీ కనుక ప్రస్తుతం స్టేట్ ఎడ్వయిజరీ ప్రైస్‌ను ప్రభుత్వ అజమాయిషీలో వున్న కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ యివ్వనందున, ప్రైవేట్ ఫ్యాక్టరీస్ కూడా యివ్వడంలేదు. కనీసం మీరు మీ కంట్రోల్‌లో వున్న ఫ్యాక్టరీల నుండి రైతులకు యిప్పించి, ప్రైవేట్ ఫ్యాక్టరీస్ వారు కూడా యివ్వడం కోసం వారి మీద ప్రెజర్ తీసుకువస్తారా? అమ్మే విషయంలో యింతకుముందు యిదే విషయంలో చెప్పడం జరిగింది. షుగర్ ఫ్యాక్టరీస్‌ను అమ్మే సందర్భంలో ల్యాండ్ యొక్క రియల్ ఎస్టేట్ వేల్యూను కన్సిడర్ చేయడంలేదు. దాన్ని కన్సిడర్ చేయవలసిందిగా కోరుతున్నాను. టౌన్స్‌లోని షుగర్ ఫ్యాక్టరీస్ భూములకు వుండే వేల్యూను డిలింక్ చేసి, షుగర్ ఫ్యాక్టరీస్‌ను సేల్ చేస్తే వాటికి సేల్ ప్రైస్ ఎక్కువ వస్తుందని యింతకుముందు మనవి చేశాను. ఇప్పుడు యిచ్చే షుగర్ ఫ్యాక్టరీస్‌ను చక్కెరతో సహా యిస్తున్నారు. చక్కెర క్వాంటిటీ, దాని వెలను కూడా పరిగణనలోనికి తీసుకుంటారా?

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారిని తమ ద్వారా రెండు, మూడు క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను. సూటిగా సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఎపి ఇండస్ట్రియల్ రిస్ట్రక్చర్ పాలసీ క్రింద ఫేజ్ –2లో 2005 సంవత్సరం వరకు పబ్లిక్ అండర్‌టేకింగ్స్ అన్నింటిని ఈరకంగా ప్రైవేట్‌పరం చేయవలసిన అవసరం వుందని చెప్పిన విషయం వాస్తవమా, కాదా? దాని ప్రకారం చేస్తున్నారని నేను అంటున్నాను. మరొక విషయం అధ్యక్షా, బెంగాల్‌లో కానీ, మరొకచోట కాని ఈ రకంగానే కారుచౌకగా అమ్మారని అంటున్నారు. ఈ విషయంలో హౌస్ కమిటీని వేసి తేల్చడానికి మంత్రిగారు సిద్ధమేనా? 9 స్పిన్నింగ్

మిల్స్‌కు రు. 100 కోట్లు వెచ్చిస్తే సుమారు 9 లక్షలమంది కార్మికులకు లాభం చేకూరుతుంది. అందరూ ఒప్పుకుంటున్నారు . మీరు యిది చేయడానికి సిద్ధంగా వున్నారా? ఎడ్లపాడు నూలు మిల్లుకు సంబంధించి రు. 50 కోట్ల ఆస్థిని రు. 7.5 కోట్లకు అమ్మినట్లు చెప్పిన విషయం వాస్తవమా, కాదా? ఇంకొల్లు స్పిన్నింగ్ మిల్‌కు సంబంధించి రు. 40 కోట్ల ఆస్థి వుంటే మీరు రు. 3.5 కోట్లకు అమ్మారు, అవునా, కాదా? అదిలాబాద్ స్పిన్నింగ్ మిల్ రు. 9 కోట్ల విలువగలది వుంటే, దాన్ని రు. 4 కోట్లకు అమ్మింది నిజమా, కాదా? బోధన్ చక్కెర మిల్లుకు సంబంధించి రు. 100 కోట్ల విలువ వుంటే రు. 45 కోట్లకు ప్రైవెటైజేషన్ పేరుతో అమ్మింది వాస్తవమా, కాదా? ఈ డబ్బంతా ప్రభుత్వ ఖజానాకు వచ్చేది కదా. ప్రెజెంటే వేల్యూకు కాకుండా, తక్కువకు అమ్మడానికి కారణం ఏమిటి? మీరు ఆ రాష్ట్రం చేస్తోందని, ఈ రాష్ట్రం చేస్తోందని అంటున్నారు. అది గొప్ప విషయం అని మీరనుకుంటే పొరబాటు. ఈ రంగాన్ని కాపాడవలసిన అవసరం వుంది. దేశ వ్యాప్తంగా ఈ రంగాన్ని కాపాడవలసిన అవసరం వుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యిందుకోసం కృషి చేయాలి. కానీ వారు అమ్మారని, వీరు అమ్మారని '' తోటి వాడు తొడ కోసుకుంటే నేను మెడ కోసుకుంటాను'' అన్న చందంగా మీరు మెడ కోసుకున్నట్లుగా వుంది. ఎవరు కోసుకున్నా తప్పే. నేను అడిగిన వాటికి క్లారిఫికేషన్స్ యివ్వవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్(నిజామాబాద్): అధ్యక్షా, ఫైనన్స్ మినిష్టర్ గారు జవాబు చెబుతూ ఈ రాష్ట్రానికి, ఈ రాష్ట్ర ప్రజలకు మేలు చేయాలనే వుద్దేశంతో కోఆపరేటివ్ సెక్టార్‌లో వున్న ఫ్యాక్టరీస్ అన్నింటిని అమ్ముతున్నట్లుగా చెబుతున్నారు. ఏమయినా అడిగితే లిబరలైజేషన్‌ను ఎవరు తెచ్చారు అని అంటారు. దీనికి, లిబరలైజేషన్‌కు ఏమీ సంబంధం లేదు. అనారోగ్యంగా వున్న ఫ్యాక్టరీస్‌ను, మూలపడిన ఫ్యాక్టరీస్‌ను మీరు డిస్పోజ్ చేస్తే ఎవరికీ అభ్యంతరం లేదు. మీరు ప్రతి దానికి ట్రాన్స్‌పరెన్సీ అని మాట్లాడతారు. మీ ట్రాన్స్‌పరెన్సీ ఎలా వుందంటే, డెసిషన్ తీసుకొని, అన్నీ చేసిన తరువాత అది ట్రాన్స్‌పరెన్సీగా కనబడుతుంది. దాన్ని ట్రాన్స్‌పరెన్సీ అని మీరు అనుకుంటే ఏమీ చేయలేము. ఉదాహరణకు నిజామాబాద్ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ వుంది. దానికి రు. 15 కోట్లు ఎక్యుములేటెడ్ లాసెస్ క్రింద చూపుతున్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిమం సపోర్ట్ ప్రైస్ ఫిక్స్ చేసిన తరువాత, స్టేట్‌గవర్నమెంట్ సపరేట్ ప్రైస్ డిక్లేర్ చేసింది. ఈ రకంగా రైతులకు రు. 21 కోట్లు ప్రభుత్వం యివ్వవలసిన మాట వాస్తవమా? ప్రభుత్వం ఆ డబ్బు చెల్లిస్తే నిజామాబాద్ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ లాభాల్లోకి వస్తుంది. Call the dog mad before you kill it అని సామెత వుంది. ఆ రకంగా చేయడం కరెక్ట్ కాదు. మన డెమోక్రసీ , మన దేశ పరిస్థితులను దృష్టిలో వుంచుకోవలసిన అవసరం వుంది. కోఆపరేటివ్ వ్యవస్థను పటిష్టపరచడానికి మీరు మార్గాలు కనిపెట్టండి. అన్‌ఎంప్లాయ్‌మెంట్‌ను, పాపులేషన్‌ను దృష్టిలో వుంచుకోకుండా, ఈ రకంగా మనకై మనం కోఆపరేటివ్ సెక్టార్‌ను వీక్ చేస్తూ, డిస్పోజ్ చేస్తూ వుండడం, కావాలని వీక్ చేయడం బాగాలేదు. నిజామాబాద్ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ యిస్యూలో రైతులు తీసుకోవడానికి సిద్ధంగా వున్నారు. 95 యాక్ట్ క్రింద అని అన్నారు. కొన్ని ఎగ్జమ్షన్స్ వున్నాయన్నారు. ఆనాటి షేర్ వేల్యూతో , గవర్నమెంట్ యిన్‌వెస్ట్‌మెంట్‌తో చేశారు. గవర్నమెంట్ షేర్స్‌ను మీరు రైతులకు వొదిలివేయండి అంటే ఒప్పుకోలేదు. అది పెండింగ్‌లో వుంది. రైతులు ఫ్యాక్టరీని తీసుకోవడానికి సిద్ధంగా వున్నచోట సంప్రదింపులు జరుపుతున్నారు. రైతులకు యివ్వడానికి సిద్ధంగా వున్నారా? N.C.S.F. is running on very good lines. దాన్ని స్ట్రెంగ్తెన్ చేసి కోఆపరేటివ్ సెక్టార్‌లో నడపడానికి సిద్ధంగా వున్నారా? అవసరమైతే ప్రభుత్వం రైతులకు సహాయం చేస్తుందా? నిజాం షుగర్ ఫ్యాక్టరీ యిస్యూలో 16,000 ఎకరాల భూమి వుంది. ఎవరికి, ఏ రకంగా యిచ్చారు? తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

**మ 12.20**

మిగతా భూములను అమ్మవలసిన భూములను మీరు ఓపెన్ ఆక్షన్‌గా పెట్టి అమ్మగా వచ్చిన డబ్బును ఎక్కడైతే అమ్ముతున్నారో అక్కడ ఆ ప్రాంత అభివృద్ధికి ఖర్చు చేయండి. ట్రాన్స్‌పరన్సీ గురించి మాట్లాడుతున్నారు. ఓపెన్ ఆక్షన్స్ పెట్టి ఆ ల్యాండ్స్ అమ్మి ఆ ప్రాంత అభివృద్ధికి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారా?

శ్రీ బి. సారయ్య(వరంగల్):- అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతూ తెలంగాణాలో ఉన్న ఏకైక ఆజంజాహి మిల్స్ విషయం పట్టించుకోలేదు. అమ్మడానికి సిద్ధంగా ఉన్నట్లుగా తెలిసింది. ఆ ఫ్యాక్టరీ గురించి రు.5.00 కోట్లు ఇస్తే అది రన్ అవుతుంది అని ఉన్నత అధికారులు చెప్పడం జరిగింది. అది రివోక్ చేయాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం పైన వత్తిడి తీసుకు వచ్చి వరల్డ్ బ్యాంక్ నిధులు తెస్తున్నారు. వరంగల్‌లో ఉన్న స్పిన్నింగ్ మిల్ దాని క్రింద 10 నుంచి 6 వేల కుటుంబాలు బ్రతుకుతున్నాయి. ఆ ఫ్యాక్టరీని కాపాడాలనే ఆలోచన ఉందా? ముఖ్యంగా తెలంగాణాకు సంబంధించిన మిల్ వరంగల్‌లో ఉంది. అలాగే హైదరాబాదులో ఉన్న నైజాం మిల్‌ను అమ్మడానికి సిద్ధంగా ఉన్నారు. రాయలసీమ, చిత్తూరు, అనంతపురం జిల్లాలో ఉన్న మిల్లులను కాపాడాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. తెలంగాణాకు అన్యాయం జరుగుతున్నదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. తప్పకుండా ఆజాంజాహి మిల్లును కాపాడడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ అల్లు వెంకటసత్యనారాయణ(పాలకొల్లు):- అధ్యక్షా, పాలకొల్లు షుగర్ ఫ్యాక్టరీ 10 సంవత్సరాల క్రితం మూసి వేయబడింది. సంవత్సరం క్రితం అమ్మడం జరిగింది. చాలా మంది అందులో ఉండే వర్కర్స్ చనిపోయారు. విఆర్ఎస్ ఇస్తామని ప్రకటించిన తరువాత ఎప్పుడు అడిగినా ఆడిట్ జరుగుతోందని చెప్పడం తప్ప ఇంతవరకూ ఇవ్వలేదు. అసలు ఇచ్చే ఉద్దేశ్యం ఉన్నదా, లేదా అని ఆర్థిక మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కె. హనుమంత రావు(నూజివీడు):- అధ్యక్షా, హనుమాన్ షుగర్ ఫ్యాక్టరీ 4 సంవత్సరాలుగా ఎన్నో బాధలు పడి ఎంతోమంది ప్రయత్నం చేసి ప్రభుత్వం కూడా హృదయపూర్వకంగా ప్రయత్నం చేసి ప్రైవేటైజేషన్ కాకుండా ఆపాలని ప్రయత్నం చేసినా అది ఈ రోజు ప్రైవేటైజేషన్ అయింది. కార్మికులు, రైతాంగం ఒప్పందంతో ఇది జరిగింది. అయితే రైతులకు చెల్లించవలసిన ఇన్సెంటివ్స్ చెల్లించలేదు. ఆ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసినప్పటి నుంచి కూడా ఇన్సెంటివ్స్ చెల్లిస్తున్నారు. టన్నుకు రు.75.00 లు చెల్లిస్తూ వచ్చారు. ఆఖరి రెండు సంవత్సరాలు ఇవ్వవలసిన పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రి గారి దృష్టికి, మంత్రి గారి దృష్టికి తెచ్చాము. అది ఒక్కటే కాకుండా రైతుకు ఇచ్చే మెన్యూర్స్ విషయంలో వడ్డీ లెక్కలు వేయడంలో తేడా జరిగింది. దానిని సరిచేయవలసిన అవసరం ఉంది. నాన్ రికరింగ్ డిపాజిట్ అనే షేర్ క్యాపిటల్ కూడా తిరిగి ఇవ్వవలసి ఉంది. ఆ ఫ్యాక్టరీ మీద వచ్చే ఆదాయం కూడా ఉన్న దానిని అక్కడ రైతాంగానికి, కార్మికులకు ఇవ్వవలసిన న్యాయబద్ధమైన ఎమౌంటును వెంటనే చెల్లించవలసిన అవసరం ఉంది. లేకపోతే ఇవ్వాళ ప్రతిపక్షనాయకులు కొంతమంది చెప్పినట్లు ప్రైవేటైజేషన్ వ్యతిరేకించే వారు కొంతమంది ఉంటే కావాలని కోరుకునే వారికి కూడా అదే రకమైన అన్యాయం జరుగుతోంది. ఇది ఎంతవరకు న్యాయమో ఆలోచించవలసిందిగా ఆర్థిక మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వెంటనే సమస్య పరిష్కారం చేయాలి. తీవ్రమైన పరిస్థితులు ఉన్నాయి. కలక్టరు గారు రికమెండ్ చేశారు. ఇన్సెంటివ్స్ ఇవ్వాలని చెప్పారు. సెక్రటరీ గారికి పంపించారు. సెక్రటరీ గారు కామ్‌గా కూర్చున్నారు. సర్‌ప్లస్ ఎమౌంట్ ఉంది. ఆ ఎమౌంట్‌లో న్యాయమైన కోరికలను తీర్చవలసిందిగా ఆర్థిక మంత్రి గారిని కోరుతున్నాను.

SRI YOUNUS SULTAN (Khammam) : Sir, my question is, regarding the method in which the Nizam Sugar Factory is going to be finalised ? Which method that the Government is adopting ? The Government always talks about transparency. Let the Hon'ble Chief Minister kindly clarify this point as to which method that the Government is adopting with regard to Nizam Sugars ?

My second submission is, the Secretary for this implementation Mr. Paarikh has gone on leave due to some reasons, mainly pertaining to this issue. Is it true ? Will the Hon'ble Chief Minister clarify this point ?

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, ఇందాకే డీటెయిల్స్ అన్నీ కూడా చెప్పడం జరిగింది. అయినా కూడా కొన్ని క్లారిఫికేషన్స్ గౌరవ సభ్యులు అడగడం జరిగింది. మొత్తం ఇప్పటివరకు కూడా ఫేజ్ 1 లో ప్రైవేటైజేషన్ చేసినవి ఆదిలాబాద్ స్పిన్నింగ్ మిల్, ఆగ్రో కాటన్ గ్రోయర్స్ కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్ . ప్రైవేటు రంగంలో పని చేస్తున్నవి. అదే విధంగా హనుమాన్ షుగర్

కోఆపరేటివ్ మిల్స్ కూడా ప్రైవేటైజ్ చేసినవి పని చేస్తున్నాయి. మిగతా రాజమండ్రి, నెల్లూరు అదే విధంగా హనుమాన్ షుగర్ కో అపరేటివ్ మిల్ పని చేసే పరిస్థితులలో లేనందున, ఇవి కూడా ఔట్‌రైట్ సేల్ చేయడం జరిగింది. అదే విధంగా ప్రైవేటైజ్ చేయవలసిన నిజామాబాద్ షుగర్స్ లిమిటెడ్ నాలుగు యూనిట్ల గురించి చెప్పడం జరిగింది. ఈ నాలుగు యూనిట్లు కూడా బిడ్స్ పిలిచారు. రెండు, మూడు పార్టీలు వచ్చాయి. అవన్నీ కూడా స్క్రూటినీ చేస్తున్నారు. ఇంకా క్యాబినెట్ సబ్ కమిటీకి రాలేదు. కొంతమంది సభ్యులు ఆల్‌రెడీ ప్రైవేట్ చేశారు, ఆల్‌రెడీ ఇచ్చారు అన్న వాతావరణంలో మాట్లాడడం జరిగింది. అది కరక్టు కాదు. ఈ నాలుగు యూనిట్స్ బిడ్స్ పిలిచారు. కొన్ని పార్టీలు వచ్చాయి. అఫిషియల్ లెవల్లో ఇవాల్యుయేషన్ చేస్తున్నారు. అవి వచ్చిన తరువాత క్యాబినెట్ సబ్ కమిటీకి వస్తుంది. క్యాబినెట్ సబ్ కమిటీ మినిట్స్ బేస్ చేసుకుని నిర్ణయం తీసుకుంటాము. ఒకవేళ మనం అనుకున్న ఎమౌంట్ రాకపోతే మళ్లీ ఏ విధంగా చేయాలో దానిని క్యాబినెట్ సబ్ కమిటీ ఆలోచిస్తుంది. గౌరవ సభ్యులు ఎలిగేషన్ పెట్టినట్లుగా దానిని ఇంకా డిసైడ్ చేయలేదు అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అయితే రీస్ట్రక్చర్ చేసిన A.P. Meat Development Corporation restructure చేయడం జరిగింది. అదే విధంగా స్టేట్ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రీ స్ట్రక్చర్ చేశాము. ఏ.పి ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రీ స్ట్రక్చర్ చేయడం జరిగింది. ఆల్విన్ వాచెస్, ఏ.పి. టెక్స్‌టైల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఏ.పి.ఎస్.ఎస్.ఐ.డి.సి క్లోజ్ చేయడం జరిగింది. మైసూరా రెడ్డి గారు బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌లో ఉన్నవాటిని అమ్మేస్తున్నారు అన్నారు. ఇది జనరల్ పాలసీగా చెప్పడం జరిగింది. ఏ ఏరియాలో ఉన్నా వీలయినంత వరకూ రన్ అయ్యేట్లుగా చూడడం ప్రభుత్వ కర్తవ్యంగా తీసుకోవడం జరిగింది. వీలయినంత వరకు ప్రైవేటు రంగంలోకూడా లోకల్ వారికి నష్టం లేకుండా అక్కడ రన్ చేసే విధానం అవలంభిస్తున్నాము. వీలు కాని చోట అమ్మడం జరుగుతోంది. అమ్మిన ఎమౌంట్ ట్రెజరీకి వచ్చినా, మామూలుగా వచ్చినా కూడా బాకీలు కట్టడానికి సరిపోతున్నది. దీనిలో మిగిలేది లేదు. ఎంత అమ్ముతున్నామో దానికి బాకీలకు సంబంధించి డ్యూస్ కట్టడం జరుగుతోంది. ఈ విధంగా గవర్నమెంట్ ట్రెజరీకి దీనివల్ల ఒక్క పైసా కూడా ఎక్స్‌ట్రా రావడం లేదు. ఉన్నటువంటి అప్పులకు అమ్మిన ఆదాయానికి సరిపోతున్నది. ఇది ఏదో కావలసిన వారికి ఇస్తున్నారు అంటే నేను ఇందాకే చెప్పాను. ట్రాన్స్‌పరెంట్ మెథడ్ అవలంభిస్తున్నాము. ఎక్కడా, ఏ విధమైన అవకతవకలు లేకుండా పక్కాగా స్క్రూటినైజ్ చేయడం జరిగింది. ఏ సేల్‌లో కూడా ఎక్కడా కూడా అవకతవకలు లేకుండా చేస్తున్నాము. ఫస్ట్ బిడ్ ఎంతవరకు వచ్చిందీ, రెండవ బిడ్, మూడవ బిడ్ కూడా తప్పని సరి పరిస్థితులలో చూస్తున్నాము. దానిని సేల్ చేయవలసిన పరిస్థితి వస్తే తప్ప మరొక విధానం కాదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ప్రైవేటైజేషన్ చేయడంలో ఎఫిషియంట్ అన్నారు. Sir, privatisation would consist three activities. కొన్ని అమ్మడం కాని, రీస్ట్రక్చర్ చేయడం కాని, క్లోజ్ చేయడం అన్నది కాని ఈ మూడు సిస్టమ్స్ ఉన్నాయి. రీస్ట్రక్చర్ చేసిన ఆర్గనైజేషన్స్ ఉన్నాయి. ఇందాక నేను చెప్పినట్లు మూడు ఆర్గనైజేషన్స్ రీ స్ట్రక్చర్ చేశాము. ఇంకోటి మైసూరా రెడ్డి గారు అడిగారు. ఎన్ని ఫ్యాక్టరీలు పని చేస్తున్నాయి అన్న దానికి హనుమాన్ కాని, ఆదిలాబాద్ కాని ప్రైవేటు రంగంలో చేసిన తరువాత పని చేస్తున్నాయి. తాండవ కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ గురించి చెప్పారు. బహుశా మైసూరా రెడ్డి గారికి తెలియదు. విశాఖపట్నం జిల్లాలో పాయకరావుపేట లో సిట్యుయేషన్ అయింది అన్నారు. తాండవ షుగర్ ఫ్యాక్టరీ కాని, ఇంకో రెండు, మూడు చెప్పారు. బహుశా వారు చూసి ఉంటారు. సెకండ్ ఫేజ్‌లో ఉన్నాము. ఇవన్నీ కూడా టోటల్‌గా ప్రైవేట్ చేయాలని చేయడం కాదు. సెకండ్ ఫేజ్‌లో మొత్తం ఆప్షనల్ స్టడీ క్రింద పెట్టారు. ఆ విధంగా అనుమానంగా ఉన్నవి మొత్తం ఆప్షనల్ స్టడీ చేస్తారు. ఏ విధంగా రెక్టిఫై చేయవచ్చు, రెక్టిఫై చేయలేని పరిస్థితులు ఏమి ఉన్నాయి, రెక్టిఫై చేయడానికి ఎన్ని ఉంటాయి, రెక్టిఫై చేయకుండా అసలు ఏ విధంగా రెస్టోర్ చేయవచ్చు అన్న దాని మీద అఫిషియల్స్ స్టడీ చేయడానికి సెకండ్ ఫేజ్‌లో పెట్టడం జరిగింది. అందుచేత మనం చూసినట్లయితే దీనిలో కూడా మనం లిస్ట్ ఇచ్చాము.

మ.12.30

చాలా ఫ్యాక్టరీస్‌ని వాటి పరిస్థితిని బట్టి సెకండ్ ఫేజ్‌లో ఇన్‌క్లూడ్ చేయలేదు. Enterprises not included in Phase II action plan of Public Entreprises Reforms. దీనిలో దాదాపు 29 ఆర్గనైజేషన్సుని అన్నింటినీ కూడా సెకండ్ ఫేజ్‌లోకి

తీసుకురాలేదు. సెకండ్ ఫేజ్‌లో ఉన్నవి కూడా ఇందులో ఉన్నాయి, వాటిని ఆప్షనల్ స్టడీగా పెట్టడం జరిగింది. అవన్నీ కూడా స్టడీ చేయడం జరుగుతుంది.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, నేనడిగిన ప్రశ్న, విజయరామ షుగర్ ఫ్యాక్టరీకి ఎక్యూములేటెడ్ లాసెస్ తేది.31-3-2001కి the net debt equated and accumulated losses as on 31-03-2001. This report was given by the A.P. State Federation of Cooperative Sugar Factories Limited. వాళ్లిచ్చిన రిపోర్టులోనే ఉంది. విజయరామకి రూ.19 కోట్లు ఎక్యూమ్‌లేటెడ్ లాసెస్ వచ్చిందని. అలాగే తాండవకి రూ.12 కోట్లు అని అన్నారు. అందులో మిగతావి అనకాపల్లి, కొవ్వూరు, నిజాం, భీమడోలు ఈ 4 ఉన్నాయి. ఈ రెండు ఫ్యాక్టరీస్ కంటే తక్కువ ఎక్యూమ్‌లేటెడ్ లాసెస్ వీటికి వచ్చాయి. అలా తక్కువ ఉన్నపుడు ఫేజ్ 2 ప్రోగ్రాము కింద ఎందుకు పెట్టరు? ఈ రెండు ఫ్యాక్టరీస్‌ని పెట్టి ఉండాలి కదా?

మరి పారదర్శకత అంటారు కదా? మీరిచ్చిన వెబ్‌సైటులోనే పెట్టారు. Under Phase II Public Entrepreses Reforms, it was stated that 68 entreprises have been included for privatisation, restructuring and winding off over a period of four years. అంటే జనవరి 2002 నుంచి 2005 వరకూ, which coinsides with the mid-term fiscal framework fixed by the World Bank. మీ వెబ్‌సైట్‌లోనే పెట్టారు. ఆ ఇన్‌ఫర్మేషను ప్రకారమే అడుగుతున్నాను. ఇవి రెండింటినీ వదిలేసి, మిగతా ఫ్యాక్టరీస్‌ను ఫేజ్ 2లో పెట్టారా? వెబ్‌సైటులో ఇదే ఉంది. ప్రైవెటైజ్ చేయడమో, రీస్ట్రక్చరింగ్ చేయడమ్, వైండప్ చేయడమో ఉంది. అంతకంటే ఎక్కువ ఎక్యూమ్‌లేటెడ్ లాసెస్ వచ్చిన ఆ రెండు ఫ్యాక్టరీస్‌ను వదిలేసి, అంతకంటే తక్కువ ఎక్యూమ్‌లేటెడ్ లాసెస్ వచ్చిన మిగతా ఫ్యాక్టరీస్‌ను ఎందుకు పెట్టారు? పారదర్శకత అన్నందుకు చెబుతున్నాను.

**SRI Y. RAMAKRUSHNUDU:** I will read out so that he can understand. I do not know as to what type of paper he is quoting. The entreprises not included in Phase II Action Plan Public Entreprises Reforms దాదాపు 29 ఉన్నాయి. దీనిలో ఏ.పి.టూరిజం డెవలప్‌మెంటు కార్పొరేషన్, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్, స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్, స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్, బివరేజెస్ , స్టేట్ మైనారిటీస్, ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మినరల్ డెవలప్‌మెంట్, స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, సింగరేణి కాలరీస్, విజయవిశాఖ డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ మిల్క్, నల్గొండ రంగారెడ్డి డిస్ట్రిక్ట్ మిల్క్ కోఆపరేటివ్ సొసైటీ, ప్రకాశం డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్, స్టేట్ ఫెడరేషన్ ఆఫ్ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్, చోడవరం కోఆపరేటివ్ షుగర్స్, ఏటికొప్పాక షుగర్ కోఆపరేటివ్ అండ్ అగ్రికల్చర్ ఇండస్ట్రియల్ సొసైటీ, తాండవ కోఆపరేటివ్ షుగర్స్, విజయరామ గజపతి కోఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్, స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, గిరిజన కోఆపరేటివ్ కాఫీ ప్లాంటేషన్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, గిరిజన్ కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్, వికలాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్, ఏ.పి. గీత పారిశ్రామిక సహకార సంఘ సంస్థ, ఏ.పి. స్టేట్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, బిసి,ఎస్‌సి,ఎస్‌టి, విమెన్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, వాషర్‌మన్ కోఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్, నాయీ బ్రాహ్మిణ్ కోఆపరేటివ్ సొసైటీ.

అందుచేత ఈ ఎగ్జెంప్షన్ లిస్టులో కరెంటు ఇయిర్‌లో ఎక్కడైనా ప్రాఫిట్‌లో ఉన్నాయా అనేది ఒక కేటగిరీగా, అదే విధంగా వీకర్ సెక్షన్స్‌కు సంబంధించి అది ఒక కేటగిరీగా తీసుకోవడం జరిగింది. సర్వీసెస్ కు సంబంధించి ఒక కేటగిరీగా తీసుకోవడం జరిగింది. ఆ విధంగా ఇన్‌క్లూడ్ చేయడం జరిగింది. వారు చెప్పిన చోడవరం, ఏటికొప్పాక, విజయరామ ఎగ్జెంప్టెడ్ లిస్టులో ఉన్నాయి. అంటే, సెకండ్ ఫేజ్‌లో ఇన్‌క్లూడ్ చేయలేదు. సెకండ్ ఫేజ్‌లో ఇన్‌క్లూడ్ చేసినవి, టోటల్‌గా ప్రైవెటైజేషన్‌కు. రీస్ట్రక్చరింగ్ కోసం కాదు. క్లోజింగుకు కాదు. ఇవన్నీ కూడ ఎగ్జామిన్ చేస్తున్నాము. ఆప్షనల్ స్టడీస్ చేసి ఏ సిస్టం తీసుకురావాలో స్టడీ చేయడానికి 2001 నుంచి 2005 వరకూ స్టడీ జరుగుతున్నాయి. ఏప్రిల్‌లో ఏ విధంగా యాక్షను తీసుకోవాలో అనేది ఒక యాక్షను ప్లానుగా తీసుకురావడం కోసం జరిగింది. అంతే తప్ప, దీనిలో అపోహలకు తావు లేదు.

హనుమాన్ నగర్ ఫ్యాక్టరీ గురించి చెప్పారు. రూ.4 కోట్లు ఇవ్వాలని.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- మంత్రి గారు సూటిగా సమాధానం చెప్పలేదు. వక్రీకరించి చెబుతున్నారు. ప్రభుత్వం వారే వెబ్‌సైటులో పెట్టారు. సెకండ్ ఫేజ్‌లో ఇన్‌క్లూడ్ అయిన ఫ్యాక్టరీస్ ఉన్నాయి. పబ్లిక్ రిఫారమ్సు కింద. ఫేజ్ 2లో పెట్టినవి, పెట్టనివి కూడా ఉన్నాయి. ఏటికొప్పాక, విజయరామ, తాండవ ఫ్యాక్టరీస్ ఉన్నాయి. వీటిలో విజయరామ, తాండవ ఫ్యాక్టరీస్ గురించి అడుగుతున్నాను. ఈ రెండింటిలో ఎక్యూమ్‌లేటెడ్ లాసెస్ అనకాపల్లి, కొవ్వూరు, నిజామాబాదు, భీమడోలు కంటే ఎక్కువ ఉన్నాయి. ఇది మీ ఫెడరేషను బుక్కు ప్రకారమే.

నేను చదివి వినిపించాను. విజయరామ రు.19 కోట్లు, తాండవ రూ.12 కోట్లు ఎక్యూమ్‌లేటెడ్ లాసెస్ వచ్చాయి. ఇది మీ ఫెడరేషన్ రిపోర్టు ప్రకారం. కొవ్వూరు రూ.9 కోట్లు ఉంది ఎక్యూమ్‌లేటెడ్ లాస్. అనకాపల్లి రూ.13 కోట్లు. నిజామాబాదు రూ.15 కోట్లు. మరి 2వ ఫేజ్‌లో రూ.19 కోట్లున్న విజయరామను చేర్చలేదు. రూ.12 కోట్లున్న తాండవను చేర్చలేదు. మిగత వాటిని చేశారు. వెబ్‌సైట్ మేటర్ చూస్తానంటే పంపిస్తాను. క్యాబినెట్‌కు పెట్టిన రిపోర్టు కూడా పంపిస్తాను. ఫెడరేషను రిపోర్టు ఇవ్వమంటే ఇస్తాను. అన్ని పేపర్సు ఇస్తాను.

ఇది చాలా పెద్ద సమస్య. ఈ శాసనసభలో సమయం వేస్టు అనుకుంటే హౌస్ కమిటీని వేయండి. అన్నీ స్టడీ చేస్తారు. వక్రీకరించడం ఎందుకు? చాలామందికి డీటెయిల్సు ఇవ్వాలి. ఎంతమంది వెబ్‌సైటు చూస్తారు? 295 సభ్యులకు తెలియదు. మరెందుకు ఇక్కడ పెట్టరు? వెబ్‌సైటులో పెట్టినవి శాసనసభలో ఎందుకు పెట్టరు? ఇరవై మంది మాట్లాడుతూ వుంటే, వింటూ కూర్చున్నాను గానీ మీ ప్రోగ్రామ్సు చూసుకోలేదు. మీరివన్నీ ఇస్తే కదా చెప్పేది. కాబట్టి ఒక హౌస్ కమిటీని వేయండి.

శ్రీ జి.ఎస్. రావు(కొవ్వూరు) :- అధ్యక్షా, మంత్రి గారు చాలాసేపటినుంచి డిసిన్వెస్ట్‌మెంట్ ప్రోగ్రాములో లాసెస్ వచ్చిన ఫ్యాక్టరీస్‌ని పెట్టామని చెబుతున్నారు. సిక్ అయినవి ఇన్‌క్లూడ్ చేస్తున్నాము, ప్రాఫిట్ వచ్చినవి ఇన్‌క్లూడ్ చేయలేదని చెబితే సభ ముందు సభ్యులను నమ్మించడం జరిగింది.

పశ్చిమ గోదావరి జిల్లా లో గతంలో ఒక యూనిట్ అమ్మారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి చాగల్లులో రూ.2 కోట్లు బేలన్సు షీట్ ప్రకారం నెట్ ప్రాఫిట్ ఉంది. రూ.2 కోట్లు నెట్ ప్రాఫిట్ సంవత్సరానికి వచ్చేదానిని రూ.9 కోట్లకు అమ్మడం జరిగింది. అమ్ముడైపోయినదానిని గురించి మాట్లాడటం లేదు. భీమడోలు షుగర్ ఫ్యాక్టరీని అమ్మకానికి పెట్టారు. లాస్ట్ ఇయర్ ప్రాఫిట్ ప్రకారం రూ.55 లక్షలు నికరాదాయం బ్యాలన్స్ షీట్‌లో చూపిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా ఎస్టిమేటెడ్ ప్రాఫిట్ రూ. కోటిన్నరో రెండు కోట్లో ఉంటాయని ఎస్టిమేషను వేస్తున్నారు. ఈ ప్రకారం లాభాలలో వచ్చే యూనిట్సును కూడా అమ్ముతూ, నష్టాలలో ఉంటే డిసిన్వెస్ట్‌మెంటు ప్రోగ్రాములో పెడుతున్నాం కాని ప్రాఫిట్‌లో ఉన్నవాటిని పెట్టడం లేదని సభ ముందు సభ్యుల ముందు చెప్పి, నమ్మించడం భావ్యంగా లేదని దీనికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

మ . 12 . 40

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, మైసూరా రెడ్డిగారు నెట్‌లో పెట్టారు . మేము తీసుకున్నాము . అంటున్నారు . ఎవరు పెట్టారు ఇంటర్నెట్‌లో ? In the beginning itself I said that we are very transparent. We have put the information in the website that is available with the Government. This we have done for the facility of

the Members. అందుచేత తీసుకున్నవి చదివారు . ఇంటర్నెట్‌లో తీసుకున్నాను మీకు ఇస్తాను . మాకు ఇచ్చేది ఏమిటి ? మేమే పెట్టాము ఇంటర్నెట్‌లో that you have to understand. అందుచేత థర్డ్ పర్సన్ ఇంటర్నెట్‌లో పెట్టినప్పుడు ఆయనగారికి దొరికినట్లు, మాకు వచ్చి చూపించినట్లు, మీరు చూడండి అని మా ట్లాడడం, మా దగ్గర ఉన్న రికార్డులు మేము పెడతాము .

డా ఎం వి మైసూరా రెడ్డి : ఇంకొకరు ఎవరో చూసుకోవాలి . శాసనసభ్యులకు ఎందుకు పెట్టలేదు ? ఇండస్ట్రియలిస్ట్స్ చూసుకోవాలని పెట్టారు . ఫెడరేషన్ రిపోర్టు ఎందుకు పెట్టలేదు వెబ్‌సైట్‌లో ?

శ్రీ వై. రామకృష్ణుడు : మీరు చూసుకున్నారు కదా ? That is the facility available to each and every one.

డా ఎం వి మైసూరా రెడ్డి : మీ క్యాబినెట్ సబ్ కమిటీ రిపోర్టు కూడా ఉంది . ఇది కూడా .....

శ్రీ వై. రామకృష్ణుడు : ప్రభుత్వ రికార్డులు తీసుకోవడం బహుశా మైసూరా రెడ్డిగారికి అలవాటు అయింది . అధ్యక్షా, ఫేజ్ వన్ క్లియర్‌గా ఉంది . ఫేజు టు కూడా హౌస్‌లో పెట్టడానికి అభ్యంతరం లేదు . అందరికీ కావాలనే ఉద్దేశ్యంతో ఇంటర్నెట్‌లో పెట్టాము . మనకు కంప్యూటర్ ఉంది . ప్రతి వారికి కావాలనే ఉద్దేశ్యంతో we are keeping the time table for option studies / action plans. దీనిని ఏ విధంగా స్టడీచేయాలి ? అని ఒక టైంబౌండ్ కార్యక్రమం పెట్టుకుని గవర్నమెంట్‌లో ఉన్న అన్ని ఆర్గనైజేషన్స్, ఒక సంవత్సరం కొన్ని, ఒక సంవత్సరం కొన్ని అన్నీ ఒకేసారి స్టడీ చేయలేరు కనుక దానికి ఎక్స్‌పర్ట్ కమిటీ ఉంది, ఎవాల్యుయేషన్ కమిటీ ఉంది వాళ్లు అన్నీ స్టడీ చేసుకుంటూ పోతున్నారు . కొన్ని ఎక్యుమిలేటెడ్ లాసెస్‌లో వున్నాయి . తాండవ కరంటులో ప్రాఫిట్ ఉన్నపటికీ ఎక్యుమిలేటెడ్ లాస్ ఉంది కనుక అధికారులు కూర్చుని స్టడీచేసి ఈ సంవత్సరం ఇది తేవాలని చేశారు తప్ప అందులో వేరే ఆలోచన లేదు . ఉండక్కర లేదు . The Government is very clear. We are committed to privatisation, our policy is to privatise and our policy is to take up the units under different organizations. ఇందులో ఎటువంటి అనుమానం లేదు . బ్యాక్‌వర్డ్ ఏరియాలలో అనేక రకాలైన అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాము . ఇదంతా సేవింగ్స్ అంటున్నారు . ప్రతి సంవత్సరం రు 50, 100 కోట్లు షేర్ క్యాపిటల్ ఇంటరెస్ట్ అసిస్టెన్స్ ఇస్తున్నాము . అది కొంతవరకు ఇవ్వడానికి అవకాశం లేకుండా ఆ ఎమౌంట్ బడ్జెట్‌లో పెట్టుకున్నాము . ఎడ్యుకేషన్‌కు ఇస్తున్నాము . హెల్త్‌కు ఇస్తున్నాము తప్ప వేరే సబ్జక్టు లేకపోతే అన్ని చోట్ల కట్‌చేసి సిక్ యూనిట్లకు ఇచ్చే పరిస్థితి ఉంటుంది . ఈరోజు మనం వరల్డ్ వైడ్ ఫినామినా , వరల్డ్ వైడ్ పర్వ్యూ చూసుకుంటే, బిజినెస్ ప్రైవేటురంగంలో చేస్తారు . గవర్నమెంట్ ఇన్వెస్ట్ చేసే పరిస్థితిలో ఈనాడు లేము . సిక్ యూనిట్లను మూడు రకాలుగా విభజించి వీటిని క్లోజ్ చేయడం, రిఫాం చేయడం, ఎంప్లాయీస్‌కు విఆర్‌ఎస్ ఇచ్చి, రీ ట్రైనింగ్ ఇచ్చి సోషల్ సేఫ్టీ నెట్ క్రింద ఎకనామిక్ రీ ఎంప్లాయిమెంట్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది . దీనివలన ఎవరికీ హాని కలుగకుండా స్థానికంగా ఉన్న ఇండస్ట్రీస్ పోకుండా వీలయినంతవరకు అక్కడే ప్రైవేటుగా రన్ చేసే సూచనలు ఇవ్వడం జరిగింది . ఆదిలాబాద్ స్పిన్నింగ్ మిల్, హనుమాన్ సుగర్ ఫ్యాక్టరీ నడుస్తుంది గానీ, దాని గురించి హనుమాన్ సుగర్ ఫ్యాక్టరీ రు 4 కోట్లు ఇవ్వాలని అన్నారు . ఇపపటివరకు లెజిటిమేట్‌గా ఇచ్చేది ఇవ్వడం జరిగింది . రీసెంట్‌గా ముఖ్యమంత్రిగారి దగ్గరకు రైతాంగం వచ్చి రిప్రజెంట్ చేశారు . అది కూడా పరిశీలించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి (పులివెందుల)ః అధ్యక్షా, మొత్తం మీద ప్రభుత్వం చాలా స్పష్టంగా ఇచ్చిన జవాబులో ఒకటి అర్థం అవుతున్నది . వారి అభిప్రాయంగా మాకు తెలుస్తుంది ఏమిటంటే, లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ అని అంటున్నారు కదా . ఇందులో ప్రైవేటైజేషన్ జిందాతిలిస్మాత్, సర్వరోగ నివారిణి . ప్రైవేటు చేస్తే అన్ని రోగాలకు ఇదే మందు అనే పద్ధతిలో వారు ఆలోచన చేస్తున్నారు . ఎన్రాన్ లాంటి ఎగ్జాంపుల్స్ చూసిన తరువాత ఇంకా లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్ ఒక్కటే సర్వరోగగ నివారిణి అంటున్నారు . మీరు ఏదో ఒక పద్ధతిలో ప్రపంచబ్యాంకు చెప్పినమేరకు ప్రతి సంవత్సరం 1 . 9 శాతం ఎంప్లాయిమెంట్ తగ్గించే కార్యక్రమంలో భాగంగా చేస్తున్నారు తప్ప మరొకటి కాదు . ఒక విషయం దయచేసి గమనించాలని కోరుతున్నాను . మీరు పార దర్శకత, పారదర్శకత అని మాట్లాడుతున్నారు . లాస్ మేకింగ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైసెస్‌ను గాని, లాస్ మేకింగ్ కోపరేటివ్ ఇనిస్టిట్యూషన్స్ మటుకు ప్రైవేట్ చేసే కార్యక్రమం చేస్తున్నామని అంటున్నారు . ఇంతకుముందే కొవ్వూరు శాసనసభ్యులు అడిగినట్లు ప్రతి సంవత్సరం రు 2 కోట్లు లాభం వచ్చే చాగల్లు డిస్టిలరీ కేవలం రు 9 కోట్లకు అమ్మడానికి కారణం ఏమిటి ? భీమడోలు సుగర్ ఫ్యాక్టరీ పోయిన సంవత్సరం రు 55 లక్షలు, ఈ సంవత్సరం రు 1 కోటి 50 లక్షలు లాభం వచ్చింది అంటున్నారు . అటువంటి ఫ్యాక్టరీని అమ్మాలనే ఆలోచన ఎందుకు చేస్తున్నారు ? ప్రైవేటు సుగర్ ఫ్యాక్టరీలు, స్పిన్నింగ్ మిల్స్ ఉండడం తప్పు కాదు . కోపరేటివ్ సుగర్స్ రైతుల ఆధ్వర్యంలో, రైతులు చేయగలిగిన, రైతుల యొక్క మేనేజిమెంటుతో ఉండగలిగిన సుగర్ ఫ్యాక్టరీలు గానీ, స్పిన్నింగ్ మిల్స్ గానీ రైతులకు రెమ్యూనరేటివ్ ప్రైసెస్ రావడానికి బాగా ఎక్కువ అవకాశం ఉంటుంది . మేము అడుగుతున్నాము . కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే కోపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీలు, కోపరేటివ్ సంస్థలు మరీ అన్యాయం అయ్యే పరిస్థితిలోకి రావడానికి కారణం ఏమిటని అడుగుతున్నాను . కేన్ ఎడ్వయిజరీ ప్రైస్, కేంద్రప్రభుత్వం ఇచ్చి న మినిమం సపోర్ట్ ప్రైస్ కంటే రైతాంగానికి ఎంతో కొంత మేలు జరగాలనే ఉద్దేశ్యంతో కేంద్రప్రభుత్వం ఇచ్చిన ప్రైస్ కంటే ఎకు ్కవ సొమ్ము రైతాంగానికి ఇవ్వమని రాష్ట్రప్రభుత్వం నిర్దేశించిన మేరకు సుగర్ ఫ్యాక్టరీలకు వారికి చెల్లిస్తే, చెల్లించడానికి రాష్ట్రప్రభుత్వం సుగర్ ఫ్యాక్టరీలకు డబ్బు సహాయం చేసి, సహాయం చేసిన డబ్బును సుగర్ ఫ్యాక్టరీలకు అప్పుగా రాసుకుని, దానికి వడ్డీలు కట్టి, అప్పు, వడ్డీ పెరిగిపోయింది కాబట్టి సుగర్ ఫ్యాక్టరీ అన్‌వెయిలబుల్ అయింది అంటే, ఇదేనా కోపరేటివ్ వ్యవస్థకు మీరు చేస్తున్న మేలు అని అంటున్నాను . ఇది చాలా తప్పు . మరి ఇంతకుముందు నూజివీడు శాసనసభ్యుడు అడిగారు హనుమాన్ సుగర్స్‌కు సంబంధించిన రైతాంగానికి మరొక నాలుగున్నర కోట్ల రూపాయలు రావలసి ఉంది . హనుమాన్ జంక్షన్ ఫ్యాక్టరీకి చెరకు సరఫరా చేసిన రైతాంగం నుండి టన్ను కు ఏడు రూపాయలన్నర చొప్పున వసూలు చేసిన నాన్ రిఫండబుల్ డిపాజిట్ మటుకు రు 1 కోటి 60 లక్షలు ఉంది . రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన షేర్ క్యాపిటల్ ఒక్క రూపాయి లేదు . రైతాంగానికి సంబంధించిన షేర్ క్యాపిటల్ మటుకు రు 1 కోటి 60 లక్షలు ఉంది . ఈరోజు టెక్నికల్‌గా మాట్లాడాలంటే, మొత్తం ఆ సుగర్‌ఫ్యాక్టరీ రైతాంగానికి సంబంధించినదే . అటువంటి రైతాంగం సుగర్ ఫ్యాక్టరీని మీరు అమ్ముతున్నారు . రు 20 కోట్ల సుగర్ ఫ్యాక్టరీని రు 11 కోట్లకు అమ్ముతున్నారు .

రైతాంగానికి సంబంధించి 99-2000 సం . సీజన్ ప్రోత్సాహక ధర టన్ను రు 75 చొప్పున ఇవ్వాలి . 2000-2001 సీజన్‌కు సంబంధించి ప్రోత్సాహక ధర టన్ను రు 75 ల వంతున రు 76 లక్షల 50 వేలు ఇవ్వాలి . అంతకుముందు సంవత్సరానికి రు 81 లక్షలు ఇవ్వాలి . నాన్ రిఫండబుల్ డిపాజిట్ రు 1 కోటి 60 లక్షలు ఇవ్వాలి . ఒరిజినల్ షేర్ క్యాపిటల్ రు 1 కోటి ఇవ్వాలి . 2000-2001 సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర సలహా ధర సుమారు రు 73 ల 80 పైసలు . ఇవి రు 96 లక్షలు ఇవ్వాలి . మొత్తం దాదాపు రు 5 కోట్లు డబ్బు ఇవ్వాల్సి ఉంటే ప్రైవేటువారికి అమ్మి మనం రు 11 కోట్లు తీసుకుని ఇవ్వాల్సిన డబ్బు ఇవ్వలేదు . అధ్యక్షా నేను అడుగుతున్నాను చాగల్లు డిస్టిలరీ అమ్మారు . అమ్మిన తరువాత అందులో అమ్మినరోజు స్టాక్ లెక్కల్లో ఆల్కహాల్ 15 లక్షల లీటర్లు ఉంది . అది మార్కెట్లో రు 14 . 50 పైసలు లీటరు ఉంటే కేవలం రు 11 .50 పైసలకు అమ్మారు .

మ.12.50

అధ్యక్షా, అంతకు ముందు బోర్డ్ రిజల్యూషన్ వుంది. 15 లక్షల లీటర్ల ఆల్కహాల్‌ను ఓపెన్ మార్కెట్‌లో ఆక్షన్ వేయమని బోర్డ్ రిజాల్వ్ చేస్తే, ఆ రిజాల్వ్ చేసిన 3 రోజులకు బోర్డ్ రద్దు అయితే కేవలం మేనేజింగ్ డైరక్టర్ దాసు అనే పెద్ద మనిషి, ఛైర్మన్ ఇద్దరూ కూడా కలసి 15 లక్షల లీటర్ల ఆల్కహాల్ రు.14.50 మార్కెట్ ప్రైస్‌కు కాకుండా, బోర్డు రిజల్యూషన్‌కు వ్యతిరేకంగా రు.11.50 లకు అమ్మారు. ఆ డిఫరెన్స్ మటుకే కనీసం రు.45.00 లక్షలు వుంది. మరొక రు.15.00 లక్షల విలువైన, ఫ్యాక్టరీకి సంబంధించిన స్పేర్ పార్ట్స్ కొత్త మేనేజ్‌మెంట్‌కు అమ్మివేయడం జరిగింది. దీనికి సంబంధించి ఒక ఎంక్వైరీ జరిగితే, ఆ ఎంక్వైరీలో కూడా రు.60.00 లక్షల డిఫరెన్స్ ఆఫ్ రేట్ తప్పనిసరిగా కొత్త మేనేజ్‌మెంట్ నుంచి కలెక్ట్ చేయాలి, ఈ విధంగా తక్కువ రేటుకు అమ్మడం ద్వారా మేనేజింగ్ డైరక్టర్, ఛైర్మన్ చేసింది తప్పని ఆఫీసర్స్ కమిటీలు రిపోర్ట్ ఇచ్చినా, ఇంతవరకూ దానిని కలెక్ట్ చేసిన పాపాన పోలేదు, దాని గురించి ఆలోచించిన పాపాన పోలేదు.

ఎవరికి మేలు చేసే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు చేస్తున్నారు? చాగల్లు డిస్టిలరీని ఎవరికి అమ్మారు, ఆ కొన్న వారికీ మీకూ సంబంధం ఏమిటి? ఏదో మీరు ముడుపులు తీసుకుని రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఆస్థులను అమ్మేసారని కొంతమంది సభ్యులు అన్నారని అన్నారు. మాకైతే అనాలనే ఉద్దేశ్యమే లేదు. మీరు చేసిన కార్యక్రమాల వల్ల ఇవి ఎందుకు జరిగాయని అంటే, మీరు గుమ్మికాయల దొంగలంటే భుజాలు తడుముకున్నట్లుగా మీరు తడుముకుంటున్నారు. మేమైతే అడుగుతున్నాము, ప్రతి షుగర్ ఫ్యాక్టరీ పరిస్థితీ అట్లానే వుంది. నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించిన 4 యూనిట్లను సెపరేట్ సెపరేట్‌గా అమ్మితే దాదాపు రు.60.00 కోట్లు వచ్చాయి. మరొక 4 యూనిట్లను ప్రత్యేకంగా అమ్మే ప్రయత్నం చేస్తే, ఒక్కొక్క దానికి ఆఫర్ రు.20.00 కోట్లు వచ్చాయి. రు.20 కోట్లు, 15 కోట్లు చొప్పున 4 ఫ్యాక్టరీలకు సంబంధించి రు.69.00 కోట్లు ఆఫర్ వస్తే, సెపరేట్‌గా అమ్మడం బాగోలేదని 4 కలిపి అమ్మితే రు.25.00 కోట్లు ఆఫర్ వచ్చింది. ఇప్పుడు రు.25 కోట్ల ఆఫర్‌కు నాలుగింటినీ అమ్మే కార్యక్రమాలలో రాష్ట్ర ప్రభుత్వం వుంది. నిజాం షుగర్ ఫ్యాక్టరీకు సంబంధించిన కొన్ని వాస్తవాలను చెప్పాలంటే, ఈవాళ, ఈ ఫ్యాక్టరీని రివైవ్ చేయగలిగితే కేవలం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కన్‌వర్షన్ ఆఫ్ ఇంటర్ కార్పొరేట్ లోన్స్ ఈక్విటీగా చేసింది, కన్‌వర్షన్ ఆఫ్ పర్చేజ్ టాక్స్ ఆన్ వి.ఆర్.ఎస్. ఈక్విటీగా చేసింది రు.120 కోట్లు ఖర్చు అయితే, ఇది నిజంగా అమ్మేస్తే, అమ్మిన తరువాత కూడా ఈ ఫ్యాక్టరీలకు సంబంధించిన లయబిలిటీస్ లెక్క వేసుకుంటే, దాదాపు రు.190.00 కోట్లు మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం ఈ లయబిలిటీస్‌కు కట్టవలసిన అవసరం వుంది.

మరి ఇది మేలా, లేక దీనికి సంబంధించిన ఇంటర్‌కార్పొరేట్ లోన్ ఈక్విటీగా కన్‌వర్ట్ చేస్తే, అది మేలా అనేది ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను. ప్రతీదీ ఇదే విధంగా అమ్ముతున్నారు. రు.100 కోట్ల విలువ చేయగలిగిన ఆస్థిని రు.10, 20 కోట్లకు అప్పనంగా అమ్మేస్తున్నారు. రు.50.00 కోట్ల విలువైన ఫ్యాక్టరీని రు.5,10 కోట్లకు అమ్మేస్తున్నారు. ఈ రోజు విజయవాడలో కెనాల్ గెస్ట్ హౌజ్‌ను రు.5.00 కోట్లకు అమ్మే కార్యక్రమంలో వున్నారని వార్తాపత్రికలలో వచ్చింది. మేము అడుగుతున్నాము, ఏదో ఒక విధంగా కోపరేటివ్ సంస్థలను ప్రభుత్వ రంగ సంస్థలను – ఉదాహరణకు చిత్తూరు జిల్లా కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి, రు.25 కోట్ల విలువైన ప్రాసెస్ చేసిన చక్కెరను 8 మాసాలుగా అమ్ముకోడానికి అవకాశం ఇవ్వలేదు షుగర్ కమీషనర్. కాబట్టి చెరకు సప్లయ్ చేసిన రైతాంగానికి ఫ్యాక్టరీ డబ్బు ఇవ్వడం లేదు. ఈ గవర్నమెంట్ ఫ్యాక్టరీలను ఎటు తిరిగీ రప్పించే ప్రయత్నాలు చెయ్యరు. చాలా ఆలస్యం చేస్తున్నారు కాబట్టి రైతాంగం అడిగే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఫ్యాక్టరీలను అమ్మే ప్రయత్నం చేసి మాకు తొందరగా డబ్బులు ఇప్పించే కార్యక్రమం చేయమని వారు పదే పదే అడుగుతున్నారు. మొత్తం మీద ఏదో ఒక విధంగా చేసి ఒక పథకం ప్రకారం చేస్తున్న కార్యక్రమం తప్ప మరొకటి కాదు.

రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఫ్యాక్టరీలను కాని, కోపరేటివ్ రంగానికి సంబంధించిన ఫ్యాక్టరీలను కాని, ఏదో ఒక విధంగా నష్టాల ఊబిలోకి నెట్టి, నష్టాలు వచ్చాయి కాబట్టి అమ్ముతున్నానని అంటున్నారు. ఇది తప్పని మనవి చేస్తున్నాను. మేము

అడిగేది, ప్రతి రోజూ, ప్రతి సంస్థ విషయంలో నష్టాలు వస్తూ వుంటే, ఆ కార్యక్రమం చేయమని అనడం లేదు. లిబరలైజేషన్ కాని, ప్రైవెటైజేషన్ కాని, సామాన్య ప్రజలకు మేలు జరిగేటట్లు వుంటే, రైతాంగానికి మేలు జరిగేటట్లు వుంటే, కన్‌జూమర్లకు మేలు జరిగేటట్లు వుంటే ఆ కార్యక్రమాలను చేయండి, మేము ఏ కొంచమూ కాదని అనడం లేదు. లిబరలైజేషన్ చేస్తామని అన్నారు, ప్రైవెటైజేషన్ చేస్తామని అన్నారు, ఎలక్ట్రిసిటీ బోర్డును ముక్కలుగా విభజించారు.

4 సంవత్సరాల నుంచీ రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది, ఈ విధంగా చేయడం వల్ల కరెంట్ ఛార్జెస్ తగ్గుతాయని ఊదరగొడుతోంది. తగ్గుతాయో లేదో చూద్దాం. ఈవాళో, రేపో తెలుస్తుంది. మేము అనేది, మీరు చేసే కార్యక్రమాల వల్ల ప్రజలకు మేలు జరుగుతోందా అనేది చూడడానికి మీరు చేసే ఆలోచనలలో మమ్మల్ని కూడా కలపండి. Take the House into confidence. ఖచ్చితమైన నిర్ణయం ఒకటి చెప్పండి. లాభాల బాటలో పయనిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను కాని, కోపరేటివ్ సంస్థలను కాని, ఖచ్చితంగా ప్రైవేటు పరం చెయ్యము అని చెప్పి, క్యాటగరికల్‌గా ఒక అస్యూరెన్స్ ఇవ్వండి. ఎక్కడెక్కడైతే ఎంతో కొంత సహాయం చేస్తే లాభాల బాటలోకి వస్తాయనుకునేవి వున్నాయో, వాటిని గురించి ఆలోచన చేయండి. అట్లాగే, ప్రభుత్వ నిర్ణయాల ద్వారా ఏమైనా కోపరేటివ్ సంస్థలు కాని, షుగర్ ఫాక్టరీలు కాని, స్టేట్ అడ్వైజరీ బోర్డ్ రేటు ఇచ్చే దానివల్ల ఎంతో కొంత నష్టం వచ్చింది అంటే, అటువంటి నష్టాన్ని భర్తీ చేయడం కోసం, ఆ ఫాక్టరీకి అప్పుగా ఇచ్చిన డబ్బును అప్పుగా కన్‌సిడర్ చేయకుండా, రైతాంగానికి ఇచ్చిన మేలుగా, సబ్సిడీగా తీసివేసి, వాటికి సంబంధించిన లయబిలిటీస్‌లోంచి తీసివేస్తే, అక్యూములేటెడ్ లాసెస్ వుండవు, ఖచ్చితంగా లాభాలలో వుంటాయి.

మీరు స్టడీ చేసి .... మీరైతే మేము స్టడీ చేస్తున్నామనే అంటారు, దానికి సంబంధించిన సెక్రటేరియట్‌ను ఏర్పాటు చేసాము, చీఫ్ మినిస్టర్ గారి ఆధ్వర్యంలో ఆ సెక్రటేరియట్ నడుస్తోంది, వేరే ఏమీ అవసరం లేదని అంటారు. మీరు చేస్తున్న కార్యక్రమాలు నమ్మడం లేదని అనడం లేదు, మీరు ముడుపులు తీసుకున్నారని అనడం లేదు. ఆఖరికి మీరు బై ఎలక్షన్స్‌లో ఖర్చు పెట్టే కోటాను కోట్ల రూపాయలను, మీరు ముడుపులు తీసుకుని, ఆ ముడుపుల ద్వారా ఖర్చు పెడుతున్నారని కూడా మేము అనడం లేదు. బై ఎలక్షన్స్‌లో ఖర్చు పెట్టే పూర్తి డబ్బులు కాని, జనరల్ ఎలక్షన్స్‌లో ఖర్చు పెట్టే కోటాను కోట్ల రూపాయలను కాని, చంద్రగిరిలో చంద్రబాబు నాయుడు గారి ఎస్టేట్లను అమ్మి ఖర్చు పెడుతున్నారనే అనుకుందాము. మాకేమీ అభ్యంతరం లేదు.

మీరు పారదర్శకత, పారదర్శకత అంటున్నారు కదా, ఆ పారదర్శకతను ఖచ్చితంగా నిరూపించుకునేందుకు ఒక హౌజ్ కమిటీని వేయండి. ఏ సంస్థలైతే లాభాల బాటలో పయనిస్తున్నాయో, వాటిని అమ్మము అని చెప్పండి. ఇంకా కొన్ని సంస్థలను లాభాల బాటలో పయనింపజేసే ప్రయత్నం చేయండి. గడచిన 5, 6 దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో, నిజాం ప్రభుత్వ ఆధ్వర్యంలో తయారైన ప్రభుత్వ ఆస్థులను, తయారైన ప్రభుత్వ సంస్థలను అప్పనంగా అమ్మకుండా, అడ్డగోలుగా అమ్మకుండా హౌజ్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోమని, హౌజ్ కమిటీని వేయండని మనవి చేస్తున్నాను.

మ.1.00

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ముడుపులు తీసుకునే అలవాటు ఎవరికి ఉందో, ఎయే కార్యక్రమాల్లో ఎవరెవరికీ ఆ అలవాటు ఉందో ప్రజలకు బాగా తెలుసు. ఈ హౌస్‌లో ఉన్నవారందరికీ బాగా తెలుసు. ఇష్యూ ఇంపార్టెంట్ కాబట్టి దాంట్లోకి నేను పోదలచుకోలేదు. హౌస్ కమిటి కావాలన్నారు, హౌస్ కమిటి వేయటానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. It is very clear. Our policy is very clear. Whatever you want, we are not prepared to do it. We are very transparent. People know your activity and our activity. So, there is no need of constituting a House Committee. This is very clear. వారు ఎన్రాన్‌గురించి చెప్పారు. ఎన్రాన్ కంపెనీ నాశనం అయిపోయిందని చెప్పారు. ఎన్రాన్ కాకుండా చాలా ప్రైవేట్ కంపెనీస్ ఉన్నాయి. వందలు, వేలాది ప్రైవేట్ కంపెనీస్, గవర్నమెంట్ కంపెనీస్ నష్టాలలో పూడుకుపోయాయి. మీరు

మంచి కంపెనీస్‌ను ఎందుకు ఉదాహరణగా తీసుకోరు? మంచి కంపెనీస్ చాలా ఉన్నాయి. నేడు మన రాష్ట్రంలో ప్రైవేట్ కంపెనీస్ చాలా బాగా నడుస్తున్నాయి. ప్రైవేటురంగంలో బ్రహ్మాండంగా నడుస్తున్న కంపెనీస్ దేశంలో, ప్రపంచంలో చాలా ఉన్నాయి.

వరల్డ్‌బ్యాంక్‌గురించి చెప్పారు. ఎంప్లాయ్‌మెంట్ రేటు గురించి చెప్పారు. ఎంప్లాయ్‌మెంట్‌గురించి తరువాత మాట్లాడతాను. వారు మాట్లాడేప్పుడు వరల్డ్‌బ్యాంక్ ఏదో చెప్పిందని చెబుతున్నారు. బిగినింగ్‌లోనే నేను చెప్పాను. ఈనాడు వరల్డ్‌లో ఎకనమిక్ సినారియో మారింది. ప్రపంచవ్యాప్తంగా 100 దేశాలు ఎకనమిక్ రిఫామ్స్‌లో ప్రైవేటైజేషన్ అనేది ఒక ప్యాకేజ్. ఈ ప్యాకేజ్ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 100 ఆఫ్రికన్, అమెరికన్ మరియు ఇతరం దేశాలు ప్రైవేటైజేషన్ వైపు వెళుతున్నాయి. దీని ముఖ్య ఉద్దేశ్యం ఏమంటే ప్రభుత్వాలు వ్యాపారం చేసేదానికంటే ప్రభుత్వ డబ్బుతో ప్రయారిటీ సెక్టార్‌లైన సోషల్ సెక్టార్, డెవలప్‌మెంట్ సెక్టార్‌లకు ప్రయారిటీ ఇచ్చి ప్రజల సమస్యలు పరిష్కారం చేయటం. దానికి ఈ రాష్ట్రప్రభుత్వం కట్టుబడి ఉన్నది. అన్‌ఎంప్లాయ్‌మెంట్ రోజుకు పెరుగుతోందని చెబుతున్నారు. ఈనాడు మన రాష్ట్రంలో 6.5% అన్‌ఎంప్లాయ్‌మెంట్ ఉండగా వెస్ట్‌బెంగాల్‌లో 12%, కేరళలో 11.5% అన్‌ఎంప్లాయ్‌మెంట్ ఉన్నది. మహారాష్ట్ర , కర్ణాటకలలో కూడా మనకంటే ఎక్కువ అన్‌ఎంప్లాయ్‌మెంట్ ఉన్నది. Do you think that it is linked with the privatisation? అన్‌ఎంప్లాయ్‌మెంట్ రేటు పెరగటానికి, ప్రైవేటైజేషన్‌కు పెద్దగా సంబంధంలేదు. ఆల్టర్‌నేటివ్ ఎంప్లాయ్‌మెంట్ ఏమిటనేది చూస్తున్నాము. క్రొత్త ఇండస్ట్రీస్ వస్తాయి. ప్రైవేట్ సెక్టార్‌లో క్రొత్త ఇండస్ట్రీస్ వస్తే ఎంప్లాయ్‌మెంట్ క్రియేట్ అవుతుంది. ఓవరాల్‌గా చూసుకోవాలి. దీంట్లో ఇంతమందికి ఎంప్లాయ్‌మెంట్ పోతుందని అంటున్నారు. 15000 మందికి వి.ఆర్.ఎస్. ఇచ్చాము. కొంతమందిని రీట్రైన్ చేయటం జరిగింది, కొంతమందిని రీడిప్లాయ్‌మెంట్ చేయటం కూడా జరిగిందని ఈ సందర్భంగా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. నిజాం షుగర్ ఫ్యాక్టరీ విషయమై మాట్లాడుతూ నాలుగు యూనిట్స్ అన్నారు. It is yet to be finalised. నాలుగు యూనిట్స్ బిడ్‌కు పిలిచాము. ఒక పార్టీ ఒక ప్రపోజల్ ఇవ్వటం జరిగింది. దానిని ఓపెన్ ఛాలెంజ్ చేశాము. మార్కెట్‌లో మరో రెండు పార్టీలు వచ్చాయి. అవి అఫిషియల్ లెవెల్లో ఎగ్జామిన్ చేస్తున్నాము, ఇంకా ఫైనలైజ్ కాలేదు, ఇంకా కేబినెట్ సబ్‌కమిటీకి రాలేదు. విడివిడిగా ఎందుకు అమ్మకూడదని, మొత్తం కలిపి ఎందుకు అమ్ముతున్నారని అడిగారు. మీవద్ద ఎవరైనా మంచి పార్టీ ఉంటే ఇవ్వండి, ఎక్కువ డబ్బుకు తీసుకునేవారుంటే చెప్పండి, ఓపెన్ బిడ్‌లో పాల్గొనమనండి. ఎవరు ఎక్కువ డబ్బు ఇస్తే వారికే వస్తుంది. మీ పార్టీ, మా పార్టీ అనేది లేదు. అక్కడ ఉన్న ఫ్యాక్టరీని నడపటానికి ఒక ప్రతిపాదన పెట్టాము. నడిపేవిధంగా చేయాలని అడిగాము. ఆవిధంగా బిడ్ జరిగింది. ఇంకా ఫైనలైజ్ కాలేదు. ఇష్టం వచ్చినట్లు ఏవిధంగాపడితే ఆవిధంగా అనుకోవటం సరికాదు.

కెనాల్ గెస్ట్‌హౌస్‌గురించి చెప్పారు. దానిని అసలు అమ్మలేదు. అక్కడ ఒక ఎమ్యూజ్‌మెంట్ పార్క్, త్రీ స్టార్ హోటల్ కొరకు ఒక ప్రైవేట్ పార్టీకి లీజుకు ఇచ్చాము. That is safe with the government. అందుచేత లేనటువంటి విషయాలను చెప్పటం మంచిది కాదు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ గురించి చెప్పారు. చాగల్లు గురించి చెప్పారు. It is part and parcel of Nizam Sugars. నిజాం షుగర్స్ యూనిట్స్ అన్నీ ఓవరాల్‌గా నష్టాలలో ఉన్నాయి. సిస్టమాటిక్‌గా తీసుకుని చేయటం జరుగుతుందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. దీంట్లో హౌస్ కమిటి అవసరం లేదు. ట్రాన్స్‌పరెంట్‌గా, ఎటువంటి అవకతవకలు లేకుండా గవర్నమెంట్ చేస్తోందని గౌరవసభ్యులకు మరొకసారి మనవిచేస్తున్నాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, ఫైనాన్స్ మినిష్టర్‌గారు అసెంబ్లీకి వచ్చినప్పటినుండి చాలా స్పష్టంగా, స్వచ్ఛంగా మాట్లాడేవారు. ఈరోజు మాత్రం రెండుసార్లు తడబడ్డారు. 'ముడుపులు' అనేప్పుడు, 'లాసెస్' అనేప్పుడు వారు కొంత తడబడ్డారు. ట్రాన్స్‌పరెంట్‌గా, with all accountability ప్రతిపక్ష నాయకులు ఇచ్చిన సలహాలు చాలా బాగున్నాయి. అవి తీసుకుంటే చాలా బాగుంటుంది. Accumulated losses మనకు ఎందుకు వస్తున్నాయి? ఇంట్రెస్ట్ మీద ఇంట్రెస్ట్ వేయటంవల్ల అవి వస్తున్నాయి. మనం కొద్దిగా సహాయంచేస్తే ఇంప్రూవ్ అయ్యే ఫ్యాక్టరీస్‌పైన సేల్స్ టాక్స్, ఎక్సైజ్ టాక్స్‌లు వేయవద్దు. నెల్లూరు

స్పిన్నింగ్ మిల్లును రూ.10 కోట్లకు అమ్మేశారు. ప్రక్క వారంలో లాంకోవారికి రూ.20 కోట్లకు అమ్ముతామని చెప్పారు. దానిని కరెక్ట్‌గా బిడ్డింగ్ చేస్తే రూ.25 కోట్లు వస్తాయి. లే అవుట్ చేస్తే రూ.35 కోట్లు ఇస్తారు. ఇండియా సిమెంట్స్‌గురించి కూడా ఒక్కసారి ఆలోచించాలి. మూడుసార్లు బిడ్డింగ్ జరిగిందని మంత్రిగారు అంటున్నారు. దానిక్రింద ఎంత ట్రాన్స్‌పరెన్సీ ఉందో చూడాలి, తేడాలు చూడాలి. కేబినెట్ సబ్‌కమిటి 21-2001 నాడు దీనిని అప్రూవ్ చేసింది. జాయింట్ కలెక్టర్ ఎమ్.డి.కి రిజిస్ట్రేషన్ చేయటానికి ఆథరైజ్ చేసిన తేది 11-2-2002. కాని ఈ బిడ్ చేసినవారు 13-10-2000 నాడు లే ఆవుట్ పెట్టారు. ఏవిధంగా పెట్టారు? ఇదేనా మన ఎకౌంటబిలిటి? ఒకసారి ఆలోచించండి. వారికి పర్మిషన్ ఇచ్చామని ఇంతకుముందే మంత్రిగారు చెప్పారు. ఏవిధంగా పర్మిషన్ ఇచ్చారు? రోడ్లు వేసుకోవటమేకాకుండా ఈనాడు ప్లాట్స్‌కూడా అమ్మటం జరిగింది. ఫ్రంట్ సైట్ అంకణా రూ.25,000 చొప్పున అమ్ముతున్నారు. ఈ ఫ్యాక్టరీస్, స్పిన్నింగ్ మిల్స్‌పై ఆధారపడి సుమారు 800 కుటుంబాలు ఉన్నాయి. వీరందరూ అందులో షేర్‌హోల్డర్స్. కనీసం వారికి తెలియను కూడా తెలియనీయకుండా మూడుసార్లు బిడ్డింగ్ జరిగిందని, మూడుసార్లు ఆక్షన్ జరిగిందని అంటున్నారు. మంత్రిగారు చెప్పింది ఏవిధంగా నమ్మమంటారో తెలియచేయాలని కోరుతున్నాను. క్యాబినెట్ సబ్‌కమిటి పర్మిషన్ ఇవ్వకముందే ల్యాండ్ వారికి హ్యాండోవర్ చేసి లే అవుట్ వేసుకోవటానికి, రోడ్లు నిర్మించుకోవటానికి పర్మిషన్ ఇచ్చిన అధికారులు ఎవరు? వారిపైన మీరు ఏమైనా యాక్షన్ తీసుకుంటున్నారా? రూ.35 కోట్లు వచ్చే పరిస్థితి ఉన్నది. ఆ ఫ్యాక్టరీని ఇంప్రూవ్ చేసే పరిస్థితి ఉన్నప్పటికీ మీరందరూ ఎందుకు టేకప్ చేయలేదని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి(మునుగోడు): అధ్యక్షా, మాట్లాడటానికి అవకాశ ఇవ్వండి.

మిష్టర్ డెప్యూటి స్పీకర్: 304 పైన చాలామంది సభ్యులు మాట్లాడారు.

శ్రీ వై. రామకృష్ణుడు: 304 పైన 20 మంది సభ్యులు మాట్లాడారు. మరలా 20 మంది క్లారిఫికేషన్స్ అడగాలంటే సాధ్యమా? What is this? There should be some limit.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి: ఎట్లా ఇది? నేను క్లారిఫికేషన్స్ అడగటానికి ముందు మంత్రిగారు మాట్లాడుతున్నారు. క్లారిఫికేషన్స్ అడగాలా, వద్దా?

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, వివేకానందరెడ్డిగారు మాట్లాడుతూ 'ముడుపులు' క్రింద సమాధానం చెప్పేప్పుడు మంత్రిగారు తడబడుతున్నారన్నారు.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి: తెలంగాణాను ఈ ప్రభుత్వం లూఠీ చేస్తున్నది. నేను క్లారిఫికేషన్స్ అడుగుతాను, టైమ్ ఇవ్వండి.

మిష్టర్ డెప్యూటి స్పీకర్: త్వరగా అడగండి.

మ.1.10

శ్రీ పి. గోవర్ధన రెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు కొన్ని విషయాలు చెప్పారు. ఆ విషయమై నేను అడుగుతున్నాను. నిజాం షుగర్ ఫ్యాక్టరీకి మెయిన్ హిందూపూర్, మిర్యాలగుడా, నాగార్జున సాగర్, ప్లాంటేషన్ స్టోర్ ఆఫ్ షక్కర్ నగర్ . వీటికి బాగా లాసెస్ వచ్చాయి. ఇప్పుడు అవి పోయాయి. తరువాత మిగిలిన ఫ్యాక్టరీలు అన్నీ అమ్మకుండా పెట్టి ఉంటే నిజాం షుగర్ ఫ్యాక్టరీ తప్పకుండా లాభాలలో నడిచేది. అంతే కాకుండా ఇది ఇప్పుడు గ్లోబల్ ఫినామినా అంటున్నారు. Countries which have privatised the Public Sector Undertakings are bringing them back to the Government hold as the experiment of privatisation proved counter podctive. ఎలాగండీ ? యుఎస్ఏ లో 1990 లో వాళ్లు పవర్‌ను ప్రైవెటైజ్ చేసి నడిపారు. ప్రైవేట్ సెక్టార్‌వారు నడిపారు. దాని వలన చాలా ఖర్చు రావడంతో మళ్లీ వెనుకకు వెళ్లడం జరిగింది. అదే విధంగా యుకె వారు రైల్వేస్‌ను లాభాలతో నడపాలన్న ఉద్దేశ్యంతో ప్రైవెటైజేషన్ చేశారు. కానీ సేరియస్ యాక్సిడెంట్స్ జరగడంతో మళ్లీ they have gone back to rationalisation. యుఎస్ఏలో ఏమి జరిగిందో మీకు తెలుసు. మొన్న సెప్టెంబరు 11 వ తేదీన జరిగిన సంఘటన తరువాత అక్కడ వారు ఏర్ పోర్ట్స్ అన్నీ కూడా ప్రైవెటైజేషన్ తీసి వేసి గవర్నమెంట్ సెక్టారుకు నడుపుతున్నారు. అదే విధంగా న్యూజీ ల్యాండులో 6 పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ ఈ విధంగా the number of unemployed youth wich was 3.5 crore in the year 1991 has now gone upto 4.7 crore. ప్రైవెటైజేషన్ వల్ల ఇండస్ట్రీస్ బంద్ చేయడం వల్ల ఎంప్లాయీస్‌ను ఎవరూ తీసుకోక పోవడం వల్ల నిరుద్యోగం విపరీతంగా పెరిగింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- చాలా మంది సభ్యులు మాట్లాడారు. క్లారిఫికేషన్స్‌కు ఇంత సేపా?

శ్రీ పి. గోవర్ధన రెడ్డి :- నాలుగు ఫ్యాక్టరీలకు కలిపి రూ. 25 కోట్లు ఈ రోజు కోట్ చేయడం వల్ల ప్రభుత్వం ఇంతవరకూ అమ్మినది రూ. 21.4 కోట్లు, జహీరాబాద్‌లో రూ. 22.5 కోట్లు ఫ్యాక్టరీ వారు ఒకటిన్నర సంవత్సరం గవర్నమెంట్ లేట్ చేయడం వల్ల they have gone back. మొన్న రీటెండర్స్‌కు వచ్చారు. అంటే అర్థం నాలుగు ఫ్యాక్టరీలకు కలసి ఈ రూ. 25 కోట్లకు వారు కొంటే, మేము ఎందుకు రూ. 5 కోట్లకు కొనవద్దని అనుకున్నారు. అందువల్ల గవర్నమెంటు వాళ్లు మళ్లీ టెండర్స్ పిలిచారు. ఈ ప్రభుత్వం చేసే తప్పుడు విధానాల వల్ల రాష్ట్ర ఖజానా లూటీ అవుతున్నది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఎట్టిపరిస్థితులలో ప్రభుత్వ రంగంలో నడపాలని నేను కోరుతున్నాను. ఇది తెలంగాణా ప్రాంతానికి సంబంధించింది. దీనిపై తెలంగాణా ప్రజలకు హక్కు ఉంది. ఆంధ్ర రాష్ట్రం ఫార్మ్ కాక ముందు, దేశానికి స్వాతంత్ర్యం రాకముందు నిజాం సర్కారు దీనిని ప్రజల యొక్క ఉపయోగార్థం , నిజాం షుగర్ ఫ్యాక్టరీ పెట్టడం జరిగింది . ఎక్కడి నుంచో వచ్చిన వారు కూడా ఇక్కడకు వచ్చి సెటిల్ కావడం జరిగింది. కనుక దీనిని గురించి మళ్లీ ఒకసారి ఆలోచించాలని, సభ్యులందరు చెప్పిన దానిని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని హౌస్ కమిటీ వేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను.

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, నేను ఈ విషయమై చెప్పడం జరిగింది . గవర్నమెంటుకు పాలసీ ఉంది. దాని ప్రకారం పోతున్నది. అదే విధంగా వివేకానంద రెడ్డి గారు మాట్లాడుతూ ముడుపుల గురించి మాట్లాడారు. ముడుపుల గురించి మాట్లాడుతూ తడబడ్డారు. వాళ్లు ఎంతో ఫ్రీగా , నేను ఏమనాలో నాకు నోరు రావడం లేదు. ఏమనాలో నాకు అర్థం కావడం లేదు. ఎవరూ మాట్లాడలేనంత అసభ్యంగా మాట్లాడారు. ఒకరిని గురించి నిందించే పదాలు వారికి వచ్చినంతగా నాకు రావు. ఆ పద్ధతి మంచిది కాదు. అలా మాట్లాడటం నాకు రాదు. .That is not good on the part of any Legislator. I I hesitate to talk on this ..రెండు విషయాలలో రాజశేఖర రెడ్డి గారు సలహాలు ఇచ్చారు. వారి సలహాలు తీసుకుంటే బాగుంటుందన్నారు. ఎవరు సలహాలు యిచ్చినా తప్పకుండా వారి సలహాలను దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. వారి సవలహాలు ఉపయోగ పడితే తప్పకుండా తీసుకుంటాము. We don't go back. We have

been adopting system by which we are doing all this process of privatisation. — నెల్లూరు స్పిన్నింగ్ మిల్ గురించి చెప్పారు. మూడు సార్లు టెండర్స్ పిలిచాము. మొదటి సారి అడ్వర్టైజ్ సెప్టెంబర్ 1998లో చెశాము, తరువాత జనవరి 2000 లోను , మూడవ సారి 2000 లోనూ అడ్వర్టైజ్ చేశారు. ఆ విధరగా చేసి మూడుసార్లు చేసన తరువాత ఫైనలైజ్ చేశారు. అది కూడా ల్యాండు వాల్యూ. రియల్ ఎస్టేట్ టైపులో అమ్మాలని వివేకానంద రెడ్డి గారు చెప్పారు. గవర్నమెంట్‌కు ఎప్పుడూ రియల్ ఎస్టేట్ టైపులో ముక్కలు ముక్కలు చేసి అమ్మే సంప్రదాయం లేదు. కలెక్టరు గారిని రిపోర్టును తయారు చేసి ఇవ్వవలసిందిగా ఆదేశించాము. వారు ఆ రిపోర్టును ఇచ్చిన తర్వాత ఆ రిపోర్టును బేస్ చేసుకుని దానిని అమ్మడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాము. ఒక సిస్టమును అడాప్ట్ చేసి దాని ప్రకారం చేస్తున్నాము. ఇందులో ఎటువంటి అవకతవకలూ లేవు. ఏవిధమైన ముడుపులూ తీసుకోలేదు. ముడుపులతో దీనికి సంబంధం లేదు. పూర్తి ట్రాన్సరెంట్‌గా ఉంది. మీకు నచ్చిన పార్టీలు వుంటే ఓపెన్ పోటీలో పాల్గొంటే మాకు అభ్యంతరం లేదు. ఎక్కువ రేటు ఎవరు యిస్తే వారికి ఇవ్వడం జరుగుతుంది.

(అంతరాయం )

SRI P. GOVARDHAN REDDY: We don't allow the Government to dispose of the Government properties situated in Telangana Region.

(అంతరాయం )

డా వై.ఎస్.రాజశేఖర రెడ్డి :- అధ్యక్షా, ప్రభుత్వం పట్టుదలకు పోవలసిన అవసరం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. ప్రభుత్వం పారదర్శకత అంటోంది. మేము అడుగుతున్నాము , అధ్యక్షా, పారదర్శకత సరిగా ఉందో లేదో చూడటానికి బేరీజు వేయడానికి ఒక హౌస్‌కమిటీ అడుగుతున్నాము. ప్రతి దానికి ప్రైవెటైజేషన్ జవాబు కాకూడదు. మనం ఈ సభలో చర్చించుకున్నాము. ప్రైవెటైజేషన్ వల్ల మరీ ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తరగతులు, వెనుకబడిన కులాలకు అన్యాయం జరుగుతున్నదనే విషయం . ప్రైవెటైజేషన్ తెచ్చిన తరువాత రిజర్వేషన్స్ వర్తింపబడవు కదా? ఇటువంటి సమస్యలు అనవసరంగా రాకుండా వుండటానికి కనీసం ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు కోపరేటివ్ సంస్థలను సరిగా సక్రమంగా నడుపుకొనే ప్రయత్నం ఎందుకు చేయరు? ఇంద్రకరణ్ రెడ్డి గారు ఆదిలాబాద్ స్పిన్నింగ్ మిల్ ఎనిమిదిన్నర కోట్ల రూపాయల విలువ చేసే దానిని అంతకు కాకుండా తక్కువకు అంటే నాలుగున్నర కోట్ల రూపాయలకు అమ్ముకున్నారన్నారు. వట్టి ల్యాండుకే నాలుగున్నర కోట్ల రూపాయలు వస్తుందని అంటున్నారు. కోవూరు శాసన సభ్యుడు రావుగారు చాగల్లుకు సంబంధించి 11 లేక 12 కోట్ల రూపాయలకు టెండర్స్ వచ్చినప్పటికీ రూపాయలు 9 కోట్లకు ఇచ్చారన్నారు. ఇదెక్కడి న్యాయం?

మ.1.20

12 కోట్ల రూపాయాలు ఆఫర్ వస్తేనేమో ఇవ్వడం లేదు. 11 కోట్ల రూపాయలకు ఆఫర్ వస్తే దానిని పట్టించుకోవడం లేదు. 9 కోట్ల రూపాయలకే ఆఫర్ ఇస్తున్నారు. ఇంకొల్లు స్పినింగ్ మిల్లు 8,10 కోట్ల రూపాయలు విలువ వుంటె 4 కోట్ల రూపాయలకే అప్పళంగా అమ్మివేశారు. హనుమాన్‌జంక్షన్ షుగర్ ఫ్యాక్టరీ 20 కోట్ల రూపాయలు విలువ వుంటే కేవలం 11 కోట్ల రూపాయలకు అమ్మి వేశారు. అప్పళంగా ప్రభుత్వ రంగ ఆస్థులను అమ్మివేస్తున్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ గురించి గోవర్ధనరెడ్డిగారు చాలా విశదం గా చెప్పారు. లాస్ మేకింగ్ యూనిట్సు అమ్మినా ఫర్వాలేదు. హిందూపురం, బొబ్బిలి షుగర్ ఫ్యాక్టర్సీ అమ్మివేశారు, లాస్ మేకింగ్ యూనిట్సీ, బతికి బట్టకట్టలేకపోతే ఫర్వాలేదు. చాగల్లు అమ్మకుండా వుంటే మిగిలిన ప్రాఫిట్ మేకింగ్ యూనిట్సీ అన్నీ అమ్మకుండా అట్టిపెట్టుకొని వుంటే , ఇవాళ నిజాం షుగర్ ఫ్యాక్టరీ లాభాలబాటలో పైనించగగ్గిన

యూనిట్. నిజాం షుగర్ ఫ్యాక్టరీ యూనిట్సు అన్నీ హోల్‌సేల్‌గా అమ్మాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? ముడుపులు, ముడుపులు అని మేము అనడం లేదు. కాని ఇంత అన్యాయంగా ఇంత అడ్డగోలుగా అమ్ముతావుంటే , మా అజ్ఞానం అపారం అనుకుందాము, మాకు విషయ పరిజ్ఞా నం లేదు అనుకుందాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: రాజశేఖరరెడ్డిగారు మళ్లీ మొదలకు వచ్చారు.

డా.వై.ఎస్.రాజశేఖరరె డ్డి: అధ్యక్షా, మాకు విషయాలు తెలియదని అనుకుందాము. కాని ఈ రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమంత్రిగారు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కదా? ఆయనగారికి కూడా ఆలోచన ఉండాలి కదా? ఆయన ప్రతిది ఆలోచన చేస్తారు కదా? మార్కెట్ సెన్స్ ఆయనకు చాలా ఎక్కువ కదా? అటువంటి కార్యక్రమాలు సక్రమంగా ఎందుకు చేయలేదు? రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధంచిన ఆస్థులు అన్యాయంగా ఎందుకు అమ్మివేస్తున్నారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ప్రభుత్వంయొక్క స్టాండ్ చెప్పారు.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ప్రతిది 100 కోట్ల రూపాయల విలువగల ఆస్థులను 10, 20 కోట్ల రూపాయలకు, 50 కోట్ల రూపాయల విలువ గల ఆస్థులను 5, 10 కోట్ల రూపాయలకు అమ్మవలసిన అవసరం ఎందుకు వచ్చింది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మీరు మాట్లాడారు, మళ్లి అదే మాట్లాడుతున్నారు.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ముడుపులు, ముడుపులు అని చెప్పి మేము అనమ్, రాష్ట్రం అంతా కోడైకూస్తుంది, మేము అనాల్సిన పనిలేదు. హౌస్ కమిటీ వేయమని నేను అడుగుతున్నాను.

(అంతరాయం)

(కాంగ్రెస్ శాసన సభ్యులు తమ, తమ స్థానాల నుంచి లేచి నిలబడ్డారు)

శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి: అధ్యక్షా, రోజు ఒక విషయం ఎత్తుకొని హౌస్‌ని స్టాల్ చేయాలనే ఉద్దేశ్యం తప్పా, వాళ్లకి నిజంగా దాని మీద సిన్సియారిటీ లేదు. ప్రభుత్వాన్ని అనవసరంగా విమర్శించడమే తప్పా నిజమైన సలహాలు ఇవ్వాలని , మంచి సలహాలు ఇస్తామని లేదు. ఈ రోజు డిపార్టుమెంటు ఏ సజిషన్ ఇచ్చారో పోయిచూసుకోమనండి. వాళ్లని పార్టిసిపేటు చేయమనండి. స్థానికంగా ఉండే ఎంఎల్‌ఏ, ఎంపి ఏ విధంగా చేస్తున్నారో పోయిచూసుకోమనండి. మంచి ధర ఇప్పించమనండి అంతే కాని గుడ్డనుకాల్చేసి వేయడంలా మాట్లాడుతున్నారు తప్పా,రోజు హౌస్‌ను స్టాల్‌చేయాలని హౌస్‌ను ఎడ్జెర్న్ చేసే కార్యక్రమాలు కనిపిస్తున్నాయి.

(అంతరాయం)

(కాంగ్రెస్ శాసన సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చారు)

మిస్టర్ డెప్యూటి స్పీకర్: మీరు వినండి, 304 క్రింద ఒకరు మాట్లాడిన తరువాత మంత్రిగారు సమాధానం చెప్పిన తరువాత క్లారిఫికేషన్సు ఉంటాయి. మేము అందరితోను మాట్లాడనిచ్చాము. సఫిషియంట్‌గా క్లారిఫికేషన్సు ఇచ్చారు. మళ్లీ మొదటికి వచ్చి మాట్లాడాలి అంటే ఎట్లా అండీ? గవర్నమెంటు స్టాండ్ క్లియర్‌గా చెప్పింది, మీరు డిసైడ్ చేసుకోండి.

(అంతరాయం)

ఈ సబ్జెక్టుయొక్క ప్రాధాన్యత గురించి చాలా టైము ఇచ్చారు, సభ్యులు మాట్లాడినారు, గవర్నమెంటు స్టాండ్ చెప్పింది.

(అంతరాయం)

శ్రీ పి.గోవర్ధనరెడ్డి: అధ్యక్షా, అన్నీ అమ్మివేయమనండి, అసెంబ్లీనీ, సెక్రటేరియట్‌ను అమ్మివేయమనండి.

(కాంగ్రెస్ శాసన సభ్యులు స్పీకర్ పోడియం వద్ద వుయ వాంట్ హౌస్ కమిటీ , తెలంగాణాకు న్యాయం జరగాలి అని నినాదాలు చేశారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: (పోడియం వద్ద ఉన్న కాంగ్రెస్ శాసన సభ్యులను ఉద్దేశించి) మీరు కూర్చోండి, నేను చెప్పిస్తాను. సఫిషియంట్ టైము ఇచ్చారు, మళ్లీ ఉపోద్ఘాతాలు స్టార్టు చేశారు. గవర్నమెంటు స్టాండ్ చెప్పారు.

(అంతరాయం)

శ్రీ కాగిత వెంకటరావు: అధ్యక్షా, 304 మీద మొన్న, ఈ రోజు సుమారు 3 1/2 గంటల సేపు చర్చ జరిగింది. మ్యాగ్జిమమ్ 22 మంది పైగా మాట్లాడడం జరిగింది. ప్రభుత్వం చాలా క్లియర్‌కట్‌గా సమాధానం చెప్పడం జరిగింది. మాట్లాడిందే మాట్లాడి, చెప్పిందే చెప్పి బ్లాక్ మెయిల్ చేసే విధంగా మైక్ తీసుకొని యూజ్ చేసి మళ్లీ స్టార్టు చేయాలని అనుకోవడం సరైంది కాదు. ఎజండా చాలావుంది ఇప్పటికే చాలా విషయాలు చర్చించాల్సినవి ఉన్నాయి. ఒక గ్రూప్ ఆఫ్ డిమాండ్సు అయినాయి. డిమాండ్సు ఉన్నాయి, ప్రజలు సమస్యలు మాత్రం పట్టించుకొనే పరిస్థితి లేదు. వ్యక్తిగత విషయాలకు ప్రాధాన్యత ఇస్తావున్నారు. ఇది మంచిది కాదు,ఎజండా ప్రకారం వెళ్లితే బాగుంటుందని నా అభిప్రాయం మీకు దయతో చెబుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మీకు 304 క్రింద సఫిషియంట్ టైము ఇచ్చినారు. గవర్నమెంటు స్టాండ్ చెప్పినారు. మీ స్టాండ్ చెప్పండి, మీరు ఉపోద్ఘాతం చెపుతాము అంటే ఎట్లా అండీ? మీ స్టాండ్ ఏదో మీరు డిసైడ్ చేసుకోండి.

(కాంగ్రెస్ శాసన సభ్యులు తమ, తమ స్థానాలలో ఆశీనులయ్యారు)

డా. వై.ఎస్ .రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మా సమస్య చాలా సింపుల్, నిజాం ఆస్థులను గడచిన 6 దశాబ్దాలుగా పైసా, పైసా కూడపెట్టి రాష్ట్ర ప్రజలయొక్క స్వేదబిందువులను రక్తం చుక్కలుగా మార్చి సంపాదించిన ఆస్థులను , రైతులయొక్క ఆస్థులను, ప్రజలయొక్క ఆస్థులను అప్పళంగా అమ్మివేస్తున్నారు.
మ.1.30

రూ.100 కోట్లు విలువచేసేవాటిని రూ.10 కోట్లకు, రూ.20 కోట్లకు అప్పనంగా అమ్మేస్తున్నారు. ఇది అన్యాయం. లాభాల బాటలో పయనిస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను, కోఆపరేటివ్ సంస్థలను అమ్మమని, ఖచ్చితంగా కంటిన్యూ చేస్తామని ప్రభుత్వం కేటగారికల్‌గా ఎస్యూరెన్స్ ఇవ్వాలని మేము అడిగాము. మార్జినల్‌గా అటో, ఇటో ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వం ఇంతకుముందు ఏయే రాయితీలు ఇచ్చిందో వాటిని అప్పులుగా చూపించి వసూలు చేసి వాటిని నష్టాలలోకి నెట్టింది. ఈ పద్ధతి మారాలి. ప్రభుత్వం దానిని సబ్సిడీగా ప్రకటించి ఆ సంస్థలను నష్టాల ఊబిలోనుండి బయటవేసి అవి మరలా తమ కాళ్లమీద తాము నిలబడేట్లు చేయాలి.

పారదర్శకత లోపించిందని రాష్ట్రం అంతా కోడై కూస్తున్నది. ప్రతిరోజు మీరు పారదర్శకతగురించి చెబుతున్నారు. మీ పారదర్శకతను ఎస్టాబ్లిష్ చేయటానికిగాను హౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోండి, ఒక హౌస్ కమిటీని వేయండి, కాలపరిమితి కూడా విధించండి. రెండు, మూడు మాసాల్లో ఈ హౌస్ కమిటి తప్పనిసరిగా అన్ని యాస్పెక్ట్స్ పరిశీలించాలి. పూర్తిగా పనికిరానివాటిని ప్రైవేటైజ్ చేయండి, అమ్మండి. మిగిలిన రాష్ట్రాల్లో చాలామటుకు ప్రభుత్వరం గసంస్థలు, కోఆపరేటివ్ సంస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయి. ఆవిధంగా ఇక్కడ కూడా పనిచేయటానికి తగు మార్గాలను అన్వేషించే నిమిత్తమై ఒక హౌస్ కమిటీని వేయండి. మిగిలిన పార్టీల అభిప్రాయాలు తీసుకోండి. మేలైన విధంగా, పారదర్శకంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం పనిచేయాలనే ఉద్దేశ్యం తప్ప మరొకటి కాదు. ప్రెస్టేజ్‌లకు పోవలసిన అవసరం లేదు. ఇది రైతాం గానికి, బీదవారికి, కార్మికులకు, మొత్తం ప్రజలకు సంబంధించిన సమస్య. వారి పొట్టలు కొట్టవద్దు.

సర్‌సిల్క్‌కు సంబంధించి లిక్విడేషన్ నోటీస్ ఇచ్చినప్పుడు హైకోర్ట్ డైరెక్షన్స్ ఇవ్వటం జరిగింది. నెల కాదు, సంవత్సరం అయిపోయింది. ఇప్పటివరకు సర్‌సిల్క్ ఎంప్లాయీస్‌కు ప్రభుత్వం కాంపెన్‌సేషన్ పే చేయలేదు. దీనినిబట్టి ప్రభుత్వానికి కార్మికవర్గంపై ఎంత నిర్లిప్తత ఉందో అర్థమవుతుంది. ప్రెస్టేజ్‌కు పోవలసిన అవసరం లేదు. హౌస్ కమిటి తప్పనిసరిగా వేయాలి. Let the Government come forward with the House Committee.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మా స్టాండ్ కరెక్ట్‌గా ఉంది. మంత్రిగారు మేము అన్ని విషయాలు చెప్పామని అన్నారు. ప్రజలు చూస్తున్నారని, పారదర్శకతని అంటున్నారు. నలభై కోట్లు ఖరీదుచేసే ఎడ్లపాడు నూలుమిల్లును ఏడున్నర కోట్లకు, తొమ్మిది కోట్లు ఖరీదుచేసే ఆదిలాబాద్ మిల్లును నాలుగు కోట్లకు అమ్మారు. ఇది పారదర్శకత కాదు. ''తాగి ఎందుకు ఊగుతున్నావంటే నేను తాగలేదు పారదర్శకంగా చూడమని'' అన్నట్లు ఉంది. హౌస్ కమిటి వేస్తే వాస్తవాలు వస్తాయి. దీనికి ప్రభుత్వం ఒప్పుకోనందుకు నిరసనగా మేము మా పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా సి.పి.ఐ. (ఎం) పార్టీ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు )

శ్రీ వై. రామకృష్ణుడు: రాజశేఖరరెడ్డిగారు ఇందాక చాలా రాష్ట్రాలగురించి చెప్పారు. దీనిపై పదేపదే చెప్పాల్సిన అవసరం లేదు. ఈ కార్యక్రమాలను ఒక పాలసీగా తీసుకుని ప్రభుత్వం చేస్తున్నది. ఇందులో ప్రభుత్వం మీద బురదచల్లాలనే ఉద్దేశ్యం తప్ప మరొకటి కన్పించటంలేదు. మీ కల్చర్ మాకు లేదు. మీరు చెప్పేదే చట్టం కాదు. People have elected us. మేము ఇక్కడ

ఉంది మీరు చెప్పేది చేయటానికి కాదు. ప్రజలకు ఏది మంచిదో, రాష్ట్రానికి ఏది మంచిదో అది చేయటానికే రాష్ట్ర ప్రభుత్వం ఉంది తప్ప మీరు అడిగింది చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం లేదు. మీరు ఇలా చేయడంటే చేయటానికి రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా లేదు.

Privatisation process in other States. రాజస్థాన్‌ను చూడండి. 22 టార్గెట్ అయితే 3 ప్రైవేటైజ్ చేశారు, 11 రీస్ట్రక్చర్ చేశారు, 7 వైండప్ చేశారు. మధ్యప్రదేశ్‌లో 8 టార్గెట్, ఎఛీవింగ్ 2, డిజ్‌ఇన్‌వెస్ట్‌మెంట్ కొరకు 27 ఐడెంటిఫై చేశారు. In Karnataka, identified for disinvestment - 17, process initiated for liquidation or closure - 9. ఇప్పటివరకు ప్రైవేటైజ్ చేసినవి Mangalore Chemicals and Fertilisers, Vikrant Tyres, NGEF Limited, Mysore Lamps. కర్ణాటకలో ఇవన్నీ ఈవిధంగా ప్రైవేటైజ్ చేస్తున్నారు. ఈవిధంగా ప్రతి స్టేట్ అక్కడ ఉండే పరిస్థితులకు అనుగుణంగా ప్రైవేటైజేషన్ వైపు వెళుతున్నారు. ఒరిస్సా చూస్తే 16 టార్గెట్‌గా పెట్టుకున్నారు. ఇప్పటివరకు కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ 3, కోఆపరేటివ్ షుగర్ మిల్స్ 5 ప్రైవేటైజ్ చేశారు. In West Bengal, identified for disinvestment -2, 13 different Electronic Units of Webon Ltd., have been partially privatised. Government Greater Eastern Hotel ఉన్నది. మనం ఎప్పుడైనా వెళితే ఆ హోటల్‌లోనే ఇస్తారు. ఒకసారి నేను వెళ్లినప్పుడు అది గవర్నమెంట్ హేండోవర్‌లో ఉన్నది. తరువాతసారి వెళ్లినప్పుడు ఈ Greater Eastern Hotel ను ప్రైవేటైజ్ చేశారు. ప్రతి గవర్నమెంట్ ఒక్కొక్క పాలసీ తీసుకుని, world phenomenon దృష్టిలో పెట్టుకుని ఆవిధంగా చేస్తున్నారు. దేశాలు చూస్తే China, India, U.S., Yugoslavia, Turkey, Thailand, Spain, Germany, France, Poland మొదలగునవి ఈ ప్రైవేటైజేషన్ వైపు వెళుతున్నాయి. ఈనాడు మంచి పరిపాలనను ప్రజలను అందించాలి. వారి సాంఘిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించాలి. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే ఒక పాలసీతో ముందుకు వెళుతున్న మాపై ఊరకే బురదచల్లే కార్యక్రమం పెట్టుకోకూడదు. దీంట్లో హౌస్ కమిటి వేసే ప్రసక్తే లేదు.

DEPUTY SPEAKER: The House is adjourned to meet again at 4.30 p.m. today.

(The House was then adjourned at 1.37 p.m. to meet again at 4.30 p.m. today.)

(సభ తిరిగి సా.గం .4.30 ని.లకు సమావేశమైంది)

(శ్రీ ఎం .వి.కృష్ణారావు అధ్యక్షస్థానంలో ఉన్నారు)

## ప్రభుత్వ తీర్మానం

## 2000, రాజ్యాంగ (తొంభై ఒకటవ సవరణ) బిల్లు ధృవీకరణ గురించి

GOVERNMENT RESOLUTION

SRI P. ASHOK GAJAPATHI RAJU (ON BEHALF OF SRI N. CHANDRABABU NAIDU): Sir, I beg to move:

"That this House ratifies the amendments to the Constitution of India falling within the purview of Clauses (a) and (d) of the proviso to Clause (2) of article 368, proposed to be made by the Constitution (Ninety-first amendment) Bill, 2000 as passed by the two Houses of Parliament."

CHAIRMAN: Resolution moved. (Pointing attention towards Sri P. Ashok Gajapathi Raju) Before discussion will you please explain the salient features of this Resolution?

SRI P. ASHOK GAJAPATHI RAJU: What is before the House is a Resolution and not a Bill.

SRI K.R. SURESH REDDY (Balakonda): We have to know the reasons as to why we should have to support the Resolution.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, under Article 368 of the Constitution of India this Resolution has been formulated by us. The Parliament, in its wisdom, decided to have limitation and delimitation of wards where the seats of Lok Sabha or any State Legislature do not increase and because of the odd size of the Constituencies the delimitation has been attempted without increasing the total number of seats. As far as Andhra Pradesh is concerned still, the strength of the State Legislative Assembly is going to be 294 only. This should hold good till the year 2026. The reason given out is the national population policy expects the stabilization of population in our country and in our State by 2026. So, this is the main reason given out. Articles 330 and 332 deal with reservation for S.Cs and S.Ts which should be in proportion to their population within the State and that angle has been taken care of so that their seats will be determined according to their population as per the 1991 census. Right now, our House is constituted on the basis of 1971 census. This is the issue. This whole exercise will be based on the 1991 census so that the Constituencies that emerge will emerge well before the general elections take place because this is a long drawn-out process.

SRI K.R. SURESH REDDY: Sir, we, from the Congress Party, support the Resolution moved by the Hon'ble Minister for Revenue on behalf of the Hon'ble Chief Minister. We have also gone through the copies of the debates as to what has happened when the Constitution (91st Amendment) Bill was debated in both the Houses of Parliament. We have also seen the copy of the Bill, which was introduced in the Lok Sabha.

To begin with, I would like to say that this Bill, itself, should be a very good example to the State Government because whenever they introduce bills they do not give any annexure. In the instant case, in the annexure, all the relevant details of whatever clause or article being amended are clearly mentioned. Whereas, when this State Government moves bills we have to spend more time in the

Library looking out for the relevant details. But, it is very convenient in the Bill, which was introduced in the Parliament, and it should become a good example for this Government in future that their bills also should have annexures containing relevant issues pertaining to the bill.

Yes, the Hon'ble Minister has told briefly about the details of the bill which is introduced in Parliament and there was a lively debate there then. Of course, the issue taken into consideration is with regard to stabilization of the population of India by the year 2026. Keeping that as benchmark they have decided to amend the Constitution accordingly to suit the needs arising in 2026. While going through the debate a lot of things came to our mind. They said that the strength of the Lok Sabha was 545 Members in 1976. It stands at 545 Members today and it would also be 545 Members in the year 2026. The number of seats either in the Lok Sabha or Rajya Sabha would remain the same. So, what does this mean? How I would look at it is, for eg. they also have the comparison. Till yesterday a Member of Lok Sabha was representing roughly about seven to eight lakh voters. Today, he represents ten lakh voters. In the year 2026 he would be representing almost fifteen lakh voters. A comparison has been given wherein it is stated that in the United Kingdom in the House of Commons a Member represents 70,000 voters. It also shows the enormous responsibility lies on us. It also shows the quality of debates and the kind of legislative reforms - I would call like it - needed to ensure that our accountability to the people or the people's expectations which are very much on us are fulfilled.

Now, even though, it may not be a part of the Resolution but since it has come up for discussion on the Constitution (91st Amendment) Bill I feel it fit to bring a few issues to this august House with regard to the very functioning of this Assembly. We have been arguing or debating that while the sitting period of the Assembly is decreasing the expectations of the people are growing. The people look towards their legislators to fulfil most of their needs and their hopes and aspirations have to be met so that we become a vibrant democratic institution, as the Hon'ble Minister for Revenue keeps referring now and then. Keeping this in view there were suggestions as to how do we utilise the time of the House and whether the time utilised in this House is enough to discuss all the issues and whether the number of days the House meets is sufficient enough to reflect the hopes and aspirations of the people and find solutions to redress their grievances on the Floor of this House. With regard to the kind of debate that has been taking place in the House they (Ruling Party) talk that the Opposition was going into the Well of the House. The Opposition demands so many things and it is just a reflection and a kind of frustration, which is coming up because all the needs of the people are not being met. In a situation like this, I would suggest that since it is a very good issue which has come up for discussion today, the Government of the day should be answerable to the Legislature and answerable to the Legislature in a right and democratic manner. When there are possibilities of certain clashes occurring in any democracy, Parliament or State Legislature they need not scare away the Government. Such things may occur often and the Ruling Party must exercise more restraint in running this House.

The other suggestion is regarding the Committee reports. Because the functioning of the Committees forms part of the legislative work we are supposed to know as to what is happening to the Committee reports. Since the Assembly does not meet for a longer period the other option for the legislator is Committees to review the functioning of the Government as to how the Government is discharging its duties. But, if we have a glance at the functioning of the Committees vis-a-vis the number of reports the Committees have submitted to the House and the action taken reports that have come up from the Government is really, something very glaring and does warrant your kind intervention. I request you to issue directions to the Government to place the action taken reports on the recommendations made by the Committees on the Table of the House.

When we talk about the stabilization of population with reference to the debate in the Lok Sabha all parties are of the opinion that why do not we impose a freeze on the size of our own families and why do not we make not more than two children a mandatory provision and eligibility for a person to contest any election. So, some kind of a small amendment to the Hon'ble Chief Minister's Resolution should be incorporated in order to send an appropriate and right message to the people through this House.

Today, I take this opportunity to remind you that to make this democratic institution function effectively and in a congenial atmosphere and in order to make the democracy survive we, the political parties arrived at an understanding in the context of condoling the death of Raghya Naik in this House. In the course of the discussion on the condolence motion some sort of a resolution was unanimously passed in this House that if any elected representative was killed by extremists or any such similar situations like faction murders the other political parties should not field candidates in the bye-election. I am telling the TDP and its leader, Sri N. Chandrababu Naidu that though it was decided not to field candidate it is very unfortunate that such a good resolution could not be implemented in its totality. It causes a serious concern. I fail to understand as to why the resolution which was also supported by the TRS leader, Mr. K. Chandrasekhar Rao was not honored by him and why he failed to live upto what he had said. They have decided to go ahead with their candidate and it is very unfortunate that when we speak in this House the kind of message we try to send to the people does not reach them ultimately because when it comes to implementing we are the ones who oppose it. Anyway, since election has been going on we have to take stock of the situation.

I, on behalf of our party, once again totally support this resolution.

సా 4.40

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం పాస్ చేసినటువంటి, పార్లమెంటులో లోక్‌సభ, రాజ్య సభలు పాస్ చేసినటువంటి ఈ రాజ్యాంగ సవరణ బిల్లును మనం ఒక కామా గాని ఫుల్‌స్టాప్ గాని మార్చకుండా పాస్ చేయవలసిన అవసరం వుంది . అదే సమయంలో ఈ బిల్లుతో బాటుగా ఈరోజు సభలో పెట్టినటువంటి లోక్‌సభ, రాజ్య సభ ప్రొసీడింగ్స్ కాపీలను చూసినపుడు, కొన్ని విషయాలను మీద్వారా సభ దృష్టికి తీసుకరావాలని అనుకుంటున్నాను. లోక్‌సభ ప్రొసీడింగ్స్ స్టార్ట్ అయినపుడు, శివరాజ్ పాటిల్‌గారు మాట్లాడే ముందు, ఛైర్‌లో వున్న డెప్యూటీ స్పీకర్‌గారు ఏమి చెప్పారంటే, మీకు ఇచ్చే సమయం 38 నిముషాలే అన్నారు. ఆ 38 నిముషాలలోనే వారు మాట్లాడారు. అదే రకంగా రాజ్యసభలో ఎంతో పెద్ద వారైన చతుర్వేది గారికి కూడా అయిదు నిముషాల సమయం ఇచ్చారు, ఇంకొకరికి మూడు నిముషాల సమయం ఇస్తే వారు ఆ సమయంలోనే మాట్లాడారు. పర్టిక్యులర్ టైముకు ఈ బిల్లును మనం ఓటింగుకు పెడుతున్నాం, ఆ టైములోపలే మాట్లాడడం పూర్తి చేయాలని స్పెసిఫిక్‌గా చెప్పి, సరిగ్గా ఆ టైముకే చర్చలు ముగించి ఓటింగు జరిగిన విషయాన్ని ఈ సభ సీరియస్‌గా ఆలోచించవలసిన అవసరం ఎంతైనా వుందని నేను భావిస్తున్నాను. ఆరకంగా చేస్తే ఎక్కువ ప్రజా సమస్యలను చర్చించడానికి వీలవుతుందని, సభా సమయం కూడా వృధా కాకుండా వుంటుందనే విషయాన్ని దీని ద్వారా అర్థం చేసుకుని ముందుకు పోవడానికి అందరమూ ప్రయత్నం చేయాలని నేను భావిస్తున్నాను.

అధ్యక్షా, మన రాష్ట్రంలో, దేశంలో ఎవరైతే రెప్రజెంటేటివ్స్ వున్నారో, వారు పాప్యులేషన్‌కు ప్రపోర్షనేట్‌గా వుండాలని మనం అనుకున్నాం . అయితే పాప్యులేషన్ ఒక్కొక్క ప్లేసులో అబ్‌నార్మల్‌గా పెరగడం, కొన్ని ప్లేసుల్లో తగ్గిపోవడం జరగడం వల్ల రెప్రజెంటేటివ్స్ కావాలనే ఉద్దేశ్యంతో రాజ్యాంగంలో పది సంవత్సరాలకు ఒకసారి ఈ డీలిమిటేషన్ చేయాలని అనుకున్నాం . మొదటిసారి ఈవిధంగా చేయడానికి ఎక్కువ సమయమే పట్టింది, 1971లో చేశారు. 1971 తర్వాత మళ్లీ ఇప్పుడు చేయబోతున్నారు. మన రాష్ట్రంలో చూసినట్లయితే కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో, ఉదాహరణకు ఖైరతాబాదు నియోజకవర్గంలో ఆరు లక్షల పైచిలుకు ఓటర్లు వున్నారు. అయితే మహారాజ్‌గంజ్‌లో కేవలం లక్షమంది ఓటర్లు మాత్రమే ఉన్నారు. ఈవిధంగా నియోజకవర్గాల మధ్య డిఫరెన్స్ వుంది. నా నియోజకవర్గంలో అయిదు లక్షల ఓటర్లున్నారు, అదే రకమైన పరిస్థితి మేడ్చల్ నియోజకవర్గంలో వుంది. దీన్ని మార్చాలి, యావరేజ్‌కు తీసుకరావాలని చెప్పి తీసుకొచ్చిన ఈ బిల్లు చాలా మంచిది. అయితే రాష్ట్రాల మధ్య వుండే వ్యత్యాసాల వల్ల, యావరేజ్‌కు తీసుకరావడం వల్ల, ఎవరైతే ఫ్యామిలీ ప్లానింగ్ అమలుపరుస్తున్నారో ఆ రాష్ట్రాల వారికి లోక్‌సభలో స్థానాలు కోల్పోవలసిన పరిస్థితి రాబోతోంది. అది ఫ్యామిలీ ప్లానింగును అమలుపరుస్తున్న రాష్ట్రాలకు ఒక పనిష్‌మెంటులా వుంటుంది కాబట్టి, ఈ రకమైన నష్టం జరగకుండా వుండడానికి వారి

సెంబర్‌ను ఆ రకంగానే వుంచి దీనికి సంబంధించి స్టేట్స్‌ను ఈక్వలైజ్ చేయాలనే ఉద్దేశ్యంతో తీసుకొచ్చిన ఈబిల్లు చాలా మంచి బిల్లు అని, దీనికి అందరూ కూడా సపోర్టు చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

గత సంవత్సరంలో ఫ్యామిలీ ప్లానింగ్ విషయంలో మనం చర్చించి, రీస్ట్రిక్ట్ చేసి కంట్రోల్ చేయవలసిన అవసరం వుందని చెప్పడం జరిగింది. 2026 సంవత్సరం వరకు ఈ సీట్స్‌ను పర్మనెంట్ చేసినట్లయితే అప్పటి వరకు స్టెబిలైజ్ అవుతుందనే ఉద్దేశ్యంతో ఏ సిస్టంనైతే తీసుకవచ్చారో అది చాలా మంచి సిస్టం అని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. పాప్యులేషన్‌కు సంబంధించి ఒక క్యాస్ట్‌లోనో లేకపోతే ఒక రెలిజియన్‌లోనే జనాభా పెరిగే పద్ధతి కాకుండా అందరూ కూడా ఈ ఫ్యామిలీ ప్లానింగ్ ను అమలు చేయాలని, ఆ రకమైన దిశలో మన ప్రభుత్వం ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదే రకంగా ఈరోజు ఈ బిల్లులో స్టేటులో ఎస్.సి, ఎస్.టి. వాళ్లకు పెరుగుతున్నటువంటి వారి పాప్యులేషన్‌కు అనుగుణంగా సీట్లను పెంచాలనే ఆలోచన, రెజల్యూషన్ ఏదైతే వుందో అది కూడా ఆహ్వానించదగ్గ రెజల్యూషన్ అని మనవి చేస్తున్నాను. పాప్యులేషన్ విషయంలో ఇంతకుముందు సురేష్‌రెడ్డిగారు చెప్పినట్లు, ఇద్దరు పిల్లలు కంటె ఎక్కువగా వున్న వారు స్థానిక ఎన్నికలలో పోటీ చేయడానికి అనర్హులని ఏవిధంగా ప్రకటించామో, ఈ విషయంలో కూడా ఆవిధంగా ప్రకటించినట్లయితే నెమ్మదిగా ఆ ప్రభావం ప్రజల మీద వుంటుంది. కేవలం రాజకీయానికి సంబంధించిన ఎన్నికలలోనే కాకుండా ఉద్యోగాలలో కూడా ఆ రకమైన రీస్ట్రిక్షన్స్ పెడితే, ఇద్దరు పిల్లల కంటె ఎక్కువ వున్నట్లయితే ప్రభుత్వ తరపున ఇచ్చే సదుపాయలేవైతే వున్నాయో, వాటిని తగ్గించేటటువంటి ఆలోచన కూడా చేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

సా. 4.50

ఇద్దరు పిల్లలకంటే ఎక్కువ ఉంటే ప్రభుత్వం తరపున వచ్చే సదుపాయాలు తగ్గించే ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను. ఎలక్షన్సుకు సంబంధించి ఎలక్టోరల్ రిఫార్మ్స్ తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది. కొంతమంది ఎలక్షన్లలో కోట్లకు కోట్లు ఖర్చు పెడుతున్నారు. డబ్బు లేనివారు ఇబ్బంది పడుతున్నారు. కొన్ని చోట్ల దౌర్జన్యం చేస్తున్నారు. రిఫార్మ్స్‌లో భాగంగా స్టేట్ ఎలక్షన్స్ యొక్క ఖర్చు స్టేట్ ఖర్చు పెట్టే పద్ధతిని కూడా ఆలోచన చేయాలని కోరుతున్నాను. కొన్ని కంట్రీలలో పబ్లిసిటీకి సంబంధించి స్టేట్ స్పెండ్ చేస్తుంది. క్యాండిడేట్సుకు సంబంధించి ప్రత్యేకమైన ప్లేసెస్‌లో వారు పబ్లిసిటీ ఇచ్చే పద్ధతి, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా, రేడియో ద్వారా వారి వారి స్టేట్ గవర్నమెంట్సు ప్రచారం చేసే పద్ధతి ఉందని, ఆ విధంగా రిఫార్మ్స్ తీసుకురావలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. దీని విషయంలో ఇంతకుముందు రెండు మూడుసార్లు చర్చించడం జరిగింది. ఢిల్లీకి రిప్రజెంటేషన్సు కూడా పంపించాము. ఈ విషయమై కమిటీలు వేయడం వదలి వేయడం కాకుండా సీరియస్‌గా తీసుకొని చట్టం తేవాలని కోరుతున్నాను. ఆ విధంగా దౌర్జన్యాన్ని తగ్గిస్తూ , డబ్బు ఖర్చు పెట్టే పద్ధతిని తగ్గిస్తామని, ఎలక్ట్రానిక్ ఓటింగ్‌ను అన్ని చోట్ల ఇంప్లిమెంట్ చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. లోకల్ బాడీస్ ఎన్నికలకు హైదరాబాదు సిటీలో ఎలక్ట్రానిక్ యంత్రాలు పెట్టాలని అడిగినప్పుడు, ఇది కేవలం అసెంబ్లీకి , పార్లమెంటుకు ఇస్తాము కాని లోకల్‌బాడీస్‌కు ఇవ్వమనిచెప్పడంజరిగింది. మెషినరీ వల్ల ప్రభుత్వానికి ఖర్చు తగ్గుతుంది. ఆ విధంగా చేయడం వల్ల బోగస్ ఓట్లు తగ్గించడానికి, రిజల్ట్సు త్వరగా రావడానికి వీలౌతుంది. అందువల్ల అన్ని ప్లేసెస్‌లో ఇంప్లిమెంట్ చేయవలసిన అవసరం ఉంది. ఈ బిల్లును మా లెజిస్లేటివ్ పార్టీ తరపున సమర్థిస్తూ, ఇది వెంటనే అమలులోకి రావాలని కోరుతున్నాను. 1991 సెన్సస్ ప్రాతిపదికన కాకుండా, అసెంబ్లీ నియోజక వర్గాల పద్ధతిలో వెళితే, వ్యత్యాసాలు ఎక్కువుగా ఉంటాయి. అటువంటి గ్యాప్ లేకుండా ఉండాలంటే, ఒక్కొక్క నియోజకవర్గంలో ఇంత పాపులేషన్ కంటే ఎక్కువ ఉండడానికి వీలు లేకుండా, గ్యాప్‌ను తగ్గించడానికి డీ-లిమిటేషన్ కమిటీల ద్వారా ప్రయత్నం చేయాలి. ఆ రకమైన రూల్సును ఈ సవరణ బిల్లు చట్టంగా రూపొందిన తరువాత ఇంప్లిమెంటేషన్ రూల్సులో పొందుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని మనవి చేస్తు, ఈ బిల్‌ను సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈ బిల్‌కు సంబంధించి కానిస్టిట్యూషన్ 91వ అమెండ్‌మెంట్‌కు సంబంధించి ఎస్‌సి, ఎస్‌టిలకు సంబంధించినంతవరకు పార్లమెంటులోకాని శాసనసభలలో కాని ఇచ్చే రిజర్వేషన్ ఇతర ఉద్యోగావకాశాలలో ఇచ్చే రిజర్వేషన్ అయినా వారికి సంబంధించినటువంటివి, అణగారిన ప్రజలకు తగిన విధంగా రాజ్యాంగం ఫలాలను అందించాలని, సరైన సౌలభ్యం , పరిపాలన అందించాలని దీని ముఖ్య ఉద్దేశ్యం . అది ఏ మేరకు అమలు జరుగుతున్నా ఇంకా దీనిని బలోపేతం చేసి తగిన విధంగా రాజ్యాంగ స్ఫూర్తితో జరగవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ప్రత్యేకించి డీలిమిటేషన్‌కు సంబంధించి జనాభా ప్రాతిపదికన కంట్రోల్ చేసిన ప్రాంతానికి తగ్గిపోయే ప్రమాదం ఏర్పడుతుంది. జనాభా పెరిగే కొద్దీ సీట్ల ప్రాధాన్యత తగ్గి ,ఇతర ఫ్యామిలీ ప్లానింగ్ అమలు చేయని చోట సీట్ల ప్రాధాన్యం పెరిగే ప్రమాదం ఏర్పడి రిప్రజెంటేషన్సు తగ్గే ప్రమాదం వస్తుంది. కాబట్టి దీని విషయంలో సరైన ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఈ బిల్‌కు సంబంధించి కనీసం ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్ ఎజెండాను ఆధారం చేసుకొని తగిన విధంగా వ్యవహరించడం వారికి తగిన విధంగా చట్ట సభలలో ప్రాధాన్యత కల్పించడం ప్రాధాన్యత కలిగిన అంశం . ఎన్నికలలో భరించలేని ఖర్చులు, ఇన్‌ఫ్లూయెన్సు అధికార దుర్వినియోగం జరుగుతున్న ప్రాంతాలలో తగిన విధంగా వీటిని కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉంది. ప్రత్యేకించి డబ్బు విషయంలో కోటానుకోట్లు ఖర్చు పెట్టి ఎమ్.ఎల్.ఏ. స్థానం సంపాదించడం అంటే ప్రజలు ఇచ్చే అభిప్రాయం కాకుండా డబ్బు ఇచ్చే అభిప్రాయంగా ఉంటుందని, ఆ విధంగా చేస్తే సరైన విధానం ఉంటుందని నా అభిప్రాయం . ఈ బిల్‌ను బలపరుస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం): అధ్యక్షా, భారత రాజ్యాంగాన్ని 91వ అమెండ్‌మెంట్ ద్వారా ఆరు ఆర్టికల్స్‌ను అమెండ్ చేస్తూ, ఈనాడు మనం రాటిఫై చేయడానికి ఈ సభలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. అదే సందర్భంలో ప్లానింగ్ కమిటీ ఛైర్మన్ ప్రణబ్ ముఖర్జీగారు కూడా చాలా చక్కగా కన్‌సెన్సస్ తీసుకువచ్చి అన్ని పొలిటికల్ పార్టీల వారు ఇష్టపడే రీతిలో అమెండ్‌మెంట్సు తీసుకురావడం వల్ల ఈనాడు 2/3వ వంతు మెజారిటీ లోక్‌సభలో, రాజ్యసభలో ఉండడమే కాకుండా యాభై శాతం దాటి రాటిఫై చేసే పరిస్థితిలో రాటిఫికేషన్‌విషయంలో అన్ని స్టేట్సు సహకారం చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. డీలిమిటేషన్ తీసుకువచ్చేటప్పుడు స్టేట్స్ మాత్రం యావరేజ్‌న చూస్తే ఆల్ స్టేట్స్ పాపులేషన్‌ను ఈవెన్‌గా టోటల్ ఈ యొక్క డెసెషన్ తీసుకోవడం జరిగింది. గతంలో 71లో సీట్స్‌ను లోక్‌సభకు స్టేట్స్‌కు అలాట్ చేయడం జరిగింది. ఇందిరాగాంధీగారు పాపులేషన్ పెరగకూడదని, పాపులేషన్ పెరిగేటప్పుడు సీట్సు ఎక్కువ వస్తాయి కాబట్టి, సీట్సు తగ్గడం వారికి డిజెడ్వాంటేజ్ అవుతుందని, పాపులేషన్ పెంచేవారికి అడ్వాంటేజ్‌గా ఉండేవిధంగా చేయడం జరిగింది. ఆ విధంగా 81 సెన్సెస్‌ను దృష్టిలో పెట్టుకొని చేయడం జరిగింది. లోక్‌సభలో, రాజ్యసభలో డిబేట్‌లో పార్టిసిపేట్ చేసిన ప్రొసీడింగ్సు మాకు ఇవ్వడం జరిగింది.

సా. 5.00

ఆ నాడు తమిళనాడులో 1957-62లో వారికి 41 సీట్లు ఉంటే తరువాత 39 సీట్లు వచ్చాయి. అదే సందర్భంలో 1991 సెన్సెస్ తీసుకుంటున్నాము, 2000 సంవత్సరం సెన్సెస్ తీసుకోవాలనే ఉద్దేశంతో ముందుకు పోవాలంటే, ఆ సెన్సెస్ ఎక్యురేట్ విధానంలో ఎండ్ అయ్యే వరకూ రాదు కాబట్టి 1991 లెక్కలే తీసుకుంటే బాగుంటుందనే ఉద్దేశంతో దానినే ఆధారంగా చేసుకున్నాము. గతంలో నాలుగు సంవత్సరాలు పట్టింది. కానీ ఇప్పుడు ఎలక్ట్రానిక్ మీడియా ఉంది కనుక ఈవెన్‌గా సర్దాలి కనుక ఈ కార్యక్రమం చేసుకోవచ్చనే విషయం చెప్పారు. చాలా సంతోషం. అదే సందర్భంలో కొన్ని విషయాలు మాత్రం ఐడింటిఫై చెయ్యక తప్పదు. పావర్టీ బాగా తగ్గించాము. 17.77 శాతం మన రాష్ట్రంలో ఉంది. ఇటువంటి పరిస్థితులలో మనకు 11వ ఫైనాన్స్ కమిషన్ నుండి డబ్బు

తక్కువగా వచ్చింది. ప్లాన్ ఫండ్స్ ఇచ్చేటప్పుడు సుమారు 60 శాతం ఫండ్స్ జనాభా ప్రాతిపదిక మీద ఇస్తారు. సెంటర్ నుండి వచ్చే ఫండ్స్ కూడా ఆ రకంగా తగ్గడం జరిగింది. పాపులేషన్ తగ్గించేటప్పటికి ఈ డిఫికల్టీ వస్తుంది. కనుక పాపులేషన్ తగ్గించడంతో పాటు మనం కూడా ఒక ప్రమాణం చెయ్యాలి. అట్లాగే సెంటర్‌లో కూడా పాపులేషన్ తగ్గడానికి కావలసిన చర్యలు ప్రోయాక్టివిటీ టేకప్ చేస్తామనే ఉద్దేశంతో ముందుకు రావలసిన అవసరం ఉంది. లేకపోతే మళ్లీ 2026 వచ్చేసరికి అప్పటి సెన్సెస్ ప్రకారంగా డెసిషన్ తీసుకుంటే చాలా వరకూ దెబ్బతినే ప్రమాదం ఉంది కనుక ప్రో యాక్టివిటీ చూడాలి. మీకు తెలుసు. లోకల్ బాడీస్ ఎలక్షన్స్‌లో గతంలో ముఖ్యమంత్రిగారు ఇద్దరు పిల్లలు ఉన్న వారికి సీటు ఇవ్వరాదని నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంటులోకూడా ఇటువంటి నిర్ణయం తీసుకుని, ప్రోయాక్టివిటీ సిద్ధాంతాలు తీసుకుంటే తప్ప పాప్యులేషన్ కంట్రోల్ కాదు. పాపులేషన్ కంట్రోల్ చేస్తే, రిప్రజంటేషన్ తగ్గుతుంది కనుక ఆ రిప్రజంటేషన్ తగ్గడానికి వీలు లేని పరిస్థితి ఉంది కనుక ప్రభుత్వం కూడా ఒక ప్లెడ్జ్ తీసుకుని, పాప్యులేషన్ కంట్రోల్ చేసే వారికి సహాయం చేస్తామనే స్థితి కలిగించకపోతే, లోక్‌సభలో రిప్రజంటేషన్ దెబ్బతింటుందని మనవి చేస్తున్నాను. సురేష్‌రెడ్డిగారు చెప్పారు. డీలిమిటేషన్ ఆ మెంబర్స్‌కి ఫ్రీజ్ అవుట్ చేశాము కనుక తగ్గిస్తున్నామనేది ఉంది. చైనాలో మూడు వేల మంది రిప్రజంటేటివ్స్ ఉన్నారు. ఈ ప్రొసీడింగ్స్‌లో చూశాము. ఫ్రీజింగ్ అవుట్ అయిన తరువాత, ఈ మెంబర్స్‌ను పెంచినా తప్పు లేదు. ఇంతకు ముందు కంటే ప్రజలలో అవేర్‌నెస్ పెరిగింది. శాసన సభ్యుల నుంచి చాలా ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు. అటువంటి పరిస్థితులలో ఈ మెంబర్స్‌ను పెంచే స్థితి తరువాత తీసుకున్నా తప్పు లేదని నా అభిప్రాయం, పార్టీ అభిప్రాయం. ఉదాహరణకు హోం మంత్రిగారు రిప్రజెంట్ చేస్తున్న మేడ్చల్ నుంచి 7 లక్షల మందికి పైగా రిప్రజెంట్ చేస్తున్నారు. కొన్ని కొన్ని నియోజక వర్గాలలో 1 లక్షా, ఒకటిన్నర లక్షల వరకూ రిప్రజెంట్ చేస్తున్నారు. ఈవెన్‌గా అన్ని నియోజక వర్గాలలో పాప్యులేషన్‌ను ఈవెన్‌గా చెయ్యడం మంచి చర్య. 11వ ఫైనాన్స్ కమిషన్ ను కూడా గుర్తు ఉంచుకోవాలి. అక్కడి నుంచి ఫండ్స్ వచ్చే విధంగా చూడాలి. 41 సీట్లు గల తమిళనాడులో 39 సీట్లకు తగ్గింది. అది గుర్తు ఉంచుకోవాలి. అటువంటి పరిస్థితులలో 2026 నాటికి నేషనల్ పాప్యులేషన్ ప్రకారం స్టెబిలైజ్ అవుతుందనే సిద్ధాంతం దృష్టిలో పెట్టుకుని, 2026 తరువాత ఈ డీలిమిటేషన్ తీసుకునేటప్పుడు, ప్రో యాక్టివిటీ టేకప్ చెయ్యాలి. పాప్యులేషన్ స్ట్రింజెంట్ యాక్టివిటీ తీసుకోవాలి.కొన్ని రాష్ట్రాలు ఒక విధానంలో పెర్ క్యాపిటా ఇన్‌కం పెరగాలి, అభివృద్ధి చెయ్యాలనే ఉద్దేశంతో ప్రో డెసిషన్ తీసుకునే స్టేట్స్ యొక్క రిప్రజంటేషన్ లోక్‌సభలో తగ్గకుండా ఉంటేట్లు, సెంటర్, స్టేట్స్ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. కామాలు, ఫుల్‌స్టాప్‌లు మార్చడానికి వీలు లేదని మన రెవెన్యూ మంత్రిగారు చెప్పినప్పటికీ కూడా, రాజ్యసభలో ప్రణబ్ ముఖర్జీగారు వారి యొక్క అభిప్రాయాలు చెప్పారు కనుక మా అభిప్రాయాలు కూడా చెబుతున్నాము. ఇవన్నీ నోట్ డౌన్ చేసి సెంటర్‌కు పంపాలని కోరుతూ, ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, 92వ రాజ్యాంగ సవరణ బిల్లును సమర్థిస్తూ, కనీసం 50 శాతం అంటే సగం రాష్ట్ర అసెంబ్లీలయినా తీర్మానాలు చేసే అవసరం ఉంది. దానిలో భాగంగానే ఈ చర్చను కొనసాగిస్తున్నాము. బేసిక్‌గా ఈ అమెండ్‌మెంట్ it deals with 3 different aspects. The objectives are of three types. i) To extend the current freeze on fresh delimitation up to the year 2026 as a measure to enable the State Governments to pursue the agenda for the population stabilization, ii)Rationalisation of territorial constituencies in the States without altering the number of seats allotted to each State in the House of People and legislative Assemblies of the States and iii) re-fix the number of seats reserved for the SCs and the STs in the House of People and the Legislative Assemblies of the States on the basis of the population, ascertained at the Census for the year 1991. ఇందులో ప్రధానంగా మనం గమనించాలి. షెడ్యూల్డ్ కాస్ట్స్ వారికి, ట్రైబ్స్ వారికి సంబంధించిన, 1991 సంవత్సరానికి సంబంధించిన పాప్యులేషన్‌ను బేస్ చేసుకుని, రీఫిక్స్ చేయాలి, అంటే పెంచాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే వారి పాప్యులేన్ పెరిగింది కనుక. వారికి సంబంధించిన అన్ని రకాల మేలు – అంటే సాంఘిక పరమైన, విద్యాపరమైన మేలు వారికి అందడం లేదు. వారి జనాభా పెరుగుతోంది అనేది నిర్వివాదాంశము. వారికి రావలసిన మేలు జరగడం లేదు, జనాభా పెరుగుతోందనేది గమనించె కనీసం ఇప్పటికయినా సరే తప్పకుండా మేలు వారికి జరిగేట్లు చూడాలి. సాంఘిక పరంగా, విద్యాపరంగా తగు మేరకు, మిగతా ప్రజలకు ఏ రకంగా మేలు జరుగుతోందో, ఆ దామాషాలో వీరికి కూడా వచ్చేట్లు

చేసుకోవలసిన అవసరం ఉంది. ఏది ఏమయినా ఆ మేరకు సీట్లు పెంచుకోవలసిన అవసరం ఉంది కనుక అందులో డిఫరెన్స్ ఆఫ్ ఒపినియన్ లేదు. To extend the current freeze on undertaking fresh delimitation up to the year 2026 as a measure to enable the State Governments to pursue the agenda for population stabilization అనే విషయం గురించి తేడా ఉండదు. కొన్ని కొన్ని చోట్ల అర్బనైజేషన్ వల్ల కానీ మరొక రకంగా కానీ కొన్ని అసెంబ్లీ సెగ్మెంట్స్, పార్లమెంట్ సెగ్మెంట్స్‌లో కూడా విపరీతమైన కొరత వచ్చింది కనుక రేషనలైజ్ చేశామనే విషయంలో తేడా ఉండవలసిన అవసరం లేదు. కానీ అధ్యక్షా, సమస్య ఇక్కడే ఉందనే విషయం మీ దృష్టికి తేదలుచుకున్నాను. కారణం ఏమంటే I have gone through all the speeches made in both the Houses of Parliament by the learned colleagues there. శివరాజ్‌పాటిల్‌గారు మాట్లాడుతూ అంటారు. "The second objective is to freeze the number of members. On this point I think I have to make some observations on my own behalf. What was the population in 1975? It was nearly seventy crores. In 2001 we are about 100 crores. In 2026 we will be nearly 140 crores. The Hon'ble Minister says that the population will be stabilized in 2026.' ఇంతకు ముందు అంటే 25 సంవత్సరాల క్రితం కూడా 1976లో అమెండ్‌మెంట్ 42వ సవరణ. దానిలో కూడా 76లో ఇదే విధమైన పద్ధతిలో ఆలోచించి, పాప్యులేషన్‌ను ఏ రాష్ట్రాలలో ఎఫెక్టివ్‌గా కంట్రోల్ చేస్తున్నారో, వారికి డిస్‌ఇన్సెన్టివ్స్ కాకూడదని ఉంది. మొత్తం 545 సీట్లలో మనకు 42 సీట్లు ఉన్నాయి.
సా 5.10

మనకు ఉన్న 42 సీట్లు ఈ రోజు మొత్తం పాప్యులేషన్‌ను బట్టి డిసైడ్ చేస్తే మనకు 2, 3, 4 సీట్లు తగ్గే ప్రమాదం ఉంది. ఈ బిల్లేమో 2026 వరకు ప్రొవైడ్ చేస్తున్నాము. ఉన్న సీట్లు as it is గా ఫ్రీజ్ చేయాలని. అంటే మనకు ఉన్న 42 సీట్లు 2026 వరకు ఫ్రీజ్ అవుతాయి. సంతోషం. కాని అధ్యక్షా, 2026 సంవత్సరం తరువాత పరిస్థితి ఏమిటి? ఇవ్వాళ సో కాల్డ్ బీమారో స్టేట్స్ ముఖ్యంగా నార్తరన్ ఇండియాలో ఉన్న స్టేట్స్ అక్కడ పాప్యులేషన్ విపరీతంగా పెరిగి పోతున్నది. అక్కడ కుటుంబ నియంత్రణ పద్ధతి సక్రమంగా అమలు కావడం లేదు. ఇవ్వాళ మన జనాభా 7 కోట్ల 58 లక్షలో ఎంతో ఉంది. ఈ 7 కోట్ల 58 లక్షలు వచ్చే 26 సంవత్సరాలలో by the year 2026 20 % పెరుగుతుంది అనుకున్నా కూడా కేవలం 9 కోట్లలో ఉంటుంది. అంటే 7.6 కోట్ల నుంచి దాదాపు 1.5 కాని 1.6 కోట్లు గాని పెరగవచ్చు. కాని అధ్యక్షా, బీహరులో ఇవ్వాళ ఉన్న జనాభా 15 కోట్లు. మనకు 20 శాతం గ్రోత్ ఉంటే వారికైనా 40 శాతం గ్రోత్ ఉండడానికి అవకాశాలు ఉన్నాయి. వారు 40 శాతం పెరిగితే 15 కోట్లు ఉంటే 21 శాతం పెరిగే అవకాశం ఉంది. అటువంటి పరిస్థితులలో 2026 వరకు ఫ్రీజ్ చేస్తున్నాము. ఆ రోజు డిస్పారిటీ ఇంకా ఎక్కువ అవుతుంది. ఈ రోజు మొత్తానికి సంబంధించి దేశ జనాభాను 545 సీట్లతో భాగించుకుంటే మనకు వచ్చే సీట్లు 38, 39 అయితే ఆరోజు ఇదే పద్ధతిన భాగించుకుంటే మనకు వచ్చే సీట్లు 30 కాని 28 కాని అయ్యే ప్రమాదం ఉంది. నేను అంటున్నాను ఇంద్రసేనా రెడ్డి గారు చెప్పినట్లు వారి బిల్లులో మనం ఫుల్‌స్టాపులు, కామాలు మార్చకుండా ఒప్పుకుని పంపించవలసిన అవసరం ఉంది అంటున్నారు. దానికి నేను ఒప్పుకోను. కారణం ఏమంటే మన ఆలోచన తీసుకోమని ఈ బిల్లు మన దగ్గరకు వచ్చింది తప్ప వారు చెప్పినట్లు కామాలు, ఫుల్‌స్టాపులతో సహా మేము ఒప్పుకుని పంపించవలసి వస్తే ఇది హోల్‌సేల్‌గా మనకు ఉన్నటువంటి అథారిటీని వారే అసెర్ట్ చేసుకుని ఆ కార్యక్రమం తీసుకుంటే పోయేది కదా?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- అధ్యక్షా, రిజల్యూషన్ ఎమెండ్‌మెంట్ ఏది ఉన్నదో ఎమెండ్‌మెంట్‌లో మనం as it is గా యాక్సెప్ట్ చేయడమో, రిజెక్ట్ చేయడమో రెండూ ఉంటాయి. దీనికి ఎమెండ్‌మెంట్ రూపంలో పంపించినా చర్చించి పంపించినా మళ్లీ రివైజ్ చేసి తీసుకు రావడం జరగదు. దానికి మన అభిప్రాయాలు మనం ఈ బిల్లు సందర్భంగా రిజిస్టర్ చేస్తున్నాము. అంతే కాని దీని విషయంలో మనం ఎమెండ్‌మెంట్ పంపే అధికారం ఉందా? ఎమెండ్‌మెంట్స్ పంపితే కనీసం చర్చిస్తారా? చర్చించడానికి కూడా అవకాశం లేదు అన్నటువంటిది. కాబట్టి మనం చర్చ చేసి మన అభిప్రాయాలు ఇక్కడ రిజిస్టర్ చేసుకుంటూ ఒకరి అభిప్రాయాలు ఒకరు తెలుసుకోవచ్చు. దీనికి తోడుగా ఎమెండుమెంటు తీసుకువెళ్లిన తరువాత అక్కడ మళ్లీ చర్చ చేయడానికి స్కోప్ లేదు అని చెప్పి నేను అభిప్రాయపడుతున్నాను.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, నాకేమీ అభ్యంతరం లేదు కాని ఇంద్రసేనా రెడ్డి గారి అభిప్రాయంతో పెద్దగా బేధించడం లేదు కాని నేను ఒక్కటే చెబుతున్నాను. పార్లమెంటులో ఉభయ సభలు పాస్ చేసిన బిల్లు మనం ఒప్పుకుని రిజల్యూషన్ పాస్ చేస్తూనే మన వ్యూస్ ఎక్స్‌ప్రెస్ చేయడంలో తప్పు ఉంది అనుకోను. కేంద్రంలో రాజ్యసభ , లోక్‌సభలలో మా పార్టీ కూడ ఈ బల్లును పాస్ చేసింది. Whereas, we are not straight away opposing the Bill as such.

కాని నేను అనుకుంటున్నది ఒక్కటే. ఇప్పటికే ఇది పెద్ద డిస్పారిటీ ఉంది. 2026 లో ఇంకా పెరుగుతుంది కాబట్టి అన్నిటికంటే ముఖ్యంగా one child norm ను family planning లో ఇంతవరకు ఉన్న ఇద్దరు పిల్లలు అన్న నార్మ్‌ను పక్కన పెట్టి one child కు పోవలసిన అవసరం ఉంది. One or none అన్న పద్ధతికి పోవాలి. మనం ఆ రకంగా వారిని మోటివేట్ చేయాలి. One or none అన్నది ఒక్కటే. ఒక్కటే ఆడపిల్ల పుట్టినా ఇబ్బందిలేదు. మనకు ఏ విధమైన ఇబ్బంది లేదు. ఆడపిల్ల మగపిల్లవానికి ఏ విధంగాను, ఎందులోను తక్కువ కాదు అన్న పరిస్థితి వచ్చినప్పుడే పాప్యులేషన్ స్టెబి లైజ్ అవుతుంది. లేకపోతే ఉన్న లెవల్ కంటే తగ్గుతుంది అనుకోను. కాబట్టి దానిని దృష్టిలో ఉంచుకుని అవసరమైన ప్రయారిటీ మెజర్స్ తీసుకుంటూనే ఈ రిజల్యూషన్‌లో ఒక చిన్న అబ్జర్వేషన్ చేయడానికి అవకాశం ఉన్నదేమో చూడమని చెబుతున్నాను. నా అబ్జర్వేషన్ ఏమంటే Instead of temporarily freezing … means. 2026 కాకుండా … it should be here eternally, till the country exists. కారణం ఏమంటే ఎల్లకాలం ఎప్పటికైనా కూడా వారి పాప్యులేషన్ పెరుగుతుంది కాబట్టి 545 సీట్లు 1000 అయ్యి మనకు 42 సీట్లు ఉన్నా నష్టం లేదు. 545 సీట్లు 42 కాకుండా 25 కాని 30 కాని అయితే నష్టం. కాబట్టి అ విధంగా కాకుండా ఉండడానికి ఎటర్నల్‌గా ఈ విధంగా ఫ్రీజ్ ఉండాలి. ఆ విధంగా కాకుండా ఒక చిన్న అబ్జర్వేషన్ పంపగలిగితే బాగుంటుందని చెబుతున్నాను. హౌస్ కన్సిడరేషన్‌లోకి తీసుకోమని కోరుతున్నాను.

డా. ఎమ్. వి. మైసూరా రెడ్డి :- అధ్యక్షా, పార్లమెంటు ఉభయ సభలలో 81 ఎమెండుమెంటు బిల్లును ర్యాటిఫై చేయాలని ఈ రిజల్యూషన్ మా ముందుకు తెచ్చారు. మా పార్టీకి సంబంధించి ఈ బిల్లును ఉభయ సభలలో సపోర్టు చేశారు. సపోర్టు చేయడమే కాకుండా స్టాండింగ్ కమిటీకి మా పార్టీ తరపున చైర్మన్‌గా ప్రణబ్ ముఖర్జీ గారు ఉన్నారు. వారే డ్రాఫ్ట్‌ను తయారు చేశారు. ఈ ఎమెండుమెంటు బిల్లును మేము పాస్ చేయవలసిన అవసరం ఉంది. సపోర్టు చేయక తప్పదు. తప్పకుండా సపోర్టు చేస్తాము. 55 ఎమెండ్‌మెంట్ కాని, 81 కాని, 82 కాని 330, 332 ఆర్టికల్స్‌కు సంబంధించి ఎమెండ్‌మెంట్స్ మా పార్టీ కి అభ్యంతరం ఉండదు. 81 గురించి మా లీడర్ గారు చెప్పారు. 81 ఆర్టికల్ 2026 వరకూ ఫ్రీజ్ చేశారు. ఫ్యామిలీ ప్లానింగ్ అనే ఇన్‌కన్సెక్షన్ పెట్టారు. 81, 82 కూడా అనుకుంటా. అంతే కాకుండా దక్షిణాది రాష్ట్రాలలో ఫ్యామిలీ ప్లానింగ్ ఎఫక్టివ్‌గా పని చేస్తున్నది. ఉత్తరాంధ్రలో పని చేయడం లేదు. కాబట్టి దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకూడదు అని ఇది 2026 వరకు ఫ్రీజ్ చేశాము అన్నారు. మా లీడర్ గారు ఎక్స్‌ప్రెస్ చేసినట్లు అప్పటికి కూడా ఏమైనా ఫ్యామిలీ ప్లానింగ్ ఇంప్లిమెంట్ చేయకపోతే పరిస్థితి ఏమిటి అన్నది ఒక ప్రశ్న లేవనెత్తారు. కాని ఇది ఎప్పటికైనా సమస్యే. 2026 లో ఈ అర్టికల్ ఛేంజ్ చేయకపోవచ్చు. ఇది ప్రధానంగా దృష్టిలో పెట్టుకుంటే మంచిది అని నా అభిప్రాయం. అది 332 కి లింక్ అయితే కూడా మాకు అభ్యంతరం లేదు. జనాభా లింకు 332 కి లేదు. వారికి ఎక్కువ ఇచ్చినా మాకు అభ్యంతరం లేదు. 172(2) ఆర్టికల్ కి సంబంధించి, ఇక్కడే రాష్ట్రానికి సంబంధించిన సమస్య ఉంది. ఎందుకంటే … it says " for the purpose of Clause-I, each State shall be divided into three or four constituencies in such a manner that the ratio between the population of each constituency and the number of seats allowed to it shall so far as practicable".. Sir, " so fare as practicable"…అని ఉంది. ఎంత ప్రాక్టికబుల్ అవసరం అవుతుందో అంత ప్రాక్టికబుల్ గా త్రూ అవుట్ సేమ్ ఉండాలి. మనకు 294 సిగ్మెంట్స్ ఉన్నాయి. ఈ ఎమెండుమెంటు ప్రకారం అయితే అన్ని ప్రాంతాలలో ప్రాక్టికబుల్‌గా సమానంగా ఉందా అన్నది వ స్తుంది. మా పార్టీ నుంచి స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా ఉంటూ కూడా డ్రాఫ్ట్ బిల్లు అయిన తరువాత కూడా చైర్మన్ గారు రాజ్యసభ డిబేట్‌లో పాల్గొంటూ ఒక అబ్జర్వేషన్ ఇచ్చారు. దానిని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

సా. 5.20

There is a necessity to participate in this debate for a particular purpose. అని చెప్పారు సర్. ఉత్తరాంచల్‌కి సంబంధించి, అది కొత్త రాష్ట్రం కాబట్టి ప్రభుత్వం దృష్టికి రాకపోవచ్చు. ఉత్తరాంచల్‌లో 70 సీట్స్ వున్నాయి. 1971 సెన్సస్ ప్రకారం హిల్ ఏరియాస్‌లో ఎక్కువ పాపులేషన్ వుంది కాబట్టి హిల్ ఏరియాస్‌లో సీట్స్ ఎక్కువ వస్తాయి. 1991 సెన్సస్ ప్రకారం హిల్ ఏరియాస్‌లో పాపులేషన్ తగ్గడం వల్ల , అక్కడ సీట్స్ తగ్గే ప్రమాదం వుందని సభ దృ ష్టికి తేవడం జరిగింది. ఆ తరువాత ఏమి జరిగిందో పూర్తి వివరాలు నా దగ్గర లేవు. ఎమెండ్‌మెంట్స్ యధాతథంగా వచ్చాయి. ఇక్కడ ఒక సమస్య వుంది. ఎందుకు చెబుతున్నానంటే, రాయలసీమ వెనుకబడిన ప్రాంతం . అక్కడ జనాభా తక్కువ వుంది. యాజ్ ఫార్ యాజ్ ప్రాక్టికబుల్ సేమ్ అన్నప్పుడు , ఇప్పటికీ సేమ్ త్రూ అవుట్ ది స్టేట్ అన్నప్పుడు, నార్త్ కోస్టల్ ఆంధ్రలోను, రాయలసీమలోను సీట్స్ తగ్గే ప్రమాదం వుంది. ఎందుకంటే అక్కడ జనాభా తక్కువ, అభివృద్ధి లేదు. పంటలు సరిగా పండడంలేదు. అందుకని అక్కడి వారు హైదరాబాదు సిటీకో, రంగారెడ్డి జిల్లాకో వలస వస్తున్నారు. తెలంగాణా, నార్త్ కోస్టల్ ఆంధ్ర, రాయలసీమ నుండి ఆ ప్రాంతాలకు వలసలు వస్తున్నారు. అందువల్ల యిక్కడ సీట్స్ పెరుగుతాయి. అందుకే చెబుతున్నాను, ఇప్పటికే రాయలసీమకు తక్కువ సీట్స్, కేవలం 50 మాత్రమే వున్నాయి. అందువల్ల అభివృద్ధి జరగడం కష్టమని, గతంలో కూడా చెప్పారు. అధ్యక్షా, శాసనసభలో తమరు చూస్తూ వుంటారు. నాగార్జునసాగర్ మోడ్రనైజేషన్ అంటే ప్రభుత్వం నెత్తికెత్తుకొని చేస్తుంది. తెలంగాణా ఎంఎల్‌ఏలు లేచి గొడవచేస్తే, సియం భయపడి శంఖుస్థాపనలు ఎనౌన్స్ చేస్తున్నారు. నేను తెలంగాణా అభివృద్ధి చెందాలనే కోరుకుంటున్నాను. నేను వ్యతిరేకించడం లేదు. ఆంధ్రలో స్ట్రెంగ్త్ వుంది కనుక ఏ ముఖ్యమంత్రి వచ్చినా కాస్త భయపడతారు. ఏ పార్టీ అధికారంలో వున్నా కాస్త భయపడతారు. రాయలసీమలో, నార్త్ కోస్టల్ ఆంధ్రలో తక్కువ మంది ఎంఎల్‌ఏలము వున్నాము. కొద్ది మందిమి వున్నందున మావి ఊకదంపుడు ఉపన్యాసాలని అనుకుంటారు. ప్రభుత్వం ఈ ప్రాంతపు ప్రాధాన్యతల పట్ల దృ ష్టిసారించడం లేదు. నేను ఏదో వూరికే చెబుతున్నాననుకుంటే పొరబాటు. మనం ఈ రిజొల్యూషన్‌ను యధాతథంగా పాస్ చేసి పంపించాలి, లేదా ఈ శాసనసభ రిజెక్ట్ చేయవలసిందే. నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఈ ఆర్టికిల్స్ మీద అబ్జర్వేషన్ వుండాలి కాబట్టి తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ క్లాజ్‌లో యాజ్ ఫార్ యాజ్ ప్రాక్టికబుల్ అని వుంది కాబట్టి, రాయలసీమలోను నార్త్ కోస్టల్ ఆంధ్రలోను సీట్స్ తగ్గకుండా ప్రభుత్వం రూల్స్ ఫ్రేమ్ చేసే సందర్భంగా శ్రద్ధ తీసుకుంటుందనే వుద్దేశంతో చెబుతున్నాను. వీలు వుంటుందో, లేదో అనే టెక్నికాలిటీస్ జోలికి నేను పోవడం లేదు. ఎందుకు యిది మిస్ అయ్యారో నాకు తెలియదు. మిగతా రాష్ట్రాల్లో కూడా చాలా చోట్ల ఈ ప్రమాదం సంభవించే అవకాశం వుంది. ఇప్పుడు నేను చెప్పగలిగింది, ఈ శాసనసభ చేయగలిగింది ఏమీ లేదు. అయినా తమ దృష్టికి తీసుకువస్తున్నాను. సర్కార్, రాయలసీమ ప్రాంతాలు రెండూ కలిసే సందర్భంగా శ్రీబాగ్ ఒప్పందం కుదుర్చుకున్నారు. వెనుక బడిన ప్రాంతం పైకి రావాలన్నప్పుడు తమకు ఎక్కువ ప్రాధాన్యత వుండాలనేది శ్రీబాగ్ ఒప్పందం సారాంశం . కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీ డిబేట్స్‌లో ఈ సమస్య ప్రస్థావనకు వచ్చింది. అందరు సభ్యులు దీన్ని సపోర్ట్ చేశారు. అధ్యక్షా, ఆనాడు ఏమి జరిగిందో తమ దృష్టికి తీసుకువస్తున్నాను. కాన్‌స్టిట్యూషన్‌ను ఫ్రేమ్ చేసేటప్పుడు కోస్తా ప్రాంతానికి చెందిన రంగాగారు అయితేనేమి, , నాగప్పగారు, కృష్ణస్వామి భారతి గారు, వీరంతా ఈ ఐడియాను ప్రాజెక్ట్ చేశారు. కృష్ణస్వామి భారతి గారు డిబేట్స్‌లో పేర్కొన్న అంశాలను నేను తమ దృష్టికి తీసుకువస్తాను. Quote - I must inform this House certain important matters in this connection. Madras is a composite province consisting of four linguistic areas. Madras, Malabar, Karnataka and there are 5 districts known as Rayalaseema in Andhra Pradesh, which are really backward and which deserve several encouragements. There has been some understanding between two groups of Andhra areas with reference to this matter- unquote. Sir, Rayalaseema consists of 5 districts, but, బళ్లారి యిప్పుడు కర్నాటకకు పోయింది. Again he said that these districts are scarcely populated and they very rightly claim some weitage and care. ..అని చెప్పారు.

తరువాత నాగప్పగారు చెప్పారు.  " This is very important point, especially from the point of view of the representatives of Rayalaseema. I do understand the weitage being asked for other things. But this is not a communal weitage, or weitage being asked for social or political backwardness. But this is economically an area that has been backward for centuries and aegies and that is why representation should be given to this area to enable the representatives of this area to fght for their future." అని కూడా చెప్పారు. నేను పార్లమెంట్‌లో జరిగింది చెప్పడం లేదు. రంగాగారు కూడా మెమోరబుల్ స్పీచ్ చెప్పారు. అది చదవమంటే చదువుతాను, ఐదు నిముషాల టైమ్ పడుతుంది.

// ఇంటరప్షన్స్ //

కౌల్ అండ్ షక్‌ధర్ కాదు. మంత్రిగారు కౌల్ అండ్ షక్‌ధర్ అనుకుంటున్నారు. ఇది కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీ డిబేట్స్ నుండి చెబుతున్నాను. ఆ దినం వారు చర్చించి తీర్మానాలు చేశారు. ఈ దినం మాడిఫై చేసినవి మాత్రమే మన దగ్గరకు వచ్చాయి. అధ్యక్షా, మీరు కోస్టల్ ఆంధ్రానే, మంత్రిగారు కూడా కోస్టల్ ఆంధ్రానే. నేను రాయలసీమ వాడిని. అధ్యక్షా, ఇది మనకు సంబంధించిన సమస్య.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి: మధ్యలో తెలంగాణాను మర్చిపోతున్నారు.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: తెలంగాణాను మరచిపోతే వారు ఊరుకునేటట్లు లేరు.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మైసూరారెడ్డి గారు మాట్లాడుతూ రాయలసీమ వెనుకబడిన ప్రాంతం, నార్త్ కోస్టల్ ఆంధ్ర వెనుకబడిన ప్రాంతం అని చెప్పారు. వారు తెలంగాణా విషయంలో సైలెంట్‌గా వుండడంవల్ల రాంగ్ సిగ్నల్స్ బైటికి పోతున్నాయి. మాకు సీట్స్ పెరుగుతాయి, నేను కాదనడం లేదు. మైగ్రేట్స్ అక్కడి నుండి యిక్కడికి వస్తే పాపులేషన్ పెరుగుతుంది, సీట్స్ పెరుగుతాయి. గెలిచే వారు కూడా వారే వుంటారు. వారు శ్రీబాగ్ ఒప్పందం గురించి చెప్పారు. దాన్ని యధాతధంగా అమలు చేస్తే మొట్టమొదట బాగుపడేది తెలంగాణా. తెలంగాణాకు డెప్యూటీ సియం పదవి యిస్తామన్నారు, యిప్పించండి. అంతే కాకుండా ప్రపోర్షనేట్‌గా డబ్బు ఖర్చు చేయాలని, యిక్కడ కలెక్ట్ చేసిన డబ్బు యిక్కడే ఖర్చు చేయాలని అన్నారు. అవన్నీ యిప్పించండి అధ్యక్షా. హైదరాబాద్ ఫ్రీ జోన్ అన్నారు సిక్స్ పాయింట్ ఫార్ములా విషయంలో. ఫ్రీ జోన్ అని ఎందుకు అన్నారు? మిగతా రాష్ట్రాలవారు కూడా మైగ్రేట్ అవుతారు కనుక, పాపులేషన్ పెరుగుతుంది కనుక ఫ్రీ జోన్ అన్నారు. ఎంఎల్ఏల సీట్స్ విషయానికి వచ్చినప్పుడు యిక్కడి వారు ఎంఎల్ఏలు కాలేదు. ఎక్కడ నుండో వచ్చి మైగ్రేట్ అయినవారు ఎంఎల్ఏలు అయినారు. వారు సమాధానం చెప్పాలి. మైగ్రేషన్ ఈజ్ డిఫరెంట్. అర్బనైజేషన్ ఈజ్ డిఫరెంట్. కృష్ణా, గుంటూరులలో కూడా సీట్స్ పెరుగుతున్నాయి. దానికి మైసూరారెడ్డిగారు సమాధానం చెప్పాలి. తెలంగాణాలో సీట్స్ ఎక్కువ పెరుగుతున్నాయని, అభివృద్ధి జరుగుతున్నదనే యింప్రెషన్ వచ్చే విధంగా టాపిక్ డైవర్ట్ చేయవద్దు . సంఖ్యాబలం వుంది కాబట్టి దబాయిస్తున్నారనే యింప్రెషన్ కూడా సరి అయినది కాదు. తెలంగాణా ఎంఎల్ఏలకు దబాయించే అలవాటు లేదని తమ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

సా.5.30

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, రిజొల్యూషన్ చాలా త్వరగా పాస్ కావాలనే యోచనతో యింద్రసేనారెడ్డిగారు వున్నారు. వారి నియోజకవర్గం పెద్దది కాబట్టి బర్డెన్ తగ్గించుకోవాలని వారు అనుకుంటున్నట్లుంది. నేను తెలంగాణా అభివృద్ధికి వ్యతిరేకిని కాదు. నేను తెలంగాణా అభివృద్ధి కావాలనే కోరుతున్నాను. తెలంగాణాలో సీట్స్ యధాతథంగా వుంటున్నాయి కాబట్టి ఆ జోలికి పోలేదు. రాయలసీమలో స్థానాలు తగ్గిపోయే ప్రమాదం వుంది.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, సీక్రెసీ ఆఫ్ బిగ్ కాన్స్టిట్యుయెన్సీ ఏమిటో వారికి తెలియదు. పెద్ద పెద్ద కాన్స్టిట్యుయెన్సీస్ అయిన ఖైరతాబాదు, మేడ్చెల్‌లలో ఈజీగా గెలుస్తున్నాము. ఎక్కువ మందికి పని చేస్తాము, ఎక్కువ కష్టపడతాము. ఎడ్వాంటేజ్ వుంది. నా కాన్స్టిట్యుయెన్సీలో ఎక్కువ పాపులేషన్ వుంది. పోలీస్ స్టేషన్స్ ఎక్కువ వున్నాయి. పనులు, డబ్బు ఖర్చు కూడా ఎక్కువే. జనం ఎక్కువ మంది వస్తారు. మైసూరారెడ్డికి ఒక విషయం తెలియదు. నా కాన్స్టిట్యుయెన్సీలో ప్రజల నుండి జన్మభూమి ప్రోగ్రామ్ క్రింద రు. 10 కోట్లు కలెక్ట్ చేసి వాటర్ కనెక్షన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మొదలైనవి ప్రజల యిన్‌వాల్వ్‌మెంట్‌తో చేశాము. పెద్ద కాన్స్టిట్యుయెన్సీలలో కొత్తవారు పోటీ చేస్తే నియోజకవర్గం మొత్తం తిరిగడానికే సమయం సరిపోదు. ఆ విషయం వారు గుర్తుంచుకోవాలి.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: పెద్ద నియోజకవర్గాలకు సంబంధించి ఎడ్వాంటేజ్ వుంది, డిజ్ఎడ్వాంటేజ్ వుంది. పోలీస్ కేసులకు సంబంధించి ఆ పోలీస్ స్టేషన్ కాదు ఈ పోలీస్ స్టేషనని, ఈ పోలీస్ స్టేషన్ కాదు ఆ పోలీస్ స్టేషన్ అని చెప్పవచ్చు. చిన్న కాన్స్టిట్యుయెన్సీలో అది వీలు కాదు. నేను ఎవరికీ వ్యతిరేకం కాదు. తెలంగాణాకు కాని, కోస్టల్ ఆంధ్రాకు కాని వ్యతిరేకిని కాదు. ఇప్పటికే తక్కువ సీట్స్ వున్నాయి. కాబట్టి ఉన్న సీట్స్ వూడగొట్టుకోకండి మహానుభావా అని మాత్రమే చెబుతున్నాను. రంగాగారు, నాగప్పగారు, కృష్ణస్వామి భారతిగారు చెప్పింది ఇక్కడ ఉటంకిస్తున్నాను. "We are all in favour of general principle that as far as possible there should be no distinction within the same State, between one constituency and another as far as its quota of representation in local legislature is concerned. But at the same time, there are certain special needs for certain areas based upon their social and economic conditions excluding communal consideration, religious consideration, any anti national or unnational consideration in regard to which certain special provisions have to be made to enable the people of the politically and economically backward and underdeveloped areas to stand on their own legs to minimise the distinction between them and other more advanced areas if mere principle of uniformity were to be accepted. Sir, as Mr. Nagappa has just now told you the representatives of these two sections of Andhradesham had met together in 1937 and come to an amicable settlement amongst themselves".పాపం ఇంద్రసేనారెడ్డి గారికి శ్రీబాగ్ ఒప్పందానికి, జెంటిల్‌మెన్ ఎగ్రీమెంట్‌కు తేడా తెలిసినట్లు లేదు. తేడా లేకుండా మాట్లాడుతున్నారు. నేనేమీ అనడం లేదు. "I need not go into the details in respect of population of their areas. But it is true that one area known as Cirkar is very thickly populated and other area is known as Rayalaseema is very thinly populated . The Cirkar is also economically and climatically a little more advanced than Rayalaseema".

**CHAIRMAN:** We are prepared to talk on the subject. But it is more academic.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: సర్, ఇటువంటివి క్షుణంగా చర్చించాలి. త్వరపడి చేయడంవల్లనే యిటువంటివి వస్తూ వుంటాయి. ఐదు నిముషాలు ఎక్కువ టైమ్ తీసుకున్నా బాధపడకూడదు. ఇవన్నీ పెద్దవారు చెప్పినవి, నేను చెబుతున్నవి కాదు.

"Therefore, these people have agreed amongst themselves that from out of usual quota of representatives that Cirkars should be entitled according to the principle of uniform representation as between one constituency and another. They would like to give away portion and distribute it between the districts of Rayalaseema as per their own population basis." This is an agreement that was reached in the Presidential Congress Committee presided by .....sir. వారందరూ ఆ దినం దృష్టికి తీసుకువచ్చారు. ఏమి జరిగిందో తెలియదు గాని '' పంచపాండవులు అంటే మంచం కోళ్ల లాగా నాలుగు అని చెప్పి రెండు వేళ్లు చూపినట్లు'' కుదించడం

జరిగింది. యాజ్ ఫార్ యాజ్ పాజిబుల్ అని వుంది కాబట్టి రూల్స్ వచ్చినప్పుడు సీట్స్ తగ్గకుండా చూడవలసిందిగా కోరుతున్నాను. ఎమెండ్‌మెంట్స్ కొరకు తెచ్చిన రిజొల్యూషన్‌కు సంపూర్ణంగా మద్దతు తెలుపుతున్నాను.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మైసూరారెడ్డిగారు నా పేరు ప్రస్థావించారు. మైసూరారెడ్డిగారు చెప్పినట్లుగా శ్రీబాగ్ ఒప్పందానికి, జెంటిల్‌మెన్ ఒప్పందానికి తేడా తెలియక కాదు. మాటల్లో కాకుండా, వారు చెప్పినవన్నీ చేయాలని చెప్పాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, మైసూరారెడ్డి గారికి ప్రతి సెషన్‌లో ఒక కథ చెప్పడం అలవాటు. ఎందుకో ఈ సెషన్‌లో కథ చెప్పలేదు. వారు ఇంతకుముందు సెషన్‌లో చెప్పిన కథ జ్ఞాపకం వుంది. వారు రెండావుల కథ చెప్పారు. ఇద్దరు కలిసి ఆవులుకొందామనుకుంటారు. వారు '' నువ్వు ఒక ఆవు కొను. నేను ఒక ఆవును కొంటాను. భూమికొని గడ్డి పెట్టుకుందాము. నీ ఆవు ముందు మేతకు వెళ్లాలా? నా ఆవు ముందు మేతకు వెళ్లాలా'' అని దెబ్బలాడుకుంటారు. ఆవు కొన్నదీ లేదు. భూమి కొన్నదీ లేదు. ఆవులను మేపిందీ లేదు. '' నీ ఆవుముందా, నా ఆ వు ముందా '' అని తగాదా పెట్టుకొని తన్నుకున్నట్లుగా వుంది. సీట్స్ ఎప్పుడు వస్తాయి? డిలిమిటేషన్ ఏమిటి? ఈ రిజొల్యూషన్‌కు సంబంధించి మనం చేయగలిగింది ఏమీ లేదు. ఇది కాన్‌స్టిట్యూషనల్ ఎమెండ్‌మెంట్ అని అందరికి తెలుసు. ఇది పార్లమెంట్ ఉభయసభల్లో పాస్ అయిన ఎమెండ్‌మెంట్. మీ పార్టీకి చెందిన ప్రణబ్‌ముఖర్జీగారు డ్రాఫ్ట్ చేసిన వ్యవహారం వుంది. అందరూ యాక్సెప్ట్ చేశారు. హాఫ్ ఆఫ్ ది అసెంబ్లీస్ ర్యాటిఫై చేయాలి కాబట్టి చేస్తున్నాము. వారి వారి అభిప్రాయాలు చెబితే వ్రాసుకుంటారు. రికార్డులలో పెట్టుకుంటారు. దీనికి యింత రామాయణం, రాద్ధాంతం చేస్తున్నారు. తెలంగాణా, రాయలసీమ, ఉత్తరాంధ్ర, స్పీకర్‌కు మాకు సీట్లు పోతాయి, మధ్యలో తెలంగాణా అంశం, యిదంతా ఎలా వుందంటే రెండావుల కథ లాగా వుంది. ఇప్పటికే యాక్సెప్ట్ అయింది. ఇంకా చాలా బిల్స్ వున్నాయి. దీన్ని త్వరగా పూర్తి చేసుకొని, మిగతా బిల్స్‌కు పోవలసిందిగా రిక్వెస్ట్ చేస్తున్నాను.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, వారు నా పేరు తీసుకొని కథ చెప్పారు. రెండావుల కథ నేను ఎప్పుడూ చెప్పలేదు. హోంమినిస్టర్‌గారికి, అప్పనంగా హోం మినిస్టర్ అయినందున దిక్కు తోచడం లేదు. ఆయన తొందరలో వున్నారు. ఆర్టికల్ 170లో రెండవ క్లాజ్ చూడండి. ఎక్కడా సంబంధం లేదు. యాజ్ ఫార్ యాజ్ ప్రాక్టికబుల్ అన్నారు. అందువల్ల ప్రభుత్వం గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ,వెనుకబడిన ప్రాంతాలలో సీట్లు పోకుండా చూడండని చెప్పాను.

సా.5.40

డా. కె. లక్ష్మణ్ :- అధ్యక్షా, పార్లమెంట్ ఉభయ సభలు పాస్ చేసిన రాజ్యాంగ 91వ సవరణ బిల్లుకు నేను సంపూర్ణ మద్ధతు ప్రకటిస్తున్నాను. ఈ బిల్లు చర్చ సందర్భంగా ఇక్కడ సభ్యులు వ్యక్తం చేసిన అనుమానాలు, ఆందోళనలు గురించి ఇంతకుముందే పార్లమెంట్‌లో జరిగిన సందర్భంలో కూడ వ్యక్తమయ్యాయి. వాటన్నింటిని కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొనే ఈ సవరణ బిల్లును ఆమోదించడం జరిగింది. ముఖ్యంగా కుటుంబ నియంత్రణ విషయంలో తు.చ. తప్పకుండా అమలు చేసే మన వంటి రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య తగ్గకూడదనే ఉద్దేశ్యంతోనే అసెంబ్లీ , పార్లమెంట్ సీట్ల సంఖ్యను 2026 సంవత్సరం వరకు ఫ్రీజ్ చేస్తూ ఈ బిల్లును పార్లమెంట్ పాస్ చేయడం జరిగింది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సీట్ల సంఖ్య ఏ మాత్రం తగ్గకూడదనే ఉద్దేశ్యంతోనే దీనిని పాస్ చేయడం జరిగింది. పెరుగుతున్న జనాభా విషయంలో ఉన్న వ్యత్యాసాలను తొలగించాలని దీని యొక్క ఉద్దేశ్యం . 1998 పార్లమెంట్ ఎలక్షన్స్‌ను ఒకసారి చూసినట్లయితే, ఢిల్లీలో అవుటర్ ఢిల్లీ నియోజకవర్గంలో ఓటర్ల

సంఖ్య 29.3 లక్షలు కాగా, చాందినీ చౌక్ నియోజకవర్గంలో 3.7 లక్షల ఓటర్లు ఉన్నారు. ఈ విధంగా ఒక నియోజకవర్గానికి మరొక నియోజకవర్గానికి ఓటర్ల సంఖ్యలో చాల వ్యత్యాసాలున్నాయి. అంతేకాకుండా, 1991 జనాభా ప్రాతిపదికను పరిగణనలోకి తీసుకొంటే, ఎస్.సి., ఎస్.టి. సంఖ్య కూడ తదనుగుణంగా పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వల్ల ఈనాడు ఎస్.సి.లకు ఉద్దేశించిన 39 సీట్లు 44 వరకు పెరిగే అవకాశం ఉంది, యాజ్ ఫార్ యాజ్ మై నాలెడ్జి గోస్. ఆ విధంగా దూరదృష్టితో ఈ రాజ్యాంగ సవరణను తీసుకొని రావడం జరిగింది. విద్య, ఉద్యోగ రంగాల్లోనే కాకుండా రాజకీయంగా కూడ ఎస్.సి., ఎస్.టి.లకు సముచిత స్థానం కల్పించేందుకు, పార్లమెంట్‌లో కూడ వారిని అత్యధిక సంఖ్యలో భాగస్వాములను చేయాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇంతకు ముందు కొంత మంది గౌరవ సభ్యులు ప్రస్తావించారు ప్రాంతాల వారీగా ఉన్న వ్యత్యాసాల గురించి. ఈనాడు రంగారెడ్డి జిల్లా చాల వెనుకబడిన జిల్లా . ప్రస్తుతం అక్కడ ఆరు మంది శాసనసభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. భవిష్యత్‌లో ఈ బిల్లు వల్ల ఆ సీట్ల సంఖ్య 12కు పెరిగే అవకాశం ఉంటుంది. అదే విధంగా ప్రస్తుతం జిల్లాకు 6 మంది ఎం .పి. లు ఉన్నప్పటికీ , వారు జిల్లా అంతటా పూర్తి
ప్రాతినిధ్యం వహించడం లేదు. అయితే ఈ బిల్లు వల్ల స్వయంగా రంగారెడ్డి జిల్లాకే చెందిన పార్లమెంట్ సభ్యులు ఎన్నికయ్యే అవకాశం వస్తుంది. ఈ విషయాలన్నింటిని పరిగణనలోకి తీసుకొనే కేంద్ర ప్రభుత్వం ఈ అమెండ్‌మెంట్ బిల్లును తీసుకొని రావడం జరిగింది. 2026 సంవత్సరం వచ్చే నాటికి అప్పుడు ఉండే పరిస్థితులను కూడ పరిగణనలోకి తీసుకొని, చర్యలు తీసుకొంటే బాగుంటుందని సూచిస్తూ, మరొక్కసారి ఈ అమెండ్‌మెంట్ బిల్లును సమర్థిస్తున్నాను.

**SRI AKBARUDDIN OWAI**SI (Chandrayangutta): Chairman sir, our M.I.M. party supports the resolution of the Constitution 91st amendment Bill. The object of this Bill is to boost the population control measures. This amendment in a way pleases the Lok Sabha and the Assembly seats at the current level till 2026. Sir, there are few Members in the Lok Sabha whose voters are more than 13 lakhs and there are also few Members in the State Legislative Assebly whose voters are more than 6-7 lakhs. There are few constituencies which have electorate of one lakh. With this Bill, the voters are going to be equally distributed and the same is being mentioned here in this Constitution amendment "that every elected Member of the Legislative Assembly of the State shall have as many votes as multiplied by one thousand dividing the population of the State by the total number of elected Members of the Assembly". So with this, all the constituenci e going to get equal number of voters. Our party supports this resolution and also let us hope and pray that what we could have achieved in 25 years back will achieve in the coming 25 years by controlling population of this country.

Lastly, I want to submit that I was just going through the speeches of the Hon'ble Members of the Lok Sabha and I found very interesting point. One Member was mentioning that people of China have more than three thousand representatives representing them in the House like Lok Sabha in India. So I hope our State does not come to that stage. All of us should control population of this country. And we support this resolution which has to be ratified by this House.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ : అధ్యక్షా, 91వ రాజ్యాంగ సవరణ బిల్లు ......

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, ఇది ఇంపార్టెంట్ కానిస్టిట్యూషనల్ అమెండ్‌మెంట్ బిల్లే . దీనిని మనం ర్యాటిఫై చేయవలసిందే. అంచేత పార్టీ లీడర్సే కాకుండా, ఆయా పార్టీలకు చెందిన ఒక్కొక్కరికి అవకాశం ఇస్తే బాగుంటుంది. ఇప్పటికే ఇంచుమించు గంటన్నర సమయం అయింది. ఆ యా పార్టీలకు చెందిన వారు అభిప్రాయాలు చెప్పారు. దట్ ఈజ్ ఎనఫ్ మోర్. ప్రతి పార్టీలోనూ కావలసినంత మందికి మాట్లాడేందుకు అవకాశం ఇస్తే, మిగతా బిల్లులు కూడ మనం పాస్ చేసుకోవలసి ఉంది. I request the Chairman to confine to the time.

శ్రీ డి. ఎస్.రెడ్యానాయక్ :– అధ్యక్షా, ఈ 91వ రాజ్యాంగ సవరణ బిల్లును నేను సమర్థిస్తున్నాను. 1991 జనాభా లెక్కల ప్రకారం ఎస్.సి., ఎస్.టి. జనాభా ఎంత ఉందో దానికనుగుణంగా శాసనసభలో గాని, లోక్‌సభలో గాని సీట్లు పెంచడానికి అవకాశం ఉంటుంది. అది చాల హర్షించదగిన కార్యక్రమం . అదే విధంగా ఒక నియోజకవర్గంలో జనాభా అధికంగా ఉంటే, మరో నియోజకవర్గంలో తక్కువగా ఉంటుంది. దానిని సరిచేయడానికి ఈ బిల్లు అవసరమైనదే. కాబట్టి ఈ రాజ్యాంగ సవరణ బిల్లుకు నేను మద్దతు తెలుపుతున్నాను. అదే విధంగా సత్వరమే డీ–లిమిటేషన్ కమిటీలను ఏర్పాటు చేసే కార్యక్రమం చేపట్టాలని కోరుతున్నాను. వచ్చే శాసనసభ, లోక్‌సభ ఎన్నికలకల్లా దీనిని అమల్లోకి తేవాలని నేను గట్టిగా డిమాండ్ చేస్తున్నాను. ఆ మాదిరిగా ప్రభుత్వం తీర్మానం పాస్‌చేసి, కేంద్ర ప్రభుత్వాన్ని కోరితే బాగుంటుంది.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు :– అధ్యక్షా, గౌరవ సభ్యులందరూ ఈ తీర్మానాన్ని బలపరిచారు. చాల సంతోషం . మన రాష్ట్రంలో మన అదృష్టం అధ్యక్షా . పాప్యులేషన్ కంట్రోల్ విషయంలో అన్ని పార్టీలు కలసి ఆ ప్రోగ్రామ్‌ను ముందుకు తీసుకొనివెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నారు. అందులో భేదాభిప్రాయం లేదు. బహుశా ఇటీవలనే మన పాప్యులేషన్ గ్రోత్ స్లో డౌన్ కావడం అయింది. 2020 సంవత్సరం వరకు ఈ ట్రెండ్స్ ఇలాగే కంటిన్యూ అయితే 9 కోట్ల దగ్గరకు మన రాష్ట్ర జనాభా స్టెబిలైజ్ అయ్యే అవకాశం ఉంటుంది.
సా.5.50

We have taken the motivation route. గౌరవ ప్రతిపక్ష నాయకులు ఈ స్టేట్ గురించి మాట్లాడేరు. ఉద్దేశ్యం మంచిదే అయినా దాదాపు క్వార్టర్ సెంచరీ ముందు సంజయ్ గాంధీ మోటివేషన్ రూట్ తీసుకోకుండా బలవంతంగా రూట్ తీసుకోవడంతో ఒక ఎవర్షన్ వచ్చి, వారు ఆపరేట్ చేసే చోట్ల డయామెట్రికల్లీ ఆపోజిట్ రిజల్టు వచ్చిందని నా అభిప్రాయం. అందుకోసం it is necessary to take the people along with us in such a programme and since this House is not divided on this, మనకు ఇది ఒక శుభ సూచకమని నా భావన. సౌత్ ఇండియాలో పాప్యులేషను స్టెబిలైజ్ అయ్యేట్లు కనిపిస్తోంది. అయితే ఈ స్టెబిలైజ్ అయ్యే పాపులేషను వల్ల రాష్ట్రాలు నష్టపడిపోతాయనే ఒక భావన ఉంది. Like 11th Finance Commission సూర్యనారాయణ గారు కూడా మాట్లాడేరు. So, as far as population is concerned, Parliament in its wisdom has decided these political dis-advantages. రాష్ట్రంలో ఇటువంటి పొలిటికల్ డిసెడ్వాంటేజెస్ రాకూడదనే ఉద్దేశంతో ఇలాగ పెట్టడం జరిగిందని మేము భావిస్తున్నాము.

అలాగే సురేష్‌రెడ్డి గారు మాట్లాడుతూ, రాష్ట్ర శాసన సభలో టైము చాలడం లేదని రోజులు పెంచాలని ఒక సూచన చేయడం కూడా జరిగింది. అలాగే కొందరు టైము ఎట్లా వినియోగించుకుంటున్నామో ఎనలైజు చేయాలని అన్నపుడు, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతి తక్కువ రోజులు కూర్చున్నవి చూస్తే 13 రోజులు 1962లో కూర్చున్నాము. అతి ఎక్కువ రోజులు 1958లో 78 రోజులు మనం కూర్చున్నాం. అయితే కూర్చోవడం అనేది ఒక ప్రక్కన ఉంచితే, టైము ఎట్లా వినియోగించుకోవాలి, more productivity in less time తీసుకురావాలని ..

CHAIRMAN: It is unnecessary.

(ప్రతి పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

SRI P. ASHOK GAJAPATHI RAJU: OK. I need not answer అని గౌరవ సభ్యులు చెబుతూ ఉన్నారు. అయితే ఎటర్నల్ లెజిస్లేషన్ గురించి గౌరవ ప్రతిపక్షనాయకులు ఒక సూచన ఇచ్చారు. అసలు లెజిస్లేటివ్ అసెంబ్లీ గాని, పార్లమెంటు గాని సవరణల కోసమే ఉంచిన సభలు. If there is anything eternal, I think, it is in the religion.

అందుకోసం రెలిజియస్ దానిలో సవరించే మెకానిజం అక్కడ ఇవ్వలేదు. We have to trust our people and trust our future and leave our country to their wisdom. There is nothing that we can bind them for eternity. అని తమరి ద్వారా గౌరవ సభ దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాను.

సింగిల్ చైల్డ్ norm కోసం మనం ప్రయత్నిస్తున్నాము. భేదాభిప్రాయం పెద్దగాఎవరికీ లేదు. కొన్ని డౌట్సు అయితే ఉన్నాయి. సీట్సు పెరగడానికి ఆస్కారం ఉంది కొన్ని జిల్లాల్లో. తగ్గడానికి ఆస్కారం ఉంది కొన్ని జిల్లాల్లో. This problem is real. It will happen through-out the country. So, anyway, I am thankful to all the Members to have supported this Resolution and I request that this Resolution be passed.

డా.ఎం. తిప్పేస్వామి :- అధ్యక్షా, ఒక చిన్న క్లారిఫికేషను. మినిస్టరు గారు చెబుతూ ఈ 9వ సవరణ ప్రకారం చెప్పారు. There are five Articles. ఆర్టికల్ 55, 82,170,330,332. ఇవి కాకుండా ఇంతకు ముందు 71 ఎమెండుమెంటు బిల్లు ప్రకారం అయితే గోస్వామి కమిషను చెప్పింది . There will be rotation of Constituencies. ఎస్సి, ఎస్టి లకు నియోజకవర్గాలలో రొటేషను అనేది దీనిలో ఇన్క్లూడ్ అవుతుందా లేదా?

SRI P. ASHOK GAJAPATHI RAJU: The amendment has passed by the Lok Sabha and the Rajya Sabha does not speak about rotation.

SRI N. Md. FAROOK: Sir, ఒక చిన్న సవరణ. ఇంగ్లీషులో 'మునిసిపాలిటీస్' అని వచ్చింది. కాని తెలుగులో 'నగర పంచాయతీలు' అని వచ్చింది. కాబట్టి 'నగర పంచాయతీలు' అని వచ్చినచోట 'మునిసిపాలిటీస్' అని సవరించుకోవాలని కోరుతున్నాను.

CHAIRMAN: Now, the question is:

"That this House ratifies the amendments to the Constitution of India falling within the purview of clauses (a) and (d) of the proviso to Clause (2) of Article 368, proposed to be made by the Constitution (Ninety First Amendment) Bill, 2000 as passed by the two Houses of Parliament."

(PAUSE)

The Resolution was adopted

## చట్టబద్ధ తీర్మానం

SRI N. RAGHUVEERA REDDY: Sir, I beg to move:

"That this House dis-approves the Andhra Pradesh Municipalities (Amendment) Ordinance, 2002 (A.P.Ordinance No.1 of 2002) promulgated by the Governor on 28th January, 2002."

CHAIRMAN: Motion moved.

## ప్రభుత్వ బిల్లు
## (1)2002, ఆంధ్రప్రదేశ్ పురపాలక (సవరణ) బిల్లు
## (ఎల్.ఎ.బిల్లు నెం.1/2002)

Now, I request the Minister for Municipal Administration and Urban Development to move the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2002 (LA Bill No.1 of 2002).

SRI N.Md. FAROOK (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT): Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2002 be taken into consideration."

CHAIRMAN: Motion moved.

Now, discussion on the Resolution and also consideration of the Bill.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్(ఇందుర్తి) :- ఈ బిల్లు ఏ పద్ధతి ప్రకారంగా ఇంట్రడ్యూస్ చేశారో, the Government is supposed to be responsible while introducing the Bill. But it has been introduced in the most irresponsible way. I don't blame the Minister. But the senior officers who are guiding are not proper. The very purpose of introduction of the Bill is in order to have continuity of the office of the Special Officer in the above said Palasa/Kasibugga Municipality అని చెప్పారు. కంటిన్యుటీ అంటే ఆర్డినెన్సు 29-1-02లో ఇచ్చారు. యాక్టు ఎక్స్‌పెయిర్ అయిపోయింది. అంటే 66 రోజుల తర్వాత ఆర్డినెన్సు వచ్చింది. ఆర్డినెన్సు వచ్చిన 4 నెలల తర్వాత బిల్లు ఇంట్రడ్యూస్ అయింది. అంటే, there has been a dis-continuity of 66 days. The acts and deeds done by the Commissioner during that period of 66 days cannot be ratified by a deemed provision. The Act introduced by the Hon'ble Minister clearly shows in section 2 that it shall be deemed to have come into force on 23rd November, 2001. అధ్యక్షా, ఇది మంచి పద్ధతి కాదు. గతంలో కూడా ఇటువంటి బిల్సు నాలుగైదు వచ్చినపుడు మునిసిపల్ ఎలక్షన్సు టైములో వస్తే, ఈ సభలో డిస్‌కస్ చేయడం జరిగింది. అధ్యక్షులు గవర్నమెంటుకు డైరెక్షను ఇవ్వడం జరిగింది. బాధ్యతారాహిత్యంగా బిల్సును ఇంట్రడ్యూస్ చేయడం మంచిది కాదని. దీని వల్ల లీగల్ కాంప్లికేషన్సు వస్తాయి. ఇది బాధ్యతారాహిత్యంగా ప్రభుత్వం చేస్తోంది. 66 రోజుల తర్వాత లాప్స్ అయినాక ఆర్డినెన్సు ఇష్యూఅయినాక between this Session and from the date of Ordinance issued, there was a Session during the month of December. At that time also it was not introduced. Of course టెక్నికల్ రీజన్సు ఏమిటంటే, 15 రోజులకంటే తక్కువ రోజులుంటే బిల్లు ఇంట్రడ్యూస్ చేయరు. కాని బిల్లు పాస్ కాకపోయినా ఇంట్రడక్షనుకు అబ్జెక్షను లేకపోవచ్చు. అయినా డిసెంబరులో ఇంట్రడక్షను చేయలేదు. Dis-continued effect cannot be ratified by a deemed provision. It is highly illegal. I feel, if the Hon'ble Minister is able to convince this point, we have no objection for passing of the Bill. Last time also, for other four or five Municipalities it so happened.

సా. 6 .00

ఇప్పుడు కూడా ఈ బిల్ ఇంట్రడక్షన్ అయిన తరువాత four months have already elapsed. In the month of May, this Bill is going to lapse. నాలుగు మాసాలు ఐపోయింది . 6 మాసాలు ఎక్స్‌టెన్షన్ తీసుకుంటారు . In stead of six months they could have obtained for one year so that the precious time, stationery, money, time and every thing could have been saved. It is just because we the Opposition Members suggest, they cannot ignore it. Let them take in right sense and follow our advice to avoid waste of time, energy and the scope for litigation thereby the Government may invite problems for itself. The Special Officer is already no more having continuity of power and his acts must be ratified. They could have added a term in this para 2, in stead of saying 'it shall be deemed' 'it has retrospective effect from 23rd November' అంటే సరిపోతుంది . లోకల్ ప్రాబ్లమ్స్ నోటిఫై చేస్తున్నారు . ఇది మంచి పద్ధతి కాదు . దయచేసి మంత్రిగారు వారిక్రింద పనిచేసే సీనియర్ అధికారులు, బాధ్యత కలిగి, సరైనపద్ధతిలో ఇనస్ట్రక్షన్స్ ఇచ్చి గైడ్ చేస్తే వాళ్లకు మంచిది, ప్రభుత్వానికి మంచిది అని మీద్వారా చెబుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య : ఈ బిల్లు మాత్రం చాలా చిన్నబిల్లే . దీనికి సంబంధించిన పరిస్థితి ఒకసారి ఆలోచించితే, స్థానికసంస్థలకు సంబంధించి ప్రతిసారి ఏదో ఒక దుర్దశ ఏదో ఇబ్బంది జరుగుతున్నది . మొన్నటివరకు ఎంసిహెచ్ వారికి కోర్టు ద్వారా డైరెక్షన్ ఇచ్చి బయటకు వచ్చింది . ఇప్పుడు ఉన్న మునిసిపాలిటీలకు సంబంధించి పాలసీ యాక్షన్ ఏమిటంటే, డివిజన్స్, రిజర్వేషన్లు కాకపోవడం వలన ఎక్స్‌టెన్షన్ కోసం ఎన్నికలు జరగకపోవడం మన ముందున్న సమస్య . ఏదైనాసరే సోదరుడు బొమ్మా వెంకటేశ్వర్‌గారు చెప్పినట్లు 66 రోజులు రాజ్యాంగం అనుమతించని పరిపాలన అక్కడ జరిగింది . దాని ఎఫెక్ట్ ఎట్లా ఉంటుంది ? దీనికి జరిగిన పరిపాలన మంచిచెడ్డలు దీనికి ఉన్న ఇంప్యాక్ట్ గురించి ప్రభుత్వం ఆలోచించాలి . సెపషల్ ఆఫీసర్ సిస్టం అనేది మొత్తం స్థానిక అవసరాలను గుర్తించని, స్థానికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోనిది వారిని ఇబ్బంది పెడుతుంది తప్ప ప్రజాస్వామ్యంగా ఉండదు . ఈ పద్ధతి ఎనిసార్లు చెప్పినా ప్రభుత్వానికి ఆలోచన రావడంలేదు . ఈ బిల్లుకు సంబంధించి ఏ రకంగా సమర్థించాలన్నా, ఈ రకమైన అసంబద్ధ పరిస్థితి ఉందని తమద్వారా తెలియజేస్తున్నాను .

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, పలాస కాశీబుగ్గ నగర పంచాయతీ కమీషనర్ ఇన్‌చార్జి కాలాన్ని పొడిగిస్తూ వస్తున్నాము . దీంటో ఇక్కడ ఎమెండ్‌మెంటులో చేపట్టాల్సిన స్థానాల కేటాయింపు, వార్డుల విభజన వలన లేటు అయింది అనేది సారాంశం . వాస్తవంగా మునిసిపాలిటీ ఎన్నికలు జరపడానికి నోటిఫికేషన్ రిలీజ్ అయింది . దానికి ఏ విధంగా స్టే వచ్చింది ? నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత హైకోర్టు స్టే ఇవ్వడు ఒక్క మ్యాచ్ ఫిక్సింగ్ జరిగితే తప్ప .

ఛైర్మన్ : కోర్టు డెసిషన్ అయింది . మ్యాచ్ ఫిక్సింగ్ అనడం మంచిది కాదు .

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : కోర్టు అంటేనే భయం . నేను పోను సరే . ఇటువంటి మునిసిపాలిటిలకు ఎన్నికలు నిర్వహించకుండా స్పెషల్ ఆఫీసర్‌ను కంటిన్యూ సంప్రదాయం సబబు కాదు . పదవులు లేని రాజకీయ నాయకులకు ఇవి పునరావాస కేంద్రాలుగా ఉంటాయి . ఇటువంటి పరిస్థితి జరగకుండా ఖచ్చితంగా గవర్నమెంట్ స్టే వెకేట్ చేయించి, ఎప్పుడు ఎన్నికలు నిర్వహిస్తారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను . ఎక్స్‌టెన్షన్ ఇవ్వకతప్పదు . తమద్వారా మంత్రిగారిని సమాధానం చెప్పాలని కోరుతున్నాను .

Dr. K. REVATHIPATHI: Respected Chairman Sir, regarding this Palasa/Kasibugga Municipality 2002 Bill - according to the proviso to sub section (2) of section 7 of the Andhra Pradesh Municipalities Act, 1965, appointment of Special Officer in order to perform the duties and functions, the period should be about one year. Because of the various reasons, as the period of the Special Officer of the Palasa/Kasibuygga Municipality expired by 29th January, 2002, there is every need of postponing the Special Officer period. As the Session was going on at that time, the extension of the Special Officer period was promulgated by the Governor for about six months. అయితే ఇప్పుడు మిత్రులు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు . దీనిని రిట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో చేయాలి . పలాస, కాశీబుగ్గ మునిసిపాలిటీలకి సంబంధించి కూడా ఏదో మ్యాచ్ ఫిక్సింగ్ ఉందని గౌరవసభ్యులు చెప్పారు . అయితే మిత్రులకు సవినయంగా మనవిచేస్తున్నాను . పలాస, కాశీబుగ్గ మునిసిపాలిటీలకి సంబంధించి ఏదయితే కోర్టు స్టే ఇచ్చిందో మంత్రిగారు చాలా స్పష్టంగా గౌరవ శాసనసభ్యులు ధర్మాన ప్రసాద రావుగారు ప్రశ్న వేసినప్పుడు తెలియజేశారు . తప్పనిసరిగా మార్చి 10వ తేదీలోపల ఎన్నికలు నిర్వహిస్తామని సభలో చెప్పారు . దానికనుగుణంగా ఫిబ్రవరి 18 నుండి 23 తేదీ లోపల నామినేషన్ వేయాలి . తప్పనిసరిగా మార్చి 9న ఎనికలు నిర్వహించాలని చెప్పారు . ఎలక్షన్ నోటిఫికేషన్ కూడా ఇవ్వడం జరిగింది . అయితే, అయితే గౌరవసభ్యులకు స్థానికంగా ఉన్న వాస్తవ పరిస్థితులు బహుశా వారి దృష్టికి వచ్చాయో లేదో నాకు తెలియదు గానీ, స్టే వచ్చిన కారణం ఒకసారి వెనుకకు తిరిగి చూసుకోవాలని కోరుతున్నాను . కాంగ్రెస్‌పార్టీకి సంబంధించిన వారే స్టే తెచ్చుకున్న విషయం

మీద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . తెలుగుదేశం ప్రభుత్వానికి ఎన్నికలంటే భయం లేదని ఇటీవల జరిగిన మునిసిపల్ ఎన్నికలే దానికి తార్కాణం . మీద్వారా మరొక విషయం కూడా రేపు పలాస, కాశీబుగ్గలలో జరగబోయే మునిసిపల్ ఎన్నికల్లో తప్పనిసరిగా గెలుపొందుతాము, ఎన్నికలు పోస్ట్‌పోన్ చేసుకోవలసిన అవసరం మాకు లేదనే విషయం గమనించాలని కోరుతున్నాను .

సా.6.10

ఎవరైతే ఈ రోజు కోర్టుకు వెళ్లారో, వారు కాంగ్రెస్ పార్టీ వారే అనే విషయాన్ని మరొకసారి వారికి గుర్తు చేస్తూ, ఈ రోజు గౌరవ మంత్రిగారు ప్రవేశపెట్టిన 2002 మునిసిపాలిటీల బిల్లుకు సంపూర్ణంగా మద్దతునిస్తూ, దానిని ఆమోదించవలసిందిగా మీద్వారా సభకు మనవి చేసుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను, థాంక్ యు.

శ్రీ ఎన్.ఎండి.ఫరూక్ : చైర్మన్ సర్, గౌరవ సభ్యులు వెంకటేశ్వర రావు గారు మాట్లాడుతూ it shall be deemed to have come into force from 23rd November, 2001 అన్నారు. నేను అనుకోవడం deemed to have been come into force అంటే విత్ రిట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ అనుకుంటున్నాను. వెంకటేశ్వర రావు గారు అడ్వొకేట్ కాబట్టి వారికి అనుమానం వుండవచ్చు. ఈ బిల్లు చిన్నది. జనవరిలో ఎలక్షన్స్ జరపాలనే చిత్తశుద్ధితో వున్నాము కాని నేను ఆ రోజు అసెంబ్లీలో చెప్పడం జరిగింది. కొంతవరకూ మా లోపం వల్ల అది నగర పంచాయతీగా ట్రీట్ చేయడంవల్ల 15 వార్డులుగా చేయడం జరిగింది. లేనట్లయితే మొన్న జరిగిన ఎలక్షన్స్‌తోపాటు ఇది కూడా జరిగి వుండాల్సింది. అది పొరపాటైందని గత శాసన సభ సమావేశాలలోనే చెప్పడం జరిగింది. ఈ నెల 16వ తేదీన ఎలక్షన్ కమీషనర్‌గారు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. అదే రోజున కొందరు కోర్టుకు వెళ్లడం జరిగింది. హైకోర్ట్‌కు ఎవరు వెళ్లారో నాకు తెలియదు కాని, హైకోర్టుకు వెళ్లడంవల్ల మళ్లీ స్టే రావడం జరిగింది కాబట్టి ఎన్నికలు నిలబడిపోయాయి. అందుకని ఇప్పుడు బిల్ రూపంలో పెట్టడం జరిగింది. కాబట్టి గౌరవ సభ్యులు బిల్‌ను పాస్ చేయవలసిందిగా కోరుకుంటున్నాను. అపోజిషన్ లీడర్ గౌరవ రాజశేఖర రెడ్డిగారు ఒక స్టాట్యుటరీ రిజల్యూషన్ ఇచ్చారు. దానిని విత్‌డ్రా చేసుకోవలసిందిగా వారికి విన్నవించుకుంటున్నాను.

CHAIRMAN: The question is:

"That this House disapproves the Andhra Pradesh Municipalities (Amendment) Ordinance, 2002 (Andhra Pradesh Ordinance No. I of 2002) promulgated by the Governor on 28th January, 2002"

(PAUSE)

Motion was negatived and the Statutory Resolution was last.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2002 be taken into consideration"

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

CHAIRMAN: There are no amendments to the Clauses 2, 3, 1, Enacting Formula and Long Title.

The question is:

"That the Clauses 2, 3, 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(PAUSE)

Motion was adopted and the Clauses 2, 3, 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI N.MD. FAROOK: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2002 be passed"

CHAIRMAN: Motion moved. The question is"

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2002 be passed"

(PAUSE)

Motion was adopted and the Bill was passed.

## 2. 2002, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు (సవరణ ) బిల్లు

(ఎల్.ఎ. బిల్లు నెం . 2/2002 )

SRI B. V. MOHAN REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2002 be taken into consideration"

CHAIRMAN: Motion moved. Now the discussion on the consideration of the Bill.

శ్రీ బి.వి.మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఇది చాలా స్మాల్ బిల్. ఎ.పి. మోటార్ వెహికిల్స్ టాక్సేషన్ యాక్ట్ 1963, సెక్షన్ 3 (1) ప్రకారంగా 2000 కన్నా ఎక్కువ బస్సులు వున్న సంస్థలు కాని, వ్యక్తులు కాని వున్నట్లయితే, సంవత్సరానికి వచ్చే రాబడి మీద 15 % కంటె మించకుండా టాక్స్ చెల్లించే విధానం వుంది. సెక్షన్ 4 (1) లో 3 నెలలకు ఒకసారి 4 సమాన వాయిదాలలో టాక్స్ కట్టే పద్ధతి వుంది. దానిని ప్రస్తుతం ఆర్.టి.సి. వారు ఆలోచించుకుని సంవత్సరానికి 4 కంతులు కట్టే విధానాన్ని మార్చి, నెలకు ఒకసారి కట్టే విధానాన్ని అడిగారు. మేము క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత దానికి ఒప్పుకోవడం జరిగింది.

అందువల్ల పై సెక్షన్‌కు అమెండ్‌మెంట్ చేస్తూ బిల్లును మీ ముందు వుంచడం జరిగింది. ఇది మహారాష్ట్రలో వుంది. కాబట్టి దీనిని ఒప్పుకోవాలని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ విషయం కాంకరెంట్ లిస్ట్‌లో వుంది కాబట్టి కేంద్ర ప్రభుత్వం యొక్క ఆమోదం తెలపడం జరిగిందని తెలియజేస్తున్నాను.

3 నెలలకు ఒకసారి సమాన వాయిదాల ప్రకారం కాకుండా నెలకు ఒకసారి చొప్పున 12 ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో కట్టడానికి అడిగారు, అందుచేత దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ : అధ్యక్షా, ఇది చూడడానికి స్మాల్ బిల్‌గానే వుంది కాని దీని వెనుక ప్రభుత్వ ఉద్దేశ్యం సరిగా కనపడడం లేదు. ఆర్.టి.సి. సంస్థను స్లో పాయిజన్ ఇచ్చి చంపి, ప్రైవెటైజేషన్ చేసే పద్ధతిలో వుంది. ఆర్.టి.సి. వారు ప్రభుత్వానికి కట్టేది లోన్ కాదు, ప్రిన్సిపాల్ అమౌంట్ కాదు, ఇంటరెస్ట్ అమౌంట్ కాదు. వారు కష్టపడి సంపాదించింది టాక్స్ రూపంలో ప్రభుత్వానికి కట్టడం జరుగుతోంది. 3 నెలలకు ఒకసారి కట్టలేనివాడు నెలకు ఒకసారి ఎట్లా కడతాడు? నెలకు ఒకసారి

కట్టినా, 3 నెలలకు ఒకసారి కట్టినా సేమ్ అమౌంట్ కట్టాలి. instead of paying quarterly tax, you are asking them to pay on monthly basis ఫైనాన్షియల్ రిలీఫ్ లేనే లేదు. దేశం మొత్తంలో అన్నిటి కంటె మన రాష్ట్రంలో ఈ టాక్స్ చాలా ఎక్కువగా 15 % వుంది. దాంట్లో రిలీఫ్ ఇవ్వడం లేదు ప్రభుత్వం. వారు ప్రియాంబుల్‌లోనే వ్రాసారు. The Andhra Pradesh State Road Transport Corporation has been facing severe crunch of cash flow in paying huge amount towards tax every quarter నిజమే. ఆర్.టి.సి. వారు 6 నెలల క్రిందటో, 8 నెలల క్రిందటో ఉద్యోగులకు వాలంటరీ రిటైర్మెంట్ స్కీమ్ పెడతారని, వారిని ఉద్యోగాల నుంచి తీసివేస్తారని, ప్రైవెటైజేషన్ చేసేస్తారనే ఉద్దేశ్యంతో పెద్ద ఎత్తున సమ్మె చేస్తే, కోట్లాది రూపాయల మేరకు ప్రభుత్వానికి నష్టం వచ్చింది, ప్రజలకు ఇబ్బంది అయింది. వారి మెయిన్ డిమాండ్ 15 % టాక్స్‌ను 10 % చేయమని అన్నారు. అట్లా చేస్తే, ఆర్.టి.సి. కి రిలీఫ్ వస్తుంది. అదే విధంగా ప్రభుత్వ పరంగా సీనియర్ సిటిజన్స్‌కు ఇచ్చే కన్‌సెషన్స్ కాని, ఫిజికల్లీ హాండికాప్డ్ వారికి ఇచ్చే కన్‌సెషన్స్ కాని, గవర్నమెంట్ ఎంప్లాయీస్‌కు ఇచ్చే కన్‌సెషన్స్ కాని, స్టూడెంట్స్‌కు ఇచ్చే కన్‌సెషన్స్ కాని, ఇంకా ఇతరత్రా ఇచ్చే కన్‌సెషన్స్ కాని, రీ-ఎంబర్స్‌మెంట్ చేసే ప్రయత్నం చేయండి, ఆ సంస్థను కాపాడండి.

అది కాకుండా క్వార్టర్లీ ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టడానికి బదులు మంత్లీ ఇన్‌స్టాల్‌మెంట్స్‌కు అంగీకరిస్తున్నానని అన్నారు. క్వార్టర్లీ అయితే ఇంకా వారి దగ్గర అమౌంట్ పెట్టుకోవచ్చును, వారికి ఉపయోగపడుతుంది. నెల నెలా కట్టాలి అంటే అదేమైనా తక్కువ అవుతుందా? నాకు కనపడుతున్నది, ప్రభుత్వం కేవలం మొసలి కన్నీరు కార్చి, ఆర్.టి.సి. సంస్థను ఉద్ధరిస్తున్నట్లు చెబుతోంది కాని, దానికి నిజమైన రిలీఫ్ ఇవ్వడం లేదు. ఈ అమెండ్‌మెంట్‌ను తీసుకొచ్చినంత మాత్రాన ప్రభుత్వానికి ఒరిగేది లేదు, తీసుకురాకపోతే ఆర్.టి.సి.కు మిగిలేది లేదు. ఇది ఎలా వుందంటే, నీళ్లలో వేలు పెట్టి చప్పరించినట్లుగా వుంది. దీనివల్ల వచ్చే లాభమూ లేదు, నష్టమూ లేదు. ఇది వేస్ట్ ఆఫ్ టైమ్‌గా కనపడుతోంది.

ఆర్.టి.సి. వారు ఇదేమీ లోన్ తీసుకుని వాడుకుని, తిరిగి కడుతున్నది కాదు. Lion's share of the 15% of the total income is going to the Government. నిజంగానే సంస్థను కాపాడాలనే సదుద్దేశ్యమే ప్రభుత్వానికి వుంటే ప్రైవెటైజేషన్ చేయవద్దనే సదుద్దేశ్యమే వుంటే, వాలంటరీ రిటైర్మెంట్ పెట్టకుండా ఉద్యోగులను కాపాడే సదుద్దేశ్యమే వుంటే దయచేసి ఆలోచించండి. ఈ బిల్లు లేకపోవడం వల్ల ఎవరికీ ఏమీ నష్టం రావడం లేదు. ఉదాహరణకు మనకు అసెంబ్లీ సెషన్స్ జరిగే 45 రోజులూ ఆర్.టి.సి. సంస్థ రు.20 నుంచి 25 లక్షల విలువ చేసే 4 లగ్జరీ కోచ్‌లను, ఒక్కొక్కటి డెయిలీ రు.10 నుంచి 15,000 సంపాదించే వాటిని ఓల్డ్ ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్ దగ్గర, న్యూ ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్ దగ్గర, పంజగుట్ట, ఎర్రమంజిల్ ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్ దగ్గర, నిలబెడుతున్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే, ఇక్కడ ఒక ప్రతిపక్ష సభ్యుడు ఒక్క నిమిషం మాట్లాడితే ప్రభుత్వానికి ఎంతో డబ్బు ఖర్చవుతోంది, ఎంతో టైమ్ వేస్ట్ అవుతోందని ఆలోచించేవారు, నిజంగా కమిట్‌మెంట్ వున్నట్లయితే, ఈ 4 బస్సులను రోడ్డు మీద తిప్పితే రోజుకు రు.10 నుంచి 15,000 ఆర్.టి.సి. సంస్థకు ఆదాయం వస్తుంది.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : దే ఆర్ సేయింగ్

SRI BOMMA VENKATESHWAR: That is what I am saying. అంతే కాకుండా సెక్రటేరియట్‌లో కొన్ని వందల సంఖ్యలో వెహికిల్స్ పడి వుంటాయి. వాటికి రిక్విజిషన్ చేయవచ్చు. అదే ఆర్.టి.సి. వారికి చెప్పి 10 కార్లను పెట్టి ట్రాన్స్‌పోర్ట్ చేయమని చెప్పవచ్చు. దానివల్ల మీకు కొంత ఎకానమీ అవుతుంది. కాని మీకు అటువంటి ఆలోచన లేదు. అసెంబ్లీ సెషన్స్‌లో ఎంగేజ్ చేసే బస్సులకు అమౌంట్ కడుతున్నారని అంటున్నారు ఇంద్రసేనారెడ్డి గారు. కాని వాస్తవంగా అలా కట్టడం లేదు. కొన్ని కోట్లాది రూపాయలు లెజిస్లేచర్ నుంచి ఆర్.టి.సి.కు డ్యూస్ వున్నాయి. ప్రభుత్వ పరంగా ఆర్.టి.సి.కు కన్‌సెషన్స్ ఏమీ ఇవ్వడం లేదు.

ఆర్.టి.ఎ. అధికారులు కొల్యూడ్ అవుతున్నారు. మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్స్ వారి చాతకానితనానికి Every Motor Vehicle Inspector is supposed to check the vehicular traffic. వారు ప్రతి ఒక్కరికీ వెహికిల్ వుంటుంది. బినామీ పేర్ల మీద – వారి వారి భార్యల పేర్ల మీద కాని, కుటుంబ సభ్యుల పేర్ల మీద కాని వుంటాయి. కాని చెకింగ్ ఆఫీసర్స్‌కు ప్రభుత్వ పరంగా వెహికిల్ ప్రొవిజన్స్ లేవు. వెహిక్యులర్ ట్రాఫిక్‌ను చెక్ చేసే అధికారులు సైకిల్ మీద పోతే ఎవరూ వెహికిల్స్‌ను ఆపరు.
రా.6.20

వారికి వెహికిల్ ప్రొవిజన్ లేదు. వారిని ఫ్రీ జోన్‌లో కరప్షన్ చేసుకోండని వదిలేశారు. ప్రభుత్వ పరంగా ఉన్న ఆర్.టి.సి.ని చంపి, ప్రయివేటు వారిని ప్రోత్సహించండన్న ధోరణిలో వెళుతున్నారు. ఈ విషయాల గురించి ఆలోచించండి. ఆర్.టి.సి. వారికి వి.ఆర్.ఎస్. స్కీమ్ ఇంట్రొడ్యూస్ చేయకుండా వారిని కాపాడతారా? స్పష్టంగా చెప్పాలి. ఆర్.టి.సి. ఉద్యోగస్థులు, ట్రేడ్ యూనియన్స్ 15% విధిస్తున్న ట్యాక్స్‌ని పది శాతానికి తగ్గించాలని కోరుతున్నారు. దీన్ని తగ్గించే అవకాశం ఉందా? వివిధ రూపాల్లో కన్‌సెషన్స్ ఇస్తున్న ఈ సంస్థని కాపాడతారా? క్వార్టర్లీ ఇన్‌స్టాల్‌మెంట్, మంథ్లీ ఇన్‌స్టాల్‌మెంట్ గా ఇస్తే, సంస్థకి ప్రాక్టికల్‌గా చూస్తే రిలీఫ్ లేనట్లే. ఈ విషయం ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :–అధ్యక్షా, మంత్రి గారు అడవుల్లో వున్న వార్కి చెప్పినట్లు చెపుతున్నారు. చక్కెరకి, ఉప్పుకి అసలు టేస్ట్ చేయని వార్కి డిఫరెన్స్ తెలియదు. ఆ విధంగానే మంత్రి గారు చెపుతున్నారు. ఈ చట్టం తీసుకురావడం వల్ల ఆర్.టి.సి.కి నష్టమే తప్ప లాభం లేదు. గతంలో మూడు నెలలకు ఒకసారి ట్యాక్స్ కట్టే వారు ఇప్పుడు నెల నెల కట్టండని చెపుతున్నారు.

ఛైర్మన్ :– అడ్వాన్స్ ట్యాక్స్ కట్టాలి కదా.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– మూడు నెలలకు ఒకసారి కడితే ఆరు మాసాల ఇంట్రస్ట్ సేవ్ అయ్యేది. మూడు నెలలకు ఒకసారి అడ్వాన్స్ అంటే మనం ఇంట్రస్ట్ పోగొట్టుకొంటున్నట్లే కదా.

శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి:– అధ్యక్షా, నెల కొకసారి కడతామని ఆర్.టి.సి. వారు రిక్వెస్ట్ చేశారు. మేము క్షుణంగా పరిశీలించి డెసిషన్ తీసుకొన్నాము. ప్రభుత్వం ఆర్.టి.సి. సంస్థని అడగలేదు. వారే క్యాష్ ఫ్లోని బట్టి పరిస్థితులనన్నింటిని ఆలోచించి నెల కొకపర్యాయమైతే బాగుంటుందని చెప్పారు. దాని పైనే ఇది చేశాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– వారు ఇంకేమేమి అడిగారో అవన్నీ కూడా చేయండి.

శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి:– మా పిరిస్థితులను మేము, వారి పరిస్థితులను వారు చూసుకోవాలి. వారే క్యాష్ ఫ్లోని బట్టి పరిస్థితులనన్నింటిని ఆలోచించి నెల కొకపర్యాయమైతే బాగుంటుందని చెప్పారు. ఆ విషయాన్ని ఆలోచించి ఈ చిన్న అమెండ్‌మెంట్‌ని తీసుకువచ్చాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– దీంట్లో 15 శాతానికి మించకుండా పన్నును అని అన్నారు. మించకుండా అంటే ఒక శాతమా, రెండు శాతమా లేక 14.9 శాతమా? ఎగ్జాక్టుగా వసూలు చేస్తోంది 15 శాతం.

శ్రీ బి.వి. మోహనరెడ్డి :- 12.5% రూరల్ సైడ్‌లో ఉంది. 15 శాతం నుండి మొన్ననే తగ్గించాము. 10 శాతం ఆర్.టి.సి. సమ్మె అప్పుడు తగ్గించాము.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి :- అంటే ఇప్పుడు పది శాతంకి తగ్గించారా? చెప్పండి.

శ్రీ బి.వి.మోహనరెడ్డి :- చేశాము. మొన్న తగ్గించాము.15 శాతం చిఉంటే ఆర్.టి.సి. సమ్మె అప్పుడు తగ్గించాము. పది శాతం రూరల్‌లో వస్తుంది. అర్బన్‌లో 15 నుండి పది శాతానికి వస్తుంది. రూరల్‌లో 12.5శాతం నేడు ట్యాక్స్ ఉంది. 15% మించకూడదని క్లాజ్ ఉంది. ఇది గతంలో పెట్టుకొన్నాము. 15% పెంచుకొంటే ట్యాక్స్ వస్తుంది, అది 14.5% కావచ్చు, 13% కావచ్చు, లేక రెండు శాతం కూడా కావచ్చని చెపుతున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి :-పెంచే అవకాశం కూడా ఉంది. అది తగ్గించారు. ఎంత తగ్గించారో చెపితే బాగుంటుంది. బి.వి.మోహనరెడ్డి గార్కి, శాఖ మారినా, ఆ వచ్చే మరొకరైనా పెంచే అవకాశం ఉండకుండా చట్టాన్ని తీసుకురావాలని మా అభిప్రాయం.

ప్రభుత్వం అనేక రకాలైన సిబ్సిడీలు ఇస్తున్నది. మిగతా వాటిలో ఏ విధంగానైతే కాంపెన్సేట్ చేస్తున్నామో అదే విధంగా, ఆర్.టి.సి.కి కూడా ఇవ్వాలి. బడ్జెటులో కేటాయించి కాంపెన్సేట్ చేసి వీరిని ఆదుకోవాల్సిన అవసరం ఉందని నేను అభిప్రాయపడుతున్నాను.

కమర్షియల్‌గా ఆలోచిస్తే, ఆర్.టి.సి సంస్థకి మంచి స్పేస్ ఉన్న బస్ స్టాండ్స్ ఉన్నాయి. అక్కడ అనేక ఫెసిలిటీలు ఉన్నాయి. ఆ స్థలంలో ప్రయివేటు బస్‌ల నిమిత్తం స్పేస్ ఇచ్చి వారిని ఆపరేట్ చేసుకోమని వారి దగ్గర నుండి కొంత సొమ్ము వసూలు చేస్తే సంస్థకు లాభం వస్తుందని అభిప్రాయపడుతున్నాను. ఈ విషయమై ఆలోచించాల్సినదిగా కోరుతున్నాను. అదే సమయంలో, ఆర్.టి.సి. బస్సులు ఎక్కడానికి వచ్చే ప్రయాణికులను వారి(ప్రయివేటు) బస్సుల్లోకి పోకుండా చూడాల్సిన అవసరం కూడా ఉంది. ఈ రెండు విషయాలను కంపేర్ చేసి, ఆర్.టి.సి. కి అడ్వాంటేజ్ వచ్చేట్లు చూడాలని కోరుతున్నాను. ఏయిర్ పోర్టుల్లో ఇతర సంస్థలకు చెందిన ఫ్లయిట్స్ ఏ విధంగానైతే ట్యాక్స్ చెల్లించి నడుపుకొంటున్నారో అదే మాదిరిగా ఆర్.టి.సి. బస్ స్టాండ్‌లో ఫెసిలిటీలు క్రియేట్ చేసి చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. ప్రయివేటు వాహనాలను రోడ్డు ప్రక్కన నిలబెట్టినప్పుడు కొంత మందికి డబ్బు ఇస్తున్న పరిస్థితులు ఉన్నాయి. అలా నిలబెట్టి కొంత మంది ఇల్లీగల్ పర్సన్స్‌కి కూడా డబ్బు ఇస్తున్నారు. ఆర్.టి.సి. ఇన్‌కం పెంచడానికి బస్ స్టాండ్స్‌లో అధికంగా ఉన్న స్పేస్‌లో ప్రయివేటు వాహనాలు నిలపడానికి గాను ఆలోచించాలని కోరుతున్నాను. ఆర్.టి.సి.లో అన్ వాంటెడ్ ఎక్స్‌పెండీచర్ చాలా ఉంది. ఇంతకు ముందు కూడా ఖర్చు చేశారు. దానిని రెగ్యులరైజ్ చేసి, అన్ వాంటెడ్ ఎక్స్‌పెండీచర్‌ని తగ్గించాల్సివుందని తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ, ఆర్‌టిసి వారు కోరారు కాబట్టి మేము చేశామని చెపుతునారు. సంస్థకి ఏ రకమైన వెసలుబాటు వస్తుందో చెప్పాలి. సంస్థ కార్యకలాపాల్లో సీజన్, అన్ సీజన్ ఉంటాయి. మూడు నెలల్లో ఎంతో కొంత అక్యుమిలేట్ అయిన సొమ్ము నుండి చెల్లిస్తున్నారు. నెల నెల కి చెల్లించాలంటే అన్ సీజన్‌లో వీలౌతుందా?ఈ అమౌంటు అడ్జస్ట్ చేసుకోడానికి అవకాశం ఉంటుందా? ఆలోచించాలి.

ఒక ప్రయివేటు బస్‌కి సాలీనా పన్ను రూపంలో వసూలు చేస్తోంది సుమారు రూ.80వేల కంటే ఎక్కువగా లేదు. అదే ఆర్.టి.సి. ఒక బస్‌కి ఒకలక్షా50వేల రూపాయల వరకు చెల్లిస్తోంది. నేను చెప్పేదాంట్లో తప్పు ఉంటే మంత్రి గారు కరెక్టు చేయవచ్చు. నేను బాధ పడను. ఆర్.టి.సి. సంస్థ ప్రజలకు సేవ చేస్తోంది. వికలాంగులకు, ప్రజా ప్రతినిధులకు, విద్యార్థులకు

ఆర్.టి.సి. సంస్థ సేవ చేస్తోంది. కానీ ఎటువంటి సేవ చేయని ప్రయివేటు వారి బస్‌లకు రోడ్డు ట్యాక్స్ బస్ ట్యాక్స్ చాలా తక్కువగా విధిస్తున్నారు. ప్రయివేటు వారు వారి పొట్ట నింపుకొంటూ, అవసరం వచ్చినప్పుడు కొంత మంది పెద్దల పొట్ట నింపుతున్నారు. ఆర్.టి.సి. కంటే ప్రయివేటు వాహనాలకు ట్యాక్స్ ఎక్కువగా వేయాలి. ప్రయివేటు లోకల్ బస్సులకు సంబంధించి ఆర్.టి.సి. ఎంతొ నష్టపోతోంది. లేని రూట్స్‌లోకి సబంధించి ఒక నెంబరుతో రెండు మూడు రూట్స్‌లో నడిపే పెద్దలు ఉన్నారు. ఎంతవరకు వీటిని కంట్రోల్ చేస్తున్నారు. రోడ్ల నిమిత్తమని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిమిత్తమని డబ్బు ప్రభుత్వం వసూలు చేస్తోంది. మరి ప్రయివేటు వారికి, ఆర్.టి.సి. వారికి తేడా ఎందుకని 1డుగుతనుద్నాను. ఆర్‌టిసి సేవా భావంతొ ఉన్న పనిచేస్తున్న రంగం. ప్రయివేటు బస్సులకు సంబంధించి కంట్రోల్ చేయడంలో ప్రభుత్వం విఫలమౌతోంది. అందువల్ల ఆర్.టి.సి.కి నష్టాలు వస్తున్నాయి. నూటికి 50 శాతం ఇదే సంబంధం ఉంది.

సా.6.30

అదేవిధంగా మీరు వేస్తున్న పన్నుల్లో వ్యత్యాసం కూడా ఉంది. అందుకని ఆర్టీసి కూడా అదేవిధంగా పన్నులు వేస్తోంది. ''ఊరింది ఊరినట్లు త్రాగేవారు ఉన్నారు'' అన్నట్లు ఉంది. వారికి సీజన్, అన్‌సీజన్ రాకపోవటంవల్ల ఇబ్బందిపడతారు. మీరు వచ్చిన తరువాత ఆర్టీసి గతంకంటే ఎక్కువ నష్టపోయింది. ఆర్టీసిని పోగొట్టే దశలో ఉన్నారు. ఆర్టీసి నిలబడేలా ఖచ్చితమైన పద్ధతులలో ప్రైవేటు వాహనాలను కర్బ్ చేయవలసిన ఆవశ్యకత ఉన్నది. మేనేజ్‌మెంట్ విషయంలో అనవసరమైన ఖర్చులు పెడుతున్నారు. దానిని తగ్గించవలసిన అవసరం ఉన్నది. ఈవిధంగా చేసి నెలనెలకు వచ్చే ఆదాయం మీరు తీసుకోవటం మూలంగా మొత్తం వారు సంపాదించిన ఆదాయాన్ని మనమే తీసుకుంటున్నాము. నిజానికి లెక్కలు చూస్తే వారు నష్టాలలో లేరు. కాని మనం ఇచ్చే రీఇంబర్స్‌మెంట్ వెంటవెంటనే ఇవ్వటంలేదు. ఈ విషయాలన్నింటినీ మంత్రిగారు ఆలోచించవలసినదిగా తమరిద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, ఆర్టీసీ బస్సులకు రెగ్యులర్ టాక్స్, అడ్వాన్స్ టాక్స్‌లను పెద్ద మొత్తంలో చెల్లించవలసి ఉంది. వారిపై తీవ్రమైన ఒత్తిడి వస్తోంది కాబట్టి ప్రభుత్వంవారు వారికి వెసులుబాటు కల్పించటం కోసం నెలకో, మూడు నెలలకో కట్టమని చెబుతున్నారు. మన ఆర్టీసి భారతదేశంలోనే ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్స్‌లో అతిపెద్ద సంస్థ. అటువంటిదానిని ఒకరకంగా మనం చిల్లరకొట్టుగా మార్చాము. చిల్లరకొట్టు వ్యాపారస్తులు ఏమి చేస్తారంటే నేను నెలనెలా కట్టలేను, రోజుక ఒక పది రూపాయలు కడతామని అంటారు. ఆర్టీసికి వడ్డీ పోతోంది. మూడు నెలలు వారివద్ద ఉంటే వారికి వడ్డీ వచ్చేది. ఈవిధంగా చేయటం మా ఉద్దేశ్యంలో సర్కారువారు తమ బొక్కసాన్ని నింపుకోటానికి తప్ప మరొకదానికి కాదు. ఒకరకంగా చెపితే ఆర్టీసి అనేది ప్రభుత్వ సంస్థ అనేది వాస్తవం. కార్పొరేషన్స్‌వద్ద ప్రభుత్వం అప్పు తీసుకునే పరిస్థితి ఉంది. తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర లన్నింటికన్నా మనం అత్యధికంగా టాక్స్ కలెక్ట్ చేస్తున్నాము. కనుక ఈ విధానాన్ని మనం ఒక్కసారి ఆలోచించాలి. వేరే రాష్ట్రాలో సిటి సర్వీసెస్‌కు కేవలం మూడు శాతం ఛార్జ్ చేస్తున్నారు. మనం అత్యధికంగా టాక్స్ కలెక్ట్ చేస్తున్నాము. ముఖ్యంగా ప్రైవేటు వ్యక్తులు నడిపే దొంగబస్సులకు, ఆర్టీసివారికి పోటీగా నడిపే బస్సులకు మనం పర్మిషన్ ఇస్తున్నాము. వారినుండి అతి తక్కువ టాక్స్ కట్టించుకుంటున్నా ము. కాని మన ప్రభుత్వరంగ సంస్థనుండి ఎక్కువ టాక్స్ కలెక్ట్ చేస్తున్నాము. అదే విధంగా రాయితీల విషయంలోకూడా స్టూడెంట్స్‌కు, వికలాంగులకు, వృద్ధులకు, ఫ్రీడమ్ ఫైటర్స్‌కు రాయితీలు ఇస్తున్నాము. సిలోన్‌లో ఉన్న ప్రభాకర్ వచ్చినా, వివిధ జిల్లాలనుండి ఎవరు వచ్చినా, మహిళామండలి సభ్యులు వచ్చినా మనం ఆర్టీసి బస్సులోనే తీసుకవస్తున్నాము. వీట న్నింటికీ పే చేయవలసిన రాయితీలను మనం, రాష్ట్రప్రభుత్వం ఆర్టీసీకి ఏ మాత్రం చెల్లించటం లేదు. అటువంటి దానిలో లాభాల బాటలో ఉండవలసిన ఆర్‌టిసి ప్రభుత్వం చేతులలోపడి ఇవ్వాళ నష్టాల పాలు అవుతోంది తప్ప అంతకు మించి ఇంకోటి కాదు. ఇది ఏ విధంగా చూసినా ఒకటే. 2 నెలలకు, నెలకు లేక మూడు నెలలకు కట్టించుకున్నా ఒకటే అవుతుంది. అది ఏమైనా ఇబ్బంది అయిన విషయం కాదు. కాని ఆర్‌టిసి కట్టే టాక్స్‌లను మాత్రం తగ్గించడానికి మంత్రి గారు ప్రయత్నం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బి.వి.మోహన రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు వివేకానంద రెడ్డి గారు ఆర్‌టిసి గురించి ప్రైవెటైజేషన్ గురించి చెప్పారు. నేను ఎన్నోసార్లు ఆర్‌టిసిని ప్రైవెటైజ్ చేసే ప్రసక్తి లేదని ఈ హౌస్‌లో చెప్పడం జరిగింది. గతంలోనూ చెప్పాను. ఇప్పుడు మళ్లీ ఒకసారి అదే చెబుతున్నాను. ఇక పర్సెంటేజ్ విషయంలో అర్బన్‌గానీ, రూరల్‌గానీ దాదాపు 15 శాతం తగ్గించడం జరిగింది. అర్బన్‌లో 10 శాతం టాక్స్ తగ్గించడం జరిగింది. రూరల్‌లో 5 శాతం తగ్గించడం జరిగింది. 15 శాతం నుంచి దాదాపు ఈ రోజు రూరల్ సైడ్ పన్నెండున్నర శాతం మాత్రమే టాక్స్ వసూలు చేస్తున్నాము. మొట్టమొదటి సారిగా ఆంధ్ర దేశంలో రూ. 100 కోట్ల రాయితీలు ఇచ్చిన ఘనత మన చంద్రబాబు నాయుడి గారి నాయకత్వంలోనే జరిగింది ఆర్‌టిసి సంస్థను బ్రతికించాలి, దానిని బాగుచేయాలన్న ఉద్దేశ్యంతో రూ. 100 కోట్లు రాయితీ ఇచ్చి రీసెంట్‌గా జిఓ ఇష్యూ చేయడం జరిగింది. దీనిని ఏవిధంగా అయినా ప్రైవెటైజ్ చేయాలన్నది మా ఉద్దేశ్యం కాదు. దానిని బ్రతికించాలని ఒక చక్కటి కార్యక్రమం కోసం ఎమ్‌డి గారికి , అక్కడి అధికారులకు ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వడం జరిగింది. అందుకుగాను మీరు కూడా పూనుకుని చక్కటి వాతావరణాన్ని కల్పించాలని తగిన చర్యలు తీసుకుంటున్నాము.

ప్రతి సంవత్సరం ఎన్‌జిఓ పాస్‌లకు ప్రభుత్వం డబ్బు యిస్తున్నదా అని అడిగారు. ప్రతి సంవత్సరం సుమారు మూడు లక్షల యాభైవేలపాస్‌లు ఇస్తున్నాము అని ఈ సభాముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా ఇంద్రసేనా రెడ్డి గారు రెండు సలహాలు చెప్పారు. మా హైదరాబాదు బస్సులకు పార్కింగు చేసినందుకు రోజుకు రూ. 25 పార్కింగ్ చార్జ్ వసూలు చేయాలన్న కార్యక్రమం గురించి ఆలోచించడం జరుగుతోంది. దానిని కూడా త్వరలో చేపడతాము. బస్సులు ఎక్కడ పార్క్ చేస్తే అక్కడ బస్ స్టేషన్‌లు పెట్టాలని కూడా ఆలోచిస్తున్నాము.

గౌరవ సభ్యులు నర్సింహయ్య గారు ప్రైవెటైజేషన్ గురించి మాట్లాడారు. తర్వాత టూరిస్ట్ బస్సులకు తక్కువగా ఉన్నాయని వారు చెప్పారు. 1-12-2001 నాడు ప్రైవేట్ బస్సులు 20 శాతం పెంచాము. టూరిస్ట్ బస్సులకు రూ. 2,500 నుంచి రూ. 3,500 వరకు టాక్సు పెంచాము. అంటే 40 శాతం పెంచాము. అడ్వాన్స్ టాక్స్ ప్రతినెలా 10 వ తేదీలోపు కట్టాలి. ప్రైవేట్ వారు మాకు టాక్స్ పెంచామని ప్రతిరోజూ మా వద్దకు వచ్చి అడుగుతున్నారు. ఏదిఏమైనా ఆర్‌టిసికి న్యాయం చేయడం కోసం ఈ కార్యక్రమం చేస్తున్నాము.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి :- అధ్యక్షా, ఆర్‌టిసి ని బ్రతికించాలని సలహాలు చెప్పారు. పార్కింగ్ టాక్స్ విషయంలో అడ్వాన్స్ టాక్స్ కట్టించుకుంటున్నాము. దీనిలో ఎలాంటి మార్పు లేదు. నెలకు కట్టలేమని ఆర్‌టిసి సంస్థవారు అడిగారు. వారి అభీష్టం మేరకు మేము పోతున్నాము. నెలకు, మూడు నెలలకు కట్టమని ప్రభుత్వం సూచించలేదు. ఇప్పుడు ఇన్‌సిటీ వాహనాలకు రెండు కమిటీలు వేయడం జరిగింది. స్టేట్ లెవెల్ కమిటీని వేశాము. దీనిలో మెంబర్స్ చీఫ్ సెక్రటరీ టి ఆర్ అండ్ బి ఛైర్మన్‌గా ఉంటారు. డిజిపి ఉంటారు. డిజిపి విజెలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ ఉంటారు. రవాణాశాఖ కమీషనర్ ఉంటారు. ఎమ్‌డి , ఎపిఎస్‌ఆర్‌టిసి ఒక మెంబర్‌గా ఉంటారు. అలాగే ఆర్‌టిసి గౌరవ సభ్యులు యూనియన్ మెంబర్స్‌గా వుంటారు. రాష్ట్రంలో ఇన్‌సిటీ వెహికల్స్‌ను తగ్గించి ఆర్‌టిసిని బ్రతికించాలన్న ఉద్దేశ్యంతో స్టేట్‌వైడ్ ఒక కమిటీని వేశారు. జిఓను కూడా ఇష్యూ చేశాము. ఒక చక్కటి నిర్ణయం తీసుకున్నాము. అదేవిధంగా జిల్లాస్థాయిలో ఎస్‌పి ఛైర్మన్ రీజినల్ మేనేజర్ ఆర్‌టిసి మెంబర్‌ను కన్వీనర్‌గా పెడుతున్నాము. ఆర్‌టిసి డిటిసి, ఆర్‌టిసి మెంబర్స్ , ఆర్‌టిఓ మెంబర్సు గా ఉంటారు. జిల్లాలోగానీ, అటు స్టేట్‌లో ఇన్‌సిటీ వెహికల్స్‌ను పార్క్ చేయాలని, ఎక్కడైతే అక్రమ రవాణాలు జరుగుతాయో అక్కడ వాటిని అరికట్టాలన్న ఉద్దేశ్యంతో జిఓలు ఇష్యూ చేయడం జరిగింది . ఆ విధంగా యాక్ట్ చేస్తామని సభాముఖంగా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తూ ఇది చాలా చిన్న బిల్లు దీనిని ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2002 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

CHAIRMAN: The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI B.V. MOHAN REDDY: Sir, I beg to move:

"That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2002 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2002 be passed. "

(Pause)

The motion was adopted and the Bill was Passed.

## (3) 2001, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనసూచిత కులముల, అనుసూచిత తెగల కమిషన్ బిల్లు

(ఎల్.ఎ. బిల్లు నెం . 50 /2001)

SRI J.R. PUSHPA RAJ: Sir, I beg to move:

"That the Andhra Pradesh State Commission for SCs and STs Bill, 2001 be taken into consideration."

CHAIRMAN: Motion moved. Discussion. The Minister will explain the salient features of the Bill.
సా .6.40

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్: అధ్యక్షా, ఈ రోజు నా జీవితం అత్యంత సుదినంగా నేను బావిస్తున్నాను. ఈ రాష్ట్రంలో సామాజికంగా అణగారిన వర్గాలు షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల జీవితాలలో వెలుగు నింపే దానికోసం చెప్పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డు కులాలు, షెడూల్డు తెగల కమీషన్ బిల్లు 2001 ఈ శాసన సభలో ప్రవేశ పెట్టడమే కాకుండా పరిశీలనార్ధం మీ ముందు ఉంచేటటువంటి మహాభాగ్యం కల్గుచేసినందుకు అది నా అదృష్టంగా నేను భావిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లును తీసుకురావడానికి పేరేపించిన అంశాలను కూడా సభ ముందు ఉంచాల్సిన అవసరం వుందని నేను భావిస్తున్నాను. మనకు స్వాతంత్ర్యం సిద్ధించి 54 సంవత్సరాలు పూర్తి అయినది. స్పీడుగా ఉన్నటువంటి కాలంలో అనేక మార్పులు దేశంలో సంభవించిన సంగతి కూడా మనందరికి తెలుసు. మనిషి చంద్ర మండలానికి చేరగల్గుతున్నాడు. సమాచార సాంకేతిక పరిజ్ఞాన రంగంలో

కూడా విప్లవాత్మకమైన మార్పులు ఉన్న నేపద్యంలో దేశంలో ఎంతో ప్రగతిని సాధించాము. సమాచార, సాంకేతిక రంగంలో, సైన్సు అండ్ టెక్నాలజీ రంగంలో మనం గణనీయమైన ప్రగతిని సాధించినప్పటికి కూడా ఇతర రంగాలలో చూసిన ఆధునికత పెరిగింది. ఈ సమాజంలో నాగరికత పెరిగింది . అయినప్పటికి కూడా ఇంకా పెరగకుండా మిగిలినటువంటి అంశాలు దేశంలో, రాష్ట్రంలో ఉన్నాయని చెప్పి నేను మనవిచేస్తున్నాను. పేద ప్రజల జీవన పరిస్థితి మెరుగుపడలేదు అదే మాదిరిగా దళితవర్గాలపట్ల అగ్రవర్ణాల ప్రజలయొక్క ఆలోచన దృక్పదం మారలేదని చెప్పడానికి నేను సాహశిస్తున్నాను. మనం చూసినట్లయితే పట్టణాలలో కొంతమేరకు అభివృద్ధి చెందినా కాని పల్లె ప్రాంతాలలో ఉన్నటువంటి దళిత వర్గాల ప్రజలు, గిరిజన ప్రజలయొక్క జీవన పరిస్థితులు అత్యంత శోచనీయమైన అంశం . ఈ నేపద్యంలో మనం చూసినట్లయితే ఇంకా దళితులకు దేవాలయాల్లో ప్రవేశం నిషిద్ధంగా వుంది. హోటల్సులో రెండు గ్లాసుల పద్దతి అమలులో వుంది . దానితోబాటుగా భావులు, చెరువులలో మంచినీటిని తోడుకొనే అంశంలో కూడా ఈ నాటికి వివక్షత ప్రదర్శించడం మరింత శోచనీయమైన అంశం అని చెప్పి మనవిచేస్తున్నాను. ఈ నాడు అంటరానితనం, అస్పృశ్యత భారతదేశంలో తప్ప, ఇతర దేశాలలో ఎక్కడ కూడ కానిరాని అంశం అని చెప్పి ఈ సందర్బంగా మనవిచేస్తున్నాను. వారు కూడా సామాజిక న్యాయానికి దూరం అవడమే కాకుండా అవిద్యా, దారిద్ర్యం, విద్యారంగంలో, ఆర్థిక రంగంలో కూడా వెనుకబడినటువంటి వాస్తవాన్ని ఈ సభ దృష్టికి తీసుకొనివస్తున్నాను. దళిత, గిరిజన వర్గాల ప్రజల పట్ల ఇలాంటి వివక్షత ఇంత కాలం చూపడంవల్లనే వారికి ఈ నాటికి రావలసినటువంటి న్యాచురల్ జస్టిస్ పొందలేకపోయారు. ఇట్లాంటి పరిస్థితులలో రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఉన్నటువంటి వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకొని , ఒకసారి నేను గతాన్ని గుర్తు చేస్తున్నాను. 1999 సంవత్సరంలో దళిత వర్గాల సమున్నతి కోసం ముందడుగు పథకాన్ని, గిరిజనుల కోసం చైతన్యం పథకాన్ని ప్రవేశపెట్టిన వాస్తవాన్ని ఈ సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. వారియొక్క సంక్షేమ కోసం గణనీయంగా కేటాయింపులు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని , సాంఘిక, సంక్షేమ శాఖ బడ్జెటు 199697లో 354.35 కోట్ల రూపాయలు వుంటే 2002-03 సంవత్సరానికి 642.75 కో ట్ల రూపాయాలకు పెంచడం జరిగింది. గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించి1996-97లో కేవలం 180 కోట్ల రూపాయల వుంటే 2002-03లో 412 కోట్ల రూపాయలకు పెంచడం జరిగింది. ఈ విధంగా బ డ్జెటు కేటాయింపులను పెంచుతూనే ముందడుగు పథకం క్రింద మూడు ప్రధానాంశాలు ఉన్నాయి. దళిత వర్గాల ప్రజలను విద్యాపరంగా పైకి తీసుకొనివచ్చి దానికి ఆర్థికంగా వారికి సహాయ చేసే దానికి సాంఘిక న్యాయం చేసేదానికి ఈ ప్రభుత్వం కంకణం కట్టుకొంది. ఆ కార్యక్రమం ప్రకటిస్తే విద్యాపరంగా కేటాయింపులు అధికంగా చేసి రెసిడెన్షియల్ స్కూల్సు అత్యధికంగా కేటాయింపులే కాకుండా హాస్టల్సులో ఉన్నటువంటి విద్యార్థులకు అధిక మొత్తాలను ఖర్చు చేయడమే కాకుండా పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పు 63 కోట్ల రూపాయాలు వుంటే 170 కోట్ల రూపాయలు పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పు ప్రభుత్వం ఇస్తావుంది. ఈ విధంగా నూటికి 76 శాతం సాంఘిక సంక్షేమ శాఖ బ డ్జెట్‌ను విద్యారంగంలో ఖర్చు చేయడానికి ఉన్నతమైన విద్యను సాధించే దానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తావున్నది. ఎస్.సి. ఫైనాన్సు కార్పొరేషన్ ద్వారా ప్రతి సంవత్సరం కూడా గణనీయంగా కేటాయింపులు పెంచడంవల్ల లబ్దిదారులకు సహాయం చేయడం ఒక భాగం అయితే ఈ అత్యంత ప్రధానమైన అంశం ఏమంటే సాంఘిక న్యాయ ం చేయడం . రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు దళిత వర్గాల ప్రజల సాంఘిక న్యాయం చేసే దిశగా ఆ రోజు జస్టిస్ పున్నయ్యగారి ఏకసభ్య కమీషన్ కూడ నియమించిన సంగతి ఈ సందర్బంగా గుర్తు చేస్తున్నాను. సమాజంలో ఉన్నటువంటి అంటరానితనాన్ని నిర్మూలించడం , దళిత వర్గాల, గిరిజన సోదురల పైన జరుగుతున్నటువంటి అత్యాచారాలను అరికట్టాలని ప్రధానం అంశంగా చేపట్టి ఈ అంశాలను ప్రభుత్వానికి సూచించాలని కోరాము. జస్టీస్ పున్నయ్యగారు రాష్ట్రంలో అన్నీ జిల్లాలో విస్తృతంగా పర్యటన చేయడమే కాకుండా వచ్చినటువంటి ఫిర్యాదులను స్వీకరించి రెండు భాగాలుగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రిపోర్టు సబ్‌మిట్ చేయడం జరిగింది. పార్టు 1లో షెడ్యూలు కులాలకు సంబంధించిన అంటరానితనం నిర్మూలన, ఈ వర్గాలపైన జరుగుతున్నటువంటి అత్యాచారాలను నిరోధించడం కోసం తగిన సూచనలు చేస్తూ , రెండవ భాగానికి గిరిజనులకు సంబంధించిన భూమి వివాదాలు ఉన్నాయి, ఈ భూమి వివాదాలకు సంబంధించిన విషయాలు, గిరిజనులపైన జరుగుతున్నటువంటి అత్యాచారాలను నిరోధించడానికి చర్యలను వున్నాయి. జస్టిస్ పున్నయ్య నివేదిక సమర్పిస్తే, రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పున్నయ్యగారు చేసినటువంటి సిఫార్సులను అన్నిటిని కూడా

యధాతథంగా ఆమోదించడమే కాకుండా , ఆ 42 సిఫార్సులను కూడా అమలు చేసే దానికి సమగ్రమైన జి.ఒ.లను రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. ఈ విధంగా సమగ్రమైన చట్టాని తీసుకొనివస్తే అందులో అతి ప్రధానమైనటువంటి రికమెండేషన్ స్వతంత్ర ప్రతిపత్తిగా ఒక పర్మినెంటు ఎస్.సి., ఎస్.టి. కమీషన్ రాష్ట్ర స్థాయిలో ఉండాలని చెప్పి జస్టీస్ పున్నయ్యగారు సూచించడం జరిగింది.

సా.6.50

దళితవర్గాలు, గిరిజన తెగలకు సంబంధించిన బీద ప్రజల స్థితిగతులు పెంచటానికి, వారికి జరిగే అన్యాయాలను అరికట్టటానికి, వారి హక్కులను పరిరక్షించటానికి ఈ రాష్ట్రప్రభుత్వం ఈనాడు కంకణం కట్టుకుంది. కమిషన్‌ను ఏర్పాటుచేసే దిశగా గత డిసెంబర్ 31వ తేదీన నేను రాష్ట్ర శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టటం జరిగింది. ఈనాడు కన్‌సిడరేషన్ కొరకు సభముందు ఉంచటమయినది. సిట్టింగ్ హైకోర్ట్ జడ్జి లేక రిటైర్డ్ హైకోర్ట్ లేక సుప్రీంకోర్టు జడ్జి హోదా ఉన్న వ్యక్తి ఛైర్మన్‌గా, మరొక అయిదుగురు సభ్యులుగా ఉంటారు. ఒక స్వతంత్ర న్యాయవ్యవస్థగా వ్యవహరించి షెడ్యూల్డ్ కులాలు, తెగల హక్కులను పరిరక్షించటమేకాకుండా వారిమీద జరుగుతున్న అన్యాయాలను నిరోధించటానికి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవటానికి ఇది తోడ్పడుతుంది. పేదప్రజల హక్కులను పరిరక్షించటానికి, సమాజంలో అంటరానితనం, అస్పృశ్యతలను నివారించటానికి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబూ జగ్‌జీవన్‌రాంలు కన్న కలలు నెరవేర్చే దిశగా ఈ కమిషన్ పనిచేస్తుందని నేను మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను. ఎస్.సి., ఎస్.టి. వర్గాల ప్రజలకు న్యాయంచేసే దిశగా ఏర్పాటుచేసిన ఈ బిల్లును దయచేసి సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదిస్తారని నేను ఆశిస్తున్నాను.

డా. ఎమ్. తిప్పేస్వామి: అధ్యక్షా, ఈరోజు గౌరవ మంత్రిగారు పుష్పరాజ్‌గారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును కాంగ్రెస్‌పార్టీ తరపున మేము పూర్తిగా సమర్ధిస్తూ కొన్ని సూచనలు చేయదలచాము. మంత్రిగారు ఈ బిల్లును ప్రవేశపెడుతూ he has stated that the government has appointed Justice Punnaiahgaru to enquire into the practice of untouchbility and incidence of atrocities against SC, ST and suggest measures for eradication of untouchability and prevention of atrocities against SC, ST అన్నారు. ఈ రెండు విషయాలపై పున్నయ్యగారు వారి ఒపీనియన్ ఇవ్వాలని, దానితోపాటు అన్‌టచ్‌బులిటి మరియు ఎట్రాసిటీస్ రూపుమాపటానికి మెషర్స్ సజెస్ట్ చేయాలన్నారు. జస్టిస్ పున్నయ్యగారు రాష్ట్రం అంతా తిరిగి he has given so many directions and opinions. వాటిల్లో ప్రభుత్వం కొన్నింటిని ఇంప్లిమెంట్ చేసింది, మరికొన్నింటిని ఇంప్లిమెంట్ చేయలేదు. దాంట్లో భాగమే ఈ బిల్లు. Here he says that "this bill is to provide establishment of Andhra Pradesh State Commission for S.Cs and S.Ts to safeguard the interests of S.Cs and S.Ts." అన్నారు. అంటే ఇప్పటివరకు ఈ రాష్ట్రంలో ఎస్.సి., ఎస్.టి.ల ఇంట్రెస్ట్‌లు సేఫ్‌గార్డ్ చేసే మెషర్స్ లేవనా, ప్రొవిజన్స్ లేవనా, జి.ఓ.లు లేవనా? ఒకవేళ ఉంటే వాటిని సద్వినియోగం చేయలేకపోతున్నారా? చేస్తే ఎందుకు ఈ దుస్థితి ఏర్పడింది? ఈ రాష్ట్రంలోనే కాకుండా దేశం మొత్తంలో అస్పృశ్యతా నివారణ చట్టం ఉంది, పి.సి.ఆర్. యాక్ట్ ఉంది. ఈ విషయాలు తమకు తెలుసు. ఈ రెండింటినీ ప్రభుత్వం మనస్ఫూర్తిగా ఇంప్లిమెంట్ చేస్తే క్రొత్తగా కమిషన్లు, జి.ఓ.లు, మరొకటి తీసుకురావలసిన అవసరం లేదు. కేవలం ఈ జి.ఓ.లను, ఆర్డర్లను ఇంప్లిమెంట్ చేయని కారణంగా ఈ పరిస్థితి ఏర్పడింది. ఈరోజు ఈ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిషన్‌ను మేము పూర్తిగా సమర్ధిస్తున్నాము. కాకపోతే గతంలో ఉన్న జి.ఓ.లలో అన్ని ప్రొవిజన్స్ ఉన్నప్పటికీ వాటిని ఎస్.సి., ఎస్.టి.ల వెల్ఫేర్ కొరకు ఉపయోగించుకోలేకపోతున్నాము. అటువంటి దుస్థితి రాకుండా చూడమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గతంలో ప్రొవిజన్స్ ఉన్నాయి. ఉదాహరణకు ప్రతి జిల్లాలో ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించిన కలెక్టర్, ఎస్.పి. ఉండాలనే ప్రొవిజన్ ఉంది. ఆ జి.ఓ. ఏమైనది? అది ఇంప్లిమెంట్ చేశారా? ఈనాడు చూస్తే ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న 23 జిల్లాల్లో మూడు, నాలుగు జిల్లాలు తప్పించి మిగిలినచోట్ల ఎక్కడా ఎస్.సి., ఎస్.టి. కలెక్టర్‌గాని, ఎస్.పి.గాని లేరు. ప్రభుత్వానికి ఎస్.సి., ఎస్.టి. వెల్ఫేర్ కావాలని, వారిని బాగుచేయలనే ఉద్దేశ్యం ఉన్నట్లయితే ఆల్‌రెడి ఉన్న జి.ఓ.ను ఎందుకు అమలుచేయలేదు?

వీరిపై జరుగుతున్న ఎట్రోసిటీస్ తగ్గించాలి, వీరిని బాగుపర్చాలనే ఉద్దేశ్యంతో స్పెషల్ కామన్ ప్లాన్ (ఎస్.పి.సి.) తీసుకరావటం జరిగింది. దీని ప్రకారం ప్రభుత్వ బడ్జెట్‌లో 15% తగ్గకుండా ఎస్.సి.ల కోసం ఖర్చుచేయాలని ఉంది. అయితే మీరు ఏమేరకు ఖర్చుచేస్తున్నారు? 15% కాదు కదా రెండు, మూడు శాతం కూడా ఖర్చుచేయలేకపోతున్నారు. ఈనాడు ఏ ప్రాంతంలో చూసినా బ్యాక్‌లాగ్ పోస్టులు ఉన్నాయి. వీటిని భర్తీ చేయకుండా ఏప్రెల్‌లో భర్తీచేస్తాము, ఆగస్ట్‌లో భర్తీచేస్తాము, మార్చ్‌లో భర్తీచేస్తాము అని చెబుతున్నారు. మొదట 40,000 నుండి 50,000 పోస్ట్‌లు ఖాళీగా ఉన్నాయన్నారు. తరువాత 13,000 అన్నారు. ఇప్పుడు 8,000 అంటున్నారు. వాస్తవానికి రాష్ట్రవ్యాప్తంగా వేలాది బ్యాక్‌లాగ్ పోస్ట్‌లు ఖాళీగా ఉన్నాయి. ఎస్.సి., ఎస్.టి. యువకులు అంతా they are waiting for government's decision. Today I am questioning the government why they have not filled up these posts. You are not having commitment towards S.Cs and S.Ts welfare. జి.ఓ.లు ఉన్నప్పటికీ you are not working for the welfare of the S.Cs and S.Ts. కనుక ఈ కమిషన్‌ను కూడా అదేవిధంగా చేయవద్దని కోరుతున్నాను. ఈ కమిషన్ ద్వారా వారి అభివృద్ధికి పాటుపడాలి.

ఒకటి, రెండు సూచనలు చేయదలచుకున్నాను. గవర్నమెంట్ ఏమంటున్నదంటే there will be one Chairman, five Members and one Secretary అంటున్నారు. ఎక్కడా కూడా ఛైర్మన్ ఎవరు ఉంటారు, మెంబర్స్ ఎవరెవరు ఉంటారు, సెక్రటరీ ఎవరుంటారనేది చెప్పలేదు. They have not specified regarding the composition of the caste. Now, I am asking for modification that among the Members three Members must be S.Cs and one Member must be S.T. If you do not amend it like that , definitely this Commission is not going to serve any purpose at all. The Chairman of this Commission must be a Judge from the S.C. or S.T. community and majority of the members must be from the S.C/S.T. community only. Regarding these things they have not specified in this bill..

రా.7.00

ఇవన్నీ చెబుతూ లాస్ట్ పేజిలో...... they have given the financial statement. 1994 నుండి వాళ్ల బడ్జెట్‌ను వంద శాతం ఇంక్రీజ్ చేశామన్నారు.1994లో రు.322 కోట్లున్న బడ్జెట్‌ను ఈ సంవత్సరం రు.7642.75 కోట్లకు పెంచామని గొప్పగా చెప్పడం జరిగింది. ంఅయితే ఒకసారి 2000-2001 సంవత్సరం యొక్క బడ్జెట్ వివరాలను పరిశీలించినట్లయితే ఆ సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్ రు.645.54 కోట్లు కాగా రిలీజ్ చేసింది మాత్రం రు.402.00 కోట్లు మాత్రమే. ఆరు వందలకు పైగా కోట్లు బట్జెట్‌లో కేటాయించినప్పటికీ మీరు రిలీజ్ చేసింది మాత్రం కేవలం రు.402 కోట్లు. అంటే దాదాపు మూడింటరెండు వంతులు కూడా మీరు బడ్జెట్ రిలీజ్ చేయలేకపోయారు. ఇక మీరు ఇందులో ఖర్చు చేసింది మాత్రం కేవలం రు.113.26 కోట్లు. అంటే మీరు రిలీజ్ చేసిన బడ్జెట్‌లో మీరు ఖర్చు చేసింది కేవలం 38 శాతం మాత్రమే. అంటే మీరు కేటాయించిన బడ్జెట్‌లో రిలీజ్ చేసింది మూడింట రెండు వంతులు మాత్రమే. అందులో కూడా మీరు ఖర్చు చేసింది కేవలం 38 శాతం మాత్రమే అంటే మీకు ఎస్సీల పట్ల ఎంత చిత్తశుద్ధి వుందో అర్థమవుతుంది. అంటే ఈవిధంగా మీరు ఎస్సీలను మోసం చేస్తున్నారని స్పష్టమవుతున్నది. ఇన్ని వందల కోట్ల రూపాయలు మీరు బడ్జెట్ ప్రొవిజన్‌లో పెట్టి, ఎస్టిమేట్ వేసి ఖర్చు చేయకుండా మీరు మోసం చేస్తున్నారు. ఇది కేవలం 2001-2002 సంవత్సరానికి మాత్రమే కాదు. గత ఏడెనిమిది సంవత్సరాల నుండి అంటే 1996-97 నుండి ప్రతి సంవత్సరం మీరు బడ్జెట్‌లో పెట్టడం, వాటిని రిలీజ్ చేయకుండా ఉండడం, ఒకవేళ రిలీజ్ చేసినా కొద్దిగానే రిలీజ్ చేయడం, ఆ కొద్దిగా రిలీజ్ చేసిన దానిని కూడా ఖర్చుపెట్టకుండా మళ్లీ దానిలోకూడా కొద్దిగానే ఖర్చు పెట్టడం..... ఈవిధంగా ప్రతి సంవత్సరం చేస్తూ వుండడం పరిపాటి అయ్యిందని నేను తెలియజేస్తున్నాను. అది సరియైన పద్ధతి కాదని ఈ విధంగా ఎస్సీలను మోసం చేయడం సమంజసం కాదని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. మీరు కేటాయించిన బడ్జెట్‌ను ఖచ్చితంగా రిలీజ్ చేయండి... రిలీజ్ చేసిన బడ్జెట్‌ను పూర్తిగా ఖర్చు చేయండి... తద్వారా ఎస్సీల సంక్షేమం కోసం పూర్తిగా పాటుపడవలసిందిగా కోరుతున్నాను. ఆవిధంగా మీరు ఈ సంవత్సరం కేటాయించిన బడ్జెట్ రు.642.75 కోట్లు

సంపూర్ణంగా ఖర్చు చేయాలని కోరుతున్నాను. ఇకపోతే అధ్యక్షా, ఈ ఎస్సీ ఎస్టీ కమీషన్ కోసం మీరు సంవత్సరానికి రు.30.50 లక్షలు ఖర్చు పెట్టారు. ఛైర్మన్.... ఇంతమంది మెంబర్స్...... ఇంతమంది సెక్రటరీలు...... ఇంత పెద్ద ఎస్టాబ్లిష్మెంట్...... అంతేకాకుండా ఇన్ఫ్రాస్ట్రక్చర్ సెల్..... లైబ్రరీ...... రీసెర్చ్ సెల్..... ఇన్ని హంగులున్న ఈ కమీషన్కు సంవత్సరానికి కేవలం 30 లక్షల రూపాయలు కేటాయిస్తే ఇన్ని యాక్టివిటీస్ ఆ డబ్బు సరిపోతుందా? నిజంగా ఈ కమీషన్ పనిచేయాలని ప్రభుత్వానికి ఉందా? ఈ కమీషన్ సక్రమంగా పని చేయాలని ఈ కమీషన్ ద్వారా ఎస్సీ, ఎస్టీలకు న్యాయంగా ఉపయోగం కలగాలని ప్రభుత్వానికి వుంటే ఈ బడ్జెట్ ఏమాత్రం సరిపోదు కాబట్టి బడ్జెట్ను పెంచాలని కోరుతున్నాను. ఇకపోతే... ఈ బిల్లు మంచిదే.... చాలా మంచి బిల్లు.... ఈ బిల్లు ఉండవలసిందే....... అయితే ఏ ఉద్దేశంతో ఈ బిల్లును తెస్తున్నారో ఆ కార్యక్రమాలు సరిగా, సక్రమంగా జరగాలని... అలా జరిగే విధంగా ఖచ్చితమైన చర్యలు తీసుకోమని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను.

డా. కె.లక్ష్మణ్(ముషీరాబాద్): అధ్యక్షా, మంత్రి గారు ప్రవేశపెట్టిన ఎస్సీ, ఎస్టీ కమీషన్ యొక్క బిల్లును నేను స్వాగతిస్తూ పలు సూచనలు, మార్పులు చేయవలసిన అవసరముందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రంలో కొనసాగుతున్న కుల వివక్షత, అస్పృశ్యత, అంటరానితనం మరియు రెండు గ్లాసుల విధానం...... లాంటివన్నీ అధ్యయనం చేసి వాటిని రూపుమాపడానికి తీసుకోవలసిన చర్యల గురించి సిఫారసు చేయడానికి ఆ కమీషన్ సిఫారసులకు చట్టబద్ధత కల్పించడానికిఏర్పాటైన జస్టిస్ పున్నయ్య కమీషన్ దాదాపు 42 సిఫారసులు చేసింది. ఆ సిఫారసులకు చట్టరూపం తీసుకురావడం చాల సంతోషదాయకమైన విషయం. గతంలో కూడా ప్రభుత్వాలు అనేక చట్టాలు చేయడం జరిగినప్పటికీ అవి అమలు జరుపవలసిన అధికార యంత్రాంగం యొక్క నిర్లిప్తత, నిర్లక్ష్యాల కారణంగా ఆచరణకు నోచుకోక మూలన బడిపోతున్నాయి. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆనాడు రాజ్యాంగ నిర్మాతగా ఈ సమాజంలో అణగారిన బడుగు, బలహీన వర్గాల ప్రజలు, దళితులు మొదలైన వారికి సమాజంలో సముచిత స్థానం కల్పించాలని, సమసమాజ స్థాపనలో భాగస్వామ్యం కల్పించాలని వారు కూడా అనతి కాలంలో సమాజంలోని అందరితోపాటు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో సమాన స్థానం పొందడానికి రిజర్వేషన్లు కల్పించాలని, వారు కూడా ఇతర వర్గాలతో సమాన స్థాయికి చేరుకున్న పిదప ఆ రిజర్వేషన్లకు స్వస్తి పలకాలని భావించడం జరిగింది. అయితే మనకు స్వాతంత్ర్యం వచ్చి 54 సంవత్సరాలు దాటిపోయినా వారి కలలు కలలుగానే మిగిలిపోయాయంటే దానికి ప్రధాన కారణం ఈనాడు విధాన కర్తల్లో కాని విధానాలను అమలు పరచే అధికార యంత్రాంగంలో కాని చిత్తశుద్ధి లేకపోవడమే. ఈవిధంగా ఈ రిజర్వేషన్లను పది సంవత్సరాలకొకసారి పెంచుకుంటూ రావడం జరుగుతున్నది. దీనిని ఒకసారి చూసినట్లయితే ఈ విషయంలో చట్టాలను అమలు పరచడంలో ఆధికార యంత్రాంగ వైఫల్యంపై ప్రభుత్వం యొక్క అజమాయిషీ, జవాబుదారీతనం లోపించడం వల్ల అధికార యంత్రాంగం ఉన్న చట్టాలను నీరు గార్చే ప్రయత్నాలు కొనసాగించడం వలనఈ రిజర్వేషన్లను సంవత్సరాల తరబడి కొనసాగించవలసిన అవసరమేర్పడుతున్నది.

కులవివక్షతను నిర్మూలించడానికి గతంలో ప్రభుత్వం సెంట్రల్ యాక్ట్ ఆఫ్ 22 అనే చట్టాన్ని 1955లోనూ, అదేవిధంగా ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ యాక్ట్ను తీసుకురావడం జరిగింది. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టడానికి ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్ యాక్ట్ను 1989లో తీసుకురావడం జరిగింది. మంత్రి గారు తమ సుదీర్ఘోపన్యాసంలో అనేక విషయాలు ప్రస్తావిస్తూ ఏవిధంగా దళితులను ఉద్ధరించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదో వివరించారు. వారి జీవన పరిస్థితులను మెరుగుపరచడానికై విద్యా, ఉద్యోగ, సామాజిక రంగాలలో వారిని పైకి తీసుకురావడానికి సాంఘిక సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేసి వారికి కావలసిన సదుపాయాలను కల్పించడం జరుగుతుందని చెప్పారు. కేంద్రం కొన్ని చట్టాలు రూపొందించినప్పటికీ వాటి అమలును ఒక్కసారి పరిశీలించినట్లయితే మన 1991 జనాభాలెక్కల ప్రకారం దళితుల సంఖ్య 106 లక్షలు ఉంoండగా వారిలో దాదాపు 83 లక్షల మంది గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నవారే. కాని వారిలో నిరుపేదలు మరియు వ్యవసాయ కూలీల సంఖ్య దాదాపు 44 లక్షల పైచిలుకు ఉంది. దీనినిబట్టి వారి జీవన స్థితిగతులను ఏమేరకు మనం మార్పు

చేయగలిగామన్నది అర్థమవుతున్నది. ఈ చట్టాలు వచ్చిన తరువాత కూడా వారిపై అత్యాచారాలు, అఘాయిత్యాలు  ఇంకా కొనసాగుతుండడం మనం గమనించవచ్చు. 1992లో దాదాపు 242 కేసులు నమోదు కాగా అవి 1998 నాటికి 764 వరకు పెరిగిపోయాయి. అంటే ఏమేరకు ఈ అఘాయిత్యాలను అరికట్టడానికి మనకున్న చట్టాలు  అధికార యంత్రాంగం వల్ల అమలుచేయడబుతున్నాయో అర్థమవుతుంది. ఈరోజున సగటున ఆరు మందిపై ప్రతి రోజూ అఘాయిత్యాలు జరుగుతున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఈ ఎస్సీ, ఎస్టీ వర్గాలు తమపై జరుగుతున్న దాడులపై రక్షణ పొందడానికి ఉద్దేశించిన "ఎస్సీ, ఎస్టీలపై దాడుల నుండి రక్షణ కోసం కోర్టులు" అనే పద్దు కింద 1991-92 నుండి 1998-99 వరకు దాదాపు రు.27 లక్షలు కేటాయించడం జరిగినప్పటికీ ఆ పద్దుపై  ఖర్చు చేసింది కేవలం రు.18 లక్షలు మాత్రమే అంటే పేదరికంలో మగ్గుతున్న ఈ ఎస్సీ, ఎస్టీ వర్గాలపై  జరుగుతున్న దాడులపై వాళ్లకు ఎంతవరకు రక్షణ కల్పించడం జరుగుతున్నదో, వాళ్లకు ఎంతవరకు న్యాయం జరుగుతున్నదో అర్థం చేసుకోవచ్చు. అంటే వాళ్లకు లభించాల్సిన న్యాయం, రక్షణలకు ఎంత దూరంగా నెట్టడబుతున్నారో తెలుస్తున్నది. 1998-99 నుండి 2001-02 వరకు ఈ రాష్ట్రంలో 5, 614 కేసులు నమోదు కాగా  అందులో ఛార్జిషీట్లు దాఖలైనవి 2,329  మాత్రమే అయితే  అందులో కూడా శిక్షలు పడింది కేవలం  27 మందికి మాత్రమే.

రా 7.10

ఇప్పటి వరకు కేవలం 27 మందికి మాత్రమే శిక్ష పడిందని ఈసందర్భంగా తెలియజేస్తున్నాను.  ఈ పరిస్థితి గురించి ఒకసారి ఆలోచన చేయమని ప్రభుత్వాన్ని, మంత్రిగారిని కోరుతున్నాను.   న్యాయంకోసం పరితపించే పేద వాళ్ల ఈనాడు న్యాయానికి దూరంగా నెట్టివేయబడుతున్నారు.   కేవలం 27 మంది మాత్రమే శిక్షింపబడ్డారంటే ఈ చట్టాల ద్వారా ఏ మేరకు న్యాయం జరుగుతోందో ఆలోచించాలి.  చట్టాలను అమలు చేసే అధికార యంత్రాంగం మీద ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడం వల్ల, చట్టాలను నీరుగార్చే అధికారులెవరైతే వున్నారో  వారి మీద  ప్రభుత్వం ఏమేరకు చర్యలు తీసుకుంటోందని అడుగుతున్నాను. ఈ బిల్లులో చాలా విషయాలను ఈరోజు ప్రస్తావించారు.  వాస్తవానికి ఈ నిబంధనలను ఉల్లంఘించే ప్రభుత్వ అధికారుల మీద, ప్రభుత్వ శాఖాధిపతుల మీద, చట్టపరంగా న్యాయం కల్పించాలని ఆశ్రయించిన వారికి న్యాయం చేయని  అధికారుల మీద చర్యలు తీసుకునే విషయాన్ని బిల్లులో ఎక్కడా పొందుపరచలేదు.  న్యాయం జరగకుండా ఎవరైతే కాలయాపన చేస్తున్నారో, జాప్యం చేస్తున్నారో, నీరు గార్చడానికి ఎవరైతే ప్రయత్నం చేస్తున్నారో  వాళ్లను కూడా శిక్షించే విధంగా ఈ బిల్లులో పొందుపరచాలని కోరుతున్నాను.  కేవలం ఇండివిడ్యువల్సే కాకుండా ప్రభుత్వానికి సంబంధించిన అధికారులు కూడా బాధ్యతగా వ్యవహరించవలసిన అవసరం ఎంతైనా వుంది.  బాధ్యతగా వ్యవహరించని పక్షంలో  వాళ్లను  కూడా శిక్షించే విధంగా ఈ బిల్లులో అమెండ్‌మెంట్ తీసుకరావలసిన అవసరం వుంది.

ఇక వైద్య రంగం విషయానికి వస్తే, ఈరోజు ఏజన్సీ ప్రాంతంలో, అటవీ ప్రాంతంలో, గిరిజన ప్రాంతంలో  నివశించే గిరిజన సోదరులు నానా ఇబ్బందులు పడుతున్నారు.   రెండు సంవత్సరాల క్రితం  ఆదిలాబాదు జిల్లాలోని గిరిజన ప్రాంతంలో  కలరా, మలేరియా వ్యాధులు సోకి దాదాపు రెండు వేల మంది గిరిజనులు చనిపోయిన విషయాన్ని ప్రభుత్వం గమనించాలి.   విశాఖ జిల్లా, పాడేరు ప్రాంతంలో విష జ్వరం  వచ్చిన సందర్భంలో చనిపోయిన వారంతా కూడా దళితులే అన్న విషయాన్ని గమనించవలసిన అవసరం వుంది.   ఈరోజు దేశ వ్యాప్తంగా అధిక సంఖ్యలో బాల కార్మికులు వున్న రాష్ట్రం  ఏదైనా వుంటే, అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంటే అది ఏమాత్రం అతిశయోక్తి కాదు .   ఈరోజు మన రాష్ట్రంలో 1991 లెక్కల ప్రకారం దాదాపు 20 లక్షల మంది బాల కార్మికులున్నారు.   బడికి వెళ్లే వయసులో వున్న బాలలు, ఆర్థిక స్తోమలేక బడికి బదులు బలవంతంగా పనికి నెట్టేయబడుతున్నారంటే పరిస్థితి ఏవిధంగా వుందో ఆలోచించాలి.  బాల కార్మికుల స్థితిగతుల్లో మార్పులు తీసుకొచ్చి, వారికి కనీస విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఒక ప్రాజెక్టును మంజూరు చేయడం జరిగింది.   రాష్ట్రంలో వున్న 20 లక్షల బాల కార్మికుల్లో,  వున్నటువంటి  976 బాల కార్మిక పాఠశాలల్లో కేవలం 63 వేల మంది మాత్రమే ఆ పాఠశాలల్లో

చేర్పించబడ్డారంటే, లక్షలాది మంది ఇంకా బాల కార్మికులుగానే మిగిలిపోయిన విషయాన్ని మనం గమనించాలి. ఈ అంశాన్ని కార్మిక శాఖ నుంచి విద్యా శాఖకు మార్చినా ఏమాత్రం మార్పు కనబడని పరిస్థితిని ఈనాడు మనం గమనించాలి.

ఈరోజు ప్రాథమిక విద్య ప్రస్తావనకు వచ్చినపుడు మంత్రిగారు అనేక విషయాలను చెప్పడం జరిగింది. పేద దళితులను ఆదుకోవడానికి విద్యారంగంలో సముచితమైన స్థానం కల్పిస్తామని చెబుతున్నారు కాని ఒకసారి అంకెలను చూస్తే పరిస్థితి ఏవిధంగా వుందో అర్థం అవుతుంది. ప్రాథమిక విద్య కాకుండా కేవలం అక్షరాస్యత గురించే మాట్లాడుతున్నాను. అక్షరాస్యత అంటే చదవడం, వ్రాయడం, లెక్కలు వేయడం వరకు మాత్రమే అని అంటున్నాం . షెడ్యూల్డ్ కులాల వారికి సంబంధించి అక్షరాస్యతా శాతం కేవలం 32 శాతం మాత్రమే వుంది, షెడ్యూల్డ్ కులాల మహిళలకు సంబంధించి అయితే అక్షరాస్యతా శాతం కేవలం 20 శాతం మాత్రమే వుంది, అంటే మిగతా 80 శాతం షెడ్యూల్డ్ కులాల మహిళలు అక్షరాస్యతకు దూరంగా వుంటున్నారు . అంటే స్వాతంత్ర్యం వచ్చిన 54 సంవత్సరాల అనంతరం కూడా మహిళలకు అక్షరాస్యత కల్పించడానికి ప్రభుత్వం ఏవిధంగా చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నదో మనం ఒకసారి గమనించాలని కోరుతున్నాను. ఇక షెడ్యూల్డ్ ట్రైబ్స్‌లో అయితే 18శాతం మంది మాత్రమే అక్షరాస్యులుగా కొనసాగుతున్నారు. షెడ్యూల్డ్ ట్రైబ్సుకు చెందిన మహిళల్లో కేవలం 8శాతం మాత్రమే చదువుకున్న పరిస్థితి వుంది. అంటే నూటికి 92 మంది గిరిజన మహిళలు అక్షర జ్ఞానం లేకుండా అవిద్యతో కొనసాగుతున్న విషయాన్ని మంత్రిగారు గమనించాలని కోరుతున్నాను.

ప్రాథమిక విద్యకు వచ్చే సరికి షెడ్యూల్డ్ కులాలలో దాదాపు 67 శాతం డ్రాపవుట్స్ వుంటే మరి ఏవిధంగా వారికి ఉన్నత విద్యను కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదో గమనించాలి. షెడ్యూల్డ్ కులాలల్లో 82శాతం డ్రాపవుట్స్ వుంటే, మీరు తీసుకున్న చర్యలు, కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు ఏవిధంగా ఉపయోగంలోకి వస్తున్నాయో ఆలోచించాలని కోరుతున్నాను. అలాగే బ్యాక్‌లాగ్ విషయానికి వస్తే, అనేక ప్రభుత్వ శాఖల్లో ఎస్.సి, ఎస్.టి. లలో అర్హత గల అభ్యర్థులు లేరని నెపంతో సంవత్సరాల తరబడి బ్యాక్‌లాగ్ వేకన్సీలు కొనసాగుతూ, ఈనాటి వరకు కూడా వారికి ఉపాధి కల్పించలేని పరిస్థితి కొనసాగుతోంది. పరిస్థితి ఈవిధంగా వుంటే వారికి ఉద్యోగ అవకాశాలు ఏవిధంగా మెరగవుతాయో ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. ఎక్కడో కాదు, ఈరోజు రాష్ట్ర రాజధాని, నగర నడిబొడ్డులో వున్న ఉస్మానియా యూనివర్సిటీలో కెరీర్ అడ్వాన్స్‌డ్ స్కీము పేరు మీద ఈరోజు అనేక మంది దళిత లెక్చరర్లు ఇంటర్యూలకు అప్పియర్ అయినప్పటికీ, వారు అర్హత పొందలేదనే నెపంతో, వైస్ ఛాన్సలర్‌గారు వారికి అర్హతను కల్పించకుండా ఈనాటి వరకు వాళ్లను ప్రొఫెసర్స్‌గా డిసిగ్నేట్ చేయని పరిస్థితిని మంత్రిగారు గమనించాలని కోరుతున్నాను.

జస్టిస్ పున్నయ్యగారి సిఫారసుల అనంతరం ప్రభుత్వం జన్మభూమి సందర్భంగా అస్పృశ్యతా నివారణ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. అది కూడా కేవలం మొక్కుబడిగా మూడు రోజులు మాత్రమే జరిగిన విషయాన్ని మనం గమనించాం . సహపంక్తి భోజనాలు, అస్పృశ్యతా నివారణ, దళితులకు దేవాలయాల ప్రవేశం ఏర్పాటు చేశారు. జస్టిస్ పున్నయ్య కమిటి 42 అంశాలను ప్రస్తావిస్తూ, వాటిని విధిగా ప్రభుత్వం పాటించాలని చెప్పడం జరిగింది. వారంలో ఒకరోజు ఎస్.ఐ. ర్యాంకుకు తక్కువగా కాకుండా, ఒక పోలీసు అధికారి గ్రామాలను సందర్శించి అక్కడ కుల వివక్షత లేకుండా మార్పులు తీసుకరావడాకి చర్యలు తీసుకోవాలని చెబితే అది ఏమేరకు మీరు అమలు చేస్తున్నారు? జన్మభూమి జరిగిన తర్వాత ఆ స్థాయి పోలీసు అధికారి గ్రామాలను సందర్శించారా? అని ప్రశ్నిస్తున్నాను. ప్రతి నెల 30 వ తారీఖును పౌర హక్కుల దినంగా పరిగణించి కుల వివక్షతను రూపుమాపిన గ్రామాలకు అవార్డులు ఇస్తామని చెప్పారు, ఇప్పటివరకు ఎన్ని గ్రామాలకు ఇచ్చారని అడుగుతున్నాను. ప్రతి నెలా 30 వ తారీఖున విధిగా ఈ కార్యక్రమం జరుగుతున్నదా? అది గాకుండా ఏప్రిల్ 14 న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మ దినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో కూడా నాయకులు విస్తృతంగా పర్యటించి, కమిటీలను ఏర్పాటు చేసి కుల వివక్షత లేకుండా చేయడం జరుగుతుందని చెప్పారు. దాన్ని ఏమేరకు అమలు చేస్తున్నారో ఒక సారి ఆలోచిం చాలని

కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు, ఎంపిలు, ఎంఎల్ఏలు, రాష్ట్ర అధికారులతో ఒక హైలెవెల్ కమిటీని ఏర్పాటు చేయాలని జస్టిస్ పున్నయ్య గారు సూచించడం జరిగింది. ఏమేరకు రాష్ట్ర స్థాయిలో ఈ కమిటీని ఏర్పాటు చేశారు? ఈ కమిటీల ద్వారా కార్యక్రమాలు జరుగుతున్నాయా అని అడుగుతున్నాను. ప్రతి పోలీసు సర్కిల్‌లో ఎస్.సి, ఎస్.టి లకు రావలసిన భూములను వారికి అప్పగించాలని జస్టిస్ పున్నయ్యగారు ప్రత్యేకంగా దీని మీద ప్రస్తావించారు. ఎప్పటివరకైతే ఈ భూసంస్కరణలు తీసుకరామో, ఆర్థిక స్థితిగతుల్లో మార్పులు తీసుకరామో, భూమి పంపిణీ జరగదో అప్పటి వరకు ఈ వర్గం స్థితిగతుల్లో మార్పులు రావనే ఉద్దేశ్యంతో ఈ విషయాన్ని వారు ప్రస్తావిస్తే, ఎంతమేరకు ఈ ఎస్‌సి, ఎస్‌టి లకు మిగులు భూములు పంచారని అడుగుతున్నాను. ఇప్పుడుకూడా రాష్ట్ర రాజధాని హైదరాబాదు నగర నడిబొడ్డులో గడిచిన 20, 30 సంవత్సరాలుగా మురికి వాడల్లో నివశిస్తున్న దళితులను ఏవిధంగా బలవంతంగా అక్కడి నుంచి వెళ్లగొడుతున్నారో మనం చూస్తున్నాం . ఉదాహరణకు ఎన్‌టిఆర్ నగర్‌లో గాని, లేక పోతే నా నియోజకవర్గంలో గల అన్నానగర్‌లో అక్కడ 20, 30 సంవత్సరాల నుంచి వుంటున్న దళితులను నిర్దాక్షిణ్యంగా , పోలీసు బలంతో, అక్కడ స్లమ్స్ విషయాన్ని పరిగణలోకి తీసుకుని, లక్షలాది రూపాయలను వెచ్చించి ప్రభుత్వం వారికి అనేక రకాలు ప్రాథమిక వసతులు, సౌకర్యాలు కల్పించిన తర్వాత, కొంతమంది ప్రైవేటు వ్యక్తులు ఈ భూమి మాదని చెప్పి, కొనుగోలు చేసే నెపంతో వాళ్లను అక్కడి నుంచి వెళ్లగొడితే, ప్రభుత్వం ఆ దళితులకు రక్షణగా , అండదండలుగా వుండి, ఆ భూమిని స్వాధీనం చేసుకుని వారికి పట్టాలను పంపిణీ చేసేది పోయి, ఈరోజు ఆ భూమిని ప్రైవేటు వ్యక్తులు స్వాధీనం చేసుకుంటుంటే ప్రభుత్వం కళ్లప్పగించి చూస్తున్న పరిస్థితి రాష్ట్ర రాజధాని హైదరాబాదులో కొనసాగుతోంది.

ఈ కమీషన్లను తీసుకొస్తున్నారు, చట్టాలను తీసుకొస్తున్నారు, అయితే ఏ మేరకు ఈ చట్టాలను అమలు అవుతున్నాయో ఆలోచించాలి. 30 సంవత్సరాల నుంచి అక్కడ వుంటున్న వాళ్లను కాపాడలేని మనం చట్టాల ద్వారా ఏమేరకు భవిష్యత్తులో వాళ్లకు రక్షణ కల్పిస్తామో ఒకసారి ఆలోచించాలి. అధికార యంత్రాంగం ఏమేరకు వాళ్లకు అండగా నిలబడుతోందో ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలు కేవలం కాగితాలకే పరిమితం అవుతున్నాయి. అనేక చట్టాలను రూపొందించినా, దాంట్లో జవాబుదారీతనం లేకపోతే ఫలితం వుండదు. సామాజిక న్యాయం కోసం పరితపించే వర్గాలలో చైతన్యం తీసుకరావడానికి చర్యలు గైకొనాలి. ముందడుగు, చైతన్యం కార్యక్రమాలను చేపట్టామని చెబుతున్నారు, అయితే అవి ఈనాడు దాదాపుగా కనుమరుగయ్యాయి. బడ్జెట్ కేటాయించామని చెబుతున్నారు.

రా.7.20

బడ్జెట్ కేటాయించమని చెబుతున్నారు. బడ్జెట్ కూడా ఖర్చు పెట్టలేని శాఖలున్నాయి. వాటి మీద ఏమి చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో కుల వివక్షత ఇప్పటికీ కొనసాగుతుంది. కాబట్టి ఈ ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసిన తరువాత ఒక మంచి లక్ష్యంతో జస్టిస్ పున్నయ్యగారు 42 సిఫారసులు చేశారు. దానికి బాధ్యులు అయిన అధికారుల మీద అజమాయిషీ లేకపోతే వారిని కూడా ఈ బిల్ పరిధిలోకి వచ్చే వారిని శిక్షించకపోతే ఈ చట్టాలు కాగితాల వరకే పరిమితం అయ్యే ప్రమాదం ఉంది ఎస్‌సి కమిషన్‌లో సభ్యుల విషయంలో స్పష్టత లేదు. ఎస్‌సి, ఎస్‌టి మెంబర్సు విషయంలో సమతుల్యం పాటించాలి. ఆ విధంగా ఎస్‌సిలను సభ్యులుగా చేర్పించి బేధాలు లేకుండా ఉంటే ఈ చట్టం దోహద పడుతుందని, పలు మార్పులతో ఈ బిల్‌ను ప్రవేశపెట్టి వారికి న్యాయం కలిగే విధంగా చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: ఈ బిల్‌కు సంబంధించి నేను సంపూర్ణంగా బలపరుస్తూ , ప్రత్యేకించి మంత్రిగారు ప్రవేశపెట్టినందుకు సుదినం అన్నారు. కాని వారి ఆత్మకు అది కరక్టే కాదనడం లేదు. జస్టిస్ పున్నయ్యగారి కమీషన్ వేయడానికి ముందు కుల వివక్షత పోరాట కమిటీ వారిని సాక్షాత్తు అంబేద్కర్ బొమ్మ దగ్గర దెబ్బలు తిన్న సమయంలో కుల వివక్షత ఏమైంది? ఈ విషయమై హౌస్‌లో కన్విన్స్ అయిన తరువాత తప్పని పరిస్థితిలో పున్నయ్యగారి కమిషన్ వేశారు. కుల వివక్షత ఉందని వారు అన్నారు. వారు రెండు వేల పేజీలతో అన్ని వివరాలతో ఉత్ గ్రంధాన్ని తయారు చేశారు. వారికి నా హృదయపూర్వక కృ

తజ్ఞతలు తెలియ చేస్తున్నాను. వారి వయస్సు పర్మిట్ చేయకపోయినా ఎన్సైక్లోపీడియాలాగ ఉపయోగ పడుతుందని దళితుల గురించి , వారి చట్టాల గురించి వ్రాశారు. సె క్షన్ –5కు సంబంధించి ఛైర్మన్ గారు హైకోర్టు కాని, సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జిని కాని వేస్తారని అన్నారు. ఈ దేశంలో కుల వివక్షత దురద పోలేదు. ఈ వర్గాలకు సంబంధించి వారిని ఎస్సి కమ్యూనిటీలకు అంతటికి వేసే ఆలోచన ఉందా? సె క్షన్–7కు సంబంధించి బిల్లో డిప్యూటీ సెక్రటరీ ర్యాంకు అతనిని కూడా ఆఫీసర్గా ఉంచుతామని అన్నారు. అతనికి లా నాలెడ్జ్ ఉంటే ఎక్కువ ఉపయోగ పడుతుంది అది మీరు ఏమైనా ప్రయత్నం చేస్తారా? సె క్షన్–12 క్రింద విచారణకు సంబంధించింది. అది ఎ నుండి పి వరకు ఉన్నాయి. మంత్రిగారు ఇచ్చిన బిల్లో మంచిగా ఉంది. కాని దానిలో క్లారిటీ లేదు. ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ యాక్టు క్రింద వారు ఎక్క డ దరఖాస్తు ఇచ్చినా ఎస్ఐ, సిఐలకు ఎఫ్ఐఆర్ ఇష్యూ చేయడానికి మాత్రమే అధికారం ఉంది. తరువాత డిఎస్పి ర్యాంకు వారు మాత్రమే కేసు ఇన్వెస్టిగేట్ చేసి, 161 స్టేట్మెంట్ రికార్డు చేయవలసి ఉంటుంది. ఇప్పటివరకు దళితుల కేసుల విషయంలో పట్టించుకోలేదని పున్నయ్యగారు సవివరంగా చెప్పారు. విచారణకు సం బంధించి సె క్షన్ –12లో అనేక రకాల క్లాజులు చెప్పారు. పున్నయ్యగారితో మరొకసారి వీటి గురించి చర్చించాలంటే వ్యక్తి గతంగా నాకు వీలు పడలేదు. మీరేమైనా ఆలోచిస్తున్నారా? ఎస్ఐ ర్యాంకు వారిని పెట్టకండి. ఈరోజు దళితులకు అన్యాయం జరుగుతున్న ది. చార్జిషీటు మస్ట్ బి వెరిఫైడ్ బైది డి.ఎస్.పి.

లేకపోతే నష్టం జరుగుతుంది. దానితో కొంత ఉపయోగం జరుగుతుంది. అట్రాసిటీస్కు గురైతే చార్జిషీటు, ఎఫ్ఐఆర్ ఇష్యూ చేయగానే, పర్సెంటేజ్ ఆఫ్ అమౌంట్ విషయంలో , చార్జిషీటు ఫైనల్ అయిన తరువాత కొంత పర్సెంటేజ్ ఇవ్వాలి. కేసు ఫైనల్ అయిన తరువాత ఇంత అమౌంట్ ఇవ్వాలని సవివరంగా ఉంది. ఈ అమౌ ంటును భారత సర్కారు ఇస్తుంది. ఈ విషయంలో మనం ఫెయిల్ అయ్యాము. ఉదాహరణకు నల్గొండ జిల్లాలో కలెక్టరుగారు వెట్టి చాకిరీ విముక్తి లో డబ్బు ఖర్చు పెట్టారు. ఈ అమౌంట్ అక్యుమిలేట్ అయి తే ఖర్చు పెట్టాడు. ప్రతి జిల్లాలో ఈ డబ్బు ఉంది. దీనిని ఖర్చు పెట్టడంలో విఫలం అవుతున్నాము. మా నల్గొండ జిల్లాలో సంస్థా నారాయణపూర్ తాండాలో ఆంబోతు లక్ష్మి అనే ఆమెకు ఇస్తామన్న డబ్బులు ఇవ్వని పరిస్థితి ఉంది. సె క్షన్ –16 లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎస్టాబ్లిష్మెంట్కు సంబంధించినది. కొన్నిసార్లు జ్యుడిషియరీకి కావలసిన ఎస్టాబ్లిష్మెంట్ లేకుండా పోతుంది. వీటి విషయంలో విఫలం అవుతున్నామని బిల్ పెట్టినప్పుడు గుర్తు చేశాను. పున్నయ్యగారు వస్తే సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాలేదు. ఆయనంతట ఆయనే వెళ్లి పోలీసులను కూడా రావద్దని చెప్పి వెళ్లాడు. ఏరకమైన ఎస్టాబ్లిష్మెంట్ ఇస్తారు? విచారణకు కాని పూర్తి అయినవి డిస్పాచ్ చేయడానికి ఎస్టాబ్లిష్మెంట్ ఏమి ఉంది? ఏ రకంగా ఇస్తారు? వేగ్గా ఉంటే ఉపయోగం ఉండదు. దానికి సంబంధించిన మౌలికమైన విషయాలున్నాయా? వ్యవసాయ కార్మికులలో మెజారిటీ ప్రజలు దళితులు ఉన్నారు. వీళ్లకు సంబంధించి సమగ్ర శాసనం తయారు చేసి దానికి సంబంధించిన పద్ధతులలో ఆర్థిక వెసులుబాటు ఇవ్వడం వల్ల ఉపయోగం జరుగుతుంది. ఆర్థిక వెసులుబాటు వస్తే సామాజిక వెసులుబాటు వస్తుంది. భూ పంపిణీ విషంలో సుప్రీంకోర్టు అనేక రకాల డైరెక్షన్సు ఇచ్చింది. భూగరిష్ట పరిమితి తగ్గిపోతుంది. వీటిని మీరు వాయిదాలలో ఇవ్వడం వల్ల కొంత ఆర్థిక వెసులుబాటు వస్తుంది. భూస్వాములు దాడి చేస్తున్నారు. ఎస్సిలకు బిసిలకు ల్యాండ్ విషయంలో రిలేషన్ ఉంది. ఆ ల్యాండ్ను దళితులకు కొంత డిస్ట్రిబ్యూట్ చేస్తే మనోభా వం వస్తుంది. ఆ విధంగా బిసిలకు, ఎస్సిలకు మధ్య సఖ్యత ఏర్పడుతుంది. అప్పుడే వారు జీవన స్రవంతిలో కలుస్తారు. ముందడుగు గురించి చెప్పారు. దాని గురించి ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోండి. చైతన్యం గురించి చెప్పారు. దళితులకు అది కూడా అందలేదు. అటువంటి వాటిని ఒకసారి పరిశీలన చేసుకోమని సవినయంగా మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ప్రతి శాఖకు ఇచ్చిన మొత్తం డబ్బులో పదిహేను శాతం ఎస్సిలకు ఖర్చు పెట్టాలి. అది ఒక మాండేటరీ రూల్. 1993–94లో రు.2076కోట్లు అయి తే వీరికి రు.215 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. 1994–95లో రు.2170కోట్లలో రు.217కోట్లు అంటే పది శాతం ఖర్చు పెట్టారు. మన స్వర్ణాంధ్రకు వచ్చేసరికి 1999లో రు.5479కోట్లలో రు.189కోట్లు అంటే 3.46శాతం ఖర్చు పెట్టింది. ఇవన్నీ 2001–2002వరకు ఇచ్చిన పర్ఫార్మెన్స్ బడ్జెట్ నుండి ఇస్తున్న లెక్కలు. ఇవి నా లెక్కలు కావు. మనకు ఇప్పటి వరకు కేంద్రం విడుదల చేసిన సొమ్ము ఎంత?

రా 7.30

ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ విషయంలో  కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎస్.సి.లకు సంబంధించి, ఎట్రోసిటీస్ జరిగినపుడు విడుదల చేసిన సొమ్ము ఎంత? దీంట్లో మీరు విడుదల చేసిన,  ఖర్చు చేసిన శాతం ఎంత?  కేటగారికల్‌గా చెప్పండి, ఒక రెండు, మూడు సంవత్సరాలకు సంబంధించి చెప్పండి, ఎక్కువ అవసరం లేదు.

ఇక సంక్షేమ శాఖ విషయం చూస్తే, ఇది మరీ దయనీయంగా వుంది.  మనం 15 శాతం అనుకుంటే 91-92లో రూ. 234కోట్లు ఖర్చు పెడితే అది 4.4శాతానికే వచ్చింది.   99-2000 సంవత్సరంలో,  మన స్వర్ణాంధ్ర నాటి వరకు,  రూ. 428కోట్లకు గాను రూ. 421కోట్లు ఖర్చు చేశారు, ఇందులో ఇంకా ఏడు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలి.  2.8శాతం మాత్రమే అయింది.  2000-2001 సంవత్సరంలో, అప్పుడు మొత్తం స్వర్ణాంధ్రనే కదా,  రూ. 263 కోట్లకు గాను రూ. 229కోట్లు ఖర్చు పెట్టారు, 1.1శాతమే ఖర్చు పెట్టారు.   ఇవి మీరు ఇచ్చిన లెక్కలే, నావి కావు .  ఒక మంచి ఆలోచనతో జస్టిస్ పున్నయ్యగారు సిఫారసులు చేసిన తర్వాత మీరు ఏమి చేశారు?  కులవివక్షతకు సంబంధించి అవగాహన భూమి ఏర్పాటు చేశారు, చట్టం తెలియదంటే చట్టం ఊరుకోదు.  జన్మభూమి పెట్టి అహగాహన కల్పించవలసిన అవసరం లేదు, అసలు ఎవరికి అవగాహనండీ? Police people must take action.  అది చేయకుండా,  యాక్షన్ తీసుకుంటే ఎవరికి కోపం వస్తుందోనని చేయలేదు. సామాజికంగా ఖర్చు పెట్టవలసింది ఖర్చు పెట్టరు.   దళితులకు ఇవ్వవలసిన డబ్బులు, భూములు ఇవ్వరు.  సామాజిక పరిజ్ఞానం పెరిగినపుడే ఆర్థిక స్థాయి కొంత పెరుగుతుంది.  ఫైనాన్షియల్ స్టేటస్ పెరగకపోతే, ఇంట్లో డబ్బులు లేకపోతే నీకైనా, నాకైనా భయమే .  ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవలసిన అవసరం వుంది.  ఇది ప్రధాన అంశమని మనవి చేస్తున్నాను. ఈరోజు మీరు తీసుకొచ్చిన బిల్లు చాలా మంచిది.  గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇస్తున్న డబ్బులు గాని, ఎ.పి. ప్రభుత్వం ఖర్చు చేసే 15శాతం డబ్బులు గాని వీటికి సంబంధించి మాండేటరీ ప్రొవిజన్ పెట్టండి.  దళితులకోసం ఖర్చు పెట్టవలసింది ఖర్చు చేయకపోతే  it is an offence, అది పెట్టండి. ఎందుకంటే నోరు లేని వాడు, కేటాయించి చూపించడం వరకే అయితే బాగుండదు.  ఎట్రోసిటీస్‌కు సంబంధించి కేంద్రం ఎంత విడుదల చేసింది, మీరెందుకు విడుదల చేయలేదో  వివరాలు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. జయరామ్(శింగనమల)ః   అధ్యక్షా, సాంఘిక సంక్షేమ శాఖా మాత్యులు ప్రవేశ పెట్టిన ఈ బిల్లును నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను.   ఒకసారి ఈదేశంలోని దళితుల అగచాట్లు చూస్తే, చాలా విచిత్రంగా వున్నాయి. మనుష్యులు భరించేవిగా లేనటువంటి పరిస్థితి వున్న విషయం చాలా మందికి తెలుసు.  అంబేద్కర్‌గారి జీవిత చరిత్ర గాని, లేదా వారు వ్రాసిన పుస్తకాలు చదివినట్లయితే కొంతవరకు మార్పులు వచ్చే అవకాశాలున్నాయి.  దళితులను ఆనాడు ఎక్కడా కూడా మనుష్యుల్లా పరిగణించలేదని చెప్పడానికి చాలా ఉదాహరణలున్నాయి.  ఏళ్ల తరబడి బాధలకు గురవుతున్న ఈ ఎస్‌సి, ఎస్‌టి లను  పైకి తీసుకరావాలనే ఉద్దేశ్యంతో చాలా వరకు ప్రయత్నాలు జరిగాయి.  ఒకసారి మహాత్మాగాంధీ గారికి దక్షిణాఫ్రికాలో జరిగిన అనుభవం చాలా మందికి తెలిసే వుంటుంది.  వారు టిక్కెట్ తీసుకుని ఫస్ట్ క్లాస్ కంపార్ట్‌మెంటులో కూర్చుంటే, రంగు భేదం వుందని  బయటకు లాగి ఆయనను  అవమానపరచిన సంఘటన  ప్రతి భారతీయుణ్ణి కలచి వేసింది.   ఇది చాలా అమానుషమని, హీనాతిహీనం అని , వారికి వచ్చిన పదజాలాన్ని మొత్తాన్ని ఉపయోగించి  ఆరోజు దాన్ని ఖండించారు. భారతదేశంలో రంగు భేదం లేదు, ఏమీ లేదు, అందరూ సమానులే అని చెబుతూనే, దళితులను దూరంగా పెట్టారు.  వాళ్లు వీధుల్లో తిరగకూడదన్నారు, ఎంగిలి ఊంచకూడదన్నారు, ఎవరినీ తాకరాదని చెప్పారు,  ఇలాంటి రీస్ట్రిక్షన్స్ పెట్టి వాళ్లకు కనీసం మేము కూడా మనుష్యులమేననే అవగాహన రాకుండా చేసి వారిని  కేవలం బానిసలుగా తయారు చేసింది ఆనాటి సమాజం . దీని నుంచి బయట పడాలనే ఉద్దేశ్యంతో, చాలా ప్రయత్నాలు జరిగాయి, మన రాజ్యాంగంలో అనేకమైన ప్రొవిజన్స్ పెట్టి వీళ్లను ఆదుకోవాలని చెప్పారు.  ఆర్టికల్ 16, 17 పెట్టారు.  ఆర్టికల్ 17 -abolition of untouchability కు సంబంధించి పెట్టారు. కేవలం ఒక మాట చెప్పినంత మాత్రాన abolition of untouchability జరగదని, వైట్ వాష్ చేసినట్లు పోదని ఇనాడే గ్రహించి వుంటే చాలా బాగుండేది.  అది రాజ్యాంగంలో పొందుపరచబడినప్పటికీ ఎక్కడా కూడా ఆచరణలోకి రాలేదు.  Bonded

labour వుండకూడదని ఆర్టికల్ 23 చెబుతోంది. అందరికీ compulsory education వుండాలని ఆర్టికల్ 45 చెబుతోంది . Protection of educational and economic interests of S.Cs, S.Ts and other weaker sections గురించి ఆర్టికల్–46చెబుతోంది. ఇవన్నీ కూడా కేవలం రాజ్యాంగంలోనే భద్రంగా నిక్షిప్తమైనాయి. తర్వాత ఆర్టికల్ 330 ద్వారా రిజర్వేషన్ సిస్టం వచ్చింది. వీటన్నింటినీ కూడా ఆ రోజు నుంచీ స్ట్రిక్ట్‌గా అమలుపరచి వుంటే దళితుల పరిస్థితి ఈరోజు ఇంత అధ్వాన్నంగా వుండేది కాదనే విషయం ప్రతి ఒక్కరికి అర్థం అవుతుంది. కానిస్టిట్యూయంట్ అసెంబ్లీలో మెంబర్‌గా వుండి తనకు వచ్చిన అవకాశాలను ఉపయోగించుకుని, దళితుల బాగోగుల కోసం ప్రయత్నం చేయాలని, వారి సంక్షేమం కోసం ఆ అంబేద్కర్ మహాత్ముడు ఏ కలలైతే కన్నాడో, అవన్నీ కూడా కలలుగానే మిగిలిపోయాయి. ఆయన కన్న కలలను ఆచరణలో పెట్టడానికి వీలు పడలేదనే విషయం మనకు తెలుసు . ఆర్టికల్–334లో రిజర్వేషన్స్ గురించి చెబుతూ,అవి కేవలం పది సంవత్సరాలు మాత్రమే వుంటుంది, ఆ తర్వాత దళితుల పరిస్థితులు బాగుపడతాయని చెబితే, స్వాతంత్ర్యం వచ్చి 54 సంవత్సరాలు అవుతున్నప్పటికీ కూడా వారి పరిస్థితులు అలాగే వున్నాయనే విషయం మనకు తెలియంది కాదు. ఈ కుల వివక్షతను తీసేసి వాళ్లను అప్‌లిఫ్ట్ చేయాలనే ఉద్దేశ్యంతో పిసిఆర్ యాక్ట్‌ను 1955 లో ప్రవేశపెట్టడం జరిగింది. అది పార్లమెంటులో పాస్ అయింది. అయితే దీనికి కావలసిన రూల్స్ మాత్రం 1977 వ సంవత్సరంలో వ్రాయబడ్డాయి. అప్పటి వరకు ఈ యాక్ట్ ఇంప్లిమెంటు కాకుండా ఊరకే వుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా 1999లో ప్రివెన్షన్ ఆఫ్ ఎట్రోసిటీస్ యాక్ట్‌ను పాస్ చేయడం జరిగింది. దీని ప్రకారం ఒక సామాన్యుడు కాంప్లెయింట్ ఇచ్చిన తర్వాత, సంబంధిత ప్రభుత్వ ఉద్యోగి యాక్షన్ తీసుకోకపోతే, సదరు ఉద్యోగి మీద చర్యలు తీసుకోవడానికి అవకాశం వుంది. కాని అది అమలుపరచబడలేదనే విషయం మనకందరికీ తెలుసు . దాని ఫలితంగా ఈ దళితులపైన ఇష్టానుసారంగా దౌర్జన్యాలు పెరిగాయి. ఎవరు మాకు లెక్కలేదు, ఏమి చేసినా ఏమీ కాదనే ధోరణి కొనసాగుతోంది. దళిత మహిళలను బసివినులుగా, జోగినులుగా తయారు చేశారు, అంటరాని తనం అనేక విధాలుగా వుంది. దళితులను కులం పేరిట దూషించారు, హోటల్స్, బడులు, గుళ్లలోకి రానీయలేదు. బహిరంగ ప్రదేశాలలో వారికి ప్రవేశం లేదు. ఒక పల్లెటూరుకు టీచర్‌గా వెళ్లి, నేను ఈగ్రామానికి టీచర్‌గా వచ్చాను, నాకు ఒక ఇల్లు కావాలి, వేరే వాళ్లు ఇచ్చే కిరాయి నేను కూడా ఇస్తానంటే కూడా కనీసం ఇల్లు కూడా ఇవ్వలేదు. ఉద్యోగాలు వస్తే, చాలా హీనాతి హీనంగా మాట్లాడుతూ, మీరు గవర్నమెంటు దత్త పుత్రులని మాట్లాడుతూ హింసించిన, బాధించిన సంఘటనలు వున్నాయి కాబట్టి వాటన్నింటినీ సరిదిద్దాలని చెప్పి జస్టిస్ పున్నయ్య కమిషన్‌ను వేయడం జరిగింది. ఈ దేశంలో గాని, రాష్ట్రంలో గాని అంటరాని తనం లేదు, వివక్షత చూపించడం లేదని ఎవరైనా అంటే అంతకు మించిన అసత్యం మరొకటి ఎక్కడా లేదన్నది మనకందరికీ తెలుసు . కాబట్టే ఈ కమిషన్ వేయబడిందని నేను తెలియజేస్తున్నాను.

రా 7.40

అధ్యక్షా, నేను ముందే చెప్పాను. రు పిసిఆర్ యాక్ట్ 55 లో పాసే చేస్తే రూల్సు 77 లో పాస్ అయ్యాయి. అంతవరకు దాని పైన తగిన శ్రద్ధ వహించలేదు. ఇప్పుడు పున్నయ్య గారి కమిషన్ గురించి నర్సింహయ్య గారు చెప్పారు. విధిలేని పరిస్థితులలో వేయడం జరిగింది అన్నారు. ఉన్నటువంటి విషయాలు తెలుసుకున్న తరువాత వాటిని సరిదిద్దుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ కమీషన్ వేయబడింది. కాని ఎవరి ఫోర్స్ వల్లనో ఇంకో దాని వల్లనో కాదు. ఈ రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను తెలుసుకున్న తరువాత ముఖ్యమంత్రి గారు వాటిని సరిదిద్దాలని ఈ కమీషన్ వేయడం జరిగింది. ఈ కమిషన్ 24.4.99 న వస్తే రిపోర్టు 31.5.2001 న ఇవ్వడం జరిగింది. 3.9.2001 లో దానినిన క్యాబినెట్ మీటింగ్‌లో పెట్టారు. వారు ఒప్పుకోవడం జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీ కాడా కాన్‌స్టిట్యూట్ చేశారు. 17.9.2001 నాడు దీనిని స్టడీ చేసి రికమెండ్ చేశారు. ఈ కమిటీ కేవలం 13, 14 రోజులలో ఆ 42 రికమెండేషన్స్ చదివి వాటిని ఒప్పుకుని క్యాబినెట్ సబ్ కమిటీ రిపోర్టు ఇస్తే 3.10.2001 న కాంప్రెహెన్సివ్ జీఓ ఇవ్వడం జరిగింది. ఇంత త్వరగా ఈ పున్నయ్య గారి రిపోర్టు పైన చర్య తీసుకోవడం జరిగింది. పున్నయ్య గారి రిపోర్టులో చాలా క్లియర్‌గా దళితుల పైన జరిగే అమానుషమైన చర్యలు చెప్పడం జరిగింది. ఈ విధంగా ఉంది. ముందు నుంచీ కూడా ఇది ఉన్న సమస్యే. కాని ఈ ప్రభుత్వ ఇంత త్వరత్వరగా ఈ కమీషన్ వేసి వాటి పైన ఈ చర్య తీసుకుంది. నేను ఈ

కమీషన్ వేసిన వెంటనే మొత్తం సాల్వ్ అయింది అని కాదు కాని ఈ ప్రభుత్వం ఇదే స్పీడ్‌తో, ఇదే ఇంటరెస్టుతో కమీషన్‌లో ఉండే రికమెండేషన్స్ అన్ని మిగిలిన వాటిని వెను వెంటనే అమలుపరచి దళితులలో ఉన్న న్యూనతా భావాన్ని పోగొట్టి గౌరవప్రదమైన వాతావరణంలో జీవించడానికి తగిన వాతావరణం కల్పించాలని ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నాను. ఎకనామిక్‌గా కాని, ఎడ్యుకేషనల్‌గా కాని, సోషల్‌గా కాని ఏ విధంగాను వీరిలో న్యూనతా భావం ఉండడానికి వీలు లేని పరిస్థితులు కల్పించడానికి చర్యలు తీసుకుని దానిని పటిష్టంగా అమలు పరచాలి. చాలామంది మాట్లాడుతూ నవంబరు 1 నుంచి 3 వ తేదీ వరకు చేసిన ప్రయత్నం నామ మాత్రమే అని చెప్పి అన్నారు. కాంగ్రెస్ శాసన సభ్యులు ఒకాయన వారి నెత్తిపైన పెట్టుకున్న మూడు నామాలు తుడిచి పెట్టడానికే అని గ్రహించాలి. పిసిఆర్ యాక్ట్‌లో ఏమంటే ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీస్ ప్రివెంటివ్ యాక్ట్‌లో ఏమి ఉందో ప్రజలకు ఒక అవగాహన కల్పించడానికి చెప్పారు. చాలా చోట్ల దేవాలయాలలో ప్రవేశించడానికి అర్హత కల్పించబడిందని, సహపంక్తి భోజనాలు జరిగాయని తెలియజేస్తున్నాను. ఇంతవరకు 55 లో పాస్ అయిన పిసిఆర్ యాక్ట్ గురించి చాలామంది పోలీసు అధికారులకు తెలియడం లేదు. ప్రివెంటివ్ ఆఫ్ అట్రాసిటీస్ యాక్ట్ గురించి ఏదైనా చెబితే దానిని తెలియదని చెప్పే దళితులు చాలామంది ఉన్నారు. దీని నుంచి రెండు ఉపయోగాలు ఉన్నాయి. దళితులు దానిని ఉపయోగించుకుని వారు ఏ నేరం చేస్తే ఏ విధంగా కంప్లయింట్ ఇవ్వాలి వారి పైన ఫలానా అన్యాయం జరిగితే ఏ విధంగా కంప్లయింట్ ఇవ్వాలి అన్న అవగాహన వారిలో కలగాలి. లేకపోతే పోలీసు స్టేషన్‌లో ఎక్కడైనా కంప్లయింట్ ఇస్తే దానిని వారు ఇష్టాను సారం రాసుకుని వారి అవిజ్ఞానవంతంతో వేలి ముద్రలు వేసుకుని కేసును వీక్ చేసుకునే అవకాశాలు ఉన్నాయనే ఉద్దేశంతో ఫస్ట్ దానిని గురించి దళితులలో అవగాహన కలగాలి. రెండవది – ఆ యాక్ట్స్ చేస్తున్న వారు ఉన్నారు. సమాజం ఉంది. సమాజంలో ఉన్న వ్యక్తులు కూడా దీనిలో ఉన్నటువంటి అంశాలను తెలుసుకుని ఫలానా తప్పు చేస్తే ఫలానా ఫలానా విధమైన నేరం అవుతుంది అని తెలుసుకుంటే ఇక్కడ దళితులంతా సమాజానికి ఉపయోగపడాలనే ఉద్దేశంతో ఈ ప్రకియ జరిగింది. అనంతపురం జిల్లాలో ప్రతి బుధవారం దానిని ప్రతి మండలంలో అమలు చేయడం జరిగింది. కలక్టరు గారు దీనిని అమలు పరచారు. ఇలాంటివి మనం చిత్తశుద్ధితో అమలు పరిస్తే – ఒక్క రోజులో పోదు కాని మును ముందు వచ్చే రోజులలో ఉపయోగపడుతుంది. ఈ మూడు రోజులలో మొత్తం దళితులలో ఈ యాక్ట్‌తో కష్టాల నుంచి బయట వేయాలంటే, కష్టాలను తొలగించమంటే, ఈ చట్టం అమలుపరచమంటే చాలా విడ్డూరమైనది. ప్రయత్నం అంటూ జరిగింది. ఇంతవరకూ రాష్ట్రంలో ఎక్కడా జరగని ప్రయత్నం జరిగింది. ఈ రోజు చాలామందికి బహుశా వారికి తెలియకపోవచ్చు. చాలామంది దళితులు, దళిత సంఘాలు అప్రిషియేట్ చేస్తున్నాయి. ఈ రోజుకు ఒక చట్టాన్ని గురించి అవగాహనకు వచ్చాము అన్న భావాన్ని వెలిబుచ్చుతున్నారు. A journey of thousand miles starts with a single step. జరగబోయే దానికి ఇది నాంది అని చెబుతున్నాను. ఆ రోజుతో ప్రారంభమైంది. ఈ యాక్ట్ వచ్చినప్పటి నుంచి కూడా జరగలేదు. చిత్తశుద్ధి ఉన్నటువంటి ఈ ప్రభుత్వం దళితుల అభివృద్ధికి చేపట్టిన అనేక కార్యక్రమాలలో ఇది కూడా ఒకటి. ఇలాంటివి ఏన్నో ముందు ముందు చేపట్టి, బీద వారి యొక్క, ఎస్‌సి, ఎస్‌టి యొక్క పరిస్థితులను బాగుపరచడానికి చేసిన ప్రయత్నం అని చెప్పి నేను అభివర్ణిస్తున్నాను. దీనిని చేపట్టినందుకు మంత్రి గారికి, ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దీనిని ఇదే స్పీడుతో, ఎంతో పటిష్టంగా ముందు, ముందు అమలు పరచాలని, ఈ రాష్ట్రంలో ఉన్న దళితులను బాగు పరచాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. శివప్రసాద్(సత్యవేడు):– అధ్యక్షా, మానవ జన్మ మహోన్నతమైనది. పూర్వజన్మ సుకృతం అంటారు మానవ జన్మను. మనిషిని మరో మనిషి గౌరవించకపోవడం దూరంగా ఉండమని నెట్టివేయడం, అత్యాచారం చేయడం, మానవత్వానికే గొడ్డలిపెట్టు. తరతరాలుగా వస్తున్న ఈ వివక్షతను దూరం చేయాలని ఎంతోమంది వైతాళికులు కృషి చేశారు. కాని స్వతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడచినా నేనూ మనిషినే నన్నూ పట్టించుకోండి అని ఆర్తనాదు చేస్తున్నాడు ఒక దళితుడు. నా హక్కులను పరిరక్షించండి అని ఆక్రోశిస్తున్నాడు ఇంకో చోటు నుంచి ఇంకో దళితుడు. ఈ దేవాలయం కట్టింది నేను. కూలీగా పని చేశాను. అంతే కాదు గర్భగుడిలో దేవుడి రాయిని నా వీపు మీద వేసుకుని ఆ గర్భ గుడిలో పెట్టాను. కాని దేవాలయ ప్రవేశం జరిగిన తరువాత నన్ను దూరంగా ఉండమంటున్నారే అని రోదిస్తున్నాడు ఒక దళితుడు. ఈ బావి నేను తవ్వాను. ఈ చెరువు నేను

తవ్వాను. మొట్టమొదటిగా ఆ నీళ్లు వచ్చి నన్ను తాకింది. కాని చెరువు నిర్మాణం పని పూర్తి అయిన తరువాత ఆ నీళ్లను తాగరాదని, తాకరాదని అంటూ వెలి వేస్తున్నారు. ఇదేమి న్యాయం అని ప్రశ్నిస్తున్నాడు ఒక దళితుడు. మీ కాలికి ఎల్లప్పుడూ అంటుకుని ఉండే చెప్పు కుట్టింది నేను కాని నేను మాత్రం అంటరాని వాడినా అని ప్రశ్నిస్తున్నాడు ఇంకో దళితుడు. ఈ విధంగా జరుగుతుంటే సానుభూతి చూపించకండి. వారిలో మనో ధైర్యం పెంచండి. అలాంటి ఆలోచనతో రాజకీయ అధికారం కూడా దళితులకు ఉన్నప్పుడే సమసమాజ న్యాయాన్ని ముందుకు తీసుకువెళ్లాలనే దృక్పథంతో ఇతర రాజకీయ వ్యవస్థను వత్తిడి చేసి దళితులను అత్యున్నతమైన స్థానంలో ఉంచడానికి తెలుగు దేశం పార్టీ ఎంతో కృషి చేస్తున్నది.

రా. 7-50

ఈనాడు తెలుగుదేశ ప్రభుత్వం ఎవ్వరు ఆలోచించని రీతిలో ఒక విశిష్టమైన సాంప్రదాయాన్ని నెలకొల్పడానికి విప్లవాత్మకమైన నిర్ణయంతో ఈ కమీషన్‌ను తీసుకురావాలని నిర్ణయించడం జరిగింది. జస్టిస్ పున్నయ్యగారు అనేక ప్రాంతాలు తిరిగి అనేక మందిని కలిసి ఇంకా మిగిలి వున్న అరాచక కృత్యాలన్నిటిని సమీకరించి ఎన్నో చట్టాలను రాజ్యాంగంలో పొందుపరచినా ఇంకా దళితులు ఇబ్బంది పడుతున్నారని వాటన్నింటిని సమగ్రంగా రూపు మాపడానికి 42 రెకమెండేషన్స్‌ను ఇవ్వడం జరిగింది. ఈ 42 రెకమెండేషన్లకు సంబంధించి ఇగవర్నమెంట్ ఒక సబ్ కమిటీని వేస్తే అందులో నేను వుండే అవకాశం అదృష్టం కూడా నాకు వచ్చింది. ఆ నాడు అధికారులు దీనికి సమగ్రమైన రూపం తీసుకురావడానికి ఎంతో కృషి చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా వున్న దళిత నాయకులను పిలిపించి వాళ్ల సలహాలు తీసుకుని ఈ బిల్లును తీసుకురావడానికి చిత్తశుద్ధితో ఈ తెలుగుదేశ ప్రభుత్వం కృషి చేస్తోంది. ఎవ్వరికీ రాని ఈ ఆలోచన ఇది. ప్రజల భాగస్వామ్యంతో పరిపాలన సాగించాలని జన్మభూమి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిన చంద్రబాబునాయుడుగారు, నీటి ఎద్దడిని నివారించడానికి జలయగ్నం చేసిన చంద్రబాబునాయుడుగారు, కరువుపను శాశ్వతంగా నివారించాలని పనికి ఆహారం పథకానిన ప్రవేశ పెట్టిన చంద్రబాబునాయుడుగారు ఈనాడు కుల రాక్షసిని పారద్రోలడానికి, దళితులను సమ సమాజంలో ముందు నిలబెట్టడానికి చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయోగం ఈ ఎస్.సి, ఎస్.టి, కమీషన్. ఒకనాడు ఎస్.సి.లో మహోన్నతమైన పేరు ప్రఖ్యాతులు సాధించిన కవి ఝషువాగారు ఆ నాడు వున్న వివక్షతకు బాధపడుతూ అస్పృశ్యతను సంస్కరించడానికి వీలు లేని, తావు లేని స్మశానమే మేలు అనుకున్నాడు. కాబట్టి ప్రపంచాన్ని స్మశానం చేయకుండా స్మశానంలో వున్న అస్పృశ్యతను సంస్కరించుటకు తావే లేదని ఆ నాడు ఝషువా చెప్పిన దానిని ఈనాడు ఈ ఎస్.సి., ఎస్.టి, కమీషన్‌తో ప్రపంచంలో ఎక్కడ కూడా అస్పృశ్యతను రూపుమాపడానికి చేస్తున్న ఒక ప్రయత్నం. ఎవ్వరికీ రాని ఆలోచనతో ఈ ప్రభుత్వం చేస్తున్న ఈ బిల్లును అందరు ఏకగ్రీవంగా ఆమోదించాలని, సమ సమాజ న్యాయం కోసం పోరాడడానికి అందరు సహకరించాలని కోరుతూ, ఎన్ని ప్రయత్నాలు చేసినా సహృదయ సహకారమే దళితులకు న్యాయం చేయగలదని ప్రతి మనిషిని వేడుకుంటూ ఈ అవకాశం ఇచినందులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:-అధ్యక్షా, దళితులపైన, గిరిజనులపైన అంటరానితనం, అస్పృశ్యత, అత్యాగారాలు జరుగుతున్న వాటిని నిరోధించడానికి తగు చర్యలు తీసుకోడానికి తెచ్చిన ఈ బిల్లును నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ఈ బిల్లును బలపరుస్తున్నానుకానీ నా ఉద్దేశ్యంగా అంటరానితనం, అస్పృశ్యత, అత్యాగారాలు పోవాలంటే దళితులు, గిరిజనులు,

ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందాలి కానీ ఒక కమీషన్‌ను తీసుకురావడం మూలంగా ఈ అత్యాగారాలు, అంటరానితనం పోతుందంటే నేను నమ్మను. గతంలో ఎస్.సి., ఎస్.టి., యాక్ట్‌ను తీసుకువచ్చాము. రాజ్యాంగంలో చట్టాలు వున్నాయి. ఇవన్నీ వున్నప్పటికి కూడా దురాచారాలు జరుగుతున్నాయి. వీటిని నిరోధించాలంటే జస్టిస్ పున్నయ్యగారి కమీషన్ రాష్ట్రం అంతా తిరిగి, జిల్లా జిల్లా తిరిగి అక్కడ దళిత నాయకులు, గిరిజన నాయకులు ఇచ్చిన సూచనలు, అధికారులు ఇచ్చిన సూచనలన్నీ క్రోడీకరించి రిపోర్టు సబ్మిట్ చేస్తే ఈ యొక్క అత్యాచారాలు, అంటరానితనం, అస్పృశ్యత నివారణ అయి వీళ్లు అభివృద్ధి చెందుతారు. సామాజికంగా మిగతా వాళ్లతో సమానంగా అవతారని ఈ బిల్లు పెట్టారో అది వాస్తవ విరుద్ధం అని ఈ ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. నాకు ఏమి అనిపిస్తుందంటే 'ఏడ్చేవాడి కళ్లు తుడిచినట్లుగా' ఆ ఎస్.సి, ఎస్.టి. కళ్లు తుడిచినట్లుగా వున్నది. వాస్తవంగా మా బాధలు తొలగించే ఆలోచన లేదు. జస్టిస్ పున్నయ్యగారి కమీషన్‌ను వేసి రాష్ట్రం అంతటా తిరిగి రిపోర్టు ఇస్తే 'కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు' ఈ బిల్లు వున్నది. నిజంగా అంటరానితనం, అస్పృశ్యత, అత్యాచారాలు పోవాలంటే ఆర్థికంగా వారిని అభివృద్ధి చేయవలసిన అవసరం వున్నది. రాజకీయంగా, సామాజికంగా ఉద్యోగాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఇవన్నీ చేయకుండా వారికి తగిన అవకాశాలు ఇవ్వకుండా ఇది పోతుందంటే నేను నమ్మను. అందుకోసం నా సూచన ఏమిటంటే ఈ కమీషన్ పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నిజంగా వాళ్ల పట్ల మనకు ప్రేమాభిమానాలు వుంటే ఈ కమీషన్ పరిధిలోకి తీసుకురండి. నేను కొన్ని సూచనలు చెబుతున్నాను. దయచేసి వినండి. ఎస్.సి., ఎస్.టి.ల కొరకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ఎస్.సి., ఎస్.టి.లనుఅభివృద్ధి చేయడానికి స్కాలర్‌షిప్స్ కానీ, కులాంతర వివాహాలు కానీ, లేకపోతే అత్యాచారాల విషయంలో కానీ ఇంకా ఇతర సంక్షేమ కార్యక్రమాలకు నిధులు ఇస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వం గతంలో కానీ, ఇప్పుడు కానీ కేంద్రం నుంచి వచ్చిన నిధులను పూర్తిగా ఖర్చు పెట్టకుండా డైవర్ట్ చేసి ఇతర కార్యక్రమాలకు వాడుతున్నారు. కొన్ని సందర్భాలలో మ్యాచింగ్ గ్రాంట్ కూడా ఇవ్వకుండా కేంద్రం ఇచ్చే డబ్బు మనకు రావడం లేదు. కేంద్రం నుంచి ఎంత డబ్బు వస్తుంది? ఎంత మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తున్నారు? అసలు ఇస్తున్నారా, లేదా? వాటిని కూడా పరిశీలించి ప్రస్తుతం ఈ కమీషన్ పరిధిలోకి తీసుకురావాలి. అప్పుడే కొంత న్యాయం జరుగుతుంది. జస్టిస్ పున్నయ్యగారి కమీషన్ రిపోర్టులో వున్నది. ఎస్.సి.లకు సంబంధించి కేంద్రం ఇచ్చిన 170 కోట్ల రూపాయలు ఎస్.సి.లకు గాకుండా వేరే పథకాలకు మళ్లించారు. దయచేసి గౌరవ మంత్రిగారు రిపోర్టు చూడాలని కోరుతున్నాను. ఆ డబ్బు వెంటనే విడుదల చేయమని వారు సూచించారు. మరి ఆ డబ్బు వెంటనే ఎందుకు విడుదల చేయలేదు? వారి సూచనను ఎందుకు అమలుజరపలేదు. ఈ విధంగా ప్రతి సంవత్సరం కూడా కేంద్రం ఇచ్చే డబ్బు వాళ్ల కొరకు ఖర్చు పెట్టకుండా ఇతర పథకాలకు మళ్లిస్తున్నారు. ఇలాంటి దారి మళ్లింపు కార్యక్రమాలు మానండి. మ్యాచింగ్ గ్రాంట్ సరిగ్గా ఇచ్చే విధంగా చూడడానికి ఈ కమీషన్ పరిధిల్లోకి తేవాలి. అది చేస్తారా? ఎస్.సి. జనాభా ఎంత వుంటే ఆ జనాభా పరంగా రాష్ట్ర బడ్జెట్‌లో 15 శాతం వాళ్ల అభివృద్ధి కోసం ఖర్చు పెట్టాలనేది వున్నది. అదే ఎస్.టి.లకు 6.3 శాతం జనాభా ప్రకారంగా రాష్ట్ర బడ్జెట్‌లో 6.3 శాతం స్పెషల్‌గా కేటాయించమని వున్నది. కానీ మీరు కేటాయించడం లేదు. ఇంతకు ముందు నర్సింహయ్యగారు చెప్పారు. ఈ సంవత్సరం బడ్జెట్ చూడండి. ఒక్కటే ఉదాహరణ. 8 వేల కోట్లకు పైగా రాష్ట్ర ప్రణాళిక వుంటే అందులో 640 కోట్లు కేటాయిస్తున్నారు. ఇది ఒక శాతం వున్నదా? 15 శాతం మీరు కేటాయించాలి. దయచేసి ఆలోచించాలి. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బు వాళ్ల జనాభా ప్రకారం వాళ్లకు ఇస్తున్నారా, లేదా? ఇవ్వకపోతే ఇవ్వండి అని చెప్పే విధంగా ఈ కమీషన్ పరిధిలోకి తేవాలని సూచన చేస్తున్నాను. బడ్జెట్‌లో కేటాయించిన దానిని రిలీజ్ చేసేటప్పుడు ఆ డబ్బును వేరే వాటికి కేటాయిస్తున్నారు. 2000-01 సంవత్సరంలో 1.1% మాత్రమే ఖర్చుపెట్టారు. ఎందుకు ఇలా చేస్తున్నారు? నిజంగా ఎస్.సి., ఎస్.టి.లను అభివృద్ధిచేయాలనే ఆలోచన ఉంటే వారి జనాభా ప్రాతిపదికన ఎందుకు ఇవ్వరు? రాష్ట్రప్రభుత్వం ఇచ్చే డబ్బును జనాభా ప్రతిపదికపై ఇస్తున్నారా, లేదా? బడ్జెట్‌లో పెట్టిన డబ్బును వారికొరకు ఖర్చు చేస్తున్నారా, లేదా? ఖర్చు చేయకపోతే ఖర్చుచేయాలని చెప్పే అవకాశం ఈ కమిషన్‌కు ఉండాలి. అలా చెప్పినప్పుడే వారికి కొంత న్యాయం జరగటానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. రూల్ ఆఫ్ రిజర్వేషన్ విషయానికొస్తే వేలాది ఎస్.సి., ఎస్.టి. పోస్టులు ఎప్పుడు చూసినా ఖాళీగా బ్యాక్‌లాగ్‌లోనే ఉంటున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలోగాని, తెలుగుదేశం ప్రభుత్వంలోగాని ఎప్పుడు చూసినా మార్చ్ 30వ తేదీలోపల అన్ని ఖాళీలు భర్తీచేస్తామని చెబుతారు. ఈ మార్చ్ 30వ తేది ప్రతి

సంవత్సరం వస్తూ, పోతూ ఉంటుంది. కాని ఈ పోస్టులు భర్తీకావు. ఏ డిపార్ట్‌మెంట్‌లో ఏ కేటగిరిలో ఎన్ని ఖాళీలు ఉన్నాయి? గ్రూప్-1, గ్రూప్-2లో ఎన్ని పోస్టులు ఉన్నాయి? ఇవన్నీ నిర్ధారించి వాటిమీద యజమాయిషీ చేసే పరిస్థితి ఈ కమిషన్ పరిధిలోకి తెస్తే కొంత న్యాయం జరుగుతుందని నేను భావిస్తున్నాను. కొన్ని డిపార్ట్‌మెంట్స్‌లో ఎస్.సి., ఎస్.టి.ల ప్రమోషన్ విషయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అమలుచేయాలని ఉన్నది. కాని ఎక్కడా అమలుచేయటంలేదు. దానిని కూడా పరిశీలించే పరిస్థితి ఈ కమిషన్ పరిధిలోకి తీసుకువస్తే కొంత న్యాయం జరుగుగుతుంది. ఈ రాష్ట్రంలో 23 జిల్లాలు ఉన్నాయి. ఎన్ని జిల్లాల్లో ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించిన కలెక్టర్స్, ఎస్.పి.లు ఉన్నారో ఒకసారి ఆలోచించండి. మన రాష్ట్రంలో 98 రెవెన్యూ డివిజన్స్ ఉన్నాయి. ఎన్ని డివిజన్స్‌లో ఎస్.సి., ఎస్.టి.లకు చెందినవారు డిప్యూటి కలెక్టర్స్‌గా ఉన్నారో ఆలోచనచేయండి. అదేవిధంగా మన రాష్ట్రంలో సెక్రటేరియట్‌లోగాని, కమిషనరేట్స్‌లోగాని, డైరెక్టరేట్స్‌లోగాని, లోకల్‌ఫండ్ ఆఫీసెస్‌లోగాని ఎంతమంది ఎస్.సి., ఎస్.టి.లకు చెందినవారు అధికారులుగా ఉన్నారు. వారికి రేషియో ప్రకారంగా ఇస్తున్నారా? వాటిమీద పరిశీలనచేసే అధికారం ఈ కమిషన్ పరిధిలోకి తెస్తే కొంత న్యాయంజరగటానికి అవకాశం ఉంటుంది. ఏదైనా కేసులు పెట్టటానికి లేక ఎవరైనా ఫిర్యాదులు చేస్తే విచారణ చేయటానికి, అస్పృశ్య త, అత్యాచారాలు జరిగితే దరఖాస్తులు పెట్టుకుంటే విచారణ చేసే అధికారం ఇచ్చినంత మాత్రాన ఎస్.సి., ఎస్.టి.లకు లాభం జరగదు. వీటిన్నింటిని సమగ్రంగా పరిశీలించి ప్రభుత్వానికి తగు సూచనలు చేయాలి. తద్వారా సరైన నిధులు వీరికి కేటాయించే విషయం మరియు పోస్టింగ్స్, ప్రమోషన్స్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించే విషయాలలో ప్రభుత్వం చర్యలు తీసుకునే అంశం కూడా ఈ కమిషన్ పరిధిలోకి తెస్తే బాగుంటుంది. మేము ఎస్.సి., ఎస్.టి. కమిషన్‌ను ఏర్పాటుచేశాము, ఎస్.సి., ఎస్.టి. అభివృద్ధి చేస్తున్నాము, వారిని ఉద్ధరిస్తున్నాము, మా అంత పెద్దవాళ్లు ఎవరూ లేరని అధికారపార్టీకి చెందిన శివప్రసాద్‌గారు చెప్పారు. నాయనా, మా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 30 సంవత్సరాల క్రిందటే దామోదరం సంజీవయ్యను ముఖ్యమంత్రిగా చేశాము. మీరు ఈరోజు ఏదో చేసి ఏదో చెప్పటం కాదు. ఈ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, ఎస్.సి., ఎస్.టి.లను నిజంగా అభివృద్ధిచేయాలనే ఆలోచన ఉంటే ఇందాక నేను చెప్పిన అంశాలన్నీ కమిషన్ పరిధిలోకి తీసుకురావాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ సంజీవయ్యగారిని ముఖ్యమంత్రిగా చేసిందని సోదరులు రెడ్యానాయక్‌గారు చెప్పారు. అది వాస్తవం కూడా. కానీ సంజీవయ్యగారిని 9 మాసాల లోపే పదవి నుంచి తీసి వేసిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీకే దక్కింది.

(అంతరాయం)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అధ్యక్షా, 30 సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రిని చేయడం అంటే మాటలు కాదు. అది గొప్ప విషయమే. శివప్రసాద్‌గారు చెప్పారు కాబట్టి చెప్పాను. లేకపోతే అది కూడా చెప్పక పోదును. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే నేను చెప్పిన అంశాలన్నిటిని కమీషన్ పరిధిలోకి తెస్తేనే కానీ ఏమైనా న్యాయం జరుగుతుంది. ఇవాళ ప్రభుత్వం చెబుతున్న ముందడుగు ఎక్కడ వున్నది? చైతన్యం ఎక్కడ వున్నది? ఒక్కసారి ఆలోచించండి. ఎస్.సి, ఎస్.టి.లకు ఇచ్చే జీవనధార స్కీము క్రింద ఇచ్చే పైప్‌లైన్స్ కాని, ఎలక్ట్రిక్ మోటార్స్ కానీ బంద్ చేశారు. ఈ విషయంలో అక్కడి సెక్రటరీగారిని గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పమనండి. నేనుచెప్పిన అంశాలను కమీషన్ పరిధిలోకి తేవాలని డిమాండ్ చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

రా. 8-00

శ్రీ ఎం. మారెప్ప(ఆలూరు):- అధ్యక్షా, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిల్లును నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. సామాజిక స్పృహతో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌గారు "అడిగితే వచ్చేది ముష్టి, పోరాడితే వచ్చేది ఆస్తి. ఆ ఆస్తుల కోసం

పోరాటాలు చెయ్యండి. మీ హక్కులను సాధించుకోండని '' ప్రజలలో ఒక ప్రక్క చైతన్యం కలుగజేస్తూ రాజ్యాంగాన్ని వ్రాసిన వ్యక్తి. ఆయన పొందుపరచిన రాయితీలు, అప్పులు , రిజర్వేషన్లు ప్రక్కదారి పడుతున్నాయి. మాట్లాడాలంటే ఒక వైపు సంతోషం, మరొక వైపు బాధ కలుగుతుంది. కమీషన్లు అంటూ వేస్తున్నారు, వాటికి సంబంధించిన జి.ఓ.లు ఇస్తున్నారు కానీ జీవం లేని జి.ఓ.లు ఇస్తున్నారు. ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ యాక్ట్ 1955వ సంవత్సరములో తెచ్చారు. అదే విధంగా ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్ అని 1989వ సంవత్సరములో తెచ్చారు. 27 జి.ఓ. ఇచ్చారు. ఈ జి.ఓ.ల పరంగా చర్య తీసుకున్నట్లయితే ఈ రోజు ఇన్ని హత్యలు, మానభంగాలు, ఇళ్లు కూల్చివేత, అంటరానితనం, పేదరికం, హోటల్స్‌లోకి , దేవాలయాలలోకి ప్రవేశం లేకపోవడం, భూములను దౌర్జన్యంగా లాక్కోవడం జరిగేవి కావు. ఈ సమాజంలో హిందువుగా మరణించు, హిందువుగా జీవించు అంటారు. హిందువుగా పుట్టడం చాలా సంతోషంగా భావిస్తున్నాము. జంతువులను, పశు,పక్షాదులను, చెట్లు పుట్టలను దేవునిగా పూజిస్తున్నాము. పందిని వరాహవ తారంగా, గాడిదను వాసుదేవుడిగా, కుక్కను మల్లికార్జున స్వామిగా, పామును ఈశ్వరుడిగా, ఎలుకను గణపతి స్వామి వాహనంగా పూజిస్తున్నాము. కానీ సాటి మనిషిని సమానత్వంగా చూడకుండా అంటరానివాడని ఒంటరిగా, తుంటరిగా ఆమడ దూరం వుంచుతున్నాము. ఆవులలో తల్లి గర్భనుంచి బిడ్డ బైటపడిన వెంటనే నవరంధ్రాలు బైట పడతాయి. కానీ కులం అనేది ఎక్కడా కనబడదు. శాసనాలు చేసే శాసన సభలో ఇచ్చే జి.ఓ.లు కూడా అమలుకావడం లేదు. ఈ రోజు దళితులు బాగుపడాలనే ఉద్దేశ్యంతో ఆ మహానుభావుడు 15 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే దొంగ క్యాస్ట్ సర్టిఫికేట్స్ తెచ్చుకుంటున్నారు. ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్.,లలో సీట్లు సంపాదించుకోడానికి దొంగ సర్టిఫికేట్స్ తెచ్చుకున్నారు. ఈ శాసన సభలోనే 12 మంది ఎస్.సి, ఎస్.టి. దొంగ సర్టిఫికేట్స్ తెచ్చుకున్న సంగతి మా దృష్టికి వచ్చింది. ఇది అన్యాయం. ఏదన్నా చేయాలంటే చిత్తశుద్ధి ఉండాలి. వ్యక్తి మంచి వాడైతే సంస్థ బాగుపడుతుంది. సంస్థ బాగుపడితే వ్యవస్థ బాగుపడుతుంది. వ్యవస్థ బాగుపడితే అవస్థలు ఉండవు. ముందు ప్రతివ్యక్తి మంచివాడై ఉండాలి. అప్పుడే ఈ సమసమాజం బాగుపడుతుంది. ప్రజలారా, రోత నాయకులు నేతలైతే వారిని నమ్ముకున్న ప్రజలకు అన్నీ కోతలు, వాతలే కదా. మంచి నాయకుడిని మనం ఎన్నుకుంటే బ్రతుకంతా బంగారుబాటే కదా. మంచి పొలం పండినట్లు బంజరు భూములు పండునా? జగమెరిగి, నిజమెరిగి ఇకనైనా మంచి నేతలను ఎన్నుకోండిని ఎన్నో సందర్భాలలో నేను మాట్లాడాను. ఈరోజు నాయకులు పోతున్నారు. రాజ్యాంగం అనేది ఒక శరీరం లాంటిది, పార్టీలు ఒక చొక్కా వంటివి. పార్టీలు పోతూ ఉంటాయి, వస్తూ ఉంటాయి. జి.ఓ.లను మాత్రం ఇంప్లిమెంట్ చేయాలి.

రా.8.10

అధ్యక్షా, జస్టిస్ పున్నయ్యగారు ఒక మంచి స్ఫూర్తితో రాష్ట్రంలోని 23 జిల్లాలను తిరిగి 42 అంశాలతో ఒక నివేదికను గవర్నమెంట్‌కు సమర్పించడం జరిగింది. అంటరానితనం, పేదరికం పోవాలంటూ నివేదిక ఇచ్చారు. ఎస్.సి., ఎస్.టి.లు కూడ ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతోనూ, వ్యవసాయపరంగా కూడ వాళ్లు అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో 1984లో ఆనాటి గౌరవ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావుగారు ల్యాండ్ పర్చేజ్ స్కీమ్‌ను ప్రవేశపెట్టారు. స్కీమ్ మంచిదే. కాని పనికి రాని భూములను, వ్యవసాయ యోగ్యం కాని భూములను కొంటున్నారు. అధికారుల్లో కొంత మంది మంచి చేస్తున్నారు, చెడ్డ చేస్తున్నారు. 2 వేల రూపాయాలు కూడ ఖరీదు చేయని కొండల్ని, గుట్టల్ని, 20,30 వేల రూపాయల చొప్పున కొనుగోలు చేస్తున్నారు . ఈ స్కీమ్ క్రింద గత సంవత్సరం రాష్ట్రం మొత్తం మీద 200 కోట్ల రూ.లు ఖర్చు చేసినా కర్నూలు జిల్లాలో 2 వేల రూ.లు కూడ విలువ చేయని భూముల్ని 20 నుండి 30 వేల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేశారు. అట్లా కొనుగోలు చేసిన భూముల్లో ఇంతవరకు లబ్ధిదారులు వ్యవసాయం చేసుకోవడమే లేదు. అవి వట్టి తారు రోడ్లుగా మాత్రమే ఉన్నాయి. వాటర్ సోర్సెస్ లేవు. సాయిల్ టెస్టింగ్ లేకుండానే భూముల్ని కొనుగోలు చేశారు. దీని గురించే నేను ఒక ప్రశ్న వేస్తే, దాని మీద ప్రభుత్వం స్పందించి చెల్లప్ప కమీషన్‌ను ఏర్పాటు చేశారు. వారు రిపోర్టు ఇచ్చి అయిదు నెలలు అయింది. ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోలేదు. అదే విధంగా 1991 సం లో ఆనందరావు కమీషన్ అని ఒకటి వేశారు. దాని మీద ఇంతవరకు చర్య తీసుకోలేదు. ఈ విధంగా పనికి రాని భూముల్ని కొనుగోలు చేసిన అధికారుల్ని, అధికారం దుర్వినియోగం చేసిన అధికారుల్ని ఎస్.సి., ఎస్.టి. యాక్టు క్రింద ఎందుకు కేసులు బుక్ చేయరు? ఇది దళితుల్ని మోసం చేసినట్లు కాదా?

అదే విధంగా బడ్జెట్ అలొకేషన్ చూసినట్లయితే, కేవలం 642 కోట్ల రూ.లు మాత్రమే కేటాయించారు. జనాభా ప్రాతిపదిక మీద లెక్క వేస్తే, 15 శాతం చొప్పున కనీసం 1500 కోట్ల రూ.లు కేటాయించవలసి ఉంది. కాని 642 కోట్ల రూ.లు మాత్రమే కేటాయిస్తే, మిగిలిన 900 కోట్ల రూపాయాలు ఎక్కడికి పోయినట్లు? ఆ విధంగా మా శాఖకు కేటాయించిన నిధులు డైవర్ట్ అయిపోతున్నాయి. ముందడుగు అన్నారు. దానికి ఒక చట్టబద్ధత లేదు, ప్యాకేజ్ లేదు, డబ్బులు రిలీజ్ చేయరు. అదే విధంగా లిడ్‌క్యాప్‌కు చెందిన 100 ఎకరాల స్థలాన్ని కూడ ఆ మధ్య అమ్మేయడానికి ప్రభుత్వం ఒకసారి ఆలోచించింది. లిడ్‌క్యాప్ మీద దాదాపు 2 కోట్ల మంది ఆధారపడి బ్రతుకుతున్నారు. దానిని కూడ అమ్మేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇటువంటివి ఏమిటి అధ్యక్షా? ప్రమోషన్‌ల్లో కూడ కేంద్ర ప్రభుత్వం రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తున్నది. అలాంటిది మనమెందుకు చేయకూడదు? ఎస్.సి., ఎస్.టి.లకు చెందిన ఐఏఎస్ ఆఫీసర్లను లూప్‌లైన్‌లో వేస్తున్నారు. మొన్ననే 19 మందికి ఐఏఎస్ ఇచ్చారు. వారందరినీ జాయింట్ కలెక్టర్లుగా వేయాలి. కాని ఎస్.సి., ఎస్.టి. లకు చెందిన వారిని సి.ఇ.ఓ.లుగా ఇతర ప్రాముఖ్యత లేని పోస్టుల్లో నియమించారు. దళితులకు సామర్థ్యం లేదా? ట్యాలెంట్ లేదా? రాజ్యాంగం రచించిన అంబేద్కర్, దామోదరం సంజీవయ్య, బాలయోగిగార్లు తమ సామర్ధ్యాన్ని నిరూపించుకోలేదా? దళితులకు గిఫ్ట్ ఉంది లిఫ్ట్ లేక థెఫ్ట్ అయిపోతున్నారు.

> **''అవకాశం ఇచ్చి, ఆశ్రయం ఇచ్చి సౌకర్యాలు కల్పిస్తే అవుతాడు ఏ ఆధారం లేని అనాధ అయినా ఇలలో మంచి మనిషి. సృష్టిలో అందరూ సమానులే . ప్రతి ఒక్కరిలో ఉంటుంది ఒకజ్ఞాన జ్యోతి. ఆ జ్యోతిని వెలిగించే వాడు లేక , అగాధమనే గాంధాంధకారంలో గతి లేక, మతి లేక ,స్థితి లేక, యుక్తి లేక, భుక్తి లేక ముక్తి లేక ఈ జీవన స్రవంతిలో తుదకు ఏమవుతాడో ఆ భావితరాలు యెరగని ఆ మంచి మనిషి ''.**

ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ.లకు ప్రాణం పోయండి. గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు ఈ ప్రభుత్వం మీద నమ్మకం వచ్చేటట్లు చేయండి. ప్రభుత్వ విధానల పట్ల నమ్మకం కల్గించేటట్లు చర్యలు తీసుకోండి. మేము ఎంతో ఆశతో ఉన్నాం . అలాగే జనాభా ప్రాతిపదిక మీద అసెంబ్లీలో సీట్లు మరో అయిదు వరకు వస్తాయి. ఆ విధంగా ఇక్కడ కూడ అన్యాయం జరుగుతున్నది. అలాంటి లొసుగుల్ని తొలగించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి :- అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు నా ధన్యవాదాలు . దళితుల కోసం ఈ శాసనసభలో ఈనాడు రెండు బిల్లుల్ని తీసుకొని వచ్చారు. 50 ఏళ్ల స్వాతంత్ర్యనంతరం ఈ రోజున డా.బి.ఆర్.అంబేద్కర్ సూక్తితో ఈ బిల్లును తీసుకొని రావడం జరిగింది. Mahatma has come and Mahatma has gone but the untouchables remain as untouchables. ఈ సమాజంలో దళితులు అంటరాని వారని, ముట్టరాని వాళ్లని, కడు జాతిగా, ఈ సమాజంలో చిట్ట చివర ప్రాంతాల్లో నివసించే జాతిగా ఉంటున్న దళితుల సంక్షేమం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక విప్లవాత్మకమైన బిల్లును తీసుకొని వచ్చింది. దళితుల్ని అత్యున్నత శిఖరాలకు తీసుకొని వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు సంకల్పించి ఎస్.సి. ఎస్.టి. కమీషన్ ఏర్పాటు కొరకు ఈ బిల్లును తీసుకొని వచ్చినందుకు వారిని అభినందిస్తున్నాను. అదే విధంగా గత సంవత్సరం నుండి ఈ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టాలని గౌ.మంత్రిగారు పుష్పరాజ్‌గారు ప్రయత్నాలు చేసి, చివరకు ఈ రోజున వారి చేతుల మీదగా ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు వారిని కూడ అభినందిస్తున్నాను. కేంద్ర స్థాయిలో ఉన్న ఎస్.సి., ఎస్.టి. కమీషన్ మాదిరిగానే రాష్ట్రంలో కూడ అటువంటి కమిషన్ ఏర్పాటు చేయడం జరుగుతున్నది. అణగారిన ప్రజల సమస్యలను పరిష్కరించాలని, వారిలో ఉన్న ఆత్మ న్యూనతా భావాన్ని తొలగించాలని కమీషన్ యొక్క ముఖ్యోద్దేశ్యంగా కనపడుతున్నది. ఈనాడు మారుమూల గ్రామ ప్రాంతాల్లోనూ, కొండల్లోనూ దళితులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. అటువంటి వారిని, ఆ విధంగా అణగారిన ప్రజలు ఎన్నో యేళ్లుగా అరాచకాలకు, అకృత్యాలకు బలైపోతున్నవారిని వెలుగురేఖల్లోకి ప్రసరింపచేయాలనే లక్ష్యంతో ఈ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. బిల్లు యొక్క ఉద్దేశ్యాలు

నెరవేరాలంటే, కమిషన్‌లో ఉండే ఛైర్మన్ మరియు అయిదుగురు సభ్యులను కూడ దళిత వర్గాల నుండే తీసుకోవాలని కోరుతున్నాను. ఆ విధంగా చేసినట్లయితే, సమాజంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను కమీషన్ సభ్యులు విని, పరిష్కరించడానికి అవకాశం ఏర్పడుతుంది. అదే విధంగా అయిదుగురు సభ్యుల్లో కూడ తప్పనిసరిగా దళిత మహిళల్లో నుండి ఒకరిని సభ్యురాలుగా చేయాలి. ఎందుకంటే ఈనాడు మారుమూల ప్రాంతాల్లో అనేక అరాచకాలకు బలి అవుతున్న దళిత మహిళలు తమ బాధల్ని, సమస్యల్ని కమీషన్ ముందు చెప్పుకొంటె, కమిషన్ దానిని విచారించి తగు న్యాయం చేయగలదు. అదే విధంగా కేంద్ర ఎస్.సి., ఎస్.టి. కమీషన్‌ను రెండుగా విభజించాలని ఈమధ్య కేంద్రం ఆలోచిస్తున్నది. అదే తరహాలో ఇక్కడ కూడ ఈ కమీషన్‌ను రెండుగా విభజిస్తే బాగుంటుంది. అదే విధంగా కేంద్రంలో కమీషన్ ఛైర్మన్‌గా, ఒక సంవత్సరం ఎస్.సి.కి చెందిన వారిని, మరో సంవత్సరం ఎస్.టి. కి చెందిన వారిని నియమిస్తున్నారు. అదే సాంప్రదాయాన్ని ఇక్కడ కూడ కొనసాగించవలసిందిగా కోరుతున్నాను.

అదే విధంగా ఈనాడు ప్రభుత్వం దళితులకు, గిరిజనులకు బ్రతుకుదెరువు కోసం భూముల్ని కేటాయిస్తున్నప్పటికీ, స్థానికంగా ఉండే రాజకీయ ఒత్తిడులు కాని, వాతావరణం వల్ల కాని , ఆ భూముల్ని వారే సేద్యం చేసుకొనే విధంగా అవకాశం కల్పించకపోవచ్చు . వారికి ఇచ్చిన పట్టా భూములు వాళ్ల చేతుల్లో లేక కబ్జాకు గురి కావడం కాని, అన్యాక్రాంతం కాని జరుగుతూ ఉంటుంది. కాబట్టి ఆ విధంగా ఇచ్చిన పట్టా భూములు నిజంగా దళితులు, గిరిజనుల చేతుల్లోనే ఉన్నాయా లేదా ఈ కమీషన్ విచారించి, దళిత వర్గానికి న్యాయం చేకూర్చాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ఈనాడు దళిత వాడల్లో ఎన్నో విద్యా సంస్థల్ని ఏర్పాటు చేస్తున్నారు. అయితే ఆ స్కూల్స్ ఎస్.సి. పేటల్లో ఉంటే మాదిగ స్కూల్ అనో, ఆది ఆంధ్ర స్కూల్ అనో పేర్లు పెట్టడం వల్ల ఆ స్కూల్స్‌ల్లో చదువుతున్న దళిత విద్యార్థుల్లో ఆత్మ నూన్యతా భావం ఏర్పడుతున్నది. ఆ విధంగా స్కూల్స్ చివర ఆ కులాల పేర్లను తొలగించవలసిందిగా కోరుతున్నాను. ఆ విద్యా సంస్థలు కూడ సమాజంలోని అన్ని స్కూల్స్ మాదిరిగానే గుర్తించి, ఆ పాఠశాలను అందరు విద్యార్థులు చదువుకొనే స్కూల్స్‌గా తీర్చిదిద్దాలని ఈ ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను. ఈ రోజున కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు డైవర్ట్ అవుతున్నాయి. ఆ విధంగా డైవర్ట్ కాకుండా చూసే విధంగా కూడ ఈ కమీషన్‌కు అధికారాలు ఇచ్చి బిల్లు యొక్క ఉద్దేశ్యాలు నెరవేరేటట్లు చేయాలని కోరుతున్నాను. అణగారిన దళిత వర్గాలకు, ఈ శాసనసభలో ఉన్న శాసనసభ్యులకు న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో ఒక న్యాయమూర్తి రిపోర్టును ఇచ్చారు. అతని ఆశయ సిద్ధి నెరవెరే విధంగా ఈ కమిషన్ పనిచేసేటట్లు చూడవలసందిగా కోరుకొంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

రా.8.20

శ్రీ సున్నం రాజయ్య :- అధ్యక్షా, ఈరోజు ఎస్‌సి ఎస్‌టి కమిషను బిల్లును సంపూర్ణంగా బలపరుస్తున్నాము. ఎందుకంటే 50 ఏళ్ల క్రితం స్వాతంత్రం తర్వాత మన ఎస్‌సి, ఎస్‌టి కమిషను ఆంధ్ర దేశంలో ఏర్పడటం, దానికి శ్రీకారం చుట్టడం మంచి పరిణామం. ఎందుకంటే, ఈనాడు రాష్ట్రంలో రాష్ట్ర జనాభాలో కోటీ 6 లక్షల మంది దళితులున్నారు. 50 లక్షలకు పైగా గిరిజనులు ఉన్నారు. అంటే సుమారు కోటీ 60 లక్షల మంది జనాభా ఈ రాష్ట్రంలో అణగారిన ఎస్‌సి, ఎస్‌టిలుగా ఉన్నవాళ్లకు ఒక కమిషను ఉండాలని, వారికి ఏ అన్యాయం జరిగినా అపీల్‌కు తీసుకుని, అభివృద్ధి సంక్షేమ పథకాలు గానీ, వాటిని సమీక్షించడానికి, పొరబాటు జరిగితే చర్యతీసుకోడానికి కమిషను చాలా మంచిది. జస్టిస్ పున్నయ్య గారు రాష్ట్రం నలుమూలలా, అంతా పర్యటించి గిరిజనులు, దళితులు , బలహీనవర్గాలు పడుతున్న అనేక ఇబ్బందులను పరిశీలించారు. వారెక్కడకు వెడితే అక్కడకు వందలు, వేలాది మంది తండోపతండాలుగా వచ్చి, వారికి జరిగిన అన్యాయాలు, అక్రమాలు, దాడులు, అంటరానితనం వారిని ఎట్లా పట్టిపీడిస్తున్నాయో స్వయంగా వివరించబట్టి, కమిషను ఏర్పాటు చేయడానికి ఒక కారణమైంది. ప్రభుత్వం కమిషను వేసి, చేతులు దులుపుకోవడమే కాకుండా ఆర్థికాభివృద్ధి కావడానికి, భూవసతి కల్పించాలి. దళితులు, గిరిజనులు గాని ఆర్థికంగా బలపడిన రోజు వారు కూడా మనుషులుగా తలెత్తుకుని నిలబడే విధంగా ఆర్థికంగా నిలబడటానికి భూములు, బంజరు భూములు, ఫారెస్టు

భూములు, డెల్టా ప్రాంతాలలోని ప్రభుత్వ భూములు, మైదాన ప్రాంతంలోని రకరకాల లక్షలాది ఎకరాలను గిరిజనులకు పంచి ఇవ్వడం ద్వారా ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుంది.

మనం కమిషను వేసి ఊరుకుంటే కాదు. ఎస్‌సి, ఎస్‌టి కమిటీలు వెళ్లి చూసినపుడు బ్యాక్‌లాగ్స్ ఏ జిల్లాలో చూసినా రోస్టరు అమలు చేయడం లేదు. గిరిజనులకు 6 – 7 శాతం, ఎస్‌సిలకు 15 శాతం రోస్టరు అమలు చేయడం లేదు. ఖచ్చితంగా వీటిని అమలు చేయాలి. కేంద్ర స్థాయిలో కొన్ని రాష్ట్రాలు చూస్తే, 30 శాతం త్రిపురలో గిరిజనులకు రిజర్వేషనుంది. ఇంకా కొన్ని రాష్ట్రాలలో 30 నుంచి 35 శాతం ఎస్‌సిలకు రిజర్వేషనుంది. బెంగాల్‌లో ఎస్‌సి లకు 22 శాతం ఉంది. కాని ఈవేళ మన రాష్ట్రంలో రిజర్వేషను చూస్తే, కోటీ 60 లక్షల మంది ఎస్‌సి, ఎస్‌టిలలో కేవలం 15 శాతం మాత్రమే ఎస్‌సిలకు రిజర్వేషనుంది. ఇది చాలదు. దీనిని పెంచాలి. ఆర్థికంగా బలపరచడానికి అవసరం. భద్రాచలంలో గిరిజన సాంస్కృతిక కార్యాలయం ఉంది. దానిని ఈరోజు ఒక దారిలోకి తీసుకువస్తున్న తరుణంలో మూసి వేసే పరిస్థితి ఉంది. మనం ముందుకు పోతున్నామా, వెనుకకు పోతున్నామా అని అడుగుతున్నాను.

ఈవేళ ప్రజాప్రతినిధులకు అవమానం తప్పడం లేదు. భద్రాచలం నియోజకవర్గంలో కూనవరం మండలంలో మద్రిగూడెం సర్పంచిని, గిరిజనేతర పెద్దలు ఉప సర్పంచి తాలూకు వాళ్లు కొట్టి హింసించితే, పోలీసులకు అధికారులకు ఫిర్యాదు చేస్తే, చట్టం చూస్తూ ఊరుకుంది. ఆ విధంగా ఉన్న చట్టం ఎస్‌సి,ఎస్‌టిలపై జరిగే అకృత్యాలపై కేసులను నమోదు చేయకుండా ఉంది. కాబట్టి దీనిని పకడ్బందీగా నివారించడానికి తగు చర్యలు తీసుకుంటారా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతన్నాను.

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు):- అధ్యక్షా, ఈనాడు రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి కమిషను కోసం ప్రవేశపెట్టిన బిల్లును నేను పూర్తిగా అభినందిస్తూ సమర్థిస్తున్నాను. ఎందుకంటే మన సంస్కృతిలో భాగంగా సమాజంలో వివిధ వర్గాల ప్రజానీకం ఉందని మనకు తెలుసు. సమాజంలో వివిధ వర్గాలవారు రాష్ట్ర ప్రగతిలో, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిలో భాగస్వాములు అనుకునే విధంగా తెలుగుదేశం ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతున్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. అలాగే ఈ రాష్ట్ర చరిత్రలో మనం ఆలోచిస్తే, తెలుగుదేశం ప్రభుత్వం గౌ.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో ఈ రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా రాష్ట్ర మైనారిటీ కమిషనును ఏర్పాటు చేసిన విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. అంతే కాకుండా సమాజంలో 50 శాతం ఉన్న మహిళలకు రాష్ట్ర మహిళా కమిషనును ఏర్పాటు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని, ముఖ్యమంత్రి గారికే దక్కుతుందని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను.

ఇంతకు ముందు మాట్లాడిన సభ్యులు చాలా మంది వారి ఆవేదనను తెలియజేశారు. ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి ఈ రాష్ట్రంలో వచ్చిన వివిధ ప్రభుత్వాలు వివిధ స్థాయిల్లో ఉత్తర్వులు ఇచ్చారు. ఆదేశాలిచ్చారు. అవి క్రింది స్థాయిల్లో అమలు కావడం లేదు. ఎవరికోసం ఆయా ఉత్తర్వులు ఇవ్వబడ్డాయో వారికి సరైన న్యాయం జరగడం లేదని సభ్యులు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ఒకసారి మనం ఆలోచిస్తే, ఈ సమాజంలో దళితులు గాని, గిరిజన వర్గాల ప్రజలు గాని, వారి కోసం , వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు తీసుకుంది. అలాగే వారిని సామాజికంగా ముందుకు తీసుకువచ్చి, అందుకు వివిధ కార్యక్రమాలు తీసుకుని అమలు చేస్తున్న విషయం మనకు తెలుసు. ఎన్ని కార్యక్రమాలు ప్రభుత్వపరంగా తీసుకున్నప్పటికీ సమాజంలో వివిధ రకాల ప్రజలు అంటరానితనం వంటి వివక్షతలకు గురవుతున్నారు. అక్కడక్కడ ఇటువంటివి చోటు చేసుకోవడం జరుగుతోంది. కొందరు సభ్యులు చెప్పారు.

గత రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా సమాజంలో ఉండే అంటరానితనాన్ని నిర్మూలించడానికి ప్రజలలో ఒక చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశంతో ఆ రోజున ఒక ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఆ కార్యక్రమం గురించి కొందరు చెప్పారు. 3 రోజుల కార్యక్రమం తీసుకున్నంత మాత్రాన సమాజంలో అది లేకుండా పోతుందా అని. ఈ అంశాల గురించి గతంలో ప్రభుత్వాలు గానీ, రాజకీయ నాయకులు గానీ ఒక్కసారి కూడా మాట్లాడిన సందర్భాలున్నాయా? ఈనాడు ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం తీసుకున్నా, గౌ. ముఖ్యమంత్రి గారు గాని, మంత్రులు గాని ఏ కార్యక్రమంలో పాల్గొన్నా సమాజంలో అంటరానితనం పోవాలని, సమాజంలో ఉన్న రుగ్మతలు పోవాలని ప్రతి సమావేశంలోనూ చెప్పడం జరుగుతోంది.

అధ్యక్షా, ఒకసారి ఈ బిల్లు గురించి ఆలోచిస్తే, ఎన్నో కమిషన్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది. కాని జస్టిస్ పున్నయ్య గారి కమిషను 42 సిఫార్సులతో ఏకగ్రీవంగా ఆమోదించి, దానిని ఆచరణలోకి తీసుకువచ్చే విధంగా మొట్టమొదటిసారిగా ఎస్‌సి,ఎస్‌టి కమిషను విషయంలో ఈ బిల్లు తీసుకురావడం జరిగింది. ఒకసారి ఈ బిల్లులో అంశాలను గురించి ఆలోచిస్తే, సభ్యులు చెప్పారు, ఎన్ని జీవోలు, ఉత్తర్వులు ఇచ్చినా అవి అమలు కావడం లేదని. ప్రభుత్వపరంగా కార్యక్రమాలు చేసినప్పటికీ అమలు కావడం లేదని. ఈ బిల్లులోని అంశాలను గురించి సభ్యులు చెప్పడం జరిగింది.

రా . 8 . 30

కమీషన్‌కు ఎవరయినా పిటీషన్ పెట్టినప్పుడు స్యుమోటోగా కమీషన్ విచారణ చేపట్టే అంశాన్ని ఇక్కడ చేర్చడం, తమదృష్టికి వచ్చినప్పుడు ఏ అంశాన్నయినా విచారణకు చేపట్టే అవకాశం దీనిద్వారా కల్పించడం జరిగింది . అధికారుల చర్యల ద్వారా కూడా ఈ వర్గాలవారికి ఎక్కడయినా అన్యాయం జరిగితే వారిపై చర్య తీసుకునే అవకాశం చట్టంలో కల్పించడం జరిగింది . అలాగే వివిధ చట్టాల ద్వారా ఆ వర్గాల వారికి కల్పించిన రైట్స్, ప్రివెన్షన్ ఆఫ్ యాట్రాసిటీస్ యాక్ట్ . సివిల్ రైట్స్ గానీ వీటికి సంబంధించిన అంశాలు వచ్చినపుడు వాటిని పరిశీలించి వారికి న్యాయం జరిగేవిధంగా ఇందులో చేర్చడం జరిగింది . ప్రభుత్వం తీసుకునే పాలసీ, గవర్నమెంట్ విధానాలు వీటిని రెవ్యూచేసి అవసరం అయితే కొన్ని మార్పులు ప్రభుత్వానికి రికమండ్ చేసే అవకాశం ఉందులో కల్పించడం జరిగింది . ఈనాడు ఎవరయితే ఈ వర్గాలలో చైతన్యం తీసుకుని వచ్చేవిధంగా చట్టాలపట్ల అవగాహన కలిగించే విధంగా వారిలో చైతన్యం తేవడం అనేది విధుల్లో చేర్చడం జరిగింది . ఆ వర్గాలకు సంబంధించిన రీసెర్చ్, స్టడీ వీటిని ఎనలైజ్ చేయడానికి ఇందులో అవకాశం కల్పించడం చాలా సంతోషకరం . ఎస్‌సి ఎస్‌టిలకు కావలసిన లీగల్ వెల్ఫేర్ సౌకర్యం కల్పించదానికి కూడా ఈ కమీషన్‌లో అవకాశం కల్పించడం జరిగింది . మహిళలకు సంబంధించిన అంశాలు ప్రత్యేకమైన దృష్టి నిలిపేవిధంగా ఎస్‌సి ఎస్‌టి కమీషన్ విధులలో చేర్చడం సంతోషకరం . ఈ కమీషన్ వారియొక్క యాన్యుయల్ రిపోర్టు ప్రభుత్వానికి సమర్పించడం, దీనిని అసెంబ్లీలో ప్రవేశపెట్టడం ద్వారా కమీషన్ పనితీరు, వీటికి సంబంధించిన అంశాలను మనం కూడా పరిగణనలోకి తీసుకునే అవకాశం కలుగుతుంది . ఇతరసభ్యులు చెప్పినట్లుగా వచ్చిన అంశాలను వెంటనే పరిష్కరించేవిధంగా ఎస్‌సి ఎస్‌టి విధులలో చేర్చడం చాలా సంతోషకరం . అందుకు ఈ ప్రభుత్వాన్ని, గౌరవ ముఖ్యమంత్రిగారిని ప్రత్యేకంగా అభినందిస్తూ, దీనిని పూర్తిగా సమర్థిస్తున్నాను .

శ్రీ జి అప్పల సూర్య నారాయణ : అధ్యక్షా, దీనిపై వైడ్‌గా మాట్లాడుతాను . ఎందుకంటే చాలామంది సభ్యులు మాట్లాడమే కాకుండా సమర్థించారు . తరువాత మంచి సెక్షన్లను కూడా ఇందులో పొందుపరచడం జరిగింది . ఎనాక్ట్‌మెంట్ చాలా నీటుగా ఉంది . ఎస్‌సి, ఎస్‌టి హక్కులను ఏ విధంగా ఇంప్లిమెంట్ చేయాలనే విషయంలో ఫంక్షన్స్ కూడా చాలా చక్కగా ఎ నుండి పి వరకు అనేక సబ్ సెక్షన్లు పెడుతూ, కవర్ చేస్తూ, చాలా చక్కగా ఎనాక్ట్‌మెంట్ పాస్ చేయడం జరిగింది . గతంలో మనకు తెలుసు . అన్‌టచబిలిటి ఇన్‌హ్యూమన్ అన్నారు . కొన్ని వర్గాల ప్రజలు సోషల్, ఎడ్యుకేషనల్, ఎకనామికల్‌గా సప్రెస్ చేయబడ్డారు కాబట్టి వారిగురించి రాజ్యాంగంలో కొన్ని ఆర్టికల్స్ పెట్టడం జరిగింది .

ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ గానీ, ప్రివెన్షన్ ఆఫ్ యాట్రాసిటీస్ రైట్స్, 1989 మనం పాస్ చేసుకున్నాము . అదేవిధంగా డిపార్ట్‌మెంటల్‌గా చూస్తే సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అనేక రకాలైన జివోలు చేసింది . ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, ట్రైబల్ వెల్ఫేర్, హోం, రెవిన్యూ, పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్స్ కూడా అనేక జివోలు ఇష్యూ చేస్తున్నారు . జివో ఇంప్లిమెంటేషన్‌లో ఏదన్నా తేడా ఉంటే రెవ్యూ చేసే అధికారం ఇస్తూ ఎస్‌సి ఎస్‌టిలకు మన ఇంప్లిమెంట్ చేస్తున్న చట్టాలు పూర్తి స్థాయిలో క్రిందిస్థాయి వరకు వెళ్లాలని ఎనాక్ట్‌మెంట్‌లో పొందుపరచడం జరిగింది . ముఖ్యంగా చెప్పాలంటే the responsibility of the officers - "negligence in the Prevention of such violation, by a public servant and inquire and recommend to the concerned disciplinary authority to initiate disciplinary action in cases where the Commission is of the view that any public servant has been grossly negligent or grossly indifferent in regard to the discharge of his duties in relation to the protection of the interests of Scheduled Castes and Scheduled Tribes" ఉంది అని చెప్పి రాయడం జరిగింది . దీనికి అధికారులు నెగ్లెక్ట్ చేసినప్పుడు వారిమీద చర్య తీసుకోవచ్చు . పున్నయ్యగారు చెప్పిన 42 రికమండేషన్స్ పూర్తిగా ఇంప్లిమెంట్ కావాలని ప్రతిసెక్షన్‌లోనూ చాలా చక్కగా పొందుపరచడం జరిగింది . ''To undertake a review of the implementation of the policies pursued by the Union and the State Governments with respect to the Scheduled Castes and Scheduled Tribes" ఇందుకోసం నాకంటే ముందు మాట్లాడిన వాళ్లు చెప్పారు . గవర్నమెంట్ అనేక జివోలు చేస్తుంది, అయినా ఇంప్లిమెంటేషన్ లేదు . ఇప్పుడు ఆటోమ్యాటిక్‌గా కమీషన్ ద్వారా స్యు మోటో కంప్లయింట్ ఇచ్చినా సరే, పిటీషన్ ఇచ్చినా సరే ఎంక్వయిరీ చేస్తూ, ఎంతవరకు ఇంప్లిమెంట్ చేశారు, చేయలేదు . అనే విధానంలో ముందుకు పోవడానికి అవకాశం ఉందంటూ ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వం, చంద్రబాబు నాయుడుగారు ఏ సెక్షన్ పీపుల్ అయినాసరే, వారికి ఉన్న రైట్స్ చక్కగా ఇంప్లిమెంట్ కావాలని ఈ కమీషన్ వేయడం జరిగింది . గతంలో మహిళలకు వేశాము . మైనారిటీలకు వేశాము . ఇప్పుడు ఎస్‌సి, ఎస్‌టిలకు సంబంధించి వేయడం చాలా సంతోషంగా ఉందని మనవిచేస్తూ, "the SCheduled Castes and Scheduled Tribes under the Constitution or under any other law for the time being in force or under any order of the Government and to evaluate the working of such safeguards" అన్నట్లు పూర్తి స్థాయిలో ఇచ్చినందుకు వారి రైట్స్ ఎక్కడా ఇంప్లిమెంట్ కావాలి, ఎన్‌ఫోర్స్‌బుల్ కావాలని, వారి రైట్స్‌కు ఎవేర్‌నెస్ రావాలనే ఉద్దేశ్యంతో ఈ బిల్లు ప్రవేశపెట్టినందుకు ముఖ్యంగా గవర్నమెంట్‌కు, సోషల్ వెల్ఫేర్ మంత్రి పుష్పరాజుగారు వారు కూడా అన్నారు . It is really a good opportunity to the Hon'ble Minister to introduce such an important BIl in this august House. సోషల్ వెల్ఫేర్ మినిస్టరుగారు అదృష్టవంతులు, ఇటువంటి రేర్ బిల్స్ ప్రవేశపెట్టడం ఆపర్చ్యునిటీ అని వారుచెప్పడం చిత్తశుద్ధితో గవర్నమెంట్ ఎస్‌సి ఎస్‌టి రైట్స్ ప్రవేశపెట్టాలని చేసిన బిల్లును నా సపోర్టు, పార్టీ సపోర్టును తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ ఎన్ వరదరాజులు రెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వం ఎస్‌సి ఎస్‌టి మీద సదుద్దేశ్యంతో ఈ బిల్ ప్రవేశపెట్టి, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను అరికట్టి, హక్కులను పరిరక్షించాలనే ఉద్దేశ్యంతో పెట్టడం మంచి ఉద్దేశ్యం . చాలామంది సభ్యులు వివరంగా మాట్లాడారు . ఈ ప్రభుత్వానికి వాస్తవంగా ఎస్‌సి ఎస్‌టిలు వారు మంచి పరిస్థితిలో ఉండాలనే ఉద్దేశ్యం లేదు . ఎందుకంటే కడప జిల్లా చిట్వేలి మండలంలో, తిమ్మయ్యగారి పల్లెగ్రామానికి సంబంధించి ఎన్నికలలో దళితులు కాంగ్రెస్‌పార్టీకి వోటు చేశారని వారిని గ్రామం నుండి టోటల్‌గా సోషల్ బాయ్‌కాట్ చేశారు . ఈ విషయాన్ని గత అసెంబ్లీ సమావేశాల్లో కూడా ప్రస్తావించడం జరిగింది . వారికి ఇంతవరకు చాకలివారు బట్టలు ఉతకడంలేదు, అంగళ్లకు రానివ్వడంలేదు . పనులకు పిలవడంలేదు . మంచినీళ్లు తీసుకుపోనివ్వడంలేదు . ఈరోజు వరకు సోషల్ బాయ్‌కాట్ చేస్తూనే ఉన్నారు . ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు . ఏదో మొసలికన్నీరు కారుస్తూ, ఈ కమీషన్‌ను ప్రవేశపెట్టింది . ఇంతకుముందు మాట్లాడిన సభ్యులు, మంత్రిగారు చెప్పారు పున్నయ్యగారు 42 అంశాలతో కమీషన్ ఏర్పాటుచేయాలని ఇచ్చారు . సంతోషం . అదే పున్నయ్యగారు రెండుసార్లు ఆ గ్రామానికి వెళ్లారు . అగ్రవర్ణాల వారు దళితుల మీద పూర్తిగా దాడులు చేస్తూ, అన్యాయానికి గురి చేస్తున్నారు . ఈ రోజు వరకు సోషల్ బాయ్‌కాట్ జరుగుతుంటే, ఈ హౌస్‌లో

ప్రస్తావించినపుడు హోంమంత్రిగారు ఎస్యూరెన్స్ ఇచ్చారు . కలక్టరు గారిని పంపారు . ఎస్పిని పంపారు . ఇంతవరకు ఆ గ్రామంలోని ఎస్సిలకు న్యాయం జరగలేదు . కాబట్టి నేను మనవిచేసేది, కేవలం వోట్ల కోసం కపటనాటకం చట్టాలను ప్రవేశపెట్టవద్దు . ఇప్పటికే చాలా చట్టాలు ఉన్నాయి . వాటిని సక్రమంగా అమలు చేయండి . దళితుల మీద ముఖ్యంగా వాళ్లు దాడిచేస్తే ఒకచట్టం, వేరే పార్టీ వాళ్లు దాడిచేస్తే ఒకచట్టం . ఇది వద్దు . నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే తిమ్మయ్యగారి పల్లెలో దళితులకు జరిగిన సోషల్ బాయ్కాట్కు సంబంధించి కొట్టినవారిమీద చట్టబద్దంగా చర్య తీసుకోండి . ఒక ఎగ్జాంపుల్ చెబుతాను చూడండి అధ్యక్షా, ఎంత దారుణమో .

రా. 8.40

ఒక ఎగ్జాంపుల్ చెబుతాను. ఇది ఎంత దారుణమో ఒకసారి ఆలోచించండి. ఆ ఊర్లో ఒక దళిత వ్యక్తి చనిపోవడం జరిగింది. చనిపోతే, ఆ శవాన్ని తీసుకుపోవలసి వుండగా, ఒకటిన్నర రోజులు శవాన్ని తీసుకుపోనీయ లేదు. ఒకటిన్నర రోజులు తరువాత పోలీసులు వెళ్లి ఆ శవాన్ని తీసుకుపోనిచ్చారు. కాబట్టి ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుండాలి. ఆచరణలో చేద్దామనే మంచి మనసు వుండాలి. ఇప్పటికే వున్న చట్టాలు చాలా వున్నాయి. మీరు ఆచరణలో వాటిని అమలు చేయమని చెప్పండి.

శ్రీ కె.సత్యనారాయణ గౌడ్ : అధ్యక్షా, గౌరవ సోషల్ వెల్ఫేర్ మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను. గౌరవ జస్టిస్ పున్నయ్యగారు చేసిన 42 సూచనలను నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ఎన్ని సూచనలు చేసినప్పటికీ కూడా మనలో మార్పు వస్తే తప్ప ఇటువంటి ఎన్ని చట్టాలు చేసినా లాభం లేదు. ప్రజలలో మానసికంగా మార్పు రావలసిన అవసరం వుంది. అదే విధంగా గౌరవ మంత్రిగారు ఒక విషయం చెప్పారు. ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. వారు నిజాయితీగా ఒప్పుకున్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడచినప్పటికీ కూడా ఇన్ని అత్యాచారాలు జరుగుతున్నాయని.

నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చాలా కేసులలో కేసులు బుక్ చేసిన తరువాత చాలా వరకు కోర్టులలో నిలవడం లేదు. అందుకని వాటిని రెవ్యూ చేసుకుంటే ఎన్ని కేసులు బుక్ అయ్యాయి, ఎంతమంది మీద నేరాలు జరిగాయి, అందులో ఎన్ని రుజువయ్యాయి, ఎంతమందికి పనిష్మెంట్ ఇవ్వబడింది అనేది తప్పనిసరిగా చూడవలసిన అవసరం వుంది. అదే విధంగా ఎస్.సి. కార్పొరేషన్ నుంచి జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చాలా నత్త నడక నడుస్తున్నాయి. తోటల పెంపకం, భూమి కొనుగోలు పథకం, నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి కల్పించే కార్యక్రమాల వంటివి ఎన్నో వున్నాయి. భూమి కొనుగోలు పథకానికై 2002-03 సంవత్సరంలో రు.100.00 లక్షలు కేటాయించామని చెప్పారు. రు.100 లక్షలంటే రు.1.00 కోటి అని నేను అనుకుంటున్నాను.

ఈ కోటి రూపాయలతో ఒక్కొక్క నియోజక వర్గంలో ఒకరికో, ఇద్దరికో లబ్దిదారులకు కూడా సహాయం జరగదు. అందువల్ల ఆ విషయాన్ని ఒకసారి పరిశీలించమని నేను కోరుతున్నాను. అలాగే దళితులలో 50 శాతం మంది భూమి లేని పేదలే. దారిద్ర్య రేఖకు దిగువన వున్న 28 శాతం మందిలో మొత్తం దళితులే వున్నారు. ఈ విధంగా రాష్ట్రం మొత్తం మీద 200 మందికో, 300 మందికో లాభం చేస్తే అయ్యే పని కాదు. షెడ్యూల్డు కులాల వారి భూములను అభివృద్ధి చేసే కార్యక్రమాలను చేపట్టారు, అందుకు రు.80.00 లక్షలను కేటాయించారు. ఇవి ఏ మూలకు సరిపోతాయి? వేల కోట్ల రూపాయల అప్పులను చేస్తున్నాము. దారిద్ర్య రేఖకు దిగువన వున్న వారికి ఎంత ఖర్చు చేసినా అది తక్కువే అవుతుంది. ఆ విషయాన్ని గురించి ఆలోచించమని కోరుతున్నాను.

వితంతువులకు రు.50/– నెలకు పెన్షన్ ఇస్తున్నారు. కాని అది సరిపోదు. దానిని కనీసం రు.150/– లకైనా పెంచాలని కోరుతున్నాను. సామూహిక బావుల కార్యక్రమంలో షెడ్యూల్డు కులాలు, తెగలకు చెందిన వారికి పట్టాలను ఇస్తే, వారు వ్యవసాయం చేసుకునే అవకాశం కలుగుతుంది. ఇంతకు ముందు వుండే ఆ కార్యక్రమాన్ని ఇప్పుడు తీసివేసారు. అలాగే డప్పుల కొనుగోలు పథకం వుంది. అది చాలా చిన్న స్కీమ్. రు.50.00 సబ్సిడీని ఎస్.సి. కార్పొరేషన్ వారు ఇచ్చేవారు. ఈ సారి ఎస్.సి. కార్పొరేషన్ వారు ఆ స్కీమ్‌ను ఎత్తివేసారు. గౌరవ మంత్రిగారిని ప్రత్యేకంగా ఆలోచన చేయమని కోరుతున్నాను. డప్పులు, వాయిద్యాలతో వారికి ఉపాధి కొంతైనా దొరుకుతుంది. వారికి ఎటూ ఉద్యోగాలు వచ్చే అవకాశాలు లేవు.....

(మైకు కనక్షన్ తొలగించబడింది)

డా. పి.వి.రత్నయ్య : అధ్యక్షా, ఈ రోజు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్.సి./ఎస్.టి. కమిషన్ బిల్లును సమర్ధిస్తూ, నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. చాలా రోజులకు ఎస్.సి./ఎస్.టి. లలో ఆత్మస్థైర్యాన్ని పెంచే ఒక మంచి బిల్లును ప్రవేశపెట్టినందుకు చాలా సంతోషంగా వుంది. ఈ రోజు ఈ బిల్లు రాకమునుపు ఎస్.సి.లు కాని, ఎస్.టి.లు కాని వారి మీద దౌర్జన్యాలు జరిగినా, ఎటువంటి ప్రాబ్లమ్స్ వచ్చినా డైరక్ట్‌గా చెప్పుకునే అవకాశాలు లేని పరిస్థితి వుండేది. ఈ రోజు ప్రతి ఒక్కరిలో నా మీద ఏమైనా దౌర్జన్యం జరిగినా, ఎటువంటి దుందుడుకు చర్యలు జరిగినా నాకు ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎస్.సి./ఎస్.టి. కమిషన్ వుంది, ఆ కమిషన్‌లో న్యాయాన్ని తెచ్చుకుంటాను అనే ఒక మనస్థైర్యం ఆ వర్గాలకు కలిగింది. అదే సందర్భంలో ఈ రోజు ఈ కమిషన్ లేకుండా పోతే ముఖ్యమంత్రిగారు, ఈ రాష్ట్ర ప్రభుత్వం, ఏర్పాటు చేసిన జస్టిస్ పున్నయ్య కమిషన్ చేసిన సిఫార్సులను మనం పూర్తిగా ఇంప్లిమెంట్ చేసే అవకాశం వుండేది కాదు. ఈ రోజు ఈ కమిషన్ పెట్టినందువల్ల 42 సిఫార్సులను సభ ఆమోదించి ఈ ప్రభుత్వం ఈ సిఫార్సులను అన్నిటినీ అప్రూవ్ చేసిన తరువాత ప్రతి ఒక్క సిఫార్సును ఇంప్లిమెంట్ చేయడానికి అవకాశం వుంటుంది. అదే విధంగా ఈనాడు సెంట్రల్ గవర్నమెంట్‌లో ఎస్.సి./ఎస్.టి. కమిషన్ వుంది. అదే విధంగా హ్యూమన్ రైట్స్ కమిషన్ వుంది. ఈ రోజు మనకు రాష్ట్రంలో ఎస్.సి./ఎస్.టి. కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

దీనికి తోడుగా నా రిక్వస్ట్, నా సూచన ఏమిటంటే, హ్యూమన్ రైట్స్ కమిషన్‌లో ఎస్.సి./ఎస్.టి.లకు ఎటువంటి అధికారాలు వున్నాయో, ఈ కమిషన్‌లో వాటిని మెర్జ్ చేసి, కేంద్రంలో వున్న ఎస్.సి./ఎస్.టి. కమిషన్‌కు వున్న అధికారాలు, కేంద్రంలో వున్న హ్యూమన్ రైట్స్ కమిషన్‌లో వున్న అధికారాలను అన్నిటినీ కలిపి ఈ కమిషన్‌కు ఇచ్చినట్లయితే తప్పనిసరిగా ఈ కమిషన్ పూర్తిగా ఎస్.సి/ఎస్.టి.లకు న్యాయం చేసే అవకాశం వుంటుంది. ఇంత మంచి అవకాశం ఎస్.సి./ఎస్.టి.లకు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ : అధ్యక్షా, మన రాష్ట్రంలో ఎన్నో మంచి మార్పులకు శ్రీకారం చుట్టిన మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు దళితుల ప్రయోజనం కోసం, వారి హక్కులను పరిరక్షించే దిశగా రూపొందించి ప్రవేశపెట్టిన ఈ బిల్లును పార్టీలకు అతీతంగా గౌరవ శాసన సభ్యులందరూ సమర్ధించినందుకు, ఈ అసెంబ్లీ వేదికగా వారికందరికీ మనస్ఫూర్తిగా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఎందుకంటే, మాట్లాడిన వ్యక్తులు కూడా, దాదాపు 14 మంది స్పీకర్లు ఈ అంశం మీద ఈ బిల్లు మీద చర్చించడం జరిగింది. ఒక శుభకరమైన పరిణామం, ఒక మంచి మార్పుకు శ్రీకారం ఏమిటంటే, దళిత వర్గాలకు చెందిన శాసన సభ్యులు మాత్రమే కాకుండా ఈనాడు సమాజంలో బలహీన వర్గాలుగా, ఇతర వర్గాలుగా వున్న శాసన సభ్యులు కూడా చొరవ తీసుకుని ఈ బిల్లు మీద సవివరంగా చర్చించి, దళితుల హక్కుల పరిరక్షణ కోసం, గిరిజనుల యొక్క హక్కుల పరిరక్షణ కోసం మంచి

సూచనలు చేసారు. వారికి అందరికీ నా కృతజ్ఞతలు మరొకసారి తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈరాష్ట్ర ప్రభుత్వం చెప్పింది చేయడం, చేయగలిగిందే చెప్పడం ఒక అలవాటుగా వస్తున్న ప్రభుత్వం. ఆ రోజున పున్నయ్య కమిషన్ చేసిన సిఫార్సులను ఆమోదించి, అందులో అత్యంత ముఖ్యమైన సిఫార్సు నెం.36 ను ఆమోదించడం ద్వారా ఎస్.సి./ఎస్.టి. కమిషన్‌ను ఏర్పాటు చేయడానికి శ్రీకారం చుట్టి, ఏ విధంగా త్వరితగతిన, శీఘ్రగతిన వ్యవహరించిందో కూడా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

రా.8.50

మనందరికీ తెలియంది కాదు. జస్టిస్ పున్నయ్య గారి రిపోర్టు 1.10.2001న రాష్ట్ర క్యాబినెట్ ఆమోదిస్తే , 3.10.2001న సమగ్రమైన చట్టాన్ని జి.ఓ.నెం.92 ద్వారా తీసుకురావడం జరిగింది. క్యాబినెట్ ఆమెదం పొందిన రెండు రోజులలో ఒక సమగ్రమైన జి.ఓ. తీసుకురావడం జరిగిందని తెలియజేస్తున్నాను. సాంఘీక సంక్షేమ శాఖకు సంబంధించిన 18 జి.ఓ.లు, గిరిజన సంక్షేమ శాఖకి సంబంధించిన ఒక జీ.ఓ. నాలుగు మెమోలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. పంచాయితీరాజ్, రెవెన్యూ, హోం, జి.ఎ.డి. శాఖలు కూడా సిపార్సులన్నింటి ఆమోదిస్తే, ఏ ఏ రికమండేషన్స్ ఉన్నాయో, వాటికి సంబంధించి సమగ్రమైన జి.ఓ.లను తీసుకు వచ్చి రాష్ట్రములో అమలు చేస్తోందని తెలియజేస్తున్నాను. ఇదంతా అక్టోబరు మాసంలో జరిగితే, నవంబరు 1,2,3వ తేదీల్లో ఒక ప్రచారోద్యమం చేపట్టి, ఆంధ్ర రాష్ట్ర అవతరణ రోజున అంటరాని తనాన్ని నిర్మూలించి, అత్యాచారాలను నివారించాలని ప్రచార ఉద్యమాన్ని ప్రభుత్వం చేపట్టి, ఒక ప్రజా ఉద్యమంగా మార్చడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని ఈ సందర్భముగా మనవి చేస్తున్నా ను. నవంబరులో ప్రచారోద్యమం నిర్వహిస్తే డిసెంబరు 31కి ఈ రాష్ట్ర శాసనసభలో దీనికి సబంధించిన బిల్ ని నేను ఇంట్రొడ్యూస్ చేశాను. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఒక్క నిమిషం కూడా వేస్ట్ చేయకుండా వ్యవహరిస్తోందని తెలియజేస్తున్నాను.

ఒక విషయం మనవి చేస్తాను. ఏదేని ఒక కాంకరెంట్ లిస్ట్‌లో ఉన్న ఆర్డినెన్స్‌ను తీసుకురావాలంటే, అటు similar laws గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో ఉంటే, అటువంటిది రాష్ట్రములో తీసుకురావాలంటే prior instructions of President of India వి కావాల్సి ఉంటుంది. ఈ రాష్ట్ర శాసనసభలో ఇంట్రొడ్యూస్ చేయడానికి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఇన్‌స్ట్రక్షన్స్ కావాలి. బిల్‌ని ఇంట్రొడ్యూస్ చేయాలంటే ప్రయర్ అప్రూవల్ ఆఫ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కావాల్సి ఉంది. బిల్‌ని చేసినా, ఆర్డినెన్స్‌ని తెచ్చినా ఈ విధంగానే చేయాల్సి ఉంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌ట్రీమ్ పవర్స్‌ని వినియోగించి రాష్ట్ర ప్రభుత్వం అసాధారణమైన విస్తృత అధికారాలను వినియోగించి గవర్నర్ దగ్గర నుండి 28.12.2001న recommendation to consideration ఈ బిల్‌ని శాసనసభ కన్సిడర్ చేయడానికి అసాధారణమైన అధికారాలు వినియోగించి, గవర్నరుగారి ద్వారా రికమండేషన్స్ తీసుకువచ్చి, లాస్ట్‌టైమ్ ఇక్కడ ల్యాప్స్‌కాకుండా చేసిన సంగతిని నేను చెపుతున్నాను. డిసెంబరులో ఈ కార్యక్రమమైతే, ఊరుకోకుండా జనవరి రెండవ తేదీ నుండి 11వ తేదీ వరకు జరిగిన జన్మభూమి కార్యక్రమాన్ని 'వీకర్ సెక్షన్స్ జన్మభూమి'గా పెట్టి అందులో ప్రధానమైన అంశంగా అంటరాని తనం నిర్మూలించడం, దేవాలయాల్లోకి ప్రవేశం, రెండు గ్లాసుల సిస్టమ్, access to drinking water కేసులు తదితరాలన్నింటిని రెవ్యూ చేయడం జరిగింది. ప్రభుత్వం చిత్తశుద్ధితో మూడు రోజులు ప్రచారం చేసి ఊరుకోకుండా, కంటిన్యువస్ ప్రోగ్రామ్‌గా ఉండాలని , వీక్లీ విజిట్స్ కానీయండీ, సివిల్‌రైట్స్ డే సెలబ్రేషన్స్ కానీయండి, గ్రీవియన్సెస్ సెల్ ఏర్పాటు చేయడం, నాన్ అఫీషియల్ అడ్వయిజరీ కమిటిలు డిస్ట్రిక్ట్, స్టేట్ లెవల్లో, ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విధంగా ఒక స్పెషల్ ఆఫీసర్ని, నోడల్ ఆఫీసర్‌గా డెజిగ్నేట్ చేయడం జరిగింది. ఒక కంటిన్యువస్ ప్రోగ్రామ్‌గా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తెలియజేస్తున్నాను. కేవలం ప్రభుత్వం మాత్రమే కృషి చేస్తే సరిపోదు. ప్రజలలో మానసిక పరివర్తన రావాలి. ప్రజల ఆలోచనా విధానంలో మార్పు వచ్చి సహకరించినప్పుడే ఉద్యమం కొనసాగుతుంది. అనుకొన్న ఆశయాలు నెరవేరతాయి. కొన్ని అంశాలను మన మిత్రులు చెప్పడం జరిగింది. ప్రధానమైన అంశాల గురించి నేను చెపుతాను.

ఈ బిల్‌కి సంబంధించి చాప్టర్ 3లో Powers and functioning of the Commission నిర్దేశించ బడింది. అందులో సెక్షన్ 11 అంతా ఈ కమీషన్‌కి ఉన్న పవర్స్ గురించి, సెక్షన్ 12లో functioning of the Commission ఎట్లా ఉండాలి అని నిర్దేశించడం జరిగింది. ఈ సెక్షన్ 11కి సంబంధించిన పవర్స్ చూస్తే, "The Commission shall, while performing its functions under Section 12, have the powers of a Civil Court trying a suit and in particular, in respect of the following matters namely:- receiving evidence on affidavits from any court, issuing commissions for the examination of witnesses or documents' అని చెపుతున్నాను. అంటే, summoning and enforcing the discovery and కానీయండి, receiving evidence on affidavits from any court కానీయండి, issuing commissions for the examination of witnesses or documents కానీయండి, ఇవన్నీ కూడా these all come under the powers of Civil Court.

Chairman : With regard to composition of the Commission they are asking.

SRI J.R.PUSHPARAJ : Later on, I will come to it. అదే మాదిరిగా, ఈ కమీషన్ దగ్గర జరిగే ఏ సిట్టింగ్‌గైనా It shall be deemed to judicial proceedings అని మనవి చేస్తున్నాను. దీనికి సంబంధించిన సెంట్రల్ యాక్ట్స్ రెండున్నాయి. Central Act 45 of 1860 A…sôý Indian Penal Code I.P.C. కి సంబంధించింది. అదే మాదిరిగా Central Act 2 of 1974 అంటే Criminal Procedural Code 1973 అంటే Criminal Procedure Act అధ్యక్షా. దీనికి సబంధించిన అసాధారణమైన పవర్స్‌ని ఈ కమీషన్‌కి ఇవ్వడం జరిగింది. సెక్షన్ 192 I.P.C. ఏమిటంటే fabrication of false evidence చేస్తే వారిపైన చర్యలు తీసుకొనే అధికారం. అదే మాదిరిగా సెక్షన్ 220 I.P.C. , intentional insult or interruption to any public servant ఎవరైనా కమీషన్‌లో పనిచేసే వ్యక్తిని ఇన్‌సల్ట్ చేసిన వారిపైన చర్యలు తీసుకొనే అధికారం. అలాగే 195 of Cr.P.C. 1973 లో prosecution for contempt to lawful authority. ప్రిసైడింగ్ చేసే అధికార కూడా చట్టం ద్వారా అందజేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఈనాడు protection of civil right of 1955. Prevention of attrocities act, 1989 ఇందులో ఉన్న ప్రొవిజన్ కూడా దానికి ఇవ్వడం జరిగింది. వీటన్నిటి ఫలితంగా భారతదేశంలో ఎక్కడా లెని విధంగా ఈ కమిషన్‌కి విస్తృతమైన అధికారాలు ఇవ్వడమే కాకుండా బలోపేతం చేశాము. అది చేసే ఫంక్షనింగ్ గురించి మనవి చేస్తాను. It will enquire suo moto or on a petition ఇంక్వయిరీ చేసే అది కానీ, any violation of rights in connection with PCOR Act. ఉంటే దానిపైన చర్యలు తీసుకోవడం కానీయండి, ఎవరైనా పబ్లిక్ సర్వీసెస్ విల్‌ఫుల్‌గా వాయిలేట్ చేస్తే అధికారిపై చర్య తీసుకొనే అధికారం కానీయండి, అదే మాదిరిగా to investigate and monitor all safeguards రాజ్యాంగం పొందుపరచిన అన్ని సేఫ్ గార్డ్స్‌ని పరిరక్షించే బాధ్యత ఈ కమీషన్‌కి ఇవ్వడం జరిగింది. To evaluate the working of various safeguards.

రా.9.00

మరి ఎవాల్యూషన్ కూడా ఈ కమిషన్ చేస్తుంది. వీటితో బాటుగా to make recommendation with a view to ensure effective implementation and enforcement of safeguards under PCR and POA. ఇదే కాకుండా ఇంకో ప్రధానమైన అంశమేమంటే మన రెడ్యా నాయక్ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం , కేంద్ర ప్రభుత్వం కొన్ని పాలసీలు, ప్రోగ్రామ్స్ పెట్టి అమలు చేస్తున్నాయని చెప్పారు. అలాగే వాటిని రెవ్యూ చేసే అధికారం కూడా ఈ కమిషన్‌కు పెడితే బాగుంటుందని కూడా వారు అన్నారు. Under Section 12, sub-section (e) to undertake a review of the implementation of the policies persuaded by the Union and the State Governments. గవర్నమెంట్ చేసే ఈ రెండూ పాలసీలను కూడా రెవ్యూ చేసే అధికారాన్ని ఇవ్వడమే కాకుండా Any unfair practices గానీ, దాని మీద ఈ విధంగా అనేకమైన విస్తృతమైన అధికారాలను కమిషన్‌కు ఇవ్వడమే కాకుండా ప్రత్యేకమైన సెక్షన్‌ను కూడా పొందుపరచడం జరిగింది . అవి ఇక్కడ వేటిని మెన్షన్ చేయలేదో వాటన్నింటి మీద డెలిగేటెడ్ లెజిస్లేషన్ ద్వారా రూల్స్ ఫ్రేమ్ చేసేటప్పుడు చేయవచ్చునన్న

ఒక క్లాజ్‌ను కూడా పెట్టడం జరిగింది. సమర్థవంతంగా, విస్తృతంగా చర్చించిన తర్వాత ఈ చట్టం రూపొందించి ఈ నాడు రాష్ట్రంలోని పేద ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని నేను తెలియజేస్తున్నాను. Regarding composition of the Commission కమిషన్‌కు ఛైర్మన్‌గా రిటైర్డ్ హై కోర్ట్ జడ్జ్ గానీ, సుప్రీం కోర్ట్ జడ్జ్ గానీ లేకపోతే సిటింగ్ హైకోర్ట్ జడ్జ్ గానీ ఛైర్మన్‌గా ఉంటారు. ఐదుగురు సభ్యుల ఉంటారని నేను సభకు హామీ ఇస్తున్నాను. ఎవరికోసం అయితే ఈ చట్టం ఉద్దేశించబడిందో ఆ వర్గాల నుంచి వీటిని భర్తీ చేయడం జరుగుతుందని నేను సభాముఖంగా తెలియజేస్తున్నాను.

అదే విధంగా నిధుల కేటాయింపు గురించి ప్రస్తావన చేస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా సాంఘిక సంక్షేమ శాఖకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు కూడా నిధులు విడుదల చేయడం జరుగుతుంది . అందుకై విడుదల చేసిన నిధులన్నీ కూడా ఖర్చు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

1996-97 సంవత్సరంలో రూ. 354.35 కోట్లు, 1997-98 లో 412.30 కోట్లు, 1998-99 లో 421.20 కోట్లు, 1999-2000 లో రూ .499.83 కోట్లు, 2000-01 లో రూ. 532.22 కోట్లు, 2001-02 లో రూ. 597.87 కోట్లు , అదే విధంగా 2002-03 లో రూ. 642.75 కోట్లను సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా కేటాయించడం జరిగింది.

అంతేకాకుండా ఈనాడు గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించి 1996-97 లో రూ. 180 కోట్లు వుంటే 1997-98 లో రూ.220 కోట్లు, 1998-99 లో రూ.231 కోట్లు, 1999-2000 లో రూ. 264 కోట్లు, 2000-01 లో రూ. 397 కోట్లు అదే విధంగా 2001-02 లో రూ. 320 కోట్లు వచ్చే ఆర్థిక సంవత్సరంలో అంటే 2002-03 సంవత్సరంలో రూ. 412 కోట్లు అని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించడం జరిగిందని తెలియజేస్తున్నాను.

ఈ ఆర్థిక సంవత్సరంలో ఎంత ఖర్చు చేశారని డా. తిప్పే స్వామి గారు అడిగారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం 95 శాతం నిధులు వెచ్చించింది. ఇంకా ఈ ఆర్థిక సంవత్సరం పూర్తి కాలేదు. ఈ నెల 31 వ తేదీ దాకా ఆర్థిక సంవత్సరం వుంది. అప్పటికల్లా మిగతా ఐదు శాతం నిధులను ఖర్చు చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

పిసిఆర్, పిఓఆర్ యాక్ట్‌ల కన్విక్షన్ గురించి సభ్యులు అడుగుతున్నారు. దానికి సంబంధించి ఉన్న ఇబ్బందులన్నింటి గురించి నేను చెప్పడం జరిగింది. రెండు సెంట్రల్ యాక్ట్‌లను అమలు చేయడంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. గౌరవ సభ్యులు ఈ విషయమై మెన్షన్ చేశారు. గౌరవ సభ్యులు PCR act deals with untouchability cases. POR act deals with attrocities on SCs and STs అని తెలియజేస్తున్నాను. ఇక్కడ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌ను , డిఎస్‌పిగా మనం పెట్టుకోవడం జరిగింది. అలా ఆయనను పెట్టుకోవడం వల్ల ఇన్వెస్టిగేషన్‌లో తీవ్ర జాప్యాలు జరుగుతున్నాయని జస్టిస్ పున్నయ్య గారు ఒక రెకమెండేషన్ చేయడం జరిగింది. ఈ విషయంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను రాష్ట్ర ప్రభుత్వం అప్రూవ్ చేసిన డిఎస్‌పి కాకుండా ఇన్‌స్పెక్టర్ స్థాయిలో కూడా ఇన్వెస్టిగేషన్ చేయడానికి అవకాశం కలిగించవలసిందిగా సంప్రదింపులు జరుపుతున్నామని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ముఖ్యమంత్రి గారు ఇంతకు ముందు వున్న 22 మొబైల్ కోర్టులతో సహా , ముఖ్య మంత్రి గారు ఈ కేసులు స్పీడుగా పరిష్కారం కావాలన్న ఉద్దేశ్యంతో రూ. 2 కోట్లు దానికి కేటాయించి 9 స్పెషల్ కోర్టులను ఈ రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

నిర్వహణ నిమిత్తం అంత పెద్ద బిల్లు చేశారు. కేవలం రూ. 30.5 లక్షలు మాత్రమే కేటాయింపులు చేశారని ఫైనాన్షియల్ మెమొరాండంలో చెప్పడం జరిగింది. అది కేవలం రికరింగ్ ఎక్సెపెండిచర్ మాత్రమే నేను చెప్పడం జరిగింది . యాక్చ్యువల్ బడ్జెట్ ప్రొవిజిన్ ఒకటిన్నర కోటి రూపాయలను ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెటులో తీసుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను.

రా.9.10

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్:అధ్యక్షా, ఈ బిల్లు అలస్యంగా అయినా తెచ్చినందుకు ప్రభుత్వాన్ని మనసావాచా అభినందిస్తున్నాను. ఈ బిల్లులో కొనిన ల్యాప్సెస్ ఉన్నాయి వారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. సివిల్ రైట్‌కు డిఫినెషన్ అది చాలా వాస్టు అండ్ వైడ్ డిఫనెషన్ ఉండాలి . వారు తీసుకొచ్చిన సివిల్ రైట్సు మీన్సు any right accruing to a person by reason of the abolition of untouchability. రైట్ ఆఫ్ ఎడ్యుకేషన్ కంపల్‌సరీ చేస్తున్నాము. దానిని కూడా ఇన్‌క్లూడ్ చేయవలసిన అవసరం వుంది. రైట్ ఆఫ్ ఎంప్లాయిమెంటు మీరు ఆలోచించాల్సివస్తుంది. ఆల్ మోస్టు ఆల్ ఫండ్‌మెంటల్ రైట్స్ కూడా సివిల్ రైట్స్ క్రిందకు తీసుకొనే అవసరం ఉంటుంది. In Clause 5 it is like this: "(a) a Chairman who was or has been a Judge of the High Court or retired Judge of Supreme Court, to be appointed by the Government; and (b) not more than five members to be appointed by the Government from amongst persons of ability, integrity and having outstanding record of selfless service to the cause of justice for the Scheduled Castes and Scheduled Tribes. In Chapter III in Clause 11 it is stated like this: (m) to invite one or more prominent persons to participate in the meetings of the Commission to advise on such matters as may be necessary. ' చాప్టర్ 3(ఎన్) ఇందులో ఏమి అన్నారు అంటే ఇందులో సెల్ఫ్ కాంట్రడిక్టరీ ఉంది. దయచేసి మీరు చూడండి. Powers and functions - judicial powers. ఇక్కడ ఎమినెంటు పర్సన్సు హైఇంటిగ్రిటీ అన్నారు. మళ్లీ తరువాత ఇక్కడ ప్రామినెంటు అన్నారు. ఈ ప్రామినెంటు ఢిఫనెషన్ ఏమిటి? మరి ఎమినెంట్సు ఏమిటో కొంచెము దయచేసి చూడండి. అది సెల్ఫ్ కాంట్రడిక్టరీ వుంది. తరువాత చాప్టర్ 3లో జుడిషియల్ పవర్సు ఇచ్చారు సివిల్ కోడ్ పవర్స్ అండ్ క్రిమినల్ ప్రొసిడింగ్సు Sub-clause (1) of Clause 11 is like this: "The Commission shall, while performing its functions under section 12, have the powers of a Civil Court trying a suit and in particular, in respect of the following matters namely,.." It is only procedure to be followed under Civil Procedure Code. Is it a Civil Magistrate Court or District Sessions Court? అది కూడా స్పెసిపై చేయవలసిన అవసరం వుంది. సెక్షన్ 192,228 ఇండియన్ పీనల్ కోడ్ క్రింద క్రిమినల్ పవర్సు ఇచ్చారు. సివిల్ అండ్ క్రిమినల్ పవర్సు ఇచ్చిన తరువాత దాని జ్యూరిస్‌డిక్షన్ డిఫైన్ చేయలేదు. దాని తరువాత మీరు థర్డు పర్శన్ When the Commission is given judicial powers no third person can interfere. It becomes injudicious and unfair also. థర్డు స్టేజ్ ఆఫ్ ఇంప్లిమెంటేషన్‌లో ఏ మాత్రం అనుమానం లేదు. ఇవాళ దామోదరం సంజీవయ్యగారిని ముఖ్యమంత్రిగా చేశాము. శ్రీ కె.ఆర్.నారాయణ్‌ను ప్రెసిడెంటు ఆఫ్ ఇండియాగా చేశాము. వారు పెద్దరికాలు చెప్పుకోవలసిన అవసరం లేదు. వారు ఎవర్నో ఏమో చేశామని చెప్పుకోవలసిన అవసరం లేదు. ఎవరికి యోగ్యతలు, అర్హతలు వుంటే వాళ్లుఅయినారు. ఇవాళ దళితులకు ఉన్న పిటియబుల్ కండిషన్సు ప్రకారం చూసినట్లయితే మనం ఎవరం ఏమి చేయలేదు అన్న సంగతి నగ్నసత్యం చెప్పుకొనేందుకే పరిస్థితులు చెబుతున్నాయి. దానికి చేయవలసిన పరిస్థితిలు చాలా ఉన్నాయి చేయవలసిన అవసరాలు ఉన్నాయి. కమీషనర్ చేసిన పొరపాట్లు ఉన్న ఇంకా ఏదన్నా అవసరాలు ఉన్నా దీనికి అపిలేట్ అథారిటీ చెప్పాలి. కాంకరెంటు జూరిసిడిక్షన్ పెట్టాలి. జ్యూరిసిడిక్షన్ డిఫైన్ చేయాల్సిన అవసరం వుంది. In page 9 under sub-clause (e) you have stated like this: "to undertake a review of the implementation of the policies pursued by the Union and the State Governments with respect to the Scheduled Castes and Scheduled Tribes". When the Commission is vested with judicial powers రెవ్యూ చేసి రెవ్యూ ఎవరికి ఇవ్వాలి? రెవ్యూ చేస్తే ఎవరు యాక్షన్ తీసుకోవాలి? When the Government fails to take precautionary and preventive steps it is coming to punitive stage. Two stages have been exhausted after 56 years of democracy ఇవాళ చాలా మంచి పనిచేశారు, ఏమంటే గవర్నమెంటు ఆఫీసర్‌ను ఇంప్లిమెంటేషన్ కూడా బాధ్యత చేయవలసిన అవసరం ఉండే అది

చేశారు.  మనం చట్టాలు చేసి పని అయిపోయింది, బాధ్యత అయిపోయింది చేతులు దులుపుకొని పోవడం కాకుండా వాళ దయాదాక్షిణ్యాం మీద ఉండకుండా, సెవరల్ రెస్పాన్సిబిలిటీస్ పెట్టాము చాలా చక్కగా వుంది. When the Commission is vested with judicial powers where is the question of recommendation? Sub-clause (g) in page 10 states like this: "to enquire into any unfair practice take decision thereon and recommend to the Government the action to be taken in that matter." No. The Commission need not recommend to the Government. The Commission has to direct the Government. If necessary, when the Commission recommends the Government is bound to answer. కమీషనర్ ఇచ్చే జీతబత్యాలు అని మనం అనుకుంటాము.

శ్రీ ఎం .తిప్పేస్వామి: అధ్యక్షా, ఇంతకుముందే మంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది.  ఏమంటే చైర్మన్, మెంబర్సు అందరు కూడా ఎస్.సి.లో ఉండాలని, దీంట్లో అది లేదు, చాలా క్లియర్‌గా వచ్చింది. Sub-Clauses (a) and (b) of Clause 5 read like this: "a Chairman who was or has been a Judge of the High Court or retired Judge of Supreme Court, to be appointed by the Government; and not more than five members to be appointed by the Government from amongst persons of ability, integrity and having outstanding record of selfless service to the cause of justice for the Scheduled Castes and Scheduled Tribes." We request for a man like this.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి: అధ్యక్షా, కమిటి సభ్యులుగా నియమించే వాళ్లలో మహిళలు కూడా ఉండాలని చెప్పి మేము సజెస్ట్ చేశాము. దాని గురించి ప్రభుత్వం ఏ విధమైన చర్య తీసుకుంటుదో మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:అధ్యక్షా, సెక్షన్ 11 సివిల్ క్రిమినల్ సంబంధించినటువంటి ప్రొసీడింగ్స్ విషయంలో చెప్పారు కాబట్టి రిహ్యాబిలిటేషన్ విషయంలో కమీషనర్‌ను డైరక్టు చేయడానికి క్లారిటీ వచ్చేటట్లు చూడండి. రూల్సులో అయినా క్లారిటీ వచ్చేటట్టు చూడండి.  సెక్షన్ 12ఎన్ క్రింద ప్రభుత్వేతర సంస్థలు అన్నారు. దీంట్లో కూడా కులవివక్షత వ్యతిరేక పోరాట కమిటి అనేక విషయాలు బయటకు తీశాయి. అలాంటి వాటిని కూడా మీరు పరిగణలోకి తీసుకుంటే స్టేట్ టోటల్ రెవెన్యూలో 15 శాతం మ్యాండేటరిగా ఖర్చు పెట్టాలి. అది మ్యాండేటరీగా అమలు జరగడం లేదు. దానిని డిస్‌ప్యూట్ చేయడం లేదని మీరు చెప్పారు. ఇది జరగడం లేదు. అది ఒక శాతానికే వస్తుంది, ఇది చూడండి.  ఈ మూడు విషయాలను కనీసం రూల్సులో అయినా తీసుకురావడానికి ప్రయత్నం చేయమని చెప్పి కోరుతున్నాను.

కుమారి అరుణ తార(జుక్కాల్): అధ్యక్షా, ఈ రోజు హౌస్‌లో ఈ బిల్లును అందరు పూర్తిగా బలపర్చడం జరిగింది. అయితే రెండు క్లారిఫికేషన్సు మీ ద్వారా అడగాలని అనుకుంటున్నాను.
రా.9.20

అపాయింట్ చేసి ఈ కమిటీలో క్లారిటీ లేదు. గౌరవసభ్యులు చెప్పినట్లు క్లారిటి ఉండవలసిన అవసరం ఉన్నది. ఈ కమిటిలో ఎంతమంది మహిళలను పెడుతున్నారు? Highly qualified మహిళలు కూడా ఉన్నారు. ఖచ్చితంగా రెండు ఖాళీలను మహిళలకే కేటాయించాలని కోరుతున్నాను. గతంలో ఎస్.సి., ఎస్.టి. ఎట్రోసిటీ కేసెస్‌పై స్టేట్ లెవెల్లో ఒక కమిటి ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో ఫామ్ చేశారు. గతంలో ఒకసారి దీని మీటింగ్ జరిగింది, ఇంతవరకు మీటింగ్ పెట్టలేదు. అది కంటిన్యూ అవుతుందా లేక దానిని డ్రాప్‌చేయటం జరిగిందా? ఎస్.సి., ఎస్.టి. ఎట్రోసిటి కేసెస్ విషయంలో ఎవరైతే దీనిని మిస్‌యూజ్ చేస్తున్నారో వారిపైన కూడా ఏదైనా యాక్షన్ తీసుకుంటారా? ఈ విషయంలో క్లారిఫికేషన్స్ ఇవ్వాలి.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్: సర్, నరసింహయ్యగారు సూచించినట్లు Memorandum regarding delegation of powers ఉంది. దాంట్లో Clauses 1, 2, 4, 7, 11, 18 are there. వారు చేసిన సూచనలన్నింటినీ rules లో తప్పకుండా

పొందుపరుస్తాము. అధ్యక్షా, regarding composition of the Commission నేను ఇందాకే on the floor of the House I assured the Hon'ble Members, Sir.

SRI N. RAGHUVEERA REDDY: Why have you not incorporated in the Bill?

SRI J.R. PUSHPARAJ: Sir, తప్పకుండా మీరు సూచించిన విధంగా ఎస్.సి., ఎస్.టి.లను పెడతాము. వేమగారు ఊరుకునేట్లు లేరు. అదేవిధంగా అరుణతారగారు కూడా శెలవిచ్చారు. మహిళలను కూడా పరిగణనలోకి తీసుకుంటాము. గౌరవసభ్యులు సూచించినవిధంగా ఎస్.సి., ఎస్.టి. వర్గాలకు మరియు మహిళలకు ప్రాతినిధ్యం వహించే కమిషన్ నియమించటం జరుగుతుంది.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes Bill, 2001 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

CHAIRMAN: The question is:

"That Clauses 2 to 11 and Clause 2 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 11 and Clause 2 were added to the Bill.

CLAUSE 12

SRI J.R. PUSHPARAJ: Sir, I beg to move:

"That in Clause 12 (k) (i) for 'written complaint from any woman' substitute 'written complaint from any Scheduled Castes or Scheduled Tribes woman'."

CHAIRMAN: Amendment moved. The question is:

"That in Clause 12 (k) (i) for 'written complaint from any woman' substitute 'written complaint from any Scheduled Castes or Scheduled Tribes woman'."

(Pause)

The motion was adopted and the amendment was carried.

SRI J.R. PUSHPARAJ: Sir, I beg to move:

"That in Clause 12 (l) for 'Concerning women' substitute 'Concerning Scheduled Castes and Scheduled Tribes women'."

CHAIRMAN: Amendment moved. The question is:

"That in Clause 12 (l) for 'Concerning women' substitute 'Concerning Scheduled

Castes and Scheduled Tribes women'."

(Pause)

The motion was adopted and the amendment was carried.

CHAIRMAN: The question is:

"That Clause 12, as amended, does stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 12, as amended, was added to the Bill.

CLAUSES 13 to 18

CHAIRMAN: The question is:

"That Clauses 13 to 18 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 13 to 18 were added to the Bill.

CLAUSE 1

SRI J.R. PUSHPARAj: Sir, I beg to move:

"That in sub-clause (1) of Clause 1 for 'Act, 2001' substitute 'Act, 2002'."

CHAIRMAN: Amendment moved. The question is:

"That in sub-clause (1) of Clause 1 for 'Act, 2001 substitute 'Act, 2002'."

(Pause)

The motion was adopted and amendment was carried.

CHAIRMAN: The question is:

"That Clause 1, as amended, does stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 1, as amended, was added to the Bill.

ENACTING FORMULA

SRI J.R. PUSHPARAJ: Sir, I beg to move:

"That in the Enacting Formula for 'Fifty second year' substitute 'Fifty third year'."

CHAIRMAN: Amendment moved. The question is:

"That in the Enacting Formula for 'Fifty second year' substitute 'Fifty third year'."

(Pause)

The motion was adopted and the amendment was carried.
CHAIRMAN: The question is

"That Enacting Formula, as amended, does stand part of the Bill."

The motion was adopted and the Enacting Formula, as amended, was added to the Bill.

SRI J.R. PUSHPARAJ: Sir, beg to move:

"That the Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes Bill, 2001 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes Bill, 2001 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 A.M tomorrow.

(The House then adjourned at 9.26 P.M to meet again at 8.30 A.M on Sunday, the 24th March, 2002.)

- - -

`

`